
సత్యమేవ జయతే

సాక్షి



'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+20+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 6.00

సంపుటి: 11 సంచిక: 293

ఆదివారం 13-1-2019

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

SUNDAY Special

రోహిట్టయినా..

ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో 34 పరుగుల తేడాతో ఓడిన భారత్. రోహిత్ సెంచరీ వృథా.

– స్పోర్ట్స్‌లో





కలర్స్ సంక్రాంతి

పెళ్లయ్యాక వచ్చిన మొదటి సంక్రాంతి గురించి 'సాక్షి'కి నటి స్వాతి ఇచ్చిన స్పెషల్ ఇంటర్వ్యూ

– ఫ్యామిలీలో



ఏ ప్రభుత్వం కావాలో..

ప్రజలదే నిర్ణయం

- మహాకూటమి విఫల ప్రయోగం
- బీజేపీ జాతీయ మండలి సమావేశంలో ప్రధాని మోదీ

- వివరాలు 5లో

రాష్ట్రంలో ఓటర్లు

3.69 కోట్లు

- తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికం.. విజయనగరం జిల్లాల్లో అత్యల్పం
- 2,520 మంది ప్రవాసాంధ్ర ఓటర్లు
- రాష్ట్రంలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం
- ఎస్ఎస్ఆర్–2019 తుది ఓటర్ల జాబితా ప్రకటించిన ఎన్నికల సంఘం
- నామినేషన్ల చివరి రోజు వరకూ కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం

- వివరాలు 2లో

అవినీతిలో టీడీపీ

రికార్డు పదిలం

- 'సేవ్ ఆంధ్రప్రదేశ్' సదస్సులో మాజీ సీఎస్ అజేయ కల్లం
- తెలుగుదేశం పార్టీ పాలనలో అర్థికంగా రాష్ట్రం వెనుకంజ

- వివరాలు 9లో

నెత్తుటి సిరాతో.. 'జిత్తుల' లేఖ

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం చిన్న ఘటనే అంటూ సర్కారు దబాయింపు

ఎన్ఐఏతో దర్యాప్తు అంటే రాష్ట్ర అధికారాలపై దురాక్రమణే అంటూ ప్రధానికి సీఎం చంద్రబాబు లేఖ

- భద్రతా అంశం కేంద్రానిది.. దర్యాప్తు మేం చూసుకుంటామన్న సీఎం
- కేంద్ర చట్టాలకు వక్రభాష్యం చెబుతూ దర్యాప్తును అడ్డుకునే ఎత్తుగడ
- తమ బండారం వెలుగులోకి వస్తోందని ప్రభుత్వ పెద్దల్లో ఆందోళన
- ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం ఎన్ఐఏ పరిధిలోకే వస్తుందని తేల్చిచెబుతున్న చట్టాలు

సాక్షి, అమరావతి బ్యూరో: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణను వ్యతిరేకిస్తూ ఈ కేసు సంగతి తామే చూసుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని దబాయించేలా టీడీపీ సర్కారు లేఖ రాయడంపై రాజకీయ పరిశీలకులు, న్యాయ నిపుణుల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఈ దారుణ హత్యాయత్నం వెనుక రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందనే అనుమానాలకు తాజా పరిణామాలు బలం చేకూరుస్తున్నాయని పేర్కొంటున్నారు. ఎయిర్‌పోర్టులో భద్రత బాధ్యత కేంద్రానిది, విచారణ మాత్రం తాము చూసుకుంటామంటూ సీఎం వింత వ్యాఖ్యలు చేయడంపై అంతా విస్తుపోతున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఎన్ఐఏ దర్యాప్తు ప్రారంభమై చురుగ్గా సాగుతుండటంతో తమ బండారం బయటపడుతుందనే భయంతోనే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇలా వ్యవహరిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ కేసు దర్యాప్తు అంశం కేంద్ర పరిధిలోకి రాదని, ఇది చాలా చిన్న కేసు అని బుకాయించేలా ప్రధానికి శనివారం రాసిన లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. దీన్ని కేంద్ర, రాష్ట్ర సంబంధాలుగా చిత్రీకరిస్తూ రాష్ట్రం అధికారాలపై దురాక్రమణగా

మిగతా 2వ పేజీలో ▶



రాష్ట్రంపై కేంద్రం పెత్తనమా?

- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు అసహనం
- రాష్ట్ర సార్వభౌమాధికారాన్ని కేంద్రం హరిస్తోంది
- ఎయిర్‌పోర్టులో భద్రత బాధ్యత కేంద్రానిది.. విచారణ బాధ్యత మాది..

2లో

ఎన్ఐఏ విచారణను ఉపసంహరించండి

ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు లేఖ

• అవాక్కయ్యారు

బీజేపీ - ఆరెస్సెస్‌లతో

బాబు మార్క్ గేమ్స్!

ఆరంభంలోనే పసిగట్టిన సంఘ్

ఇతడితో జాగ్రత్తగా ఉండాలంటూ బీజేపీ నేతలకు సూచన

- కాంగ్రెస్‌కు జై అంటూనే.. చంద్రబాబు దొడ్డిదారి రాజకీయాలు
- గడ్కరీ, జైట్లీ, రాజ్‌నాథ్‌లతో చంద్రబాబు మంతనాలు
- ప్రధానిగా మోదీని తప్పిస్తే.. పొత్తుకు సిద్ధమని సంకేతాలు
- ఇటీవలి గడ్కరీ వ్యాఖ్యలు బాబు ప్రభావమేనా?
- రాందేవ్ బాబా ద్వారా ఆరెస్సెస్ నేతలను కలిసిన టీడీపీ చీఫ్
- బాబు చర్యలను అసహ్యించుకున్న సంఘ్

4లో

కిక్కిరిసిన బస్సులు, రైళ్లు



◄ శనివారం ప్రయాణికులతో కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

సంక్రాంతి పండుగ కోసం ఊళ్లకు..

కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు

- తగినన్ని రైళ్లు, బస్సులు లేక ప్రైవేటు వాహనాల్ని ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- నిలువుదోపిడీ చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్
- ఆర్టీసీలోనూ 150 శాతం అధిక ఛార్జీల వసూలు
- టోల్‌గేట్ల వద్ద వాహనాల వరుస
- హైదరాబాద్ నుంచి 20 లక్షల మంది సొంతూళ్లకు
- మరో రెండ్రోజుల పాటు సంక్రాంతి రద్దీ

4లో

పేదల కోటాకు రాజముద్ర



5లో

- విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. రాజ్యాంగ (103వ సవరణ) చట్టం పేరిట తెచ్చిన ఈ బిల్లు ఇప్పటికే పార్లమెంట్‌లో ఆమోదం పొందడం తెలిసిందే. తాజాగా రాష్ట్రపతి సంతకంతో చట్టరూపం దాల్చింది. ప్రభుత్వం త్వరలో ప్రకటించే తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి వస్తుంది.

రైతులు స్వచ్ఛందంగా

భూములివ్వాలి!

- పవిత్ర సంగమం వద్దనున్న భూములిస్తే అమరావతికి దీటుగా నిర్మాణాలు చేపడతామన్న సీఎం చంద్రబాబు
- కూచిపూడి ఐకానిక్ బ్రిడ్జికి శంకుస్థాపన
- రూ.1,387 కోట్లతో 15 నుంచి 18 నెలల్లో నిర్మిస్తామని వెల్లడి



శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న సీఎం

సాక్షి, విజయవాడ: విజయవాడ సమీపంలోని పవిత్ర సంగమం వద్ద భూములున్న రైతులు వాటిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఇవ్వాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి అమరావతికి దీటుగా నిర్మాణాలు చేపడతామని ప్రకటించారు. కృష్ణా నదికి అవతల వైపు మాత్రమే అభివృద్ధి చెందుతోందని.. విజయవాడ వైపు రైతులు కూడా భూములిచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కృష్ణా నదిపై అమరావతి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.1,387 కోట్లతో నిర్మించనున్న ఐకానిక్ వంతెనకు, రూ.740.65 కోట్లతో ఏర్పాటు చేయనున్న నీటి శుద్ధి కేంద్రానికి

మిగతా 2వ పేజీలో ▶

ఇంటూరిగారే



... మనకెందుకు రిస్క్! ఆయననే వరిపాలించుకోమందాం సార్!

ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత మహానేత వైఎస్సార్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైఎస్ జగన్, విజయమ్మ, షర్మిలమ్మ, భారతమ్మ, కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు



పోటెత్తిన పులివెందుల

- వందలాది వాహనాల్లో తరలివచ్చిన అభిమానులు
- భారీగా వైఎస్సార్‌సీపీలో చేరికలు
- వైఎస్సార్ ఘాట్‌లో ప్రార్థనలు

- వివరాలు 4లో




వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకున్నారు.

రాష్ట్రంపై కేంద్రం పెత్తనమా?

మీడియా సమావేశంలో సీఎం అసహనం

సాక్షి, అమరావతి: విమానాశ్రయంలో భద్రతా వ్యవహారాల బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, అక్కడ జరిగే ఘటనలపై విచారణ జరిపే బాధ్యత మాత్రం తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. విమానాశ్రయంలో కేంద్రం విఫలమైనా దానిపై దర్యాప్తు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. చంద్రబాబు శనివారం ఉండవల్లిలోని గ్రీవెన్స్ హాలులో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ)కు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రం అధికారాన్ని కేంద్రం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. హత్యాయత్నం జరిగిన ఎయిర్‌పోర్టు తమ పరిధిలో లేదని, కేంద్రం పరిధిలో ఉందని చెప్పి ఇప్పుడు కేంద్రం ఆధీనంలోని ఎన్‌ఐఏ విచారణను ఎలా తప్పుపడతారని ప్రశ్నించగా... ఎయిర్‌పోర్టులో భద్రత మాత్రమే కేంద్రం చూసుకోవాలని, అక్కడ శాంతిభద్రతలు విఫలమైతే వాటిపై తాము దర్యాప్తు చేస్తామన్నారు. రాష్ట్ర సార్వభౌమాధికారాన్ని కేంద్రం హరిస్తోందని ఆరోపించారు. తమ పరిధిలోని అంశాలపై కేంద్రం ఎలా జోక్యం చేసుకుంటుందని అన్నారు. రాష్ట్రాల వ్యవహారాల్లో ఎన్‌ఐఏ జోక్యం చేసుకుంటోందని గతంలో మోదీ విమర్శించారని, ఇప్పుడు ఆయనే ఏపీలోకి ఎన్‌ఐఏను పంపుతున్నారని మండిపడ్డారు. అందుకే సీబీఐకి సాధారణ సమ్మతిని వెనక్కి తీసుకున్నామని, అవినీతి ఆరోపణలు ప్రధానమంత్రిపైనా ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఎన్‌ఐఏ ఎవరని నిలదీశారు. దీనిపై కోర్టుకెళతామని, జాతీయ స్థాయిలో చర్చకు పెడతామని వెల్లడించారు.



ఎన్‌ఐఏ విచారణను ఉపసంహరించండి

ప్రధానమంత్రి మోదీకి సీఎం చంద్రబాబు లేఖ

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్‌ఐఏకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వును వెనక్కి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని సీఎం చంద్రబాబు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రధానమంత్రికి ఐదు పేజీల లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా, రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ కేసును ఎన్‌ఐఏ విచారణకు అప్పగించారని తప్పుపట్టారు.

కాంగ్రెస్ హయాంలో 50 మందిని చంపారు

రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్షం సహకరించలేదని చంద్రబాబు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పరిటాల రవి సహా 50 మందిని హత్య చేశారని ఆరోపించారు. రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని తమను విమర్శిస్తున్నారని, రాష్ట్ర బడ్జెట్ కూడా అంతలేదని చెప్పారు. తమ అవినీతిపై విచారణ జరిపి, జైల్లో పెడతామంటున్నారని పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఎప్పుడిస్తారో జగన్, కేసీఆర్, మోదీ కలిసి చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీ చూసి భయపడి పెన్షన్ పెంచామంటున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ చెప్పేవి నవ రత్నాలు కాదని, నవగ్రహాలని ఆరోపించారు.

మాది చిన్నపార్టీ

ఈబీసీ రిజర్వేషన్లు చేసే ముందు కేంద్రం ఎవరినీ సంప్రదించలేదని, ఏ రాష్ట్రంతోనూ మాట్లాడలేదని, ప్రజలను సిద్ధం చేయకుండా ఉన్నట్టుండి ఇలాంటివి ఎలా చేస్తారని చంద్రబాబు నిలదీశారు. కాపు రిజర్వేషన్ల గురించి తమ ప్రతిపాదనలను ఒప్పుకోలేదని, తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్ల గురిచి ఒప్పుకోలేదని కానీ ఈబీసీలకు ఇచ్చారని విమర్శించారు. తనకు ప్రధానమంత్రి పదవి వద్దని చెబుతున్నానని, గతంలో తీసుకోమన్నా తీసుకోలేదని, తమది చిన్న పార్టీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పింఛన్‌తో వృద్ధులకు గౌరవం

రెండు చేతులూ లేని దివ్యాంగులకు నెలకు రూ.10 వేల పింఛన్ ఇస్తామని సీఎం చెప్పారు. ఇళ్లు, ఫించన్లు, రేషన్ వందశాతం ఇవ్వగలిగామన్నారు. రూ.1,000 పింఛన్‌తో వృద్ధులను గౌరవిస్తున్నారని, ఇప్పుడు రూ.2000 పింఛన్‌తో వారిని చూసుకోవడానికి పోటీ పడతారని అన్నారు. ఏపీలో లోటు బడ్జెట్ ఉన్నా కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తేల్చిచెప్పారు. ఒకేరోజు రెండు పెద్ద సంస్థలు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని తెలిపారు. జిల్లా ప్రణాళికలను 21 నుంచి విడుదల చేస్తామని, త్వరలో రాష్ట్రస్థాయి ప్రణాళికను వెల్లడిస్తామన్నారు.

నెత్తుటి సిరాతో.. 'జిత్తుల' లేఖ

▶ మొదటి పేజీ తరువాయి

సీఎం అభివర్ణించడాన్ని తప్పుబడుతున్నారు. విమానాశ్రయాల్లో స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, విదేశీ చొరబాట్లపైనే ఎన్‌ఐఏ విచారణ జరపాలని చట్టంలో ఉందటూ చంద్రబాబు వక్రీకరిస్తూ అవాస్తవాలు చెప్పడం గమనార్హం. చిన్న కేసులు, ఆర్థికపరమైన కేసులు మినహా హత్యాయత్నాలు, హత్యల్లాంటి తీవ్రమైన కేసుల విచారణ ఎన్‌ఐఏ చేపట్టకూడదనడం చంద్రబాబుకే సాధ్యమని పరిశీలకులు ఎద్దేవా చేస్తున్నారు.

కేసును నీరుగార్చేలా సీఎం, డీజీపీ వ్యాఖ్యలు

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్టులో పక్కా ప్రణాళిక ప్రకారమే హత్యాయత్నం జరిగిందని కేసుపై తొలుత దర్యాప్తు జరిపిన సిట్ అధికారులు సైతం హైకోర్టుకు సమర్పించిన రిమాండ్ నివేదికలో పేర్కొన్నారు. అయితే ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే డీజీపీ, మంత్రులు, టీడీపీ నేతలు స్పందిస్తూ దీన్ని అభిమాని చేసిన దాడిగా చిత్రీకరిస్తూ వాస్తవాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణాన్ని వెలికితీసేందుకు కేంద్ర సంస్థతో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ న్యాయ పోరాటం చేసింది. సాక్షాత్తూ సీఎం చంద్రబాబు, డీజీపీ ఠాకూర్ కేసు విచారణను ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయడాన్ని నివేదించింది. కేంద్ర పౌర విమానయాన భద్రతా చట్టం, ఎన్‌ఐఏ చట్టాలను ఉటంకిస్తూ ఈ కేసు దర్యాప్తును కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అప్పగించాలని కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ కేంద్ర హోంశాఖ స్పందనను కోరింది. విమానాశ్రయంలో జరిగిన ఈ హత్యాయత్నం కేసును చట్ట ప్రకారం ఎన్‌ఐఏకు అప్పగిస్తున్నట్లు కేంద్ర హోం శాఖ కోర్టుకు తెలియచేయడంతో కుట్రదారులు ఆందోళన చెందుతున్నట్లు న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

ఎన్‌ఐఏ దర్యాప్తు చేయాల్సిందేనంటున్న చట్టం

నిజానికి విమానాశ్రయంలో హత్యాయత్నాలు, హత్యలు, దాడుల కేసు దర్యాప్తును రాష్ట్ర పోలీసులు చేపట్టకూడదని ఎన్‌ఐఏ చట్టం సెక్షన్ 6 స్పష్టం చేస్తోంది. ఇక విమానాశ్రయంలో ఏదైనా ఆయుధం, వస్తువుతో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడితే ఎన్‌ఐఏ విచారణ పరిధిలోకి వస్తాయని పౌర విమానయాన భద్రతా చట్టంలో ఉంది. అయితే కేంద్ర చర్యలు భారత సమాఖ్య వ్యవస్థ విధానానికి విరుద్ధమని చంద్రబాబు అవాస్తవాలు చెప్పడం సీఎం స్థాయిని దిగజార్చిందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలపై కేంద్రం ఎలా దర్యాప్తు చేపడుతుందని చంద్రబాబు తన లేఖలో ప్రధానిని ప్రశ్నించారు. విమానాశ్రయం కేంద్ర పరిధిలోని సంస్థ. అక్కడ జరిగిన హత్యాయత్నం కేసు విచారణ కేంద్ర ప్రభుత్వ పరిధిలోకే వస్తుందన్న విషయాన్ని చంద్రబాబు ఎందుకు గుర్తించలేదని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మాలేగావ్ అల్లర్ల కేసులో ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌పై ఎన్‌ఐఏ ఉన్నతాధికారి ఒకరు ఒత్తిడి తెచ్చారంటూ ఓ ప్రతికలో వచ్చిన వార్తను చంద్రబాబు ప్రస్తావిస్తూ ఎన్‌ఐఏ నిబద్ధతను ప్రశ్నించారు. మరి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై హత్యాయత్నం సానుభూతికోసమేనంటూ స్వయంగా చంద్రబాబుతోపాటు డీజీపీ బహిరంగ వ్యాఖ్యలు చేసిన తరువాత రాష్ట్ర పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు ఎలా నిర్వహిస్తారని నిపుణులు నిలదీస్తున్నారు. వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసు ఎన్‌ఐఏ విచారణ పరిధిలోకే వస్తుందని కేంద్ర పౌర విమానయాన భద్రతా చట్టం–1982, ఎన్‌ఐఏ చట్టాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. విమానాశ్రయాల్లో భద్రత, రక్షణకు విఘాతం కలిగించే నేరాలపై దర్యాప్తు బాధ్యత పూర్తిగా ఎన్‌ఐఏదేనని పౌర విమానయాన భద్రతా చట్టంలోని సెక్షన్ 3(ఎ), 5(ఎ)లు స్పష్టం చేస్తున్నాయి. విమానాశ్రయాల్లో భద్రతకు భంగం కలిగించే చర్యలు, హత్యాయత్నాలు, దాడులు తదితర కేసులను ఎన్‌ఐఏ విచారించాలని వివరంగా పేర్కొన్నారు. ఏదైనా విమానాశ్రయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా, ఉద్దేశపూర్వకంగా ఏదైనా ఆయుధాన్నిగానీ వస్తువునుగానీ ఉపయోగించిన కేసులను ఎన్‌ఐఏ విచారించాలి.

కుట్ర కోణాన్ని వెలికి తీసే సెక్షన్లను చేర్చకుండా...

ప్రతిపక్ష నేత జగన్‌పై హత్యాయత్నం కేసును ఎన్‌ఐఏ దర్యాప్తు చేయాలని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం తన కనుసన్నల్లో మెలిగే వారికి దీన్ని అప్పగించి వ్యూహాత్మకంగా విచారణను నీరుగార్చేందుకు యత్నించింది. 2018 అక్టోబరు 25 మధ్యాహ్నం 12.45 సమయంలో నిందితుడు శ్రీనివాసరావు హత్యాయత్నానికి ఒడిగట్టాడు. అయితే ప్రాథమిక విచారణ కూడా పూర్తికాకముందే అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటలకే డీజీపీ ఠాకూర్ విలేకరుల సమావేశం నిర్వహించి 'సానుభూతి కోసమే నిందితుడు శ్రీనివాసరావు జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డాడు' అని ప్రకటించేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మంత్రులు అదే మాట చెప్పుకొచ్చారు. సాయంత్రం 7 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ 'సానుభూతి కోసమే ఈ హత్యాయత్నం చేయించారు' అని బాధ్యతారాహిత్యంగా కేసు దర్యాప్తును ప్రభావితం చేసేలా ప్రకటన చేశారు. విమానాశ్రయంలోని తన రెస్టారెంట్‌లో నిందితుడికి ఏడాదికిపైగా ఆశ్రయం ఇచ్చిన టీడీపీ నేత హర్షవర్ధన్ చౌదరిని సిట్ అధికారులు సరిగా విచారించ లేదు. నిందితుడు శ్రీనివాసరావుకు ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్(ఏఈపీ) జారీకి అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ)కు సంబంధించి కూడా విశాఖ పోలీస్ కమిషనర్ తప్పుడు ప్రకటనలు చేశారు. ఈ హత్యాయత్నం వెనుక ఉన్న కుట్ర కోణాన్ని ఛేదించేందుకు అవసరమైన 'సెక్షన్ 120–బి' చేర్చనేలేదు. హత్యాయత్నం కేసులో అసలు సూత్రధారుల పాత్ర బట్టబయలు కాకుండా కేవలం శ్రీనివాసరావుకే పరిమితం చేసేలా ప్రభుత్వ ముఖ్యనేత ఆదేశాలతో పోలీసులు కథ నడపడం తెలిసిందే.

ఎన్‌ఐఏ అంటే ఎందుకంత భయం?

లేఖ ద్వారా దురుద్దేశాలను బాబు బయటపెట్టుకున్నారు : బొత్స



సాక్షి, హైదరాబాద్: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ)కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర సంస్థ ఈ కేసును దర్యాప్తు చేస్తుంటే చంద్రబాబుకు అంత భయం ఎందుకని నిలదీశారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నేతపై హత్యాయత్నం జరిగినా, తుదముట్టించినా కేంద్రం, ఇతర వ్యవస్థలు తలదూర్చరాదనే దురుద్దేశం చంద్రబాబు లేఖ ద్వారా వెల్లడవుతోందని మండిపడ్డారు. హత్యాయత్నం జరిగిన మరుక్షణం నుంచి ఘటనను చిన్నదిగా చూపిస్తూ తప్పుదోవ పట్టించేలా సీఎం హేళనగా మాట్లాడారని చెప్పారు. ప్రధానికి రాసిన లేఖలో జగన్‌పై హత్యాయత్నం జరిగిందని సీఎం స్పష్టంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఆ లేఖ చూసి అంతా నవ్విపోతారనే స్పృహ కూడా చంద్రబాబుకు లేదని దుయ్యబట్టారు. చంద్రబాబు లేఖలో భాష, వ్యవహారశైలిని తప్పుబట్టారు. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా పరిటాల రవి హత్య విషయంలో చంద్రబాబు అప్పట్లో జగన్‌పై నిందలు వేయడంతో ఎలాంటి సంకోచం లేకుండా సీబీఐతో దర్యాప్తు చేయించారన్నారు. 'జగన్‌పై హత్యాయత్నం జరిగింది విమానాశ్రయంలో... అక్కడ ఏం జరిగినా ఎన్‌ఐఏ దర్యాప్తు చేయాలని చట్టంలోనే ఉంది' అని బొత్స చెప్పారు. ప్రతిపక్ష నేతపై హత్యాయత్నం జరిగితే బాధ్యత వహించి సమాధానం చెప్పాల్సిన సీఎం లేఖలు రాస్తూ రాష్ట్ర ప్రభుత్వం పరువును తీశారని బొత్స విమర్శించారు. సీఎం నేరపూరిత ఆలోచనలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. జగన్‌పై హత్యాయత్నం చాలా తీవ్రమైన ఘటన కాగా అసలేమీ కాలేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆ రోజు తృటిలో ప్రమాదం తప్పిందని పోలీసు కమీషనరే చెప్పారన్నారు. చంద్రబాబు రాసిన లేఖ చూశాక నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదంటూ ఇంగ్లీషులో ఆయనకు అంత పరిజ్ఞానం లేదని, లేఖలోని కొన్ని అంశాలను ఈ సందర్భంగా బొత్స చదివి వినిపించారు. ఇది హత్యాయత్నం కాకుండా చిన్న అంశమే అయితే రాష్ట్ర పోలీసులు ఎఫ్ఐఆర్ పాయింట్ నెంబర్ 2లో ఐపీసీ 307 కింద కేసు ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. హత్యాయత్నం ఘటనలో భాగస్వామి కాబట్టే భయపడుతున్నారని.. చంద్రబాబు, లోకేష్, వెంకటేశ్వరరావు హస్తం ఉంది కాబట్టే భుజాలు తడుముకుంటున్నారని పేర్కొన్నారు. నిజంగా ఈ ముగ్గురి ప్రమేయం లేకపోతే ఎన్‌ఐఏ దర్యాప్తును స్వాగతించాలని బొత్స డిమాండ్ చేశారు.

పింఛన్ పెంపు నవరత్నాల ఎఫెక్టే...

తాము అధికారంలోకి రాగానే రూ.2 వేలు చొప్పున పింఛన్ ఇస్తామని ప్రతిపక్ష నేత జగన్ నవరత్నాల్లో ఏడాదిన్నర క్రితమే చెప్పారని బొత్స గుర్తు చేశారు. చంద్రబాబు తాజా ప్రకటన నూటికి నూరుపాళ్లు వైఎస్సార్‌సీపీ విజయమేనన్నారు.

ఏప్రిల్ 20 నుంచి ఎంసెట్

- ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి గంటా
- ఏప్రిల్ 26న ఐసెట్.. మే 6న ఎడ్‌సెట్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే వివిధ కామన్ ఎంట్రన్స్ టెస్టుల షెడ్యూల్ విడుదలైంది. మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం విజయవాడలో దీన్ని విడుదల చేశారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఎంసెట్ ఏప్రిల్ 20, 21, 22 తేదీల్లో జరగనుంది. అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశపరీక్ష ఏప్రిల్ 24న జరుగుతుంది. ఎంసెట్‌ను కాకినాడ జేఎన్టీయూ నిర్వహించనుంది. ఏపీ ఈసెట్ ఏప్రిల్ 19న జరుగుతుంది. అనంతపురం జేఎన్టీయూకి ఈ బాధ్యత అప్పగించారు. ఏపీ ఐసెట్ ఏప్రిల్ 26న జరగనుంది. ఎస్వీ యూనివర్సిటీ దీన్ని నిర్వహిస్తుంది. ఏపీ పీజీ సెట్ మే 1 నుంచి 5 వరకు జరుగుతోంది. దీని బాధ్యత ఆంధ్ర యూనివర్సిటీకి అప్పగించారు. ఏపీ ఎడ్‌సెట్‌ను మే 6న ఎస్వీయూ నిర్వహిస్తుంది. ఏపీ లా సెట్ మే 6న శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ చేపడుతుంది. ఏపీ పీఈ సెట్‌ను మే 5 నుంచి 15 వరకు నాగార్జున యూనివర్సిటీ నిర్వహిస్తుంది. అన్ని సెట్‌లను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు.

సంక్రాంతి తర్వాత చలి దూరం!

సాక్షి, విశాఖపట్నం: డిసెంబర్ రెండో వారం నుంచి రాష్ట్రాన్ని వణికించిన చలి సంక్రాంతి తర్వాత క్రమంగా తగ్గనుంది. గడచిన మూడు వారాలతో పోల్చుకుంటే ఇప్పటికే తగ్గుముఖం పట్టింది. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీలు పెరుగుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కొద్దిరోజుల క్రితం వరకు 3–5 డిగ్రీలు తక్కువగా రికార్డయ్యేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. పలుచోట్ల సాధారణంగానూ, కొన్నిచోట్ల సాధారణంకంటే 1–2 డిగ్రీలు మాత్రమే తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో చలి ప్రభావం పలుచోట్ల నామమాత్రంగానే ఉంటోంది. మరోవైపు ఉత్తరాదిలో కూడా చలి తీవ్రత తగ్గింది. అటునుంచి కూడా చలి గాలులు రావడం లేదు. ప్రస్తుతం రాష్ట్రం వైపు తూర్పు, ఆగ్నేయ గాలులు వీస్తుండటం చలి తగ్గుముఖం పట్టడానికి కారణమవుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాష్ట్రంలోకెల్లా అత్యల్పంగా జంగమహేశ్వరపురం, ఆరోగ్యవరంలలో 14 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. ఆదివారం కోస్తాంధ్రలో పొగమంచు కమ్ముకుంటుందని భారత వాతావరణ విభాగం శనివారం రాత్రి తెలిపింది.

చలి-పులి

రాష్ట్రం నమోదైన కనిష్ట ఉష్ణోగ్రతలు

ప్రాంతం	ఉష్ణోగ్రత
జంగమహేశ్వరపురం	14
అమరావతి	16
కళింగపట్నం	16
విశాఖపట్నం	17
అనంతపురం	17
నంద్యాల	17
కడప	17

ఎన్‌ఐఏ అదుపులోకి శ్రీనివాసరావు

- విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు
- అనంతరం హైదరాబాద్‌కు తరలించిన అధికారులు
- అక్కడ నుంచి విశాఖకూ తరలింపు?
- న్యాయవాది సమక్షంలో నిందితుడి విచారణ



విజయవాడ జైలు నుంచి శ్రీనివాస్‌ను విచారణకు తీసుకెళుతున్న ఎన్‌ఐఏ పోలీసులు

సాక్షి, అమరావతి బ్యూరో/లబ్బీపేట (విజయవాడ తూర్పు)/సాక్షి, విశాఖపట్నం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు జె. శ్రీనివాసరావును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) అధికారులు శనివారం తమ అదుపులోకి తీసుకున్నారు. వైఎస్ జగన్‌పై దాడి కేసు దర్యాప్తును హైకోర్టు ఆదేశాలతో చేపట్టిన ఎన్‌ఐఏ.. నిందితుడిని విచారించేందుకు అనుమతించాలని కోరుతూ శుక్రవారం విజయవాడ ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం విజయవాడ జిల్లా జైలులో ఉన్న శ్రీనివాసరావును ఎన్‌ఐఏ అధికారులు తమ అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించి అతడికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.నాంచారయ్య పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ నివేదికను అధికారులకు డాక్టర్ల బృందం అందజేసింది. కాగా, అవసరమైతే నార్కో ఎనాలసిస్ పరీక్షలకైనా తాను సిద్ధమేనని నిందితుడు చెప్పినట్లు అతని తరపు న్యాయవాది సలీం జైలు వద్ద మీడియాకు తెలిపారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేపట్టాలని న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారన్నారు.

విశాఖకు నిందితుడి తరలింపు?

నిందితుడు శ్రీనివాసరావును ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. ఎన్‌ఐఏ అధికారులు ఇందుకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారు. మరోవైపు.. విశాఖ ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించేందుకు శనివారం రాత్రి నిందితుడ్ని విశాఖకు తీసుకొస్తున్నట్లు అక్కడి పోలీసు ఉన్నతాధికారి 'సాక్షి'కి చెప్పారు. కానీ, రాత్రి వరకు అతనిని తీసుకురాలేదు. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత లేదా ఆదివారం ఉదయానికి తీసుకొస్తారని సమాచారం. విమానాశ్రయంలో టీడీపీ నేత హర్షవర్ధన్ చౌదరికి చెందిన ఫ్యూజన్ ఫుడ్స్ రెస్టారెంట్‌తో పాటు వీవీఐపీ లాంజ్‌లోకి నిందితుడ్ని తీసుకెళ్లి, ఘటన జరిగిన తీరుతెన్నులను ఎన్‌ఐఏ అధికారులు పరిశీలిస్తారని తెలుస్తోంది.

కస్టడీపై జోక్యం చేసుకోలేం

- శ్రీనివాసరావు న్యాయవాదులకు తేల్చిచెప్పిన ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టు
- ఎక్కడ విచారిస్తున్నారో చెప్పలేదంటూ లాయర్ల మెమో
- ఎప్పుడు, ఎక్కడ, ఎన్ని గంటలకు విచారిస్తున్నారో వారికి చెప్పండి
- ఎన్‌ఐఏ అధికారులకు కోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నానికి పాల్పడిన జునుపల్లి శ్రీనివాసరావును 7 రోజులపాటు ఎన్‌ఐఏ కస్టడీకి ఇస్తూ జారీచేసిన ఉత్తర్వుల్లో జోక్యానికి విజయవాడలోని ఎన్‌ఐఏ ప్రత్యేక న్యాయస్థానం నిరాకరించింది. నిందితుని వాదన విన్న తరువాతే కస్టడీకి ఇచ్చినట్లు ఎన్‌ఐఏ కోర్టు స్పష్టంచేసింది. అయితే, ఎన్‌ఐఏ కస్టడీలో ఉన్న శ్రీనివాసరావును కలిసేందుకు అతని న్యాయవాదులు సలీం, మట్టా జయకర్, కండెల వరప్రసాదరరావులను అనుమతించింది. ఎన్‌ఐఏ విచారించే సమయంలో శ్రీనివాసరావు కనిపించేంత దూరంలో ఉండొచ్చని ఈ న్యాయవాదులకు కోర్టు తెలిపింది. శ్రీనివాసరావును ఎక్కడ విచారిస్తున్నారు.. ఎప్పుడు విచారిస్తారు.. తదితర వివరాలను నిందితుడి తరపు న్యాయవాదులకు తెలియజేయాలని కోర్టు తెలిపింది. నిందితుని తరపున హాజరవుతున్నట్లు మెమో దాఖలు చేసిన వారు తప్ప మరొకరిని అనుమతించడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎ. పార్థసారథి శనివారం ఉత్తర్వులిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడు శ్రీనివాసరావును విజయవాడలోని జిల్లా జైలు నుంచి ఎన్‌ఐఏ అధికారులు శనివారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉంటే, శ్రీనివాసరావు వెంట తమనూ తీసుకెళ్లాలన్న తమ అభ్యర్థనను ఎన్‌ఐఏ అధికారులు పట్టించుకోలేదంటూ నిందితుని తరపు న్యాయవాదులు ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టులో శనివారం ఓ మెమో దాఖలు చేశారు. దీనిపై ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి పార్థసారథి విచారణ జరిపారు. తాము లేకుండా నిందితుణ్ణి కస్టడీలోకి తీసుకోవడంపై వారు అభ్యంతరం తెలిపారు. శ్రీనివాసరావును జైలులో కలిసేందుకుతమను జైలు అధికారులు అనుమతించలేదని వారు కోర్టుకు వివరించారు. వీటన్నింటి ద్వారా ఎన్‌ఐఏ అధికారులు కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించారని, నిందితుణ్ణి ఎక్కడ ఉంచారో కూడా తెలియజేయడం లేదన్నారు. అందువల్ల ఎన్‌ఐఏ అదనపు ఎస్పీకి నోటీసు జారీచేయడంతోపాటు జైలు వద్ద సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి, ఎన్‌ఐఏ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు ప్రతీరోజూ శ్రీనివాసరావును విచారించే సమయం, ప్రదేశం వివరాలను తెలియజేసేలా ఆదేశాలివ్వాలని అభ్యర్థించారు. వాదనలు విన్న న్యాయమూర్తి స్పందిస్తూ.. కస్టడీ ఉత్తర్వులకు సంబంధించి ఈ దశలో ఏ రకంగానూ జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. నిందితుణ్ణి ఎప్పుడు, ఎక్కడ, ఎన్ని గంటలకు విచారిస్తున్నారో అతని తరపు న్యాయవాదులకు తెలియజేయాలని ఎన్‌ఐఏకు ఆదేశాలు జారీచేశారు.

రైతులు స్వచ్ఛందంగా భూములివ్వాలి!



ఐకానిక్ బ్రిడ్జ్ డిజైన్

▶ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అమరావతి వచ్చే వారికి కూచిపూడి నాట్యంతో స్వాగతం పలికేలా ఈ ఐకానిక్ బ్రిడ్జిని.. కూచిపూడి నాట్య భంగిమలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీనికి కూచిపూడి ఐకానిక్ బ్రిడ్జిగా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే రాజధానిలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మిస్తామని చెప్పారు. అలాగే బ్రహ్మాండమైన మసీదు, చర్చిలు కూడా నిర్మిస్తామన్నారు. ఐకానిక్ బ్రిడ్జిని మూడు, నాలుగేళ్లలో నిర్మిస్తామంటే కుదరదని.. 15 నుంచి 18 నెలల్లోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. గతంలో తాను హైటెక్ సిటీని 14 నెలల్లో నిర్మించానని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌ను కూడా తానే అభివృద్ధి చేశానన్నారు. తాను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యి సెక్రటేరియట్‌కు వెళ్లినప్పుడు గోడలపై కిళ్లీలు ఊసి ఉండేవన్నారు. వాటిని శుభ్రం చేయించి సెక్రటేరియట్‌ను అభివృద్ధి చేయించానని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోని ఐదు అద్భుత నగరాల్లో అమరావతి ఒకటి అవుతుందన్నారు. అమరావతి అభివృద్ధికి కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అయినా ఐదేళ్లలో ఎవ్వరూ చేయలేనంత అభివృద్ధి చేశామని ప్రకటించారు. త్వరలోనే మచిలీపట్నం పోర్టుకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. సమావేశంలో మంత్రులు నారాయణ, దేవినేని ఉమా, ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని శ్రీనివాస్(నాని) తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఓటర్లు 3.69 కోట్లు

- తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికం.. విజయనగరం జిల్లాలో అత్యల్పం
- 2,520 మంది ప్రవాసాంధ్ర ఓటర్లు
- రాష్ట్రంలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం
- ఎస్ఎస్ఆర్–2019 తుది ఓటర్ల జాబితా ప్రకటించిన ఎన్నికల సంఘం
- నామినేషన్ల చివరి రోజు వరకూ కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం



ఎస్ఎస్ఆర్-2019 ప్రకారం రాష్ట్రంలో తుది ఓటర్లు

జిల్లా	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం	2014లో
శ్రీకాకుళం	10,35,623	10,28,460	247	20,64,330	19,80,673
విజయనగరం	8,58,327	8,75,222	118	17,33,667	17,17,919
విశాఖపట్నం	16,31,161	16,48,709	158	32,80,028	33,32,984
తూర్పుగోదావరి	19,94,639	20,18,747	384	40,13,770	37,65,487
పశ్చిమ గోదావరి	15,08,403	15,49,155	364	30,57,922	29,13,553
కృష్ణా	16,33,595	16,69,703	294	33,03,592	33,12,401
గుంటూరు	18,38,179	19,07,471	422	37,46,072	36,21,740
ప్రకాశం	12,43,411	12,51,823	149	24,95,383	24,71,912
నెల్లూరు	10,82,690	11,23,624	338	22,06,652	22,54,536
వైఎస్సార్	10,15,964	10,40,400	296	20,56,660	21,54,211
కర్నూలు	14,39,183	14,51,258	443	28,90,884	30,38,828
అనంతపురం	15,39,936	15,18,769	204	30,58,909	29,77,013
చిత్తూరు	15,03,477	15,21,401	344	30,25,222	30,21,729
మొత్తం	1,83,24,588	1,86,04,742	3,761	3,69,33,091	3,65,62,986

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల సంఖ్య 3,69,33,091కు చేరింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక సవరణ(ఎస్ఎస్ఆర్)–2019 అనంతరం తుది ఓటర్ల జాబితాను శుక్రవారం ప్రకటించింది. దీనిప్రకారం రాష్ట్రంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. తుది ఓటర్ల జాబితాలో 1,83,24,588 మంది పురుషులు, 1,86,04,742 మంది మహిళలు, 3,761 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వీరిలో 2,520 మంది ప్రవాసాంధ్ర(ఎన్ఆర్ఐ) ఓటర్లు కూడా ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించినందున ఎస్ఎస్ఆర్–2019 తుది ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి(సీఈఓ) కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఓటర్ల జాబితాలో ప్రజలు తమ పేరు ఉందో లేదో వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని, ఎవరి పేర్లయినా లేకపోతే నమోదు కోసం ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ముఖ్య ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా సూచించారు. ఓటర్ల నమోదు కోసం ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్ (నేరుగా) గానీ ఫారం–6 సమర్పించవచ్చని పేర్కొన్నారు. నామినేషన్ల చివరి రోజు వరకూ అర్హులు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

- ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,74,58,240 మంది పురుషులు, 1,77,33,676 మంది మహిళలు, 3,344 మంది ట్రాన్స్‌జెండర్లు కలిపి మొత్తం 3,51,95260 మంది ఓటర్లు ఉండగా ఎస్ఎస్ఆర్–2019 తుది జాబితాకు వచ్చేసరికి 1,83,24,588 మంది పురుషులు, 1,86,04,742 మంది మహిళలు, 3,761 మంది ట్రాన్స్‌జెండర్లు కలిపి మొత్తం ఓటర్ల సంఖ్య 3,69,33,091కి పెరిగింది.
- ప్రవాసాంధ్ర ఓటర్ల సంఖ్య ముసాయిదా ఓటర్ల జాబితాలో 15 మాత్రమే ఉండగా, తుది జాబితాకు వచ్చే సరికి 2,520కి చేరింది.
- తుది ఓటర్ల జాబితాలో 18–19 మధ్య వయసుకలు 5,39,804 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 3,11,059 మంది, మహిళలు 2,28,625 మంది, ట్రాన్స్‌జెండర్లు 120 మంది ఉన్నారు.
- తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 40,13,770 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా విజయనగరం జిల్లాలో 17,33,667 మంది ఓటర్లు ఉన్నారు.
- శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో మాత్రమే మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మిగిలిన 11 జిల్లాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉండడం గమనార్హం.
- ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన తర్వాత 21,24,525 మంది కొత్తగా ఓటర్ల జాబితాలో చేరగా, 3,86,694 మంది పేర్లను తొలగించారు.
- ముసాయిదా జాబితా ప్రకటన తర్వాత 18–19 వయస్కులు 5,03,516 మంది ఓటర్లుగా నమోదయ్యారు.

వద్దమ్మా.. మాకు ఆడ పిల్ల!

- ఐదో కాన్పులోనూ ఆడ శిశువు ..
- ఐసీడీఎస్ అధికారులకు అప్పగించిన గిరిజన దంపతులు

బల్మూర్ (అచ్చంపేట): మగ సంతానం కోసం ఆ తల్లిదండ్రులు నలుగురు పిల్లలను కన్నారు.. అయితే ఐదో కాన్పులోనూ ఆడ శిశువే జన్మించడంతో వదిలించుకోవాలనుకున్నారు. ఈ మేరకు కన్న పేగు బంధాన్ని కూడా కాదనుకుని అంగన్‌వాడీ టీచర్‌కు సమాచారమిచ్చారు. అంగన్‌వాడీ సిబ్బంది ఎంత నచ్చచెప్పినా ఆ దంపతులు వినకపోవడంతో చివరకు శిశువును శిశు సంరక్షణ గృహానికి చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని బాణాల గ్రామానికి చెందిన రామావత్ దస్లీ–నిరంజన్ దంపతులకు ఇది వరకే నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. ఇందులో ఓ కూతురు అనారోగ్యంతో కన్నుమూసింది. ఆ తర్వాత మళ్లీ గర్భం దాల్చిన దస్లీ శనివారం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మళ్లీ ఆడ శిశువుకే జన్మనిచ్చింది. దీంతో ఇప్పటికే ఉన్న ముగ్గురు ఆడ పిల్లలకు తోడు ఈ శిశువు భారం మోయలేమని గ్రామ అంగన్‌వాడీ టీచర్ అనితకు సమాచారం ఇచ్చారు. దీంతో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఇతర సిబ్బంది ఆస్పత్రికి చేరుకుని దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చినా వారు వినలేదు. దీంతో శిశువును మహబూబ్‌నగర్‌లోని శిశు సంరక్షణ గృహం అధికారులకు అప్పగించారు.

జోయాలుక్కాస్‌లో అంతర్జాతీయ ఆభరణాల ప్రదర్శన

ఈనెల 27 వరకు నిర్వహణ




జోయాలుక్కాస్‌లో అంతర్జాతీయ జ్యువెలరీ ప్రదర్శన ప్రారంభిస్తున్న దీప్తి

లబ్బీపేట (విజయవాడ తూర్పు): జోయా లుక్కాస్‌లో రెండో అంతర్జాతీయ బంగారు, వజ్రాభరణాల ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని జోయాలుక్కాస్ షోరూమ్‌లో అంతర్జాతీయ ఆభరణాల ప్రదర్శనను బిగ్‌బాస్–2 ఫేమ్ నల్లమోతు దీప్తి లాంఛనంగా ప్రారంభించారు. ప్రదర్శన ఈనెల 27 వరకు కొనసాగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక అరుదైన బంగారు ఆభరణాలు ప్రదర్శనలో ఉంచారు. జోయాలుక్కాస్ గ్రూప్ రిటైల్ మేనేజర్ రాజేష్ కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, విజయవాడలో తాము కనీవినీ ఎరుగని అద్భుతమైన ఆభరణాలు ప్రదర్శనకు ఉంచామన్నారు. ఆభరణాలు రూపొందించడంలో పేరెన్నికగల తయారీదారుల నిపుణతతో ఆవిష్కరించిన అనేక రకాల నగలు కనువిందు చేస్తున్నాయన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో అనేక ఆభరణాలు తెలుగింటి ఆడపడుచుల కోసం ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో జోయాలుక్కాస్ మేనేజర్ సిజో జోసెఫ్, కార్పొరేటర్ చోడిశెట్టి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గంటా ఊర్లోనే అందరికీ సంక్రాంతి!

- వివాదాస్పదమవుతున్న ప్రకాశం జిల్లా విద్యాశాఖ ఆదేశాలు
- 15న కామేపల్లికి ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తరలి రావాలని హుకుం



మంత్రి గంటా సోదరుడి పేరుతో టీచర్లకు అందిన ఆహ్వాన పత్రిక

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: సంక్రాంతి పండుగకు కుటుంబ సభ్యులతో కలిసి సొంత గ్రామాలకు వెళ్లి సరదాగా గడుపుదామని సంబరపడ్డ అధికారులు, ఉపాధ్యాయులను ప్రకాశం జిల్లా విద్యాశాఖ ఆదేశాలు నివ్వెరపోయేలా చేశాయి. సంక్రాంతి పండుగనాడు సొంత ఊళ్లలో కాకుండా మంత్రి గంటా శ్రీనివాసరావు సొంత గ్రామం ప్రకాశం జిల్లాలోని కామేపల్లికి తరలివచ్చి సంక్రాంతి సంబరాల్లో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖాధికారి హుకుం జారీ చేశారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకుని కామేపల్లికి రావాలని ఆయన శనివారం ఉదయం 7 గంటలకే ఈ మెసేజ్ పెట్టారు. ఈ మెసేజ్ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ చేరింది. అందులో పండుగ సందర్భంగా కామేపల్లిలో రంగోలి, పాటలు, డ్యాన్స్, ముగ్గుల పోటీలు నిర్వహించి పిల్లలకు, ఉపాధ్యాయులకు బహుమతులు ఇస్తారని పేర్కొన్నారు. దీనికోసం మంత్రి గంటా సోదరుడు, విద్యా శాఖను అన్నీ తానై నడిపిస్తున్న గంటా చిరంజీవి ఏకంగా ఆహ్వాన పత్రికలను ముద్రించి పంచిపెట్టడం గమనార్హం. మంత్రి తీరుపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. బహిరంగంగా విమర్శలు చేయలేక మీడియా కార్యాలయాలకు ఫోన్లు చేసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

పడకేసిన మురుగు కాలువల పనులు

- గుంటూరు ఘటన నుంచి పాఠాలు నేర్వని ప్రభుత్వం
- ప్రభుత్వ పెద్దల అస్మదీయ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- 2018–19లో లక్ష్యం 17,252.78.. పూర్తయ్యింది 8,788.69 కిలోమీటర్లే..

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నగరాలు, పట్టణాల్లో మురుగు నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగు నీటి కాలువల నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వ పెద్దలకు కావాల్సిన కాంట్రాక్టు సంస్థలే ఈ పనులను దక్కించుకోవడంతో అధికారులు కూడా గట్టిగా అడిగే సాహసం చేయలేకపోతున్నారు. డ్రైనేజీ పనులు ఏళ్ల తరబడి కొనసాగుతండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంటూరులో ఏడాది క్రితం రక్షిత మంచినీటిలో కలుషిత నీరు కలిసి 12 మంది మృత్యువాత పడ్డారు. శిథిలావస్థకు చేరిన పైప్‌లైన్లు, పక్కా డ్రెయిన్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నామని ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. ఆ మేరకు ప్రతిపాదనలు పంపాలంటూ ఇంజినీర్లను ఆదేశించింది. కొంతకాలం హడావుడి చేసి, ఆ తర్వాత పూర్తిగా మర్చిపోయింది.



విజయవాడలో ఆలస్యంగా సాగుతున్న యల్‌యన్‌టి వర్క్స్

నిధులున్నా నిర్లక్ష్యమేనా?

ప్రస్తుత(2018–19) ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 17,252.78 కిలోమీటర్ల మేర మురుగు నీటి పారుదల కాలువలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. కానీ, ఇందులో ఇప్పటిదాకా కేవలం 8788.69 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ల నిర్మాణాలు జరిగాయి. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్, అనంతపురం, కర్నూలు తదితర నగరాల్లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసినా, నిర్మాణ సంస్థల నిర్వాకం వల్ల పనులు ముందుకు సాగడం లేదు. పామిడి, మడకశిర, డోన్, మైదుకూరు, గిద్దలూరు మున్సిపాల్టీల్లో నిర్దేశిత లక్ష్యంలో 20 శాతం లోపే పనులు జరిగాయి. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ సొంత జిల్లా నెల్లూరులోనూ పనులు 18 శాతం లోపే జరగడం గమనార్హం. ఈ పనులను దక్కించుకున్న ప్రముఖ కాంట్రాక్టు సంస్థలు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు సబ్ లీజ్‌కు ఇస్తున్నాయి. ప్రముఖ సంస్థలు ప్రభుత్వం నుంచి బిల్లులు పొందినా, చిన్న చిన్న కాంట్రాక్టర్లకు నగదు చెల్లింపులు చేయడం లేదు. దీంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి.

అన్ని రంగాలపై అవగాహన పెంచుకోవాలి

ముస్లింలకు మంత్రి ఫరూక్ పిలుపు

సాక్షి, అమరావతి: ముస్లింలకు అన్ని రంగాలపై పూర్తిస్థాయిలో అవగాహన లేదని.. అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ చెప్పారు. విజయవాడలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ ఫోరం ఫర్ ముస్లిమ్ రైట్స్ నిర్వహించిన ముస్లిమ్ సాధికార రాష్ట్ర సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా, ఎమ్మెల్సీ ఎంఏ షరీఫ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ జలీల్‌ఖాన్, చాంద్‌బాషా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా, ఏపీ మైనార్టీస్ కమిషన్ చైర్మన్ ఎస్‌ఎం జియావుద్దీన్, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ హిదాయత్, ఉర్దూ అకాడమి చైర్మన్ ఎండీ నౌమన్ మాట్లాడారు.

అలరించిన కచ్ఛపీ నాదయజ్ఞం



వీణానాదంలో వైణికులు

రాజమహేంద్రవరం కల్చరల్: సరస్వతీదేవి చేతిలోని వీణ పేరు కచ్ఛపి. తూర్పుగోదావరి జిల్లా, ధవళేశ్వరానికి చెందిన శ్రీరాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో గోదావరీ తీరానగల సరస్వతీ ఘాట్ కళా వేదికపై శనివారం కచ్ఛపీ నాదయజ్ఞం పేరిట 125 మంది వైణికులతో వీణానాదం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మహిళలు, ఒకే ఆహార్యంతో, ఒకే వేదికపై వినిపించిన ఈ వీణానాదం సంగీతాభిమానులను అలరించింది. ఈ సందర్భంగా పూర్ణదీక్షాపరుడు డాక్టర్ కొమాండూరి కల్యాణ వేంకటేశ్వరస్వామి ప్రవచనం, రాజహంస డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి దంపతులకు గురుపూజోత్సవం నిర్వహించి ఘనంగా సత్కరించారు. 'సంగీత, నాట్యవైణిక సుధాకర' బిరుదాంకితుడు డాక్టర్ గోరుగంతు బదరీనారాయణ కార్యక్రమాని నిర్వహించారు.

నీల్గాయి వేట కేసులో ఫారెస్ట్ ఆఫీసర్ అరెస్ట్

సాక్షి, హైదరాబాద్: నిర్మల్ జిల్లా పెంబి అటవీ రేంజ్ అధికారి హఫీజుద్దీన్‌ను శనివారం నిర్మల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పెంబి అడవుల్లో పెద్దపులిని చంపిన కేసులో నిందితుడైన గుగ్లావత్ ప్రకాశ్ ఇంట్లో డిసెంబర్ 31న 10 కిలోల నీల్గాయి మాంసాన్ని అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ కేసులో నీల్గాయిని వేటాడినా, మాంసాన్ని ఇంట్లో పెట్టుకున్నా నిందితుడిపై ఎఫ్‌ఆర్‌వో హఫీజుద్దీన్ కేసు పెట్టలేదని, ఎలాంటి రికార్డూ రాయలేదని అటవీశాఖ గుర్తించింది. ఎఫ్‌ఆర్‌వో, ఇతర సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించారని అటవీశాఖ తేల్చింది.

ఖర్చు లేని సాగుకు రూ.వేల కోట్ల అప్పు!

- కెఎఫ్‌డబ్ల్యు బ్యాంకు నుంచి రూ.2,046 కోట్ల అప్పు కోసం సర్కారు సిద్ధం
- కేంద్రానికి ప్రతిపాదనలను పంపేందుకు అనుమతిస్తూ జీవో జారీ
- జీరో బడ్జెట్ సాగు పేరుతో శిక్షణ కోసం భారీ వ్యయం సరికాదన్న ఆర్థిక శాఖ



వ్యవసాయ శాఖ జారీ చేసిన జీవో

సాక్షి, అమరావతి: పెట్టుబడి లేని వ్యవసాయం (జీరో బడ్జెట్ ప్రకృతి సాగు) ముసుగులో అప్పులు చేస్తూ రైతులకు శిక్షణలు, సదస్సులు, ఈవెంట్ల పేరుతో ప్రభుత్వ పెద్దలు భారీగా కమీషన్లు కాజేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ప్రకృతి సాగు కోసం శిక్షణలు, భోజనాలు, సామర్థ్యం పెంపు పేరుతో కేంద్రం నుంచి వివిధ పథకాల కింద అందే రూ.100 కోట్లను వ్యయం చేసినా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని వ్యవసాయ శాఖ అధికారులు పెదవి విరుస్తున్నారు.

కేంద్రం అనుమతి కోసం ప్రతిపాదనలు: ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో అమెరికా వెళ్లిన సమయంలో కెఎఫ్‌డబ్ల్యు డెవలప్‌మెంట్ బ్యాంకుతో రూ.16,000 కోట్ల అప్పు చేసేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా తొలిదశలో బ్యాంకు నుంచి రూ.2,046 కోట్ల అప్పు కోసం వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపడంపై ఆర్థిక శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జీరో బడ్జెట్ అంటూ ప్రకృతి వ్యవసాయం పేరుతో శిక్షణలు, సదస్సుల కోసం రూ.వేల కోట్ల అప్పులు చేయడం తగదని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ అప్పుల వల్ల ఎలాంటి ఉత్పాదకత, సంపద సమకూరడం లేదని పేర్కొంది. అయితే ఈ అప్పు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఒత్తిడి తేవడంతో వ్యవసాయ శాఖ తొలిదశలో రూ.2,046 కోట్ల అప్పును కెఎఫ్‌డబ్ల్యు బ్యాంకు నుంచి తీసుకోవడానికి అనుమతిస్తూ బుధవారం జీవో జారీ చేసింది. కెఎఫ్‌డబ్ల్యు నుంచి అప్పు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపాల్సిందిగా జీవోలో స్పష్టం చేశారు.

రసాయన ఎరువుల అవసరం ఏముంది?

ఏపీలో లక్షల ఎకరాల్లో జీరో బడ్జెట్‌తో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నామని, రైతులు పెద్ద ఎత్తున ఈ పథకంలో చేరుతున్నారంటూ ప్రతిపాదనలను పంపుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎరువులు, పురుగుమందుల కోటాను తగ్గించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యవసాయశాఖ అధికారుల్లో వ్యక్తమవుతోంది. లక్షల ఎకరాలను ప్రకృతి వ్యవసాయంలోకి మారిస్తే రసాయన ఎరువులు అవసరం ఏముందని కేంద్రం ప్రశ్నిస్తే ఏం చేయాలని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం పేరుతో రైతులను బస్సుల్లో తరలిస్తూ శిక్షణ కింద రూ.వందల కోట్లను స్వచ్ఛంద సంస్థలకు దోచి పెడుతూ కమీషన్లు కాజేస్తున్నారని వ్యవసాయ శాఖ ఉద్యోగులే వ్యాఖ్యానించడం గమనార్హం.





గండిక్షేత్రంలో ఆంజనేయస్వామి చిత్రపటాన్ని వైఎస్ జగన్‌కు అందజేస్తున్న ఆలయ అధికారులు, బెస్తవారిపల్లెలోని మదర్సాలో ప్రార్థనలలో పాల్గొన్న జగన్, ముస్లిం మత పెద్దలు.. చిత్రంలో మాజీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలలో పాల్గొన్న జగన్

పోటెత్తిన పులివెందుల

వందలాది వాహనాల్లో తరలివచ్చిన అభిమానులు

సాక్షి ప్రతినిధి కడప: పద్నాలుగు నెలలపాటు జరిగిన ప్రజాసంకల్ప యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి సొంత నియోజకవర్గం వైఎస్సార్ జిల్లా పులివెందులకు వచ్చిన రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు స్థానిక ప్రజలు పోటెత్తారు. తండోపతండాలుగా తరలివచ్చారు. అసలే పులివెందులకు ముద్దుబిడ్డ.. మధ్యలో హత్యాయత్నం ఘటన.. ఆపై పద్నాలుగు నెలల నిరీక్షణ అనంతరం ఆయన రాకతో మిద్దె, మేడా, చెట్టు, పుట్ట అనే తేడా లేకుండా జనం ఎగబడ్డారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చికి వైఎస్ జగన్ వెళ్తున్నారని తెలుసుకున్న పులివెందుల వాసులు అధిక సంఖ్యలో చేరుకోవడంతో ఇసుకేస్తే రాలనట్లుగా ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. ఆర్టీసీ బస్టాండ్ నుంచి సీఎస్ఐ చర్చి వరకు భారీగా ప్రజానీకం చేరుకున్నారు. దీంతో అభిమాన తరంగానికి ముగ్ధుడైన జననేత తన వాహనం నుంచి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. దారిపొడవునా చిరునవ్వులతో పలకరిస్తూ చర్చికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణాసంచా పేలుస్తూ, భారీ ఊరేగింపు చేపట్టారు. అప్పటికే చర్చికి చేరుకున్న వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతీరెడ్డి, వైఎస్ ప్రమీలమ్మ, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధుసూధనరెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి తదితర వైఎస్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడ నుంచి గండి ఆంజనేయస్వామి దర్శనానికి బయల్దేరారు. అభిమానులు అడుగడుగునా కాన్వాయ్‌ని ఆపడంతో ఎంతో ఓపిగ్గా వారిని పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ముందుకు కదిలారు. ఈ క్రమంలో బెస్తవారిపల్లె సమీపంలో ఉన్న మదరసా విద్యార్థులు, అక్కడి ముస్లిం మతపెద్దలు రోడ్డుపైకి వచ్చి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించిన మదరసాలోకి వచ్చి వెళ్లాలని అభ్యర్థించారు. వారి ఆహ్వానాన్ని మన్నించిన వైఎస్ జగన్ లోపలికి వెళ్లగా మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

గండి అంజన్నను దర్శించుకున్న వైఎస్ జగన్

అక్కడ నుంచి ప్రసిద్ధ గండి క్షేత్రంలోని ఆంజనేయస్వామిని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు పూర్ణఫలంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండి దేవస్థానం ప్రధాన అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గండి ఆంజన్న ఆశీస్సులు పొందిన ఆయన అక్కడ నుంచి ఇడుపులపాయకు బయల్దేరారు.




పులివెందులలోని వెంకటేశ్వరటెంపుల్ నుంచి పూలంగళ్ల సర్కిల్ వరకు జన సంద్రం మధ్య వైఎస్ జగన్ కాన్వాయ్.. (ఇన్‌సెట్‌లో) ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

14 నెలల అనంతరం వైఎస్సార్ ఘాట్‌కు..

ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించే ముందు 2017 నవంబరు 6న తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన వైఎస్ జగన్.. పాదయాత్ర ముగింపు అనంతరం, 14 నెలలు తర్వాత శనివారం కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి మరోసారి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అప్పట్లో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని అక్కడ నుంచి నేరుగా కడప పెద్దదర్గా, పులివెందుల సీఎస్ఐ చర్చి, గండి క్షేత్రంలో ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్ర ముగిశాక అదే క్రమంలో తిరిగి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా, ఇడుపులపాయలో శనివారం చేపట్టిన ప్రార్థనల్లో తల్లి వైఎస్ విజయమ్మ, సోదరి షర్మిలమ్మ, సతీమణి వైఎస్ భారతీరెడ్డి, మాజీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఎస్‌బి అంజాద్‌బాషా, రాజంపేట, కడప పార్లమెంటు అధ్యక్షులు ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, కె సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, కమలాపురం సమన్వయకర్త దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు

ఇదిలా ఉంటే.. రాష్ట్రంలోని ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్ జిల్లాలలోని అనేకమంది నాయకులు వందలాది వాహనాల్లో తరలివచ్చి వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రకాశం జిల్లాలోని కనిగిరి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా వచ్చి చేరారు. ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గఫార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం సతీష్, రాష్ట్ర ముదిరాజు సంఘ ప్రధాన కార్యదర్శి ఈర్ల గురవయ్య, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ గౌరవాధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్లు తదితరులతోపాటు వందలాది మంది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్ జగన్ అందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ జిల్లా రాయచోటి, జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు భారీ కాన్వాయ్‌తో వచ్చి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సంబేపల్లె మాజీ జెడ్పీటీసీ, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జి.ఉపేంద్రారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఎంపీటీసీ లక్ష్మీదేవమ్మ తదితరులూ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చిదంబరరెడ్డి, వెంకటరమణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిలు కూడా ఉన్నారు. అలాగే, జమ్మలమడుగు నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100కు పైగా వాహనాల్లో వచ్చి పార్టీలో చేరారు. మాజీమంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పీపీ నాగిరెడ్డి పాల్గొన్నారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సమన్వయకర్త మల్లికార్జునరెడ్డి నేతృత్వంలో కూడా మాజీ ఎంపీపీ శివరామిరెడ్డి తన అనుచరులతో చేరారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి దాదాపు 200 వాహనాల్లో తన అనుచరులతో ఇడుపులపాయ వచ్చారు. మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు కూడా వందలాది తమ అనుచరులతో పార్టీలో చేరారు.

మీ ఆశీస్సులు ఎల్లప్పుడు తోడుండాలి: వైఎస్ జగన్

కాగా, పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించే ముందు రోజు మీ అందరి దీవెనలు, ప్రార్థనలవల్లే దాదాపు 3650 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయగలిగానని చెప్పారు. కలకాలం మీ ఆశీస్సులు, ప్రార్థనలు నాకు, మా కుటుంబానికి తోడుండాలని ఆకాంక్షించారు.

బీజేపీ – ఆరెస్సెస్‌లతో

బాబు మార్క్ గేమ్స్!



సాక్షి ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ: ప్రధాని మోదీపై, బీజేపీపై ఎక్కడలేని విషం కక్కుతున్నట్లు నటిస్తున్న చంద్రబాబు.. తెరవెనక మాత్రం ఎన్డీయేతో దోస్తీ కోసం తహతహలాడుతున్నారు. ఎన్డీయేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సారథ్యంలో కూటమి ఏర్పాటుచేస్తానంటూనే.. బీజేపీతో లోపాయకారి సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఏకకాలంలో ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలతో సంబంధాలు నెరుపుతున్న విషయం ఇప్పుడు దేశరాజధానిలో హాట్‌టాపిక్‌గా మారింది. తాను బీజేపీకి వ్యతిరేకం కాదని, ప్రధాని మోదీకి మాత్రమే వ్యతిరేకినంటూ ఆ నేతలతో బాబు పేర్కొన్నారు. ప్రధాని అభ్యర్థిగా మోదీని మారుస్తానంటూ ఎన్డీయేకు మద్దతిచ్చేందుకు తనకెలాంటి ఇబ్బంది లేదన్నారు. ఆర్థిక మంత్రి జైట్లీ, హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జలవనరుల మంత్రి గడ్కరీతో చంద్రబాబు మంతనాలు జరిపిన విషయాన్ని బీజేపీ వర్గాలే ధ్రువీకరించాయి.

ఆరెస్సెస్ నేతలలో సమావేశం

రాందేబ్ బాబాకు సంఘ్ పరివార్‌తో ఉన్న సత్సంబంధాలను దృష్టిలో ఉంచుకుని కొందరు ఆరెస్సెస్ ముఖ్యనేతలతోనూ బాబు చర్చించిన విషయం కూడా బట్టబయలైంది. వచ్చే ఎన్నికల్లో మోదీ బదులు గడ్కరీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే బాగుంటుందని.. ఆరెస్సెస్ నేతలతో సమావేశంలో పేర్కొన్నారని ఆరెస్సెస్ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు ఈ సమావేశాల ప్రభావంతోనే.. మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి తర్వాత గడ్కరీ వ్యాఖ్యానించారనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు కుట్రలను పసిగట్టిన ఆరెస్సెస్.. నష్ట నివారణ చర్యలకు రంగంలోకి దిగింది. గడ్కరీని హెచ్చరించింది. అసహ్యకరమైన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుతో జాగ్రత్తగా ఉండాలని బీజేపీ నేతలకు, శ్రేణులకు స్పష్టం చేసింది. ఆయనతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి పొత్తుండదని నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి స్పష్టమైన సందేశాలు జారీఅయ్యాయి. 'బాబు వ్యవహారం సాగదీస్తే.. బీజేపీలో చిచ్చురేగే ప్రమాదం ఉందని సంఘ్ సకాలంలో గుర్తించింది. దేశంలో ఆయనంత అవకాశవాద రాజకీయనాయకుడిని చూడలేదు' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

ఇదేనా సహజ మిత్రత్వం

చంద్రబాబు ఎన్డీయేను వీడినా ఆయన తమకు సహజ మిత్రుడని పార్లమెంట్‌లో ప్రకటించిన హోంమంత్రి రాజనాథ్ సింగ్ ద్వారా చంద్రబాబు మొదట రాయబారం నడిపారు. ఎన్డీయే నుంచి బయటపడేందుకు మోదీ వైఖరే కారణమని.. బీజేపీ పట్ల తనకెలాంటి వ్యతిరేకతా లేదని చెప్పుకున్నారు. పనిలో పనిగా జైట్లీని కలిసి బీజేపీ పట్ల తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల తరువాత మోదీని మారిస్తే బీజేపీకి మద్దతు ఇస్తానని భరోసా ఇచ్చారు. అయితే, ఈ విషయంలో తాము చేయగలిగిందేమీ లేదని ఈ ఇద్దరు నేతలు స్పష్టం చేశారు. దీంతో వీరితో లాభం లేదని గ్రహించి ఆరెస్సెస్ వైపు దృష్టి మళ్లించారు. కేంద్ర మంత్రి గడ్కరీ ద్వారా కథ నడిపించాలని చూశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయేకు మెజారిటీకి సీట్లు తక్కువైతే.. ఆయా పార్టీల మద్దతు కూడగడుతానని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే మోదీపై గడ్కరీ వ్యాఖ్యలు చేయడం.. పార్టీ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఈలోపే.. గడ్కరీ సాయంతో చంద్రబాబు ఒకరిద్దరు ఆరెస్సెస్ నేతలతో సమావేశమై.. తన మనోగతం పంచుకున్నారు. ప్రత్యేకమైన పరిస్థితుల్లోనే బీజేపీకి దూరంగా ఉండాల్సి వస్తోందని, ఎన్నికల తర్వాత తాను ఎన్డీయేతో ఉంటానని చెప్పారు. 'ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ కాంగ్రెస్‌తో చేతులు కలిపాడు. ఎటొచ్చి మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందేమోనని లోపాయికారిగా మా పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నాడు. అంతటితో ఆగకుండా మా పార్టీలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు' అని ఆ జాతీయ ప్రధాన కార్యదర్శి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సమయం వచ్చినప్పుడు ఆయన వ్యవహారాన్ని బయటపెడ్తామని.. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను పూసగుచ్చినట్లు వివరించారు.

రాందేవ్ బాబా పరిచయాన్ని వాడుకుని..

యోగా గురు రాందేవ్ బాబాతో తనకున్న పరిచయాన్ని చంద్రబాబు చాలా బాగా వాడుకున్నారు. కొన్ని సీట్లు తక్కువైనా..వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎన్డీయేనే అధికారంలోకి వస్తుందని దాదాపు అన్ని ప్రీపోల్ సర్వేలు చెబుతున్న నేపథ్యాన్ని ఉదహరిస్తూ.. నేనున్నానంటూ బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నాలు చేశారు. ఈ కారణంగానే బాబా రాందేవ్ ద్వారా సంఘ్‌పరివార్‌లో ఒకరిద్దరితో మాట్లాడారని, మోదీ కాకుండా మరెవరైనా ప్రధాని అభ్యర్థి అయితే ఎన్డీయేకు మెజారిటీ వస్తుందని అన్నారని ఆర్ఎస్ఎస్ వర్గాలు వెల్లడించాయి. దీంతో చంద్రబాబు సాగిస్తున్న లోపాయికారి మంతనాలకు స్వస్తి చెప్పాలని.. ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి బీజేపీ కీలక నేతలకు సందేశం అందింది. 'టీడీపీతో బీజేపీకి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి' అనేది ఆ సందేశం సారాంశం. బీజేపీలో ఒకప్పుడు చక్రం తిప్పిన ఓ నేత.. చంద్రబాబుకు లోపాయికారి మద్దతు ఇచ్చినట్లు ఆరెస్సెస్ గుర్తించింది. బీజేపీ క్రమశిక్షణకు మారుపేరని, ఈ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో చంద్రబాబు జోక్యం సరికాదంటూ.. బీజేపీ సీనియర్ నేతలు ఇటీవల పార్టీ సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడ్డారని సమాచారం.

కాంగ్రెస్‌లోనూ చర్చ

బీజేపీ అగ్రనేతలు కొందరితో చంద్రబాబు రహస్య మంతనాలు జరుపుతున్న విషయం కాంగ్రెస్ నేతలకు తెలిసింది. దీనిపై హస్తం పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ విషయంలో ఎవరూ బహిరంగ వ్యాఖ్యలు చేయవద్దని ఆ పార్టీ నాయకత్వం ఆదేశించింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాదన్న విషయం అర్థమైన చంద్రబాబు.. ఏపీలో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకో వద్దన్న ఆలోచనలో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికి విడివిడిగా పోటీ చేస్తే బాగుంటుందన్న వాదన వినిపిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ డోలాయమానంలో పడింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో బాబు వైఖరి ఏమిటన్నదానిపై కాంగ్రెస్ అయోమయంలో పడింది.

కిక్కిరిసిన బస్సులు, రైళ్లు

సాక్షి, అమరావతి/కంచికచర్ల (నందిగామ)/సాక్షి, హైదరాబాద్/చౌటుప్పల్/కట్టంగూర్: సంక్రాంతి పండక్కి స్వస్థలాలకు వెళ్లేవారితో రెండు తెలుగు రాష్ట్రాల్లో రైళ్లు, బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఇప్పటికే 20 లక్షల మంది హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లారు. ఆది, సోమ వారాల్లో మరో 10 లక్షల మంది వెళ్తారని అంచనా. శనివారం నుంచే సెలవులు ప్రారంభం కావడంతో ప్రయాణికుల రద్దీ మరింత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని ఉప్పల్, ఎల్‌బీ నగర్, మెహదీపట్నం, జేబీఎస్, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, ఏఎస్ రావునగర్, ఈసీఐఎల్, తదితర ప్రాంతాల్లో ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల కోసం భారీ సంఖ్యలో ప్రయాణికులు పడిగాపులు కాశారు. ప్రయాణికులతో అన్ని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఇటు ఆర్టీసీ, అటు రైల్వే శాఖ ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్లు వేసినా అవి సరిపోక ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. తగినన్ని అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ ప్రయాణికులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు నాన్ ఏసీ ప్రైవేటు ట్రావెల్స్‌లో టికెట్ ధర రూ.1,200 వరకు ఉంది. సాధారణ రోజుల్లో రూ.400 వరకు ఉండే టికెట్ ధరను ఏకంగా మూడు రెట్లు పెంచి ప్రయాణికుల్ని దోచేస్తున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. రైళ్లలోనూ సీట్లు దొరక్క సొంతూళ్లకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వెళ్లే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఆదివారం, సోమవారం సైతం ఇదే రద్దీ కొనసాగే అవకాశం ఉందని రవాణా అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకుల్ని నియంత్రించలేమంటూ అధికారులు చేతులెత్తేశారు. సొంత వాహనాల్లో వెళ్లేవారు సైతం రహదారులపై టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌తో బెంబేలెత్తుతున్నారు.



తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

ఆర్టీసీ దోపిడీ ఇంతింత కాదయా..

ఆర్టీసీ కూడా పండుగకు ప్రత్యేక బస్సుల పేరిట 150 శాతం అధికంగా ఛార్జీలను వసూలు చేస్తోంది. ఎక్కడికైనా సరే.. ఒకే ఛార్జీ వసూలు చేయడంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. విజయవాడ నుంచి అమలాపురం సర్వీసు బస్సులో తణుకుకు వెళ్లాలంటే సాధారణ రోజుల్లో టికెట్ ధర రూ.140 కాగా, ఇప్పుడు రూ.230 వసూలు చేస్తున్నారు. తాడేపల్లిగూడెం వెళ్లాలన్నా, హనుమాన్ జంక్షన్‌కైనా, ఎక్కడ దిగినా సరే.. ఇదే ఛార్జీ వసూలు చేస్తున్నారు. అమలాపురం వెళ్లాలంటే విజయవాడ నుంచి సాధారణ రోజుల్లో రూ.220 ధర కాగా, ఇప్పుడు ఆర్టీసీ రూ.330 వసూలు చేస్తోంది. రావులపాలెంకు సైతం ఇదే టికెట్ ధర వసూలు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టోల్ ప్లాజా వద్ద వాహనాల బారులు

హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వాహనాలు వేలాదిగా తరలివెళ్తున్నాయి. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి, నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజాల వద్ద భారీ రద్దీ నెలకొంది. విజయవాడ మార్గంలో శనివారం ఒక్కరోజే సుమారు 40 వేల వాహనాలు ప్రయాణించినట్లు జీఎమ్మార్ సిబ్బంది తెలిపారు. కృష్ణా జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర టోల్ ప్లాజా వద్ద కూడా భారీగా వాహనాల రద్దీ కనిపించింది. హైదరాబాద్, వరంగల్, సికింద్రాబాద్‌లతోపాటు కర్ణాటక, ముంబై, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని ఆంధ్రా ప్రాంత ప్రజలు ఎక్కువ సంఖ్యలో శనివారమే సొంతూర్లకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్– విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారి వాహనాల రద్దీతో కిక్కిరిసిపోయింది. కృష్ణా జిల్లాలోని కీసర స్వర్ణ టోల్‌ప్లాజా, చిల్లకల్లు జీఎంఆర్ టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు భారీగా బార్లుతీరాయి.

యథాతథంగా టోల్ ఫీజు వసూళ్లు

కాజ (మంగళగిరి): సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 16 వరకు టోల్ ఫీజు రద్దు చేస్తున్నామంటూ మంత్రి అచ్చెన్నాయుడు శనివారం ఆర్భాటంగా ప్రకటించారు. ఈ మేరకు టీవీ చానెళ్లు, రేడియోల్లోనూ భారీగా ప్రకటనలిచ్చారు. కార్లలో, ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్న వాహనదారులు ఈ విషయం తెలుసుకుని టోల్ ఫీజుతోపాటు సమయం ఆదా అయిందని, ఇంటికి త్వరగా వెళ్లవచ్చని భావించారు. అయితే టోల్‌గేట్ వద్దకు రాగానే యధావిధిగా వాహనాలు నిలిపి టోల్ ఫీజులు వసూలు చేస్తుండడంతో వాహనదారులు నివ్వెరపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగ పూట ప్రజలకు ఏదో చేశామని మభ్యపెట్టేందుకే ఈ ప్రకటన చేసిందని మండిపడ్డారు. టోల్ ఫీజు వసూలుపై కాజ టోల్ ప్లాజా మేనేజర్ సోమనాథ్ శాస్త్రిని వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫీజు వసూలు చేయరాదని జీవో జారీ చేసినా తమకు రాతపూర్వకంగా నేషనల్ హైవేస్ అథారిటీ నుంచి ఆదేశాలు వస్తేనే ఫీజు వసూలు ఆపుతామని స్పష్టం చేశారు.

పిడుగురాళ్లలో భూకంపం

- నాలుగుసార్లు కంపించిన భూమి
- ఇళ్లలో నుంచి పరుగులు తీసిన ప్రజలు
- ఉలిక్కిపడిన అధికారులు

పిడుగురాళ్ల (గురజాల): గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో శనివారం భూమి కంపించింది. ఉన్నట్టుండి పెద్ద శబ్దం రావడంతో ప్రజలు ఇళ్లలో నుంచి పరుగులు తీశారు. గంటన్నర వ్యవధిలో మొత్తం నాలుగుసార్లు శబ్దం రావడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఒకసారి, 3.45 గంటలకు రెండోసారి, 4.30 గంటలకు మూడోసారి, 4.58 గంటలకు నాలుగోసారి భూమి కంపించింది. పిడుగురాళ్ల చుట్టూ సున్నపురాళ్ల క్వారీలు ఉండటంతో క్వారీల్లో బ్లాస్టింగ్ జరిగినపుడు పెద్ద శబ్దాలు వస్తుంటాయి. అయితే అవి క్వారీకి సమీపంలో ఉన్న వారికి మాత్రమే వినిపిస్తాయి. కానీ పట్టణంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ప్రజలు ఆందోళన చెందారు. ముఖ్యంగా పిల్లలగడ్డ, పాటిగుంతల, రైల్వేస్టేషన్ రోడ్డు, శ్రీనివాసకాలనీ, తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపు, పోలీస్‌స్టేషన్ సెంటర్, జానపాడు రోడ్డుతో పాటు ఆక్స్‌ఫర్డ్‌లోని అపార్ట్‌మెంట్స్, చెరువుకట్ట బజారు, ఐలాండ్ సెంటర్‌తో పాటు ప్రధాన రహదారుల్లో ఉన్న ఇళ్లల్లో కూడా ఒక్కసారిగా శబ్దాలు రావడంతో భూకంపం వచ్చిందంటూ ప్రజలు పరుగులు తీశారు. అధికారులు సైతం ఈ శబ్దం ఎక్కడి నుంచి వస్తుందో అర్థంకాక సతమతమయ్యారు. తహసీల్దార్ కె.రవిబాబు, మున్సిపల్ కమిషనర్ కాసు శివరామిరెడ్డి, సీఐ వీరేంద్రబాబు, రూరల్ సీఐ ఎంవీ సుబ్బారావు భూకంపం వచ్చిన పలు ప్రాంతాలను పరిశీలించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అడ్డగోలుగా క్వారీలు తవ్వడం వలనే..

అడ్డగోలుగా భూగర్భ ఖనిజాలు తీయడం వల్లే ఇటువంటి భూకంప విపత్తు సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పిడుగురాళ్ల చుట్టూ సున్నపు క్వారీల గనులు, తెల్లరాయి గనులున్నాయి. నిబంధనలు వదిలి ఎంతలోతు రాయి ఉంటే అంతలోతు తవ్వకాలు చేస్తున్నారు. రాళ్లు తీసేటపుడు కూడా మోతాదుకు మించి పేలుడు పదార్థాలు వాడుతున్నారు. అధికార యంత్రాంగం క్వారీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటే ఇలాంటి విపత్తులు జరగకుండా ఉంటాయని ప్రజలు చెబుతున్నారు.

పెద్ద శబ్దం రావడంతో భయమేసింది



మధ్యాహ్నం ఇంటికి వచ్చాను. తినేందుకు ప్లేటులో అన్నం పెట్టుకున్నాను. ఒక్కసారిగా ఢాం అని శబ్దం రావడంతో భయపడి ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశాను. హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకునే సమయంలో మరోసారి శబ్దం రావడంతో మరింత భయమేసింది.

– మద్దిగుంట సైదులు, పిడుగురాళ్ల

కాళ్లు, చేతులు వణికిపోయాయి



వరుసగా భూకంప శబ్దాలు రావడంతో కాళ్లు, చేతులు వణికిపోయాయి. ఇంట్లో ఉండాలంటే భయమేసింది. శబ్దం విని బయటకు పరుగులు తీసి అరుగు మీద కూర్చున్నాను. మా బజారులో వారంతా బయటకు వచ్చి ఏమిటీ శబ్దాలంటూ ఆందోళన చెందారు.

– విజయలక్ష్మి, పిడుగురాళ్ల


● చెట్టుకో క్యూఆర్!



ఢిల్లీలోని లోధి ఉద్యానవనంలో చెట్లకు క్యూఆర్ కోడ్‌ను అమర్చిన దృశ్యం. సందర్శకులు స్మార్ట్‌ఫోన్‌తో కోడ్‌ను స్కాన్ చేసి ఆయా చెట్ల విశేషాలను తెల్సుకునేందుకు అధికారులు ఈ ఏర్పాట్లు చేశారు.

పేదల కోటాకు రాజముద్ర

చట్టరూపం దాల్చిన 10% రిజర్వేషన్లు



న్యూఢిల్లీ: విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. రాజ్యాంగ(103వ సవరణ) చట్టం పేరిట తెచ్చిన ఈ బిల్లు ఇప్పటికే పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్రపతి సంతకంతో చట్ట రూపం దాల్చింది. ప్రభుత్వం త్వరలో ప్రకటించే తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి వస్తుంది. జనరల్ కేటగిరీలో ఆర్థికంగా వెనకబడిన ప్రజల అభివృద్ధికి ప్రత్యేక నిబంధనలు చేరుస్తూ రాజ్యాంగంలోని 15వ, 16వ నిబంధనల్ని సవరించి ఈ చట్టం రూపొందించారు. మైనారిటీ విద్యా సంస్థలు మినహా అన్ని విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో జనరల్ కేటగిరీలోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. కుటుంబ ఆదాయం, ఇతర ఆర్థిక పరిమితుల ఆధారంగా ఆర్థికంగా వెనకబడిన వర్గాలను ప్రభుత్వం కాలానుగుణంగా గుర్తిస్తుందని కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన జారీచేసింది.

ఈ రిజర్వేషన్లకు అర్హులు ఎవరంటే..

- వృత్తిగత, వ్యవసాయిక వార్షికాదాయం రూ.8 లక్షల కన్నా తక్కువ ఉన్నవారు
- 5 ఎకరాల కన్నా తక్కువ వ్యవసాయ భూమి, 1000 చదరపు అడుగుల కన్నా తక్కువ విస్తీర్ణంలో ఇల్లు ఉన్నవారు
- నోటిఫైడ్ మునిసిపల్ ప్రాంతంలో 100 గజాల కన్నా తక్కువ విస్తీర్ణంలో ఇల్లు కలిగిన వారు
- నాన్ నోటిఫైడ్ మునిసిపల్ ప్రాంతంలో 200 గజాల కన్నా తక్కువ విస్తీర్ణంలో ఇల్లు కలిగిన వారు

అమ్మకానికి కస్టమర్ల డేటా!



2012లో ఆ దిశగా ఫేస్‌బుక్ యత్నం, తర్వాత విరమణ


శాన్‌ఫ్రాన్సిస్కో: ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ ఫేస్‌బుక్ తన వినియోగదారుల సమాచారాన్ని విక్రయించాలని 2012లో అనుకుందని ఓ మీడియా సంస్థ తన కథనంలో వెల్లడించింది. ఫేస్‌బుక్‌కు చెందిన గ్రాఫ్ ఏపీఐలో వినియోగదారుల సమాచారం భారీ స్థాయిలో నిక్షిప్తమై ఉంటుంది. ఈ గ్రాఫ్ ఏపీఐలోని వివరాలు/సమాచారాన్ని పొందేందుకు కంపెనీల నుంచి కనీసం రెండున్నర లక్షల డాలర్లు వసూల చేయాలని ఫేస్‌బుక్ 2012లో భావించిందని అర్స్‌టెక్నికా అనే సంస్థ బయటపెట్టింది. 2014లో ఫేస్‌బుక్ ఆ నిర్ణయానికి కొన్ని మార్పులు చేసిందనీ, 2015 నాటికి గ్రాఫ్ ఏపీఐలోని కొద్ది సమాచారం మాత్రమే కంపెనీలకు అందుబాటులో ఉండేలా మార్పులు చేసిందని తెలిపింది. కోర్టుకు చేరిన ఓ పత్రం నుంచి సమాచారాన్ని సేకరించి అర్స్‌టెక్నికా ఈ విషయాన్ని వెల్లడించింది. గ్రాఫ్ ఏపీఐ నుంచి విస్తృత స్థాయిలో సమాచారం పొందేందుకు నిస్సాన్, కెనడా రాయల్ బ్యాంక్, ఎయిర్‌బీఎన్‌బీ, నెట్‌ఫ్లిక్స్, లైఫ్ట్, క్రైస్లర్/ఫియట్ తదితర కంపెనీలు ఉన్నాయని అర్స్‌టెక్నికా తెలిపింది. ఓ కేసులో బ్రిటన్ పార్లమెంటు ఫేస్‌బుక్ అంతర్గత పత్రాలను పరిశీలన నేపథ్యంలో తాజా వార్త ఫేస్‌బుక్‌కు మరింత ఆందోళన కలిగించనుంది.

అమెరికా చరిత్రలో షట్‌డౌన్ రికార్డు



వాషింగ్టన్: అమెరికా–మెక్సికో సరిహద్దు వెంట గోడ నిర్మాణానికి నిధుల విషయమై ప్రతిపక్ష డెమోక్రాట్లతో విభేదాల కారణంగా మొదలైన అమెరికా షట్‌డౌన్ రికార్డు స్థాయిలో 22వ రోజుకు చేరుకుంది. ఈ షట్‌డౌన్ కారణంగా దాదాపు 8 లక్షల మంది ఉద్యోగులకు వేతనాలు అందడం లేదు. గతంలో 1995–96లో బిల్ క్లింటన్ హయాంలో 21 రోజుల పాటు కొనసాగిన షట్‌డౌన్ రికార్డును శుక్రవారం రాత్రితో అధిగమించింది. మరోవైపు, మీ సెలవులు ముగించుకుని వైట్‌హౌస్‌కొచ్చి షట్‌డౌన్‌కు ముగింపు పలికండి అంటూ ప్రతిపక్ష డెమోక్రాట్ సభ్యులను ట్రంప్ చర్చలకు ఆహ్వానించారు. గోడ నిర్మాణానికి నిధులపై ఆమోదం లభించకుంటే మిగతా బడ్జెట్ బిల్లులపై తాను సంతకం చేయబోనని వ్యాఖ్యానించారు. 'డెమోక్రాట్లకు, కాంగ్రెస్ ప్రతినిధులకు మీరైనా చెప్పండి. 'షట్‌డౌన్‌కు ముగింపు పలకమనండి' అంటూ తన 5.72 కోట్ల ట్విట్టర్ ఫాలోయర్లను కోరారు.

నేనలా అనకున్నా.. మోదీ స్పందించారు



బెంగళూరు: తాను చేయని వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించడం నవ్వుతెప్పిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి అన్నారు. బీజేపీ జాతీయ మండలి సమావేశంలో శనివారం మోదీ మాట్లాడుతూ..కుమారస్వామి గుమాస్తా మాదిరిగా పనిచేస్తున్నానని తనకుతాను ప్రకటించుకున్నారని వెల్లడించారు. అయితే మోదీ వ్యాఖ్యల్ని కుమారస్వామి కొట్టిపారేశారు. తానెప్పుడూ అలా మాట్లాడలేదని, అలాంటి వ్యాఖ్యలు తమ అభివృద్ధి అజెండాను నిరుత్సాహపరచవని తిప్పికొట్టారు. రైతు రుణాల మాఫీ అంశం తరువాత మోదీ రెండోసారి తాను చేయని వ్యాఖ్యలపై స్పందించారని అన్నారు. తానెంతో ఒత్తిడిలో, ఓ గుమాస్తాలా పనిచేస్తున్నానని ఇటీవల జరిగిన జేడీఎస్ పార్టీ సమావేశంలో కుమారస్వామి అన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ప్రభుత్వ వ్యవహారాల్లో కాంగ్రెస్ జోక్యం పట్ల ఆయన అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ వార్తలు ఊహాజనితమని కుమారస్వామి కొట్టిపారేశారు. మోదీ వ్యాఖ్యలపై మాజీ ప్రధాని, కుమారస్వామి తండ్రి హెచ్‌డీ దేవెగౌడ స్పందిస్తూ..ఎవరి గురించి కూడా మరొకరు చులకనగా మాట్లాడొద్దని అన్నారు.

పారిస్‌లో పేలుడు ; ముగ్గురి మృతి



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పారిస్: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో శక్తివంతమైన పేలుడు సంభవించింది. 'ర్యు డె ట్రెవిసే'లో ఉన్న ఓ భవంతిలో గ్యాస్ లీక్ కావడంతో ఈ పేలుడు జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. దాదాపు 47 మంది గాయపడ్డారు. భవంతి కింది అంతస్తులో ఏర్పాటుచేసిన బేకరీలో గ్యాస్ లీకేజీ కారణంగానే పేలుడు జరిగిందని వార్తలొచ్చాయి. పేలుడు తీవ్రతకు చుట్టపక్కల భవనాల అద్దాలు ధ్వంసం కాగా, రోడ్డుపై నిలిపిన కార్లు పల్టీలు కొట్టాయని వెల్లడించారు. ఈ దుర్ఘటనలో స్పెయిన్‌కు చెందిన మహిళా పర్యాటకురాలితో పాటు ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. దట్టమైన పొగ కారణంగా భవంతిలో చిక్కుకుపోయిన బాధితులను అగ్నిమాపక సిబ్బంది రక్షించారని కాస్టెనర్ అన్నారు. గదుల్ని వేడిగా ఉంచడానికి, వంట చేయడానికి పారిస్‌లోని చాలా ఇళ్లలో గ్యాస్‌ను విరివిగా వాడుతారు. అయితే ఈ తరహాలో ప్రమాదాలు చోటుచేసుకోవడం మాత్రం చాలా అరుదు.

చిదంబరం భార్యకు హైకోర్టులో ఊరట



చెన్నై: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం భార్య నళినికి మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. శారదా చిట్‌ఫండ్స్ కేసులో సీబీఐ అరెస్టు చేయకుండా నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఎగ్మోర్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎదుట లొంగిపోయి పూచీకత్తు సమర్పించాలని, అనంతరం పశ్చిమ బెంగాల్‌లోని కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. శారదా చిట్‌ఫండ్ కుంభకోణం కేసులో సీనియర్ లాయర్ అయిన నళినీ చిదంబరం రూ.1.4 కోట్లు లంచం తీసుకున్నారంటూ శుక్రవారం కోల్‌కతా కోర్టులో సీబీఐ మనీలాండరింగ్ నేరం కింద చార్జిషీటు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో సీబీఐ అరెస్టు నుంచి రక్షణ కోరుతూ నళిని మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

మజ్‌బూత్? మజ్‌బూర్?

- ఏ ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి
- మహాకూటమి విఫల ప్రయోగం
- బీజేపీ జాతీయ మండలి సమావేశంలో మోదీ



బీజేపీ జాతీయ మండలి సమావేశంలో అమిత్ షా, మోదీ, ఆడ్వాణీ, రాజ్‌నాథ్

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: 'నిజాయితీపరుడు, కష్టించి పనిచేసే వ్యక్తా? లేక దేశంలో ఉండాల్సిన సమయంలో విదేశాలకు వెళ్లే అవినీతి పరుడా? ప్రధానిగా ఎవరు కావాలో ప్రజలు ఎన్నుకోవాలి' అని బీజేపీ జాతీయ మండలి సమావేశాల వేదికగా ప్రధాని మోదీ రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించారు. విపక్షాలు ఏర్పాటుచేయాలనుకుంటున్న మహాకూటమి విఫల ప్రయోగమవుతుందని ఎద్దేవా చేశారు. బంధుప్రీతి, అవినీతి కోసం నిస్సహాయ, బలహీన(మజ్‌బూర్) ప్రభుత్వం ఏర్పడాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని ఆరోపించారు. కానీ దేశ సమగ్రాభివృద్ధి కోసం బలమైన(మజ్‌బూత్) ప్రభుత్వం ఉండాలని బీజేపీ పాటుపడుతోందని అన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో శనివారం ముగిసిన బీజేపీ జాతీయ మండలి సమావేశాల్లో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ మందిర నిర్మాణ అంశాన్ని ప్రస్తావించిన మోదీ..సుప్రీంకోర్టులో కేసు త్వరగా పరిష్కారం కాకుండా కాంగ్రెస్ తన లాయర్ల ద్వారా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం కోటా కల్పించడం వల్ల ఇతర వర్గాల ప్రయోజనాలు దెబ్బతినవని చెప్పారు.

అవినీతి లేని ఏకైక ప్రభుత్వమిదే..

దేశ చరిత్రలో అవినీతి ఆరోపణలు రాని ఏకైక ప్రభుత్వం తమదేనని మోదీ చాటిచెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేయడమే ప్రాథమిక లక్ష్యంగా ఏర్పడిన పార్టీలు ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలిపాయని పరోక్షంగా విపక్షాల సిద్ధాంతాల్ని తప్పుపట్టారు. ' కేంద్రంలో బలహీన ప్రభుత్వం ఉంటే విచ్చలవిడిగా అవినీతికి పాల్పడొచ్చని, తమ బంధువులు, మిత్రులకు దోచిపెట్టొచ్చని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. నల్లధనం, అవినీతిపై చౌకీదార్ సాగించిన పోరాటంతో రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చాయని తెలిపారు. ' ఇంట్లో పని ఉన్న సమయంలో విహారయాత్రలకు వెళ్లే పనివాడిని ఎవరైనా కావాలనుకుంటారా? ఆయన (పరోక్షంగా రాహుల్ గాంధీ) అప్పుడప్పుడు ఎక్కడికి వెళ్తారో ఎవరికీ తెలియదు. మరి ఈ దేశానికి ఎలాంటి పనివాడు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి' అని అన్నారు.

రైతులే నవభారత చోదక శక్తులు..

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు కేంద్రం పగలూ రాత్రి కష్టపడుతోందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు రైతులంటే కేవలం ఓటర్లేనని, కానీ తమ ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతోందని అన్నారు. 'స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలుచేసింది బీజేపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగానే రైతులు ఈరోజు దుర్భర స్థితిలో ఉన్నారు. ఉత్పత్తి వ్యయానికి 1.5 రెట్ల కనీస మద్దతు ధర అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తొలగించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం' అని మోదీ అన్నారు. విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నవభారతం విశ్వాసం పెంపొందుతుందని మోదీ అన్నారు. కొత్త కోటా వల్ల ఇతరుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం వాటిల్లదని హామీ ఇచ్చారు.

ఆ ఓటమితో డీలా పడొద్దు: షా

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రసంగిస్తూ..ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైఫల్యం పట్ల డీలా పడొద్దని కార్యకర్తలకు ఆయన సూచించారు. మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలిచినా కూడా తమ పార్టీ మూలాలు పటిష్టంగానే ఉన్నాయని వారిలో ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారు. కులతత్వం, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెసే కారణమని, ఫలితంగా ప్రజాస్వామ్యం బలహీనపడి, అభివృద్ధి మందగించిందని మండిపడ్డారు. ప్రచార సమయంలో దేశంలోని ప్రతి ఓటరుకు చేరువకావాలని సూచించారు. పోలింగ్ రోజున తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులంతా ఉదయం 10.30 గంటల లోపే ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలు నియంతృత్వం, ప్రజాస్వామ్యం మధ్యే జరుగుతాయని కాంగ్రెస్ పేర్కొంది.

స్థిరత్వమా? అస్థిరతా?

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు..స్థిరత్వం, అస్థిరతలలో ఒకదాన్ని ఎన్నుకోవాలని, నిజాయితీ, ధైర్యశాలి నాయకుడైన మోదీకి..నాయకుడు తెలియని అవకాశవాద కూటమికి మధ్య పోటీ అని శనివారం ఆమోదించిన తీర్మానంలో బీజేపీ పేర్కొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి పార్టీ కార్యకర్తలు పాఠాలు నేర్చుకుని, లోక్‌సభ ఎన్నికల కోసం ఉత్సాహంగా పనిచేయాలని సూచించింది. ఈ తీర్మానం వివరాల్ని కేంద్ర మంత్రి రవిశంకర్ వెల్లడిస్తూ..మోదీపై విద్వేషమే విపక్షాలను ఒకటి చేస్తోందన్నారు. ఎన్డీయే హయాంలో భారత్ వర్ధమాన ప్రపంచ శక్తిగా, మోదీ ప్రపంచ స్థాయి నేతగా ఎదిగారని పేర్కొన్నారు. ఒకవేళ ప్రతిపాదిత విపక్ష కూటమి అధికారంలోకి వస్తే 1990ల నాటి అస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందని హెచ్చరించింది.

పాలకుల మనస్తత్వంతోనే అసహనం



దుబాయ్: గత నాలుగన్నరేళ్లలో భారతదేశం చాలా ఎక్కువ మొత్తంలో అసహనం, కోపానికి సాక్ష్యంగా నిలిచిందనీ, అధికారంలో ఉన్నవారి మనస్తత్వాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం అన్నారు.యూఏఈలో పర్యటిస్తున్న రాహుల్ శనివారం ఐఎంటీ దుబాయ్ విశ్వవిద్యాలయంలో ప్రసంగించారు. 'సహనం భారతీయుల సంస్కృతిలో మిళితమై ఉంది. అయితే గత నాలుగున్నరేళ్లుగా భారత్‌లో జరుగుతున్నది చూస్తుంటే విచారంగా ఉంది. వివిధ కులాలు, వర్గాలు, మతాల మధ్య చాలా ఎక్కువ స్థాయిలో అసహనం, కోపం, విభజనలను మనం చూశాం. పాలిస్తున్నవారి మనస్తత్వాల నుంచి ఇవి వస్తున్నాయి' అని రాహుల్ ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సమూలంగా సంస్కరించాల్సిన అవసరం ఉందనీ, ప్రస్తుతం భారత వ్యవసాయ రంగం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనుసంధానమై లేదని రాహుల్ తెలిపారు. అలాగే బ్యాంకింగ్ వ్యవస్థను కూడా మార్చి, చిన్న, మధ్య తరహా సంస్థలకు ఆర్థిక వనరులు కల్పించి అవి దిగ్గజ కంపెనీలుగా ఎదిగేందుకు తోడ్పడాల్సిన అవసరం ఉందన్నారు. యూఏఈ సాంస్కృతిక, యువజన, సామాజికాభివృద్ధి శాఖల మంత్రిని రాహుల్ కలిశారు.

'కొడనాడు' దోపిడీ వెనుక పళనిస్వామి!

- కీలక పత్రాల కోసమే హత్య
- తెహల్కా మాజీ సంపాదకుడు మాథ్యూస్ ఆరోపణలు



సాక్షి, చెన్నై: దివంగత తమిళనాడు సీఎం జయలలితకు చెందిన కొడనాడు ఎస్టేట్ దోపిడీ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఎస్టేట్‌లోని కీలక పత్రాలు, వీడియోల కోసమే ఈ దోపిడీ, హత్యలు జరిగాయని తెహల్కా పత్రిక మాజీ సంపాదకుడు మాథ్యూస్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక తమిళనాడు సీఎం పళనిస్వామి ఉన్నారని బాంబు పేల్చారు. జయలలిత విశ్రాంతి కోసం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చేవారు. అలాంటి సందర్భాల్లో కొడనాడు ఎస్టేట్ నుంచే ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించేవారు. అయితే జయలలిత చనిపోయాక 2017 ఏప్రిల్ 24న ఇక్కడ దోపిడీ జరిగింది. ఈ ఘటనలో వాచ్‌మెన్ ఓం బహదూర్ దారుణ హత్యకు గురికాగా, కృష్ణబహదూర్ అనే మరో వాచ్‌మెన్ గాయాలతో బయటపడ్డాడు. అప్పట్లో నగల కోసమే దొంగతనం జరిగిందని వార్తలొచ్చాయి.

క్షమాపణ చెప్పే వీడియోలు..

అన్నాడీఎంకే వర్గాలను తన గుప్పెట్లో ఉంచుకునే రీతిలో జయలలిత కొన్ని కీలక రికార్డులను ఆ ఎస్టేట్‌లో దాచి ఉంచారని, తప్పు చేసిన పార్టీ నేతలు జయలలిత కాళ్లపై పడి క్షమించమని వేడుకునే వీడియోలు ఎస్టేట్‌లో ఉండేవని మాథ్యూస్ తెలిపారు. ఈ వీడియోలతో పాటు మరికొన్ని రికార్డుల కోసమే దోపిడీ జరిగిందని ఈ కేసులో నిందితుడు షయాన్ చెప్పాడు. జయలలిత ఆసుపత్రిలో ఉండగానే దోపిడీకి ప్రణాళిక రచించామనీ, పళనిస్వామి సీఎం అయ్యాక అది వీలైందన్నారు.

ప్రభుత్వాన్ని కూల్చే నాటకం: సీఎం

జయ పేరుకు కళంకం తీసుకురావడమే కాకుండా తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కొత్త నాటకం మొదలైందని సీఎం ఆరోపించారు. ఈ విషయాన్ని ఇన్నిరోజులు నిందితులు కోర్టుకు ఎందుకు చెప్పలేదని పళనిస్వామి ప్రశ్నించారు.

సౌదీ యువతికి కెనడా ఆశ్రయం



టొరంటో/బ్యాంకాక్: థాయిలాండ్‌లో చిక్కుకుపోయిన సౌదీఅరేబియా యువతి రహాఫ్ ముహమ్మద్ అల్‌ఖునన్(18) శనివారం ఎట్టకేలకు కెనడాకు చేరుకుంది. ఇంట్లో వేధింపులు తట్టుకోలేక థాయ్‌లాండ్‌కు పారిపోయివచ్చిన రహాఫ్‌కు ఆశ్రయమిస్తామని కెనడా ప్రధాని ట్రూడో ప్రకటించడం తెల్సిందే. ఐక్యరాజ్యసమితి శరణార్థి సంస్థ చొరవతోనే ఇది సాకారమైందని థాయ్‌లాండ్ ఇమ్మిగ్రేషన్ ముఖ్య అధికారి సురాచత్ హక్‌పర్న్ తెలిపారు. సౌదీకి చెందిన రహాఫ్ మహ్మద్ అల్‌ఖునన్ తల్లిదండ్రుల ఆంక్షలను తట్టుకోలేక, తనకు నచ్చినట్టుగా బతికేందుకు కువైట్ నుంచి థాయ్‌లాండ్ మీదుగా ఆస్ట్రేలియాకు పారిపోయేందుకు యత్నించారు. అయితే తగిన పత్రాలు లేకపోవడంతో రహాఫ్‌ను జనవరి 5న థాయ్‌లాండ్ అధికారులు ఎయిర్‌పోర్టులోనే ఆపేశారు. దీంతో బ్యాంకాక్ ఎయిర్‌పోర్ట్ హోటల్ గదిలో దాక్కుని తన పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా ఐరాస, మీడియా దృష్టికి తీసుకెళ్లారు. రహాఫ్‌కు ఆశ్రయం కల్పించే విషయమై ఆస్ట్రేలియా, కెనడా సహా పలు దేశాలతో ఐరాస చర్చించింది. అయితే వేగంగా స్పందించిన కెనడా తాము రహాఫ్‌కు ఆశ్రయం కల్పిస్తామని ప్రకటించగా, అందుకు ఆమె అంగీకరించారు. కాగా, ఈ విషయంలో తనకు సాయం చేసిన ప్రతీఒక్కరికి రహాఫ్ కృతజ్ఞతలు తెలిపారు. కెనడా ప్రభుత్వ తాజా నిర్ణయంతో సౌదీతో ఆ దేశ సంబంధాలు మరింత దిగజారనున్నాయి. ఇంతకుముందు సౌదీలో మహిళా హక్కుల కార్యకర్తలకు మద్దతు పలకడంతో కెనడాపై సౌదీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది.

సుప్రీంకోర్టు జడ్జీలుగా ఇద్దరికి పదోన్నతి!

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి, ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ సంజీవ్ ఖన్నాను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని సిఫార్సు చేసింది. సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలో జనవరి 10న సమావేశమైన కొలీజియం వీరిద్దరికి పదోన్నతి కల్పించాలని నిర్ణయం తీసుకుంది. గతేడాది డిసెంబర్ 12న అప్పటి కొలీజియం తీసుకున్న నిర్ణయాన్ని తాజా సమావేశంలో న్యాయమూర్తులు సమర్థించారు. 'సుప్రీంకోర్టు జడ్జీలుగా సిఫార్సు చేసిన వ్యక్తులు అన్నివిధాలుగా అర్హులైనవారు, సమర్థులు' అని కొలీజియం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు కొలీజియంలో సీజేఐ జస్టిస్ గొగోయ్‌తో పాటు జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ అరుణ్ మిశ్రా సభ్యులుగా ఉన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తా

హిందూ మహిళ తులసీ ప్రకటన



వాషింగ్టన్: అమెరికా కాంగ్రెస్‌కు ఎన్నికైన తొలి హిందువైన, డెమోక్రటిక్ పార్టీ తరఫున నాలుగు సార్లు ప్రతినిధుల సభ ఎన్నికల్లో గెలిచిన తులసీ గబార్డ్ 2020 అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. మరో వారంలో తాను పోటీ చేస్తున్న విషయాన్ని లాంఛనంగా ప్రకటిస్తానన్నారు. డెమోక్రటిక్ పార్టీకే చెందిన సెనెటర్ ఎలిజబెత్ వార్రెన్ కూడా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఆ పార్టీ తరఫున బరిలో దిగనున్న రెండో మహిళ తులసి కానున్నారు. భారత సంతతికి చెందిన సెనెటర్ కమలా హ్యారిస్ సహా మొత్తం 12 మంది అభ్యర్థులు డెమోక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతారని అంచనా. తులసి హవాయ్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున నాలుగుసార్లు ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. ఆమె తాజా నిర్ణయంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్న తొలి హిందూ మహిళ తులసి కానున్నారు. ఒకవేళ గెలిస్తే అమెరికా అధ్యక్ష పదవికి అత్యంత పిన్న వయసులోనే ఎన్నికైన వ్యక్తిగా, అదే సమయంలో అగ్రరాజ్యానికి తొలి అధ్యక్షురాలిగా ఆమె రికార్డు నెలకొల్పుతారు. అయితే ఆమె గెలుస్తుందనే అంచనాలు తక్కువే. రిపబ్లిక్ పార్టీ తరఫున మళ్లీ పోటీచేయనున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వచ్చే నెల 3న ఐయోవా ప్రైమరీ ఎన్నికలతో అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రైమరీల ప్రక్రియ ప్రారంభం కాబోతోంది.

ఎస్పీ, బీఎస్పీ.. చెరో 38

- ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ లేని కూటమి ఏర్పాటు
- సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటించిన అఖిలేశ్, మాయావతి



మీడియా సమావేశంలో మాయావతికి పుష్పగుచ్ఛమిస్తున్న అఖిలేశ్ యాదవ్

లక్నో/న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఢీకొట్టేందుకు కూటమిగా బరిలోకి దిగాలని గతంలో బద్ధశత్రువులైన బీఎస్పీ, ఎస్పీ పార్టీలు శనివారం నిర్ణయించుకున్నారు. శనివారం లక్నోలో మీడియా సమావేశంలో ఎస్పీ చీఫ్ అఖిలేశ్, బీఎస్పీ చీఫ్ మాయావతి ఈ విషయం ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలు చెరో 38 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి ఉంచుతాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా సొంత నియోజకవర్గాలు అమేథీ, రాయ్‌బరేలీల్లో తమ అభ్యర్థులు బరిలో ఉండరని వీరు చెప్పారు. రాష్ట్రంలోని మొత్తం 80 లోక్‌సభ స్థానాల్లో ఎస్పీ, బీఎస్పీలు పోటీ చేయగా మిగిలిన మరో రెండు సీట్లను చిన్న పార్టీలకు వదిలివేస్తున్నట్లు ప్రకటించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 80 సీట్లలో బీజేపీ 71 సీట్లు, అప్నా దళ్ రెండు చోట్ల గెలిచాయి. ఎస్పీకి 5, కాంగ్రెస్‌కు 2 స్థానాలు దక్కగా బీఎస్పీ ఒక్కటి కూడా గెలవలేదు.

వారిద్దరికీ నిద్ర కరువే

1995లో తనపై ఎస్పీ కార్యకర్తలు చేసిన దాడిని మనసులో ఉంచుకోనని, జాతి ప్రయోజనాల కోసం, బీజేపీ విధానాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం అప్పట్లో జరిగిన ఆ ఘటనను పట్టించుకోనని మాయావతి స్పష్టం చేశారు. తమ కూటమి ఏర్పాటుతో ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాలకు ఇకపై నిద్ర కరవవుతుందన్నారు. 'మాది సహజ కూటమి. మా బంధం లోక్‌సభ ఎన్నికల్లోనే కాదు యూపీ అసెంబ్లీ ఎన్నికల వరకూ కొనసాగుతుంది. ఇది రాజకీయ విప్లవం' అని ప్రకటించారు. 'ఈవీఎం దుర్వినియోగం, రామ మందిరం అంశం వంటివి లేకుంటే బీజేపీని ఓడిస్తాం' అని తెలిపారు.

అందుకే కాంగ్రెస్‌ను కలుపుకోలేదు

కూటమిలో కాంగ్రెస్‌ను చేర్చుకోకపోవడంపై మాయావతి మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పాలనలో దేశంలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి విపరీతంగా పెరిగిపోయాయి. రక్షణ రంగ ఒప్పందాల్లో భారీ కుంభకోణాలు చోటుచేసుకున్నాయి. గతంలో కాంగ్రెస్‌తో బీఎస్పీ పొత్తు పెట్టుకున్న సమయంలో మాకు ఎలాంటి లాభం కలగలేదు. మా పార్టీ ఓట్లు కాంగ్రెస్‌కు బదిలీ అయ్యాయి. కానీ, ఆ పార్టీ ఓట్లు మా అభ్యర్థులకు పడలేదు. మళ్లీ కాంగ్రెస్‌తో పొత్తుతో మాకు ప్రయోజనం ఉండదు. కానీ, ఎస్పీ–బీఎస్పీ బంధంతో ఓట్ల బదిలీ పక్కాగా జరుగుతుంది' అని వివరించారు.

నాకూ అవమానమే: అఖిలేశ్

మాయావతి ప్రధానమంత్రి అభ్యర్థి అయితే మద్దతిస్తారా అన్న ప్రశ్నకు అఖిలేశ్ సూటిగా సమాధానం ఇవ్వకుండా 'నేను ఎవరికి మద్దతిస్తానో మీకు తెలుసు' అని అన్నారు. గతంలో యూపీ పలువురు ప్రధానమంత్రి అభ్యర్థులను దేశానికి అందించింది. మరోసారి అలాగే జరిగితే చాలా సంతోషం అని అన్నారు. మాయావతికి తగు గౌరవం ఇవ్వాలని ఈ సందర్భంగా తమ పార్టీ శ్రేణులకు అఖిలేశ్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. 'మాయావతిని గౌరవిస్తే నన్ను గౌరవించినట్లే. ఆమెకు అవమానం నాకూ అవమానమే. బీజేపీ నేతలు కానీ మరెవరైనా కానీ ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడితే, అది నాకు వ్యతిరేకంగా మాట్లాడినట్లే భావించాలి' అని అన్నారు. 1995లో మాయావతిపై జరిగిన ఎస్పీ కార్యకర్తల దాడిని దృష్టిలో ఉంచుకుని తమ శ్రేణులకు ఆయన ఈ వార్నింగ్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. 'సహనంతో ఉండి బీఎస్పీ కార్యకర్తలతో సోదరభావంతో మెలగండి' అని ఎస్పీ కార్యకర్తలను అఖిలేష్ కోరారు. ఈ కూటమి ఏర్పాటును తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోపాటు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ తదితరులు స్వాగతించారు.

మొత్తం స్థానాల్లో పోటీ చేస్తాం: రాహుల్

లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని అన్ని చోట్ల నుంచి అభ్యర్థులను బరిలో ఉంచుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ తెలిపారు. ఎస్పీ, బీఎస్పీ కూటమిలో కాంగ్రెస్‌కు చోటు కల్పించకపోవడంపై దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన స్పందించారు. 'ఎస్పీ, బీఎస్పీ పార్టీల నేతలపై నాకు ఎనలేని గౌరవం ఉంది. నచ్చిన విధంగా వ్యవహరించే స్వేచ్ఛ వారికుంది. ఆ రెండు పార్టీలు రాజకీయ నిర్ణయం తీసుకున్నాయి. యూపీలో పార్టీని బలోపేతం చేసుకోవడం మా బాధ్యత. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ పోటీ చేయనున్నాం' అని స్పష్టం చేశారు. ఈ కూటమి అస్తిత్వం కోసమే తప్ప, దేశం కోసమో, లేక ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కోసమో కాదని బీజేపీ విమర్శించింది. ఎస్పీ– బీఎస్పీ మైత్రిని అవినీతి– గూండాయిజం కూటమిగా యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య ఎద్దేవా చేశారు.

1995లో ఏం జరిగింది?

1993లో బీజేపీని నిలువరించేందుకు ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం చేతులు కలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి 167 సీట్లు గెలుచుకుని అధికారం చేపట్టింది. నేతల మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాల నేపథ్యంలో 1995లో ఓ సమావేశంలో పాల్గొన్న బీఎస్పీ నేత మాయావతిపై ఎస్పీ కార్యకర్తలు దాడి చేశారు. ఆమె కార్యాలయాన్ని ధ్వంసం చేసి, అసభ్యంగా ప్రవర్తించారు. ఆ సమయంలో బీజేపీ నేత ఒకరు ఆమెను కాపాడారు. అనంతర పరిణామాలతో బీజేపీతో చేతులు కలిపి బీఎస్పీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఎస్పీతో మాయావతి సంబంధాలు తెంచుకున్నారు. రెండు దశాబ్దాల అనంతరం మళ్లీ ఎస్పీకి మాయావతి స్నేహ హస్తం చాశారు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, హేమంత ఋతువు
పుష్యమాసం, తిథి శు.సప్తమి సా.6.50
వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం
ఉత్తరాభాద్ర ఉ.7.21 వరకు
తదుపరి రేవతి, వర్జ్యం రా.8.02 నుంచి
9.44 వరకు, దుర్ముహూర్తం సా.4.10
నుంచి 4.54 వరకు
అమృతఘడియలు... లేవు.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.39
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

దుబాయ్ రావడం ఇదే మొదటిసారి. ఈ ఇయర్‌ని 'ఇయర్ ఆఫ్ టాలరెన్స్'గా జరుపుకుంటున్నారట ఇక్కడివాళ్లు. 'ఇండియాలో మీరు యూత్ లీడర్ కదా, మా యూత్‌ని ఇన్‌స్పైర్ చేసే మాటలు రెండు మాట్లాడిపోగలరా" అని ఆహ్వానిస్తే ఇక్కడికి వచ్చాను. వీళ్లను ఇన్‌స్పైర్ చేసి వెళ్దామని వచ్చి, నేనే వీళ్లను చూసి ఇన్‌స్పైర్ అయినట్లున్నాను! కొన్నాళ్లు యు.ఎ.ఇ.లోనే ఉండిపోవాలనిపించింది. దగ్గర్లో ఎలక్షన్‌లు లేకపోతే ఆ పనే చేసి ఉండేవాడిని.

బిన్ రషీద్ నవ్వుతూ చూస్తున్నారు. ఒక ప్రైమ్ మినిస్టర్ నవ్వుతున్నట్లుగా లేదు ఆ నవ్వు. సామాన్యుడెవరో నవ్వుతున్నాడు.

హిజ్ హైనెస్ షేక్ ముహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌ను చూసి ఇండియా నేర్చుకోవలసింది చాలా ఉంది! బిన్ రషీద్‌కు దగ్గరగా వెళ్లి, ఆయన్నే నిశితంగా చూస్తూ నిలబడ్డాను.

"ఏంటలా నన్నే చూస్తున్నారు నిశితంగా?" అని నవ్వుతూ అడిగారు బిన్ రషీద్. "మీకు మరికాస్త దగ్గరగా రావచ్చా?" అని అడిగాను.

"ఇండియా, యు.ఎ.ఇ. ఎప్పుడూ దగ్గరగానే ఉంటాయి కదా రాహుల్‌జీ" అన్నారు రషీద్.

"దేశాలు దగ్గరగా ఉండటం కాదు రషీద్ జీ. మీకిప్పుడు నేను దగ్గరగా ఉన్నాను కదా. ఆ దగ్గరితనంలోని దూరం మరికాస్త తగ్గితే బాగుంటుందని నా మనసు కోరుకుంటోంది" అన్నాను. దూరంగా జరిగారు ఆయన!

"ఏమైంది రషీద్ జీ? ఎందుకలా దూరంగా జరిగారు" అన్నాను.

"ఇప్పటికే మనం ఇద్దరు మగవాళ్ల మధ్య ఉండాల్సిన దూరం కన్నా తక్కువ దూరంలో ఉన్నాం. మీరు కోరుకుంటున్నట్లుగా నేను మీకు ఇంకా దగ్గరగా రావాలంటే, ముందు



నేను కొంత దూరంగా జరిగితేనే గానీ, మీకు దగ్గరగా వచ్చే ప్రయత్నం చేసేందుకు సాధ్యపడదు" అన్నారు.

ఇంత టాలరెన్స్‌ను నేను మరే ప్రపంచ నాయకుడి దగ్గరా చూడలేదు! ముఖ్యంగా మోదీ దగ్గర చూడలేదు.

"మగాళ్లు ఎలా ఉండాలో, మీరు అలా ఉన్నారు రషీద్ జీ"అన్నాను.

మళ్లీ ఆయన వెనక్కు జరిగారు!

"ఇంతకు క్రితమే కదా రషీద్ జీ.. వెనక్కి జరిగారు. మళ్లీ వెనక్కు జరిగారెందుకు?" అని అడిగాను. "ముందుకు రాబోయి, వెనక్కు జరిగినట్లున్నాను రాహుల్ జీ" అన్నారు!

"పర్లేదు రషీద్ జీ, మీ ఛాతీని దగ్గరగా చూడ్డం కోసమే నేను మీకు మరింతగా దగ్గరగా రావాలనుకున్నాను. మీరే నా దగ్గరకు రావాలనేముందీ, నేనైనా రావచ్చు కదా మీకు దగ్గరగా" అన్నాను.

"గుడ్ ఐడియా రాహుల్‌జీ, కానీ మీరు నా ఛాతీని చూడ్డంలోని ఔచిత్యాన్ని ప్రశ్నిస్తే మీరు గానీ అసహనానికి లోను కారు కదా" అన్నారు. అసహనానికి కాదు కానీ, దిగ్భ్రమకు లోనయ్యాను. ఒక సర్వ శక్తి సంపన్నుడైన సార్వభౌమ పాలకుడికి ఇంత టాలరెన్స్ ఉంటుందా!

"రషీద్ జీ.. నేను మీ ఛాతీ చుట్టుకొలత ఎంత ఉందో అంచనా వెయ్యాలను కుంటున్నాను. అందుకే మీకు దగ్గరగా రావాలని అనుకుంటున్నాను" అని చెప్పాను.

"నేనెప్పుడూ నా ఛాతీని కొలుచుకోలేదు రాహుల్‌జీ. ఊపిరి సలపనివ్వని పనుల్లో.. గట్టిగా ఊపిరి తీసుకుని ఒకసారి, ఊపిరి తీసుకోకుండా ఒకసారి ఛాతీని కొలుచుకునే తీరిక ఎవరికుంటుంది చెప్పండి?" అని అడిగారు.

హిజ్ హైనెస్ షేక్ ముహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌ను చూసి ఇండియా నేర్చుకోవలసింది చాలా ఉంది. ముఖ్యంగా ఇండియాలో యాభై ఆరు అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకుని తిరిగేవారు నేర్చుకోవలసింది చాలా ఉంది.

పాత పొత్తులు–కొత్త ఎత్తులు



కె. రామచంద్రమూర్తి

త్రికాలమ్





ఉత్తరాదిలో చలి ఎముకలు కొరుకుతున్నప్పటికీ రాజకీయాలు మాత్రం వేడెక్కుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు సన్నాహాలు ఊపందుకున్నాయి. గెలుపోటములపైన దేశ ప్రజలలో ఇప్పటికే చర్చ జరుగుతున్నది. ప్రధానిగా నరేంద్రమోదీ మరోసారి ప్రమాణం చేస్తారా? కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి దేశాన్ని నడిపించగల శక్తిసామర్థ్యాలు ఉన్నాయా? ఒక వేళ బీజేపీకి సీట్లు బాగా తగ్గితే, లోగడ సోనియాగాంధీకి ఇచ్చిన గౌరవం కాకలు తీరిన ప్రాంతీయపార్టీల నాయకులు ఇప్పుడు రాహుల్‌గాంధీకి ఇస్తారా? ఉత్తరప్రదేశ్ (యూపీ) రాజకీయాలు ఎట్లా ఉంటాయి? బిహార్‌లో లాలూప్రసాద్ పట్ల సానుభూతి పవనాలు వీస్తున్నాయా? యూపీ, బిహార్‌ల ఫలితాల ప్రభావం జాతీయ రాజకీయాలపై ఎట్లా ఉంటుంది? ఎక్కడ విన్నా ఇదే చర్చ.

మలుపు తిప్పే రోజు

శనివారం దేశ రాజకీయ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యం సంతరించుకున్న రోజు. యూపీ రాజకీయాలను మలుపు తిప్పే విధంగా సమాజ్‌వాదీపార్టీ (ఎస్పీ), బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లు ఎన్నికల పొత్తు కుదుర్చుకున్నాయి. బీఎస్పీ అధినేత మాయావతి, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌లు సంయుక్తంగా మీడియా సమావేశంలో ఈ విషయం ప్రకటించారు. యూపీలో ఉన్న 80 లోక్ సభ స్థానాలలోనూ చెరి 38 స్థానాలకు పోటీ చేస్తామనీ, రెండు కాంగ్రెస్‌పార్టీకి వదులుతామనీ చెప్పారు. మిగిలిన రెండు అజిత్‌సింగ్ నాయకత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆరెల్డీ)కి కేటాయించాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉండదని తెగేసి చెప్పారు. బీఎస్పీ–కాంగ్రెస్ కూటమి 1996లో ఓడిపోయింది. 2017లో ఎస్పీ–కాంగ్రెస్ కూటమి పరాజయం చెందింది. అందుకే కాంగ్రెస్‌తో పొత్తు నష్టదాయకమని మాయావతి, అఖిలేష్ తీర్మానించుకున్నారు. నిన్ననే ఢిల్లీలోని రాంలీలా మైదానంలో బీజేపీ జాతీయ మండలి విస్తృత సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్‌పైనా, సోనియాగాంధీ కుటుంబంపైనా ధ్వజమెత్తారు. సుదీర్ఘమైన, ప్రభావవంతమైన ప్రసంగంతో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ ప్రచారానికి తెరదీశారు. అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్లనూ, సర్జికల్‌దాడులనూ, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సీ)నీ, గుడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ)నీ, రామ మందిరం నిర్మాణాన్నీ ఎన్నికల ప్రచారాంశాలుగా చేయబోతున్నట్టు సంకేతం ఇచ్చారు. మచ్చలేని ప్రభుత్వం భారతదేశ చరిత్రలో తనదేనంటూ ప్రకటించుకున్నారు. రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు విషయంలో అవినీతి లవలేశమైనా లేదంటూ ఈ దేశంలో పసిబాలలను అడిగినా చెబుతారని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)ని ఆంధ్రప్రదేశ్‌లోకీ, పశ్చిమబెంగాల్‌లోకీ, ఛత్తీస్‌గఢ్‌లోకీ ప్రవేశించనీయబోమని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయించడం చట్టవిరుద్ధమంటూ విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సీబీఐ తననూ, అమిత్‌షానూ వేటాడినప్పటికీ (అమిత్‌షా జైలులో కూడా ఉన్నారు) ఆ సంస్థను గౌరవించామే కానీ ఎన్నడూ గుజరాత్‌లోకి ప్రవేశం నిషేధించలేదని గుర్తు చేశారు. రాజ్యాంగం సర్వోన్నతమైనదనీ, అందరికీ శిరోధార్యమనీ చెప్పారు. మాయావతి–అఖిలేష్ ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ, కూటములు ఏర్పాటు చేసుకొని దేశాన్ని కొల్లగొట్టాలని ప్రయత్నించేవారు తమ సహాయసహకారాలపైన ఆధారపడే 'మజ్బూర్ సర్కార్' కావాలని కోరుకుంటారనీ, దేశ ప్రగతిని ఆకాంక్షించేవారు పటిష్టమైన, స్థిరమైన 'మజ్బూత్ సర్కార్' ఉండాలని ఆశిస్తారనీ మోదీ ఉద్ఘాటించారు. రామమందిరం నిర్మాణానికి న్యాయస్థానాలలో అవరోధాలు సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్, హిందూమహాసభ వంటి సంస్థలు ప్రభుత్వంపైన మందిర నిర్మాణం విషయంలో ఒత్తిడి తెస్తున్నాయి. 'అభీ నహీ తో కభీ నహీ (ఇప్పుడు కాకపోతే ఎప్పటికీ కాదు)' అంటూ నినాదాలు చేస్తున్నాయి. సుప్రీంకోర్టు నిర్ణయం కోసం ఎదురు చూడకుండా సుగ్రీవాజ్ఞ (ఆర్డినెన్స్) ద్వారా రామాలయం నిర్మించాలని కోరుతున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువడిన తర్వాతనే మందిరం విషయంలో ముందడుగు వేస్తామని మోదీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పైన నిందమోపడానికి ఈ అంశాన్ని మోదీ సంపూర్ణంగా వినియోగించుకోబోతున్నారు.

హిందూత్వ ప్రభావం ఒక్కటే గెలిపించదు

హిందూత్వ ప్రచారం ముమ్మరం చేసినప్పటికీ మెజారిటీ స్థానాలు గెలుచుకునే అవకాశం నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్డీఏ)కి లేదని బీజేపీ నాయకత్వం గ్రహించింది. 2014లో యూపీఏ పదేళ్ళ పాలన పట్ల వ్యతిరేకత ఉండేది. ఇప్పుడు ఎన్‌డీఏ పాలనపైన కూడా ఎంతోకొంత వ్యతిరేకత ఉంది. అందుకే కొత్త మిత్రులకోసం అన్వేషణ. తమిళనాడులో డిఎంకె, ఏఐఏడిఎంకెలతో, రజనీకాంత్ పార్టీతో ఒప్పందానికి సిద్ధంగా ఉన్నామంటూ స్వయంగా మోదీ అన్నారు. తాము బీజేపీతో పొత్తుకు సుముఖంగా లేమంటూ డిఎంకే, ఏఐఏడిఎంకేలు స్పష్టం చేశాయి. రజనీకాంత్ ఎవ్వరికీ అర్థం కావడం లేదు. ఈ నేపథ్యంలో యూపీలో పరిస్థితులు తారుమారైతే ఎన్డీఏ మనుగడ కష్టం. యూపీలో ఇదివరకటి కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తామనీ, 74 స్థానాలు గెలిచి చూపిస్తామనీ బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా డాంబికం ప్రదర్శించినా క్షేత్రవాస్తవికత ఇందుకు భిన్నం. 2018 మార్చిలో గోరఖ్‌పూర్, ఫుల్‌పూర్ లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో ఎస్పీ అభ్యర్థులు బీఎస్పీ మద్దతుతో బీజేపీ అభ్యర్థులను ఓడించారు. నిరుడు మేలో కైరానా లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆరెల్డీ అభ్యర్థి ఎస్పీ, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల సమష్టి మద్దతుతో బీజేపీ అభ్యర్థిని ఓడగొట్టారు. ఎస్పీ, బీఎస్పీ భుజం కలిపితే బీజేపీకి నష్టం జరుగుతుందనే అవగాహన మోదీకి లేకపోలేదు. విధానాలూ, సూత్రాలూ ప్రాతిపదిక కాకుండా కేవలం ఒకేఒక వ్యక్తిని ఓడించేందుకు కూటములు ఏర్పడుతున్నాయంటూ మోదీ విమర్శించడం అందుకే. ఈ కూటములకు 'ఒక నేత లేడు. ఒక నీతి లేదు' అంటూ, రాబోయేది మూడో పానిపట్టు యుద్ధమంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు పొంతన లేనివే అయినా జరగబోయే ఎన్నికలు దేశానికి దిశానిర్దేశం చేస్తాయని మాత్రం నిశ్చయంగా చెప్పవచ్చు. బీహార్, యూపీలు ఎన్డీఏ పతనానికి బాట వేస్తాయని లాలూ ప్రసాద్ తనయుడు, ఆర్జేడీ అధినేత తేజశ్వియాదవ్ వ్యాఖ్యానించారు. దీనిని ఉత్తరకుమారుడి ప్రేలాపన అంటూ కొట్టివేస్తే గోడమీది రాతను చదవడానికి నిరాకరించినట్టే.

ఉత్తరప్రదేశ్ ఒక ప్రయోగశాల. అక్కడ అన్ని రకాల ప్రయోగాలూ జరిగాయి. బిహార్‌లో లాలూప్రసాద్ యాదవ్ లాగానే యూపీలో సోషలిస్టు నాయకుడు ములాయంసింగ్ యాదవ్ ఎస్పీని నెలకొల్పారు. యాదవులనూ, ఇతర వెనుకబడిన కులాలవారినీ, ముస్లింలనూ ఒక తాటిపైకి తెచ్చారు. దళిత మేధావి, దార్శనికుడు కాన్షీరాం దళితులకోసం ప్రత్యేకంగా బీఎస్పీని ఆవిష్కరించారు. 1989లో ములాయం మొదటిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 1991లో గద్దె దిగారు. బీజేపీ నాయకుడు కల్యాణ్‌సింగ్ పగ్గాలు చేపట్టారు. అయోధ్య ఉద్యమం, రథయాత్ర, బాబరీ మసీదు విధ్వంసం ఫలితంగా బలం పుంజుకొని బీజేపీ జోరుమీదున్నది. బాబరీ మసీదు కూల్చివేసిన వెంటనే నాటి ప్రధాని పీవీ నరసింహారావు నాలుగు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలను బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించారు. అనంతరం 1993లో జరిగిన ఎన్నికలలో బీజేపీని నిలువరించడం కోసం కాన్షీరాం ములాయం సింగ్‌లు పొత్తు పెట్టుకున్నారు. ఒక పార్టీ ఓట్లు మరో పార్టీకి బదిలీ అయ్యాయి. ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి. బీజేపీకి 177 స్థానాలు లభిస్తే ఎస్పీ–బీఎస్పీ కూటమికి 176 స్థానాలు దక్కాయి. కాంగ్రెస్ మద్దతుతో ములాయంసింగ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1995లో ములాయంసింగ్ ప్రభుత్వానికి బీఎస్పీ మద్దతు ఉపసంహరించుకున్నది. అప్పటికే మాయావతి చేతుల్లోకి బీఎస్పీ పూర్తిగా వచ్చింది. మద్దతు ఉపసంహరించుకున్నందుకు నిరసనగా మాయావతి బసచేసిన అతిథిగృహాన్ని ఎస్పీ కార్యకర్తలు ముట్టడించారు. మాయావతి గదిలో తలుపులు వేసుకొని ఉన్నారు. అప్పుడు బీజేపీ శాసనసభ్యుడు బ్రహ్మదత్ ద్వివేదీ మాయావతిని కాపాడి గవర్నర్ బంగ్లాకు తీసుకొని వెళ్ళారు. అక్కడి నుంచే అటల్‌బిహారీ వాజపేయితో మాట్లాడి మాయావతికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. బీజేపీ మద్దతుతో తొలివిడత ముఖ్యమంత్రిగా మాయావతి ప్రమాణం చేశారు. దేశంలో ఒక దళిత మహిళ ఒక (అతిపెద్ద) రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అదే ప్రథమం. ప్రజాస్వామ్యంలో జరిగే అద్భుతం ఇది (It is a miracle in democracy) అని నాటి ప్రధాని పీవీ వ్యాఖ్యానించారు. 1997, 2002లో కూడా మాయావతి బీజేపీ మద్దతుతో ముఖ్యమంత్రి కాగలిగారు. 2003లో బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో ఆమె రాజీనామా చేశారు. 2003 నుంచి 2007 వరకూ తిరిగి ములాయంసింగ్ యాదవ్ ముఖ్యమంత్రి. మళ్ళీ మాయావతి 2007 నుంచి 2012 వరకూ పూర్తి కాలం ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. 2012లో అఖిలేష్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2017లో ఎస్పీ–కాంగ్రెస్ కూటమిని మట్టికరిపించి బీజేపీ అఖండ విజయం సాధించింది.

25 ఏళ్ళ తర్వాత ఎస్పీ–బీఎస్పీ కూటమి

2018లో మరో అరుదైన పరిణామం సంభవించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా ఫలితంగా ఖాళీ అయిన గోరఖ్‌పూర్ లోక్‌సభ స్థానానికీ, ఉప ముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్ ఖాళీ చేసిన ఫుల్‌పూర్ స్థానానికీ ఉపఎన్నికలు వచ్చాయి. రెండు స్థానాలలోనూ ఎస్పీ అభ్యర్థులను బీఎస్పీ బలపరిచింది. ఎస్పీ అభ్యర్థులు గెలుపొందారు. ఆ సందర్భంలో అఖిలేష్ లక్నోలో మాయావతి నివాసానికి వెళ్ళి కృతజ్ఞతలు చెప్పారు. అంటే, అతిథిగృహాన్ని ఎస్పీ కార్యకర్తలు ముట్టడించిన తర్వాత 24 సంవత్సరాలకు తిరిగి ఎస్పీ, బీఎస్పీ నాయకులు స్నేహపూర్వకంగా కలుసుకున్నారు. ఎస్పీ–బీఎస్పీ కూటమిని ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్లు తెచ్చారు. ఇది బీజేపీ యూపీ, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలలో బీజేపీకి ప్రయోజనం కలిగిస్తుందని భావిస్తున్నారు. ఈ రిజర్వేషన్ కారణంగా అగ్రవర్ణాల పట్ల దళితులకూ, వెనుకబడినవర్గాలకూ వ్యతిరేకత పెరుగుతుంది. సరిగ్గా పాతికేళ్ళ కిందట ఎస్పీ, బీఎస్పీ మొదటి దఫా పొత్తు పెట్టుకున్నప్పుడు ఎటువంటి పరిస్థితి ఉన్నదో ఇప్పుడూ అదే వాతావరణం ఉండటం యాదృచ్ఛికం. యోగి పాలనలో ఠాకూర్లదీ, ఇతర అగ్రవర్ణాలదే పెత్తనం. దళితులపైనా, ముస్లింలపైనా దాడులు పెరిగిపోయాయి.

అయినప్పటికీ, బీజేపీని తక్కువగా అంచనా వేయకూడదు. దళితులలో జాతవ్ కులానికి మాయావతి తిరుగులేని నాయకురాలు. తక్కిన దళితులను బీజేపీ 2014లో, 2017లో సమీకరించి మాయావతిని ఓడించింది. వెనుకబడిన కులాలలో యాదవులు అఖిలేష్‌కి విధేయులు. తక్కిన వెనుకబడిన కులాలను ఎస్పీకి దూరం చేసి ఎస్పీ–కాంగ్రెస్ కూటమిని బీజేపీ 2017లో ఓడించింది. అదే ప్రయత్నం ఇప్పుడూ చేస్తారు. దళితుల ఓట్లు ఎస్పీ అభ్యర్థులకు పడే విధంగా మాయావతి కట్టడి చేయగలరు. కానీ యాదవులందరూ బీఎస్పీ అభ్యర్థులకు ఓట్లు వేస్తారని పూచీ లేదు. 2014లో బీజేపీ స్వయంగా 71 స్థానాలు గెలుచుకున్నది. ఎస్పీకి అయిదూ, కాంగ్రెస్‌కు రెండూ దక్కాయి. బీఎస్పీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. బీజేపీ మిత్రపక్షమైన అప్నాదళ్ రెండు స్థానాలు కైవసం చేసుకున్నది. అయిదేళ్ళ కిందట జరిగిన పోలింగ్ సరళిని గమనంలోకి తీసుకొని ఆరెల్డీని కూడా కూటమిలో కలిపితే ఎస్పీ–బీఎస్పీకి ఆధిక్యం ఉండే సీట్ల సంఖ్య 42. కాంగ్రెస్‌ని సైతం ఈ కూటమిలో చేర్చుకుంటే దాదాపు 58 స్థానాలలో కూటమికి పైచేయి ఉంటుందని అంచనా. ముఖ్యంగా ముస్లిం ఓట్లు చీలకుండా సంఘటితంగా ఉంటాయి. ఎస్పీ–బీఎస్పీ వదిలే రెండు సీట్లు కాంగ్రెస్ ఎట్లాగయినా గెలుచుకుంటుంది. 2009 లోక్‌సభ ఎన్నికలలో యూపీలో కాంగ్రెస్ 22 నియోజకవర్గాలలో విజయం సాధించింది. 2014లో పదేళ్ళ ప్రభుత్వ వ్యతిరేకత, మోదీ ప్రభంజనం ఫలితంగా రెండు స్థానాలే దక్కాయి. కాంగ్రెస్‌ను కలుపుకోకపోతే ముక్కోణపు పోటీ జరుగుతుంది. బీజేపీకి లాభం. ఎన్నికలు ఇంకా మూడు మాసాలు ఉన్నాయి. బీజేపీ చేతులు కట్టుకొని కూర్చోదు. రాహుల్‌గాంధీ ప్రయాగలో అర్ధకుంభమేళాకు వెళ్ళకుండా ఉండరు. ఇంకా అనేక పరిణామాలు సంభవిస్తాయి. ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుంది.

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

ప్రతిష్ట



"సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మపై వచ్చిన అవినీతి ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లేవని ఆయనపై సీవీసీ విచారణను పర్యవేక్షించిన జస్టిస్ ఏకే పట్నాయిక్ చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనను తొలగించడం తొందరపాటు చర్యని కూడా పట్నాయిక్ వ్యాఖ్యానించారు. అటువంటప్పుడు ఆయనను ఎందుకు తొలగించినట్టు? ప్రభుత్వ ప్రతిష్టకు భంగంకాదా?"

– కార్తికేయ శర్మ
జర్నలిస్ట్

అబద్ధం



"మే 2014 నుంచి ఉగ్రవాద దాడులే జరుగలేదంటూ రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించడం చాలా ఆశ్చర్యపరిచింది. పఠాన్‌కోట్, అమర్నాథ్ యాత్ర, యురి సహా పలు చోట్ల 55 నెలల్లో జరిగిన దాడుల్లో 400మంది జవాన్లు మృతి చెందినట్టు ఆమెకు గుర్తు చేయాలనుకుంటున్నా"

– అహ్మద్ పటేల్, కాంగ్రెస్ ఎంపీ


ప్రాసెస్



"సాధారణ విధానం, కాంగ్రెస్ విధానం అని ఉంటాయి. కాంగ్రెస్ విధానంలో తమ వాళ్లని ప్రోత్సహించడం, అవినీతి, బంధుప్రీతి, దేశ సంక్షేమం విషయంలో రాజీపడటం ఉంటాయి. మేము అధికారంలోకి రాగానే ఆ విధానాన్ని పూర్తిగా మార్చివేశాం. ఫలితాలను ఇప్పుడు ప్రతి ఒక్కరూ చూడొచ్చు"

– నరేంద్ర మోదీ, ప్రధాని


రాజీనామా



"నమ్మలేని నిజం. ఆలోక్ వర్మకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చిన సీవీసీ చౌదరి ఆయన ఇంటికి వెళ్లారు. ఆస్థానాపై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోమని ఆయనను బతిమాలాడారు. అటువంటి వ్యక్తి ఇచ్చిన నివేదిక ఆధారంగా వర్మను ఎలా తొలగిస్తారు? సీవీసీ వెంటనే రాజీనామా చేయాలి"

– ప్రశాంత్ భూషణ్, సుప్రీంకోర్టు జడ్జి

ఎందుకో



"రామ మందిరం అంశానికి సంబంధించి కొన్ని చట్టపరమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ఉంది. నేను చెప్పాను కూడా. అయితే, పురాతన కట్టడాల చట్టం కింద రామ సేతును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వచ్చిన అడ్డంకి ఏంటి? ఏమీ లేదు, అయినా ఇప్పటికీ ఎందుకు ప్రకటించడం లేదు?"

– సుబ్రమణ్య స్వామి, రాజ్యసభ ఎంపీ

కిమ్ ఉక్కిరిబిక్కిరి

అమెరికా తెచ్చిన ఒత్తిళ్లు, పొరుగునున్న చైనా ఎప్పటికప్పుడు ఇచ్చిన సలహాల పర్యవసానంగా అణు కార్యక్రమాన్ని ఆపడానికి సూత్రప్రాయంగా అంగీకరించిన ఉత్తర కొరియా తనపై మున్ముందు మరిన్ని ఒత్తిళ్లు రాకతప్పదని ఇప్పుడిప్పుడే గుర్తిస్తోంది. 'మీ దేశం నుంచి తప్పించుకు వచ్చిన ప్రతి ఒక్కరూ చెబుతున్న కథనాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. వీటికి మీ సంజాయిషీ ఏమిటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రతినిధి థామస్ క్వింటనా ఆ దేశాన్ని తాజాగా నిలదీశారు. పైగా ఉత్తర కొరియా ప్రత్యర్థి దేశమైన దక్షిణ కొరియా గడ్డపై ఆయన ఈ ప్రశ్న వేశారు. పిల్లలతో సైతం వెట్టి చాకిరీ చేయించుకుంటారని, పని గంటలు కూడా సుదీర్ఘంగా ఉంటాయని వారు చెబుతున్నారని క్వింటనా అన్నారు. వీటిపై దర్యాప్తు జరపమని ఐక్యరాజ్య సమితి తనను పంపితే, ఉత్తర కొరియా అధికారులు అనుమతులివ్వడంలేదని ఆరోపించారు. దేశాన్ని జైలుగా మార్చి, సాధారణ పౌరులను సైతం నిత్యం నిఘా నీడన ఉంచి అందరినీ అభద్రతలోకి నెడుతున్నారని వచ్చిన ఆరోపణలకు ఉత్తర కొరియా జవాబిచ్చి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. పౌరుల జీవన ప్రమాణాలు ఉన్నత స్థాయికి తీసుకెళ్తానన్న ఉత్తర కొరియా అధినేత కిమ్ దానికి అనుగుణంగా చర్యలు మొదలెట్టాలని కోరారు.

పరిపాలనపై సంపూర్ణ అవగాహన, పూర్తి పట్టు ఉన్న చెన్నారెడ్డి 33 ఏళ్లకే మంత్రి కాగలిగారు. సీఎంగా ఉన్నతాధికార వర్గంపై అదుపు, ప్రభుత్వ ఫైళ్లు, పాలనపై లోతైన అవగాహనతో మర్రి పాలన సాగించారు. అధికారులు చెప్పినట్టు సంతకాలు పెట్టకుండా ఫైళ్ళను క్షుణ్ణంగా చదివి, నోటింగ్‌లు రాసి మరీ సంతకం చేసేవారనీ, తనదైన నిర్ణయం తీసుకునేవారనీ ప్రతీతి. అలంకారపూరితమైన గవర్నర్ పదవిలో ఉన్నప్పుడు సైతం మర్రి నిజమైన అధికారాలున్న నేతగా కనిపించడం, రాజకీయ నేతలా మాట్లాడడం చరిత్రలో భాగమే. ఇంతటి విలక్షణ వ్యక్తిత్వం ఉన్న చెన్నారెడ్డి శత జయంతి నేడు. ఆయన ఆనవాళ్లు తెలుగునాట ఇంకా సజీవంగా నిలిచే ఉన్నాయి.


పరిపాలనాదక్షుడు మర్రి చెన్నారెడ్డి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలక పాత్ర పోషించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జాడలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటికీ చెక్కుచెదరలేదు. 1969–70 తెలంగాణ ఉద్యమ సారథిగానే మొదట ఆయన తెలుగువారికి పరిచయమయ్యారు. ఉద్యమానికి ముందు, తర్వాత ఆయన కాంగ్రెస్ నేతగా అనేక పదవులు నిర్వహించారు. ఆరో ముఖ్యమంత్రిగా రెండున్నరేళ్లకు పైగా పనిచేసిన పదేళ్ల తర్వాత ఏడాదిపాటు ఇదే పదవి చేపట్టారు. సీఎం పదవిలో కన్నా గవర్నర్ పదవిలోనే ఎక్కువ కాలం పనిచేశారు. పార్టీ నాయకత్వంతో విభేదించి సొంత పార్టీ పెట్టుకోవడానికి వెనుకాడలేదు. ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీతో రాజీపడి మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి ఉన్నత పదవులు స్వీకరించడం కూడా చెన్నారెడ్డి రాజకీయ జీవితంలో భాగమే. ఇందిర కేబినెట్‌లో ఉక్కు, గనుల శాఖా సహాయ మంత్రిగా ఉన్న ఏడాది కాలంలో, సీఎంగా ఉమ్మడి ఏపీని పాలించిన రెండుసార్లూ పాలనాదక్షునిగా పేరు తెచ్చుకున్నారు. చెన్నారెడ్డిని మంత్రివర్గం వెలుపలా, వల్లూరి బసవరాజుని మంత్రివర్గం లోపలా ఉంచితే చిక్కులు తప్పవని కాంగ్రెస్‌పార్టీకి చెందిన సీనియర్ నేతలు చెప్పుకునేవారు. పరిపాలనపై సంపూర్ణ అవగాహన, పూర్తి పట్టు ఉన్న చెన్నారెడ్డి 33 ఏళ్లకే మంత్రి కాగలిగారు. అసమ్మతి రాజకీయాల కారణంగా సీఎం పదవిలో ఎక్కువ కాలం నిలబడలేకపోయారు.

తాండూరు ఎన్నికతో ఊహించని మలుపు!

1950 నుంచి సాఫీగా సాగిన ఆయన రాజకీయ జీవితం 1967 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త మలుపు తిరిగింది. తాండూరులో స్వాతంత్ర్య సమరయోధుడు వందేమాతరం రామచంద్రరావును ఓడించి నాలుగోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వెంటనే కాసు కేబినెట్‌లో మరోసారి మంత్రి పదవి చేపట్టాక మర్రి రాజకీయ జీవితంలో ఊహించని మార్పులు మొదలయ్యాయి. అప్పటి ప్రధాని ఇందిర చెన్నారెడ్డిని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని రాజ్యసభకు నామినేట్ చేశారు. తాండూరు ఎన్నికల ప్రచారంలో చెన్నారెడ్డి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆయన ఎన్నికను సవాలు చేస్తూ రామచంద్రరావు హైకోర్టుకెక్కారు. హైకోర్టు మర్రి ఎన్నిక చెల్లదని తీర్పు ఇస్తూ ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీకి అనర్హునిగా ప్రకటించింది. సుప్రీంకోర్టు ఈ తీర్పును సమర్థించడంతో 1968లో చెన్నారెడ్డి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి చట్టసభలకు దూరమయ్యారు.

1956లోనే ఆంధ్రరాష్ట్రంతో తెలంగాణను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన నేపథ్యం చెన్నారెడ్డిది. తెలంగాణ ఉద్యమం నడపడానికి వచ్చిన అవకాశంతో ఆయన తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ఈ ఉద్యమకాలంలో హైదరాబాద్‌లో స్థిరపడిన కోస్తా, రాయలసీమ జిల్లాలకు చెందిన వారిపై చెదరుమదురుగా మొదలైన దాడులు



చెన్నారెడ్డి సకాల జోక్యంతో నిలిచిపోయాయని ఆయనకు పేరొచ్చింది. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి(టీపీఎస్) తెలంగాణలోని 14 సీట్లలో పది గెలుచుకోవడానికి చెన్నారెడ్డి నాయకత్వం తోడ్పడింది. తెలంగాణ ప్రజల మనోభావాలను గమనించిన ఇందిర పిలుపు మేరకు టీపీఎస్‌ను మర్రి కాంగ్రెస్‌లో విలీనం చేశారు. 1974లో అనర్హతా కాలం ముగిశాక ఇందిర సూచన మేరకు గవర్నర్ పదవి చేపట్టారు. ఇందిర పిలుపు మేరకు యూపీ గవర్నర్ పదవికి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడయ్యారు. మళ్లీ పదేళ్ల తర్వాత మేడ్చల్ నుంచి అసెంబ్లీకి పోటీచేసి గెలిచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్–ఐ మెజారిటీ సాధించడంతో ఆయన తొలిసారి సీఎం పదవి సాధించారు.

పాలనలో వినూత్న పోకడలు

చెన్నారెడ్డి సీఎంగా ఉండగానే హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి వేగం పెరిగింది. ఎవరూ ఊహించని రీతిలో 40 ఏళ్ల క్రితమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు రోజుల పనివారం ప్రవేశపెట్టారు. ఆచరణలో ఈ ప్రయోగం ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో పాత పద్ధతిని పునరుద్ధరించడానికి చెన్నారెడ్డి వెనుకాడలేదు. ఇందిరాగాంధీ ప్రధాని పదవిలో లేనప్పుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం చెన్నారెడ్డికి ఎక్కువ అధికారం, స్వేచ్ఛ అనుభవించే అవకాశం కల్పించింది. దాంతోపాటు జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కి ఆర్థిక వనరులు సమకూర్చే బాధ్యత కూడా మర్రిపైనే పడింది. ఈ నేపథ్యంలో ఆయన సర్కారుపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. గన్నవరం నుంచి శాసనసభకు ఎన్నికైన సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్యను రాష్ట్ర డ్రయినేజీ బోర్డు చైర్మన్ పదవి తీసుకునేలా మొదట మర్రి ఒప్పించగలిగారు. తెలుగునాట వేళ్లూనుకున్న కాంగ్రెస్ వర్గ రాజకీయాలను అధికారం, తెలివితేటలతో ఆయన అదుపు చేయగలిగారు. 1980 జనవరి పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించి ఇందిర మరోసారి ప్రధాని అయ్యాక చెన్నారెడ్డికి ఇబ్బందులు ఎదురయ్యాయి. రాష్ట్ర కేబినెట్‌లోని, కాంగ్రెస్‌లోని అసమ్మతి వర్గానికి అధిష్టానం అండ దొరికింది. అసమ్మతివర్గంలో మెజారిటీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేరిపోయారు. ఫలితంగా చెన్నారెడ్డి అదే ఏడాది అక్టోబర్‌లో పదవికి రాజీనామా చేశారు.

మళ్లీ గవర్నర్ పదవి

పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతున్న నేపథ్యంలో గవర్నర్ పదవిని చేపట్టాలని ఇందిర ఆదేశించడంతో చెన్నారెడ్డి చండీగఢ్ వెళ్లిపోయారు. తర్వాత కొన్నాళ్లకు కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించి తన అనుచరులతో నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించారు. 1984 డిసెంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో అనూహ్యంగా కరీంనగర్ నుంచి పార్లమెంటుకు పోటీచేసి మర్రి చొక్కారావు చేతిలో ఓడిపోయారు. తర్వాత రాజీవ్‌గాంధీ ప్రధాని అయ్యాక కాంగ్రెస్‌లో మళ్లీ చేరిపోయారు. 1978లో మాదిరిగానే 1989 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ అధిష్టానం చెన్నారెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి అప్పగించగా ఆయన పార్టీని విజయ పథంలో నడిపించారు. 1989 డిసెంబర్‌లో సీఎం పదవిని రెండోసారి అధిష్టించిన మర్రి ఏడాదికే అసమ్మతి మంటల కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తర్వాత ఎన్నికల రాజకీయాలకు దూరమై మరణించే వరకూ ఇతర రాష్ట్రాల్లో గవర్నర్ పదవిలోనే కొనసాగారు. సీఎంగా ఉన్నతాధికార వర్గంపై అదుపు, ప్రభుత్వ ఫైళ్లు, పాలనపై లోతైన అవగాహనతో మర్రి పాలన సాగించారు. అధికారులు చెప్పినట్టు సంతకాలు పెట్టకుండా ఫైళ్ళను క్షుణ్ణంగా చదివి, నోటింగ్‌లు రాసి మరీ సంతకం చేసేవారనీ, తనదైన నిర్ణయం తీసుకునేవారనీ ప్రతీతి. అలంకారపూరితమైన గవర్నర్ పదవిలో ఉన్నప్పుడు సైతం మర్రి నిజమైన అధికారాలున్న నేతగా కనిపించడం, రాజకీయ నేతలా మాట్లాడడం చరిత్రలో భాగమే. ఇంతటి విలక్షణ వ్యక్తిత్వం ఉన్న చెన్నారెడ్డి శత జయంతి నేడు. ఆయన ఆనవాళ్లు తెలుగునాట ఇంకా సజీవంగా నిలిచే ఉన్నాయి.

(నేటి ఉదయం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్స్‌లో శత జయంతి ఉత్సవం)

నాంచారయ్య మెరుగుమాల। 99121 99385



వియత్నాం ఓపెన్: రన్నరప్ పేస్-వరేలా జంట

ఈ ఏడాది తొలి ఏటీపీ చాలెంజర్ టైటిల్ సాధించాలని ఆశించిన భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు నిరాశ ఎదురైంది. శనివారం ముగిసిన వియత్నాం ఓపెన్ టోర్నీలో పేస్-మిగుయెల్ వరేలా (మెక్సికో) ద్వయం రన్నరప్‌గా నిలిచింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో టాప్ సీడ్ పేస్-వరేలా జోడీ 3-6, 6-2, 9-11తో 'సూపర్ టైబ్రేక్'లో రెండో సీడ్ చెంగ్ పెంగ్‌సెయి (చైనీస్ తైపీ)-క్రిస్టోఫర్ రుంగ్‌కట్ (ఇండోనేసియా) జంట చేతిలో పరాజయం పాలైంది. రన్నరప్‌గా నిలిచిన పేస్ జంటకు 1800 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. లక్షా 26 వేలు)తోపాటు 48 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

రోహిట్టయినా...

'భారత టాపార్డర్ పైనే మా గురి. వారిని తక్కువ స్కోరుకే ఔట్ చేసి దెబ్బ కొట్టాలని భావిస్తున్నాం...' వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియా వ్యూహం ఇది. దీనిని మొదటి మ్యాచ్‌లోనే దాదాపు అమలు చేసి విజయం సాధించింది ఆతిథ్య జట్టు. ముందు బ్యాటింగ్‌లో సంయమనం చూపిన కంగారూలు... తర్వాత యువ పేసర్ జెయ్ రిచర్డ్‌సన్ ప్రతిభతో మ్యాచ్‌ను వశం చేసుకున్నారు. టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ వీరోచిత శతకం, ఎంఎస్ ధోని అర్ధసెంచరీతో రాణించినా ఛేదనకు అది సరిపోలేదు. దీంతో తొలి వన్డేలో కోహ్లి సేనకు పరాజయం తప్పలేదు.

నెమ్మదైన పిచ్‌పై 90ల కాలం నాటి మ్యాచ్‌ను తలపించిన సిడ్నీ వన్డేలో మంచి భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆస్ట్రేలియా ఓ మోస్తరు స్కోరు చేయగలిగింది. అత్యంత క్లిష్ట పరిస్థితులకు ఎదురొడ్డి రోహిత్, ధోని ఇన్నింగ్స్‌ను నిలబెట్టినా... ముగింపు లోపంతో టీమిండియా మ్యాచ్‌ను చేజార్చుకుంది. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఆసీస్ యువ పేసర్లు రిచర్డ్‌సన్, బెహ్రెన్‌డార్ఫ్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో భారత్‌కు విజయం దూరమైంది.

- తొలి వన్డేలో 34 పరుగులతో భారత్ ఓటమి
- రోహిత్ శర్మ అద్భుత శతకం వృథా
- ఆస్ట్రేలియాను గెలిపించిన యువ పేసర్ రిచర్డ్‌సన్
- రెండో మ్యాచ్ 15న అడిలైడ్‌లో

సిడ్నీ: 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ (129 బంతుల్లో 133; 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) అద్భుత సెంచరీ భారత్‌ను గెలిపించలేకపోయింది. 289 పరుగుల ఛేదనలో రోహిత్, వెటరన్ ధోని (96 బంతుల్లో 51; 3 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాట్స్‌మెన్ తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 254 పరుగులే చేయగలిగింది. దీంతో శనివారం ఇక్కడ జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా 34 పరుగులతో గెలుపొందింది. భారత కెప్టెన్ విరాట్ కోహ్లి (3) సహా కీలక వికెట్లు పడగొట్టిన కంగారూ యువ పేసర్ జెయ్ రిచర్డ్‌సన్ (4/26)కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. హ్యాండ్స్‌కోంబ్ (61 బంతుల్లో 73; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఖాజా (81 బంతుల్లో 59; 6 ఫోర్లు), షాన్ మార్ష్ (70 బంతుల్లో 54; 4 ఫోర్లు) అర్ధ శతకాలు చేశారు. ఆఖర్లో స్టొయినిస్ (43 బంతుల్లో 47 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. భువనేశ్వర్ (2/66), కుల్దీప్ (2/54) రెండేసి వికెట్లు పడగొట్టారు. జడేజా (1/48)కు ఒక వికెట్ దక్కింది. రెండో వన్డే మంగళవారం అడిలైడ్‌లో జరుగుతుంది.

నిలదొక్కుకుని... ఆడారు

ఆసీస్ ప్రధాన బ్యాట్స్‌మన్, కెప్టెన్ ఫించ్ (6)ను మూడో ఓవర్లోనే భువీ చక్కటి ఇన్ స్వింగర్‌తో బౌల్డ్ చేసి జట్టుకు శుభారంభాన్నిచ్చాడు. కుల్దీప్ బంతిని కట్ చేయబోయిన మరో ఓపెనర్ అలెక్స్ క్యారీ (24) స్లిప్‌లో రోహిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. మూడో వికెట్‌కు 109 బంతుల్లో 92 పరుగులు జోడించిన ఖాజా, షాన్ మార్ష్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. భారత స్పిన్నర్లను వీరు సమర్థంగా ఎదుర్కొన్నారు. ఖాజా రివర్స్ స్వీప్‌లతో స్కోరు పెంచే యత్నం చేశాడు. 70 బంతుల్లో అర్ధశతకం అందుకున్నాడు. అతడిని జడేజా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. సమీక్ష కోరినా... అంపైర్ తన నిర్ణయానికి కట్టుబడటంతో పెవిలియన్ చేరాడు. ఖలీల్ బౌలింగ్‌లో బౌండరీతో అర్ధ సెంచరీ (65 బంతుల్లో) పూర్తి చేసుకున్న షాన్ మార్ష్... కుల్దీప్ ఓవర్లో భారీ షాట్‌కు యత్నించి లాంగాన్‌లో షమీ క్యాచ్ పట్టడంతో వెనుదిరిగాడు. హ్యాండ్స్‌కోంబ్, స్టొయినిస్ క్రమంగా స్కోరు వేగం పెంచారు. కుల్దీప్ బౌలింగ్‌లో చెరో సిక్స్ కొట్టారు. ఈ క్రమంలో హ్యాండ్స్‌కోంబ్ 50 బంతుల్లోనే హాఫ్ సెంచరీని చేరుకున్నాడు. ఈ జంట 65 బంతుల్లో 68 పరుగులు జోడించింది. భువీ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన ఊపులో మరో భారీ షాట్‌కు యత్నించి హ్యాండ్స్‌కోంబ్ ఔటయ్యాడు. భువీ వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో స్టొయినిస్ సిక్స్, ఫోర్, మ్యాక్స్‌వెల్ (5 బంతుల్లో 11 నాటౌట్) ఫోర్ కొట్టి 18 పరుగులు రాబట్టారు. భారత బౌలర్లంతా పొదుపుగానే బౌలింగ్ చేశారు. షమీ (0/46) తక్కువ పరుగులిచ్చాడు.

వారిద్దరే నిలిచారు...

4/3... నాలుగో ఓవర్ ముగియక ముందే టీమిండియా స్కోరిది. ఛేదించదగిన లక్ష్యంతో బరిలో దిగిన భారత్‌ను బెహ్రెన్‌డార్ఫ్ దెబ్బ కొట్టాడు. తొలి ఓవర్ చివరి బంతికి ధావన్ (0)ను ఎల్బీ చేశాడు. రిచర్డ్‌సన్ బంతిని ఫ్లిక్ చేయబోయిన కోహ్లి... స్క్వేర్‌లెగ్‌లో ఉన్న స్టొయినిస్ చేతిలోకి బంతిని కొట్టాడు. రెండు బంతుల తేడాతో రాయుడు (0) వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోయాడు. రివ్యూ కోరినా ఫలితం వ్యతిరేకంగానే రావడంతో అతడు ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. తన తొలి రెండు ఓవర్లలో రిచర్డ్‌సన్ పరుగులేమీ ఇవ్వకుండానే రెండు వికెట్లు తీయడం గమనార్హం. రోహిత్ ఆచితూచి ఆడగా, ధోని పూర్తి రక్షణాత్మకంగా కనిపించాడు. బెహ్రెన్‌డార్ఫ్, సిడిల్ ఓవర్లలో రోహిత్, లయన్ ఓవర్లో ధోని సిక్స్‌లు కొట్టినా... 15 ఓవర్లకు జట్టు స్కోరు 44 మాత్రమే. ఓ దశలో ఈ జోడీ 82 బంతుల్లో 50 పరుగులు చేయగా... అందులో 4 సిక్స్‌లతో వచ్చినవే 24 పరుగులు కావడం పరిస్థితిని చెబుతోంది. అర్ధ సెంచరీ (62 బంతుల్లో) పూర్తయ్యాక రోహిత్ జోరు పెంచే యత్నం చేశాడు. అయితే, 50 మార్కును దాటిన వెంటనే ధోని.. బెహ్రెన్‌డార్ఫ్ బౌలింగ్‌లో ఎల్బీ అయ్యాడు. సిడిల్ ఓవర్లో మూడు బౌండరీలతో రోహిత్ 90ల్లోకి రాగా... మరో ఎండ్‌లో దినేశ్ కార్తీక్ (12), జడేజా (8) నిరాశపర్చారు. 110 బంతుల్లో రోహిత్ సెంచరీ పూర్తయింది. లక్ష్యం 30 బంతుల్లో 75గా మారిన ఈ పరిస్థితుల్లో స్టొయినిస్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి రోహిత్ ఔటయ్యాడు. భువీ (23 బంతుల్లో 29 నాటౌట్; 4 ఫోర్లు) పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించగలిగింది.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: క్యారీ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 24; ఫించ్ (బి) భువనేశ్వర్ 6; ఖాజా (ఎల్బీడబ్ల్యూ) (బి) జడేజా 59; షాన్ మార్ష్ (సి) షమీ (బి) కుల్దీప్ 54; హ్యాండ్స్‌కోంబ్ (సి) ధావన్ (బి) భువనేశ్వర్ 73; స్టొయినిస్ (నాటౌట్) 47; మ్యాక్స్‌వెల్ (నాటౌట్) 11; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (50 ఓవర్లలో 5 వికెట్లకు) 288**

వికెట్ల పతనం: 1-8, 2-41, 3-133, 4-186, 5-254.

బౌలింగ్: భువనేశ్వర్ 10-0-66-2; ఖలీల్ 8-0-55-0; షమీ 10-0-46-0; కుల్దీప్ 10-0-54-2; జడేజా 10-0-48-1; రాయుడు 2-0-13-0.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టొయినిస్ 133; ధావన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బెహ్రెన్‌డార్ఫ్ 0; కోహ్లి (సి) స్టొయినిస్ (బి) రిచర్డ్‌సన్ 3; అంబటి రాయుడు (ఎల్బీడబ్ల్యూ) (బి) రిచర్డ్‌సన్ 0; ధోని (ఎల్బీడబ్ల్యూ) (బి) బెహ్రెన్‌డార్ఫ్ 51; దినేశ్ కార్తీక్ (బి) రిచర్డ్‌సన్ 12; జడేజా (సి) షాన్ మార్ష్ (బి) రిచర్డ్‌సన్ 8; భువనేశ్వర్ (నాటౌట్) 29; కుల్దీప్ (సి) ఖాజా (బి) సిడిల్ 3; షమీ (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టొయినిస్ 1; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 254**

వికెట్ల పతనం: 1-1, 2-4, 3-4, 4-141, 5-176, 6-213, 7-221, 8-247, 9-254

బౌలింగ్: బెహ్రెన్‌డార్ఫ్ 10-2-39-2; రిచర్డ్‌సన్ 10-2-26-4; సిడిల్ 8-0-48-1; లయన్ 10-1-50-0; స్టొయినిస్ 10-0-66-2; మ్యాక్స్‌వెల్ 2-0-18-0.



ధోని... దేశం తరఫున

సిడ్నీ వన్డేలో తొలి పరుగు ద్వారా... ధోని వన్డేల్లో దేశం తరఫున 10 వేల పరుగుల మైలు రాయిని దాటాడు. 330వ మ్యాచ్‌లో అతడీ మార్కును చేరాడు. సచిన్, గంగూలీ, ద్రవిడ్, కోహ్లి తర్వాత ఈ ఘనత సాధించిన ఐదో భారత క్రికెటర్‌గా, మొత్తమ్మీద 13వ ఆటగాడిగా నిలిచాడు. ధోని 2017లో ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనే వన్డేల్లో 10 వేల పరుగుల రికార్డును అందుకున్నా... ఇందులో ఆసియా జట్టు తరఫున మూడు మ్యాచ్‌ల్లో చేసిన 174 పరుగులు కూడా ఉన్నాయి.

అహో... రోహిత్

మ్యాచ్‌లో టీమిండియా ఈ మాత్రం పోటీ అయినా ఇవ్వగలిగిందంటే అది రోహిత్ చలవే. అవతలి ఎండ్‌లో ధోని పరుగులకు ప్రయాస పడుతుండగా 'హిట్‌మ్యాన్' బాధ్యతగా ఆడాడు. ఒత్తిడినంతా మోస్తూనే అడపాదడపా సిక్స్‌లు కొడుతూ రన్‌రేట్ మరీ పడిపోకుండా చూశాడు. ఫ్రీ హిట్ రూపంలో ఎదుర్కొన్న 18వ బంతిని సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. తొలి 50ని 62 బంతుల్లో చేరుకున్న అతడు రెండో 50ని 48 బంతుల్లోనే అందుకున్నాడు. చివరి 33 పరుగులను 19 బంతుల్లోనే చేశాడు. లయన్ బౌలింగ్‌లో లాంగాన్‌లో, మిడ్ వికెట్ దిశగా రెండు భారీ సిక్స్‌లు కొట్టాడు. సిడిల్ ఓవర్లో డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లో కొట్టిన సిక్స్ ప్రేక్షకులను అలరించింది.





అదే మలుపు

32వ ఓవర్ తర్వాత భారత్ విజయ సమీకరణం 108 బంతుల్లో 149. ధోని అర్ధ సెంచరీ (93 బంతుల్లో) అందుకున్నాడు. ఈ దశలో ధోనిని బెహ్రెన్‌డార్ఫ్ ఎల్బీ చేశాడు. రీప్లేలో బంతి లెగ్‌సైడ్ పిచ్ అయినట్లు కనిపించింది. రివ్యూలు లేకపోవడంతో ధోని క్రీజును వీడాడు. బంతులు మింగిన కార్తీక్, జడేజా పరుగులు చేయకపోవడంతో రన్‌రేట్ పెరిగిపోయి రోహిత్‌పైన ఒత్తిడి పెరిగింది. మ్యాచ్ భారత్ చేజారింది.

19 వన్డేల్లో 100 వికెట్లు పూర్తి చేసుకున్న 19వ భారతీయ బౌలర్‌గా భువనేశ్వర్ కుమార్ నిలిచాడు.

4 ఆస్ట్రేలియా గడ్డపై రోహిత్ శర్మ చేసిన సెంచరీలు. ఈ నాలుగు సెంచరీలు నాలుగు వేర్వేరు వేదికలపై (138: మెల్‌బోర్న్‌లో 2015లో; 171 నాటౌట్: పెర్త్‌లో 2016లో; 124: బ్రిస్బేన్‌లో 2016లో; 133: సిడ్నీలో 2019) రావడం విశేషం. ఇలా చేసిన తొలి విదేశీ క్రికెటర్‌గా అతను గుర్తింపు పొందాడు. అయితే రోహిత్ సెంచరీలు చేసిన ఈ నాలుగుసార్లూ భారత్ ఓడిపోయింది.


1000 ఈ గెలుపుతో ఆస్ట్రేలియా అంతర్జాతీయ క్రికెట్‌లో 1000వ విజయాన్ని పూర్తి చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. మూడు ఫార్మాట్‌లలో కలిపి ఆస్ట్రేలియా ఇప్పటివరకు 1852 మ్యాచ్‌లు ఆడింది. టెస్టుల్లో 384... వన్డేల్లో 558... టి20ల్లో 58 విజయాలు సాధించింది.

10 తాను ఆడిన గత 10 సిరీస్‌లలో రోహిత్ కనీసం ఒక సెంచరీ అయినా చేశాడు.

9 తొమ్మిదేళ్ల తర్వాత సిడిల్ ఆసీస్ తరఫున మళ్లీ వన్డే ఆడాడు. ఈ తొమ్మిదేళ్లలో ఆ జట్టు 169 వన్డేలు ఆడింది.

3 భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో గంగూలీతో కలిసి రోహిత్ (22 సెంచరీలు) సంయుక్తంగా మూడో స్థానానికి చేరాడు. సచిన్ (49), కోహ్లి (38) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

కాంస్యం నెగ్గిన జిమ్నాస్ట్ మేఘన



పుణే: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ అమ్మాయి గుండ్లపల్లి మేఘన రెడ్డి కాంస్య పతకాన్ని సాధించింది. అండర్-21 రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఆల్ అరౌండ్ విభాగంలో మేఘన 39.30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. అదితి దండేకర్ (మహారాష్ట్ర-46.40 పాయింట్లు) స్వర్ణం సాధించగా... కిమాయ కదమ్ (మహారాష్ట్ర-41 పాయింట్లు) రజత పతకం గెల్చుకుంది. బ్యాడ్మింటన్ అండర్-17 బాలుర సింగిల్స్‌లో తెలంగాణ కుర్రాడు గంధం ప్రణవ్ రావు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించాడు. సెమీఫైనల్లో ప్రణవ్ రావు 21-19, 12-21, 21-12తో టుకుమ్ లా (అరుణాచల్ ప్రదేశ్)పై గెలుపొందాడు. నేడు జరిగే ఫైనల్లో రవి (హరియాణా)తో ప్రణవ్ తలపడతాడు.

హంటర్స్ ఆట ముగిసింది

సెమీఫైనల్లో ముంబై రాకెట్స్ చేతిలో ఓడిన హైదరాబాద్

బెంగళూరు: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో డిఫెండింగ్ చాంపియన్ హైదరాబాద్ హంటర్స్ ఆట ముగిసింది. పీవీ సింధు తనదైన జోరుతో రాణించినా... సహచరులంతా నిరాశపర్చడంతో హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. శనివారం జరిగిన రెండో సెమీఫైనల్లో ముంబై రాకెట్స్ 4-2తో హైదరాబాద్‌పై జయభేరి మోగించింది. నేడు జరిగే ఫైనల్లో బెంగళూరు రాప్టర్స్‌తో టైటిల్ పోరుకు సిద్ధమైంది. మొదట జరిగిన పురుషుల డబుల్స్‌లో బొదిన్ ఇసారా-కిమ్ స రంగ్ (హైదరాబాద్) జోడీ 14-15, 12-15తో కిమ్ జీ జంగ్- లీ యంగ్ డే ద్వయం చేతిలో ఓడింది. తర్వాత పురుషుల సింగిల్స్ తొలి మ్యాచ్‌ను ముంబై 'ట్రంప్'గా ఎంచుకోగా ఇందులో సమీర్ వర్మ 15-8, 15-7తో మార్క్ కాల్జౌ (హైదరాబాద్)ను ఓడించాడు. దీంతో హంటర్స్ 0-3తో వెనుకబడింది. పీకల్లోతు ఒత్తిడిలో కూరుకుపోయిన ఈ దశలో... హైదరాబాద్ ఆశల్ని సింధు నిలబెట్టింది. హంటర్స్ 'ట్రంప్' అయిన మహిళ సింగిల్స్‌లో ఆమె 15-6, 15-5తో శ్రేయాన్షి పరదేశి (ముంబై)పై అలవోక విజయం సాధించింది. దీంతో హైదరాబాద్ 2-3తో టచ్‌లోకి వచ్చింది. కానీ అనంతరం రెండో పురుషుల సింగిల్స్‌లో లీ హ్యున్ (హైదరాబాద్) 13-15, 6-15తో అండర్స్ అంటోన్సెన్ (ముంబై) చేతిలో కంగుతినడంతో హంటర్స్ ఖేల్ ఖతమైంది. ఫలితం తేలడంతో అప్రధానమైన మిక్స్‌డ్ డబుల్స్‌ను ఆడించలేదు. ఈ పోరులో సింధు బాధ్యత కనబరిస్తే మిగతా షట్లర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఏ ఒక్కరూ ఒక్క గేమైనా గెలవకుండా... వరుస గేముల్లో ప్రత్యర్థికి తలవంచారు.

నేటి ఫైనల్

బెంగళూరు X ముంబై

రాత్రి గం. 7 నుంచి

స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం



సింధు

పటిష్ట స్థితిలో దక్షిణాఫ్రికా



ఒలివియర్

జొహన్నెస్‌బర్గ్: పాకిస్తాన్‌పై మూడో టెస్టులోనూ దక్షిణాఫ్రికా తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ ఆధిక్యాన్ని 212 పరుగులకు పెంచుకుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 17/2తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్తాన్ పేస్ బౌలర్లు ఒలివియర్ (5/51), ఫిలాండర్ (3/43) ధాటికి 49.4 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. సర్ఫరాజ్ అహ్మద్ (40 బంతుల్లో 50; 8 ఫోర్లు), బాబర్ ఆజమ్ (55 బంతుల్లో 49; 10 ఫోర్లు) దూకుడగా ఆడటం విశేషం. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో అందరూ క్యాచ్ ఇచ్చి ఔట్ కావడం మరో విశేషం. 77 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా శనివారం ఆట ముగిసే సమయానికి 37 ఓవర్లలో 5 వికెట్లకు 135 పరుగులు చేసింది. హషీమ్ ఆమ్లా (42 బ్యాటింగ్; 8 ఫోర్లు), క్వింటన్ డి కాక్ (34 బ్యాటింగ్; 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు.

విచారణ వేగవంతం... అంత తొందరేలా!

న్యూఢిల్లీ: క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కె.ఎల్ రాహుల్‌లపై విచారణ విషయంలో బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ)లో భేదాభిప్రాయాలు బహిర్గతమయ్యాయి. సీఓఏ చీఫ్ వినోద్ రాయ్ టీమిండియా జట్టు కూర్పు పటిష్టత కోసం క్రికెటర్లపై చేపట్టిన విచారణను వేగవంతం చేయాలని సూచిస్తుంటే... కమిటీ సభ్యురాలు డయానా ఎడుల్జీ మాత్రం అంత తొందరెందుకని మండిపడుతున్నారు. తూతూమంత్రం విచారణతో ఏదో రకంగా ఈ వివాదాన్ని ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఒక టీవీ షోలో క్రికెటర్లిద్దరు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పెను విమర్శలకు దారితీసింది. దీంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పాండ్యా, రాహుల్‌లపై వేటు వేసింది. ఆ వెంటనే ఇద్దరు క్రికెటర్లు ఆసీస్ నుంచి అర్ధంతరంగా స్వదేశం పయనమయ్యారు. జట్టు బలం ఇప్పుడు 15 సభ్యుల నుంచి 13కు పడిపోవడంతో వెంటనే విచారణ పూర్తిచేసి వారి స్థానాలను భర్తీచేయాలని సీఓఏ చీఫ్ రాయ్ భావిస్తున్నారు. దీన్ని ఎడుల్జీ విభేదించారు. లోగడ బోర్డు సీఈఓ రాహుల్ జోహ్రి ఎదుర్కొన్న లైంగిక వేధింపుల ఆరోపణలపై ఇలా తొందరపడే త్వరగా ముగించారని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. **మరోవైపు హార్దిక్ పాండ్యా, రాహుల్ స్థానాల్లో మయాంక్ అగర్వాల్, విజయ్ శంకర్‌లను జట్టులోకి ఎంపిక చేసినట్లు సెలెక్టర్లు తెలిపారు.**

సీఓఏలో తలోమాట



1902 జూలై 4న బేలూరులోని తన ఆశ్రమంలో ధ్యానంలో ఉండగానే 39 ఏళ్ల వయసులో స్వామి వివేకానంద తుదిశ్వాస విడిచారు.



ఒత్తిడి హోం ఫట్!







ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారా.. పని భారం, ఒత్తిడి మధ్య శరీరమే కాదు మెదడు కూడా ఇబ్బంది పడుతుంది. అందుకే నగరాల్లో ఉండే వారు ఉదయమే ఏదైనా పార్కులో రన్నింగ్‌కో.. వాకింగ్‌కో వెళితే కాస్త సాంత్వన ఉంటుంది. అబ్బా అంత టైం ఎక్కడిది బ్రదర్ లేచి.. అన్ని పనులు చేసుకుని ఆఫీస్‌కు వెళ్లాలి కదా.. అసలే ట్రాఫిక్ జంజాటం ఉండనే ఉంది. ఇన్ని సమస్యల మధ్య అవన్నీ ఎలా కుదురుతాయనే కదా మీ ప్రశ్న..? అయితే మీలాంటి వారి కోసమే 'న్యూరల్ అప్'అనే ఫ్రెంచ్ కంపెనీ సరికొత్త టెక్నాలజీని రూపొందించింది. ఈ ఫొటోలో ఉన్న పరికరంతో కేవలం మూడు నిమిషాల్లోనే మీ ఒత్తిడి మొత్తం హోం ఫట్ అయిపోతుందట. ఈ పరికరం పేరు.. 'బబుల్ జెన్'. ఈ పరికరంలో మీరు కూర్చుంటే చాలు ఎంతో రిలాక్స్ అయిపోవచ్చంటున్నారు కంపెనీ ప్రతినిధులు. ఇటీవల లాస్‌వెగాస్‌లో ఈ టెక్నాలజీని ప్రదర్శనకు ఉంచారు. హెడ్‌ఫోన్స్, ఓ వెబ్ ఆధారిత యాప్ ద్వారా ఈ పరికరం తన పని కానిచ్చేస్తుంది. ఈ పరికరం లోపల కూర్చుంటే చాలు చాలా సౌమ్యమైన సంగీతం వినిపిస్తుంటుంది. న్యూరోసైన్స్ పరిశోధకులతో కలిసి ఈ పరికరాన్ని ఈ కంపెనీ తయారు చేసింది. అయితే ఈ పరికరం ఇంకా మార్కెట్‌లోకి రాలేదు. దీని ధర అటుఇటుగా రూ.10 లక్షల వరకు ఉంటుందట.

త్వరలో కుక్కలతో డెలివరీ!





గల్లీలో ఓ కారాగింది. ఆ కారుకు డ్రైవర్ లేడు! అందులోంచి నాలుగు కుక్కలు గబగబా దిగాయి. దిగి నాలుగూ నాలుగు దిక్కులకు వెళ్లాయి. వాటి వెన్నుపై బ్యాగులు కూడా ఉన్నాయి. కాసేపటికి అవి మళ్లీ తిరిగొచ్చి ఆ కారులోనే కూర్చున్నాయి. ఇంతకవేం చేశాయనేగా సందేహం? హోం డెలివరీ! కస్టమర్లు ఆర్డర్ చేసిన వస్తువుల్ని డోర్‌స్టెప్ వద్ద డెలివరీ చేసే డెలివరీ డాగ్స్ అవి! ఫ్యూచర్‌లో డెలివరీ బాయ్స్ స్థానంలో కుక్కలొస్తాయట! అయితే, అవి నిజమైన కుక్కలు కావండోయ్. ఈ ఫొటోలో కనిపించేవి రోబో డాగ్స్, వాటి పక్కనున్నదేమో రోబో టాక్సీ. ఇలాంటి సన్నివేశం ఊహిస్తేనే గమ్మత్తుగా ఉంది కదూ? తొందర్లోనే ఈ కల నిజమయ్యే అవకాశం ఉంది. ఈ రోబోట్‌ను స్విట్జర్లాండ్‌లోని ఈటీహెచ్ జురిచ్ వర్సిటీకి చెందిన రొబిటిక్స్ ల్యాబ్ శాస్త్రవేత్తలు వీటిని అభివృద్ధి చేశారు. ఇటీవలే విజయవంతంగా ట్రయిల్ కూడా నిర్వహించారు. ఆ ట్రయిల్ వీడియోలు నెట్టింట్లో వైరల్ కూడా అయ్యాయి. త్వరలోనే ఇవి డెలివరీ డాగ్స్‌గా ప్రపంచానికి పరిచయం కాబోతున్నట్లు వారు ప్రకటించారు. 30 కిలోలుండే ఈ రోబో డాగ్స్ పది కిలోల వరకు బరువు మోయగలవు. మామూలుగా ఐదో ఫ్లోర్‌లో ఉన్న ఇంటికి డెలివరీ చేయాలంటే డెలివరీ బాయ్ విసుక్కుంటాడు కదా? ఈ రోబో డాగ్స్ మాత్రం ఎన్ని మెట్లున్నా ఎక్కగలవు. కృత్రిమ డోర్ బెల్‌తో సిగ్నల్ ఇచ్చి కస్టమర్‌కు వస్తువునిచ్చి.. డ్యాన్స్ చేసి వారిని సంతోష పెడతాయట!

వరల్డ్‌కప్ రాపెలింగ్ పోటీలు అదుర్స్



రాపెలింగ్ పోటీలకు వేదికగా నిలిచిన కటికి జలపాతం



రాపెలింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విదేశీయులు




రాపెలింగ్ చేయటానికి సిద్ధపడుతున్న సాహసికులు

- విశాఖ జిల్లా కటికి జలపాతం వద్ద ప్రారంభం

అనంతగిరి (అరకులోయ): కటికి జలపాతం విశాఖ ఏజెన్సీలో ప్రముఖ పర్యాటక కేంద్రం. చుట్టూ కొండల మధ్య 400 అడుగుల ఎత్తు నుంచి పారే జలపాతం ఓ అద్భుత ప్రదేశం. ఈ జలపాతం ఇప్పుడు అడ్వంచర్ క్లబ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఈవెంట్‌కు వేదికగా మారింది. 11న ప్రారంభమైన ఈ వరల్డ్ ఈవెంట్ 14తో ముగుస్తుంది. ఈ ఈవెంట్లో పాల్గొనేందుకు హైదరాబాద్, తమిళనాడు, విశాఖ, విజయనగరం ప్రాంతాలతో పాటు, 10 దేశాలకు చెందిన రాపెలింగ్ సాహస వీరులు వచ్చారు. మొదటి రోజు శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైనప్పటికీ శనివారం నుంచి ప్రధానంగా పోటీలు ప్రారంభమయ్యాయి. వంద మంది వరకు రాపెలింగ్ చేశారు. ఆదివారం 10కి పైగా దేశాల నుంచి వచ్చిన విదేశీయులు రాపెలింగ్‌కు సిద్ధమవుతున్నారు.

రికార్డులకెక్కడమే లక్ష్యం



రాపెలింగ్ సాహసం చేసేందుకు నేను, మా అబ్బాయి రుద్రేశ్వర్ వచ్చాం. రుద్రేశ్వర్ (8) లిమ్కా రికార్డు, వరల్డ్ రికార్డు, రిక్రాఫ్ట్ సెక్టర్ రికార్డు సాధించాడు. ఈ వరల్డ్ ఈవెంట్లో రికార్డు సాధించేందుకు వచ్చాం.

– ఎస్వీ రమణ,తమిళనాడు

సాహసం మీద మక్కువతోనే



400 అడుగుల ఎత్తు గల కటికి జలపాతంపై ర్యాపెలింగ్ చేయడం ఓ అద్భుతం. ఈ సాహసంలో పాల్గొనాలని పెరిజోల నుంచి వచ్చాను.

– పాంధర, పెరిజోల దేశం

ఇదే మొదటిసారి



రాపెలింగ్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి. భయంగా ఉన్నప్పటికీ ధైర్యం చేశాను. అద్భుతమైన అనుభూతిని కలిగించింది.

– ఎమ్.ప్రసాద్, విజయనగరం

కళ్లకు గంతలు కట్టుకుని చేశాను

400 అడుగుల ఎత్తయిన జలపాతంపై నుంచి కళ్లకు గంతలు కట్టుకుని రాపెలింగ్ చేయడమంటే సాధారణ విషయం కాదు. వరల్డ్ ఈవెంట్‌లో గెలుపొందాలనే తపన ఉంది. ఏమవుతుందో వేచిచూడాలి.

– వంశీక్, హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

లేఖ నెం. ఆర్.సి.బి/78/2018 తేది.13-12-2018

స్పెషల్ కలెక్టరు వారి కార్యాలయం, ఒంగోలు

ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్థం అనగా **పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు క్రింద 20 యల్ మైనర్‌లో 14 యల్ మేజర్ ఇ5 బ్లాక్** కాలువ నిర్మాణంలోని భాగముగా మార్కాపురం మండలము చింతగుంట గ్రామములోని కాలువ పోవుచున్నందున శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్, ఒంగోలు వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీయుత స్పెషల్‌కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీయుత స్పెషల్ డిప్యూటి కలెక్టరు (భూసేకరణ) ఆర్ & ఆర్ యూనిట్, మార్కాపురం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజాప్రయోజనమునకై అనగా **పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు క్రింద 20యల్ మైనర్ 14యల్ మేజర్ ఇ5 బ్లాక్** కాలువ నిర్మాణము కొరకు భూమి అవసరమైనదని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : మార్కాపురం గ్రామము : చింతగుంట

క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం ఎ.సెం.	తరగతి/ భూస్థితి	భూసేకర క్రింద విస్తీర్ణము	సంబంధిత ఆసామీ పేరు (పట్టాదారు) మరియు చిరునామా	సంబంధిత ఆసామీ పేరు (అనుభవదారు) మరియు చిరునామా	సరిహద్దులు తూ	ప	ఉ	ద	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	282	17.88	సర్కారు పుంజ	0.25	మండ్ల పెద్ద పిచ్చయ్య తండ్రి గురవయ్య	మండ్ల పెద్ద పిచ్చయ్య తండ్రి గురవయ్య	289	280	297	280	వరిగ
				0.23	మల్లె బాల రంగయ్య తండ్రి చిన్న రంగయ్య	మల్లె బాల రంగయ్య తండ్రి చిన్న రంగయ్య					జొన్న
				0.25	నల్లబోతుల సుబ్బమ్మ భర్త పెద్ద చెన్నయ్య	నల్లబోతుల సుబ్బమ్మ భర్త పెద్ద చెన్నయ్య					జొన్న
				0.23	కుందురు వెంకటరెడ్డి తండ్రి చలమయ్య	కుందురు వెంకటరెడ్డి తండ్రి చలమయ్య					జొన్న
				0.12	కొలగట్ల నాగిరెడ్డి తండ్రి పెద్ద నాగయ్య	కొలగట్ల నాగిరెడ్డి తండ్రి పెద్ద నాగయ్య					జొన్న
				0.13	నల్లబోతుల లక్ష్మీదేవి భర్త చిన్న వెంకటేశ్వర్లు	నల్లబోతుల లక్ష్మీదేవి భర్త చిన్న వెంకటేశ్వర్లు					వరిగ
				0.27	దొండెటి చిన్న లక్ష్మిరెడ్డి తండ్రి రామిరెడ్డి	దొండెటి చిన్న లక్ష్మిరెడ్డి తండ్రి రామిరెడ్డి					పత్తి
				0.35	గుంజి రంగయ్య తండ్రి పెద్ద తిరుపాలు	గుంజి రంగయ్య తండ్రి పెద్ద తిరుపాలు					వరిగ
2	283	3.31	సర్కారు పుంజ	0.29	మండ్ల పెద్ద కాశయ్య తండ్రి రంగయ్య	మండ్ల చిన్న పిచ్చయ్య తండ్రి చెంచయ్య మండ్ల కాశయ్య తండ్రి చెంచయ్య	279	283	282	284	వరిగ
				0.47	గంటా వెంకటరెడ్డి తండ్రి ముసలారెడ్డి	గంటా వెంకటరెడ్డి తండ్రి ముసలారెడ్డి					పత్తి
3	284	5.35	సర్కారు పుంజ	0.45	కొలగట్ల పాలంకయ్య తండ్రి పెద్ద అల్లూరయ్య	కొలగట్ల పాలంకయ్య తండ్రి పెద్ద అల్లూరయ్య	285	279	283	336	పత్తి
				0.53	పర్శినేని లక్ష్మమ్మ భర్త పెద్ద కాశయ్య	పర్శినేని లక్ష్మమ్మ భర్త పెద్ద కాశయ్య					జొన్న వరిగ
4	336	7.93	సర్కారు పుంజ	0.32	కొలగట్ల పాలంకయ్య తండ్రి అల్లూరయ్య	కొలగట్ల పాలంకయ్య తండ్రి అల్లూరయ్య	334	342	384	337	జొన్న
				0.33	శింగారెడ్డి వీరారెడ్డి తండ్రి లక్ష్మయ్య	శింగారెడ్డి వీరారెడ్డి తండ్రి లక్ష్మయ్య					జొన్న
				0.38	దొండెటి రాజారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	దొండెటి రాజారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి					వరిగ
				0.42	కుందురు కొండారెడ్డి తండ్రి అల్లూరయ్య	కుందురు కొండారెడ్డి తండ్రి అల్లూరయ్య					పత్తి కంది
				0.26	దొండెటి 4వ వెంకటరెడ్డి తండ్రి వెంగళరెడ్డి	దొండెటి 4వ వెంకటరెడ్డి తండ్రి వెంగళరెడ్డి					వరిగ
				0.16	తిరుమలరెడ్డి లక్ష్మమ్మ భర్త పిచ్చిరెడ్డి	తిరుమలరెడ్డి లక్ష్మమ్మ భర్త పిచ్చిరెడ్డి					వరిగ
5	337	14.28	సర్కారు పుంజ	0.25	దొండెటి పెద్ద నాగమ్మ భర్త పాపయ్య	దొండెటి గాలెమ్మ భర్త పాపిరెడ్డి	326	336	335	339	పత్తి కంది
				0.26	ఇతరులు	గురజాల వెంకటరెడ్డి తండ్రి నాగిరెడ్డి					పత్తి కంది
				0.24	దొండెటి పెద్ద వెంకటరామయ్య తండ్రి సుబ్బయ్య	దొండెటి పెద్ద వెంకటరామయ్య తండ్రి సుబ్బయ్య					జొన్న
				0.15	కుందరు పోలిరెడ్డి తండ్రి చిన్న వెంకటరెడ్డి	కుందరు పోలిరెడ్డి తండ్రి చిన్న వెంకటరెడ్డి					వరిగ
				0.15	దొండెటి రామిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	దొండెటి రామిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి					వరిగ
6	340	6.08	సర్కారు పుంజ	0.55	గంటా సుబ్బమ్మ భర్త గాలిరెడ్డి	గంటా సుబ్బమ్మ భర్త గాలిరెడ్డి	337	341	342	348	వరిగ
7	342	10.86	సర్కారు పుంజ	0.03	దొండెటి వెంగళరెడ్డి తండ్రి లక్ష్మయ్య	దొండెటి వెంగళరెడ్డి తండ్రి లక్ష్మీరెడ్డి	336	345	336	340	శనగ
				0.01	దొండెటి 4వ వెంకటరెడ్డి తండ్రి వెంగళరెడ్డి	దొండెటి 4వ వెంకటరెడ్డి తండ్రి వెంగళరెడ్డి					వరిగ
8	289	9.35	సర్కారు పుంజ	0.01	వాగదండా వెంకట లింగం తండ్రి కోటయ్య	వాగదండా వెంకట లింగం తండ్రి కోటయ్య	296	282	297	287	జొన్న
9	343	8.22	సర్కారు పుంజ	0.02	యక్కంటి కోటిరెడ్డి తండ్రి బాలిరెడ్డి	యక్కంటి కోటిరెడ్డి తండ్రి బాలిరెడ్డి	336	279	279	342	జొన్న
	మొత్తం విస్తీర్ణము			7.11							

ఈ ప్రతిపాదిత భూసేకరణలో ఆర్ & ఆర్ సర్వే, సంబంధిత గ్రామములో ఇంటింటికి వెళ్ళి సర్వేచేయడం జరిగినది. నూతన భూసేకరణ మరియు పునరావాస పునఃస్థాపన, న్యాయమైన పారదర్శక నష్టపరిహారము పొందే హక్కు చట్టము-2013 ప్రకారము అర్హులైన నిర్వాసిత కుటుంబములుగాని ప్రభావిత కుటుంబములుకానీ లేవు.

ఈ భూముల ప్లాను శ్రీయుత ప్రత్యేక డిప్యూటి కలెక్టరు (భూసేకరణ) ఆర్ & ఆర్ విభాగము, మార్కాపురం వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానికి ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణవలన నిర్వాసితులయినవారు ఎవ్వరును లేరు.

స్పెషల్ డిప్యూటి కలెక్టరు,
భూసేకరణ ఆర్ & ఆర్ యూనిట్,
కంభం

సం// బి. హేమసుందర వెంకటరావు, M.A, ML
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ),
పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు.

బాబు ఎన్నికల డ్రామాలు మొదలు

- పింఛన్ పెంపు పథకాన్ని కాపీ కొట్టేశాడు
- ప్రజల్ని మరోసారి మోసం చేసేందుకు కుట్రలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మండిపాటు



నూజివీడు: చంద్రబాబు ఎన్నికల డ్రామాలు మొదలయ్యాయని.. ఇందులో భాగంగానే వైఎస్సార్‌సీపీ నవరత్నాల్లోని పింఛన్ పెంపు పథకాన్ని కాపీ కొట్టేశాడని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ధ్వజమెత్తారు. ప్రజల్ని మరోసారి మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. శనివారం నూజివీడులో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణతో చంద్రబాబు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. వైఎస్ జగన్ వల్లే పింఛన్ సొమ్ము రెట్టింపు చేశారు తప్ప.. చంద్రబాబుకు ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. అంత ప్రేమే ఉంటే గత ఎన్నికలప్పుడు ఇచ్చిన 600 హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీలు ఏమయ్యాయో ప్రజలకు తెలుసన్నారు. మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తుండటంతో ప్రజల్ని మభ్యపెట్టేందుకు నాటకాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ ప్రకటించిన పథకాలను కాపీ కొడుతున్న చంద్రబాబును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి రాగానే ట్రాక్టర్లకు పన్నులు ఉండవని, ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇస్తానని ప్రకటించడంతో.. దీనిపైనా చంద్రబాబు కన్నేశారని దుయ్యబట్టారు. ఆరోగ్య శ్రీ ఆగిపోయినా పట్టించుకోవడం లేదని.. చంద్రబాబు చిత్తశుద్ధి ఏపాటిదో దీంతోనే అర్థమవుతోందన్నారు. సమావేశంలో ఆగిరిపల్లి జడ్పీటీసీ కాజ రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పలగాని నరసింహారావు, నాయకులు లింగవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థాన ఏఈవో సస్పెన్షన్

గంగాసదన్‌పై క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో చర్య

శ్రీశైలం: శ్రీశైలం దేవస్థానం వసతి విభాగంలో సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో)గా పనిచేస్తున్న ఐఎన్‌వీ మోహన్‌ను సస్పెండ్ చేస్తూ ఈవో శ్రీరామచంద్రమూర్తి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 25న దేవస్థానం వసతిగృహ సముదాయాల్లో ఒకటైన గంగాసదన్‌పై క్రిస్మస్ వేడుకలను కుటుంబసభ్యులతో కలిసి నిర్వహించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయనకు ఈవో షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే ఈ ఘటనపై విచారణ చేయాల్సిందిగా రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ పద్మ.. ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ దేములును ఆదేశించారు. ఈనెల 9న శ్రీశైలం వచ్చిన డీసీ.. ఏఈవో మోహన్‌ను వ్యక్తిగతంగా విచారణ చేశారు. ఆయన నివాసం ఉంటున్న గదిని పరిశీలించారు. వేడుకల నిర్వహణకు అనధికారికంగా వినియోగించుకున్న దేవస్థానం సిబ్బంది వద్ద నుంచి స్టేట్‌మెంట్ తీసుకుని.. నివేదికను కమిషనర్‌కు పంపించారు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈవోను సస్పెండ్ చేస్తూ ఈవో శ్రీరామచంద్రమూర్తి శనివారం ఉత్తర్వులిచ్చారు.

ట్రిపుల్‌ఐటీలకు సంక్రాంతి సెలవులు



ఇళ్లకు వెళ్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

నూజివీడు: కృష్ణాజిల్లా, నూజివీడు పట్టణంలోని నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు ఈనెల 13 నుంచి 20 వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చినట్లు ట్రిపుల్‌ఐటీ వర్గాలు తెలిపాయి. దీంతో రెండు ట్రిపుల్ ఐటీలలో ఉన్న దాదాపు 8,300 మంది విద్యార్థులు ఇంటిబాట పట్టారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్న నేపథ్యంలో పలు ప్రాంతాలకు విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ 16 బస్సులను ఏర్పాటు చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, తుని, అమలాపురం, రాజోలు, రాజమండ్రి, తణుకు, ఒంగోలులకు బస్సులను ఏర్పాటు చేశారు. వీటిలో ఆరు బస్సులు శనివారం రాత్రి బయలుదేరి వెళ్లగా, ఆదివారం ఉదయం 10 బస్సులు విద్యార్థులను తీసుకెళ్లనున్నాయి. చుట్టుపక్కల దగ్గరలో ఉన్న జిల్లాల వారు ఆటోలలో హనుమాన్‌జంక్షన్, ఏలూరు, విజయవాడ వెళ్లి అక్కడి నుంచి వారి ఊర్లకు రైళ్లలో, బస్సులలో వెళ్తున్నారు. ట్రిపుల్ ఐటీలు ఈ నెల 21న పునఃప్రారంభం కానుండగా, విద్యార్థులందరూ ఈనెల 20లోగా రావాలని వారికి పంపిన నోటీసులో ట్రిపుల్‌ఐటీ అధికారులు పేర్కొన్నారు.

పింఛన్ సొమ్ము పెంపు.. జగన్ పుణ్యమే

ఎమ్మెల్యే కోన రఘుపతి



బాపట్ల: పింఛన్‌ల పెంపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమేనని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. బాపట్లలోని కోన చాంబర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అవ్వతాతలు, దివ్యాంగులు, వికలాంగులను ఆదుకునేందుకు పింఛన్ సొమ్మును పెంచుతామని వైఎస్ జగన్ నవరత్నాల్లో హామీ ఇవ్వగా.. చంద్రబాబు ఎన్నికల నోటిఫికేషన్ నెలలో వస్తుందనుకుంటుండగా నవరత్నాల్లో ఒక రత్నాన్ని కాపీ కొట్టారని చెప్పారు.

'అంబేడ్కర్ ప్రస్తావన లేకుండా రిపబ్లిక్ డేనా?'

సాక్షి, అమరావతి బ్యూరో: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ప్రస్తావన లేకుండానే రాష్ట్ర విద్యాశాఖ గణతంత్రం వేడుకలపై ఉత్తర్వులు విడుదల చేసిందని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెట్రోలు శరత్‌చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ పేరిట ఈ నెల 9న వెలువడిన ఉత్తర్వుల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, ఎలక్యూషన్ తదితర పోటీలను నిర్వహించాలని ఉందన్నారు.

'ఎన్నికల తాయిలాలను ప్రజలు నమ్మరు'

మడకశిర: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రకటించే తాయిలాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పీసీసీ చీఫ్ ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. శనివారం ఆయన అనంతపురం జిల్లా మడకశిర మండలం సిద్ధగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను రూ.1000 నుంచి రూ.2 వేలకు పెంచడం కేవలం ఎన్నికల కోసమేనన్నారు.

ఓటమి భయంతోనే మా పథకాలను కాపీ కొడుతున్నారు

- టీడీపీ ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ విప్ పిన్నెల్లి ధ్వజం
- పింఛన్ పెంపు వైఎస్సార్‌సీపీ విజయమే..
- చంద్రబాబు ఎన్నికల మాయలు ప్రజలందరికీ తెలుసు
- వచ్చే ఎన్నికల్లో ఆయనకు బుద్ధి చెప్పడం ఖాయం



మాచర్ల: తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఏడాదిన్నర కిందట ప్రకటించిన నవరత్న పథకాలను చంద్రబాబు ఇప్పుడు కాపీ కొడుతున్నారని వైఎస్సార్‌సీపీ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలు దగ్గర పడటంతో ఓటమి భయం పట్టుకొని చంద్రబాబు ఇలా చేస్తున్నారని విమర్శించారు. శనివారం గుంటూరు జిల్లా మాచర్లలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.2 వేలకు పెంచుతామని ప్రకటించారన్నారు. అలాగే దివ్యాంగులకు రూ.3 వేల పింఛన్ ఇచ్చి ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా.. నవరత్నాల్లో చేర్చిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. దీనికి విశేష స్పందన లభించడంతో.. చంద్రబాబు ఈ పథకాన్ని కాపీ కొట్టేసి పింఛన్‌ను రూ.2 వేలు చేస్తున్నట్లు ప్రకటించారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీకి భయపడటం వల్లే చంద్రబాబు ఈ విధంగా చేశారని.. ఇది తమ విజయమని అన్నారు. వైఎస్సార్‌సీపీ వల్లే పింఛన్‌ను రూ.2 వేలు చేశారని.. ఈ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. చంద్రబాబు ఎన్ని మాయమాటలు చెప్పినా.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందనే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి.. రాజన్న రాజ్యం తెచ్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

అవినీతిలో టీడీపీ రికార్డు పదిలం

- 'సేవ్ ఆంధ్రప్రదేశ్' సదస్సులో మాజీ సీఎస్ అజేయ కల్లం
- తెలుగుదేశం పార్టీ పాలనలో ఆర్థికంగా రాష్ట్రం వెనుకంజ
- దేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉందంటూ సర్కారు మభ్యపెడుతోంది
- నాలుగున్నరేళ్లలో ఇసుక నుంచి రూ.40 వేల కోట్లు దోచుకున్నారు
- అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులకు నిత్యం రూ.7.2 కోట్లు
- కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనా వ్యయం పెంచేశారు
- బడ్జెట్‌లో డబ్బులు లేకున్నా అప్పులు తెచ్చి మరీ దోచేయడం దారుణం
- హౌసింగ్ స్కీమ్ పేరుతో రూ.18,250 కోట్లు మింగేసేందుకు కుట్ర
- సెట్‌టాప్ బాక్సుల కొనుగోలులోనూ కమీషన్ల దందా
- కన్సల్టెన్సీలపై టీడీపీ సర్కారు కాసుల వర్షం



'సేవ్ ఆంధ్రప్రదేశ్' సదస్సులో మాట్లాడుతున్న మాజీ సీఎస్ అజేయ కల్లం

సాక్షి, గుంటూరు: ప్రభుత్వం ఎన్ని శ్వేతపత్రాలు విడుదల చేసినా రాష్ట్రం ఆర్థికంగా వెనుకంజలో ఉందన్న మాట వాస్తవమని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అజేయ కల్లం స్పష్టం చేశారు. దేశంలో మనరాష్ట్రం మొదటి స్థానంలో ఉందంటూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో శనివారం నిర్వహించిన 'సేవ్ ఆంధ్రప్రదేశ్' సదస్సులో అజేయ కల్లం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. అజేయ కల్లం మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనుల్లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించామని ప్రభుత్వం చెప్పుకుంటోందని, అయితే మరో కాంట్రాక్టర్ నాలుగు టన్నులు అదనంగా కాంక్రీట్ వేస్తే ఆ రికార్డు చెరిగిపోతుందని, కానీ, అవినీతిలో టీడీపీ ప్రభుత్వం సృష్టించిన రికార్డును మాత్రం ఎవరూ అధిగమించలేరని తేల్చిచెప్పారు. పౌరసమాజం నాశనం కావడానికి ముఖ్యంగా మూడు కారణాలున్నాయని చరిత్ర చెబుతోందన్నారు. అందులో మొదటిది కుటుంబ వ్యవస్థ నాశనం కావడం, రెండోది విద్యా వ్యవస్థ నాశనం కావడం, మూడోది తప్పుడు వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవడమని చెప్పారు. అజేయ కల్లం ఇంకా ఏం మాట్లాడారంటే... ''తమ పార్టీ కార్యకర్తలకు ఉపయోగపడేలా, వారికి లాభం చేకూరే పథకాలను ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. దీనివల్ల సమాజంలో అవినీతి వ్యవస్థీకృతంగా మారుతోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న నీరు–చెట్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకాలు. ఆయా పథకాల పనులను నామినేషన్‌పై జన్మభూమి కమిటీలకు, అధికార పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారు. వారు సంపాదించుకోవడానికి మాత్రమే ఆ పథకాలు ఉపయోగపడుతున్నాయి. ఏపీలో 10 లక్షల మరుగుదొడ్లు నిర్మించామని ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి అందులో 40 శాతం కూడా క్షేత్రస్థాయిలో లేవు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో ఆసరా పింఛన్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో పడేవి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీ బాధ్యతలను జన్మభూమి కమిటీలకు అప్పగించారు. ఎమ్మెల్యే సిఫారసు లేనిదే నేడు రాష్ట్రంలో ఉద్యోగులకు బదిలీలు, పోస్టింగ్‌లు లభించని పరిస్థితి నెలకొంది. నరసరావుపేటలో కేఎస్సార్ ట్యాక్స్ పేరుతో అధికార పార్టీ నేతలు కూరగాయలు అమ్ముకునేవారిని కూడా వదలడం లేదు.

గురజాలలో మైనింగ్ డాన్ ఆర్జన రూ.వెయ్యి కోట్లు

తెలంగాణలో నాలుగున్నరేళ్లలో ఇసుక మీద రాయల్టీ రూపంలో రూ.2,000 కోట్లు వచ్చింది. తెలంగాణతో పోలిస్తే ఏపీలో నాలుగు నుంచి ఐదు రెట్లు ఇసుక ఎక్కువ లభ్యమవుతోంది. ఇలా చూస్తే ఏపీ ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో రూ.10,000 కోట్లు రావాల్సి ఉంది. ట్రాక్టర్ ఇసుకకు రూ.200 చొప్పున రోజుకు రూ.7.2 కోట్లు టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులకు వెళ్తోంది. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఇసుక తవ్వే కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు రూ.30,000 కోట్ల నుంచి రూ.40,000 కోట్లు సొమ్ము చేసుకున్నారు. గురజాల నియోజకవర్గంలో ఓ ప్రజాప్రతినిధి ఇసుక, మైనింగ్ రూపంలో వెయ్యి కోట్లు సంపాదించాడు.

హౌసింగ్ స్కీమ్‌లో రూ.18,250 కోట్ల స్కామ్

హౌసింగ్ స్కీమ్ పేరుతో జరిగిన కుంభకోణం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. తెలంగాణలో 1,000 ఇళ్లు ఒక యూనిట్‌గా తీసుకుని చదరపు అడుగుకు రూ.1,300 చొప్పున వెచ్చించి చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇళ్ల నిర్మాణ పనులు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం తక్కువ మంది కాంట్రాక్టర్లు ఉంటే కమీషన్లు తీసుకోవడం సులభమని 10,000 ఇళ్లు ఒక యూనిట్‌గా పెట్టి చదరపు అడుగుకు రూ.2,400 చొప్పున వెచ్చించి నలుగురైదుగురికి కాంట్రాక్టులు ఇచ్చారు. ఇవికాకుండా అమృత్ పేరుతో చదరపు అడుగుకు వసతుల కల్పన పేరుతో రూ.200 చొప్పున ఖర్చు పెడుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ కన్నా చదరపు అడుగుకు రూ.1,200 అదనంగా ఏపీ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇటీవలే ఈ గృహాల సంఖ్యను 10 లక్షలకు పెంచారు. ఈ లెక్కన 36.5 కోట్ల చదరపు అడుగులకు తెలంగాణకు, ఇక్కడికి ఉన్న రూ.1,200 తేడాలో రూ.500లను అధికార పార్టీ పెద్దలు తింటున్నారని కాంట్రాక్టర్లే చెబుతున్నారు. చదరపు అడుగుకు రూ.500 చొప్పున 36.5 కోట్ల చదరపు అడుగులకు రూ.18,250 కోట్లు దోచుకుంటున్నారు.

సెట్‌టాప్ బాక్సుల్లో రూ.2 వేల కోట్లకు ఎసరు

కేబుల్ ఆపరేటర్లను తమ అధీనంలో పెట్టుకుని తమకు అనుకూలంగా లేని చానళ్ల గొంతు నొక్కడం కోసమే ప్రభుత్వం ఫైబర్‌నెట్‌ను తెరపైకి తెచ్చింది. ఈ ఫైబర్‌నెట్ కాంట్రాక్టులను కూడా అనర్హులకే కట్టబెట్టారు. రూ.300 కోట్లతో ఫైబర్‌నెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని తొలుత చెప్పిన ప్రభుత్వం తర్వాత ఈ వ్యయాన్ని రూ. 1100 కోట్లకు పెంచేసింది. ఒక్కో సెట్‌టాప్ బాక్సు రూ.1200–1500లకు లభిస్తుండగా, ప్రభుత్వ పెద్దలు మాత్రం కమీషన్ల కోసం ఒక్కో బాక్సుకు రూ.4,000 కేటాయించి, వారికి సంబంధించిన వారికే కాంట్రాక్టులు కట్టబెట్టారు. దోచుకున్నది చాల్లేదని, రూ.2,000 కోట్లు దోచుకోవడం కోసం 10 లక్షల బాక్సులు సరిపోవని 64 లక్షల సెట్‌టాప్ బాక్సుల కొనుగోలుకు ఇటీవలే జీవో విడుదల చేశారు.

ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్ల అప్పు: ప్రభుత్వం రూ.50,000 కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు చేపడితే అందులో రూ.25,000 కోట్ల నుంచి రూ.30,000 కోట్ల సొమ్ము సీఎం, మంత్రులకు వెళుతోంది. రూ.2.20 లక్షల కోట్ల అప్పు ఉందని ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రంలో ప్రకటించిన ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం బడ్జెట్‌లో డబ్బు లేకపోయినా వివిధ కార్పొరేషన్‌లు, సంస్థలకు గ్యారంటీగా ఉండి రూ.35,000 కోట్ల అప్పు తెచ్చినట్టు చెప్పింది.

అన్నింటికీ కన్సల్టెన్సీలే అయితే ఉద్యోగులెందుకు?

నాలుగు, ఆరు లైన్ల జాతీయ రహదారులు పక్కాగా వేయడానికి కేంద్రం కిలోమీటర్‌కు రూ.26 కోట్లు అత్యధికంగా టెండర్లు పిలుస్తుంటే, అమరావతిలో రోడ్ల నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం కి.మీ కి రూ.36 కోట్లకు టెండర్లు పిలిచింది. కన్సల్టెన్సీ చార్జీల పేరుతో నాలుగున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం చెల్లించిన సొమ్ము గత 70 సంవత్సరాల్లో అన్ని ప్రభుత్వాలు చెల్లించిన దానికంటే ఎక్కువ. కన్సల్టెన్సీ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు చెల్లించింది. అన్ని పనులను కన్సల్టెన్సీలకే అప్పగిస్తూ చార్జీలు చెల్లిస్తున్నప్పుడు ప్రభుత్వానికి ఇక ఉద్యోగులు ఎందుకు?'' అని అజేయ కల్లం ప్రశ్నించారు.

కమీషన్ల కోసమే అంచనా వ్యయం పెంపు

నీటి పారుదల ప్రాజెక్టుల పేరుతో ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం 2014లో ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రమే. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మొదలుపెట్టి నిర్మాణంలో ఉన్న 23 ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ.17,368 కోట్లు అవసరమని 2014లో ప్రభుత్వం శ్వేతపత్రంలో పేర్కొంది. ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రంలో రూ.52,000 కోట్లు ఖర్చుపెట్టామని చెప్పింది. రూ.17,000 కోట్ల అంచనా వ్యయాన్ని కేవలం కమీషన్ల కోసం రెండు నుంచి మూడు రెట్లు పెంచేసి దర్జాగా దోచేస్తున్నారు. బడ్జెట్‌లో డబ్బులు లేకున్నా అప్పులు తెచ్చి మరీ ప్రాజెక్టుల అంచనా వ్యయాలు పెంచి దోచుకోవడం దారుణం.

కావాల్సిన వారికే ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టు!

భోగాపురంలో 2,700 ఎకరాల్లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిస్తే టెక్నికల్ బిడ్‌లలో రెండు కంపెనీలు పాల్గొన్నాయి. అందులో ఒకటి ప్రభుత్వ కంపెనీ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, రెండోది జీఎమ్మార్. టెక్నికల్ బిడ్‌లో అర్హత సాధించిన అనంతరం ఫైనాన్షియల్ బిడ్స్ పిలిస్తే ఎయిర్‌పోర్ట్ అథారిటీ రెవెన్యూలో 30.2 శాతం ఇస్తామని చెప్పగా, జీఎమ్మార్ 21.6 శాతం ఇస్తామని బిడ్‌లో తెలిపింది. ప్రభుత్వ కంపెనీ ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి కమీషన్లు గుంజడం కుదరదనే ఉద్దేశంతో ఎలాగైనా జీఎమ్మార్‌కు టెండర్ కట్టబెట్టాలని కుట్రపన్నారు. చిన్నచిన్న కారణాలు చూపించి కేబినెట్‌లో పెట్టుకుని ఆ టెండర్ రద్దు చేశారు.

త్వరలోనే పెద్ద స్కామ్ బయటపడుతుంది



''భారతదేశంలో కెల్లా అత్యధికంగా అవినీతి జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రాంతీయ అసమానతలు గణనీయంగా పెరుగుతున్నాయి. జన్మభూమి కమిటీల పేరుతో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ ధ్వంసమవుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా స్పీకర్ వ్యవస్థ పూర్తిగా నాశనమైంది. ఒక పార్టీ నుంచి గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి మారి పదవులు అనుభవిస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని దుస్థితి నెలకొంది. జన్మభూమి కమిటీల సిఫారసు లేకుండా ఒక రేషన్ కార్డు, పింఛన్ కూడా ఇవ్వడం లేదు. టెక్నికల్‌గా దొరక్కుండా అమరావతి పేరుతో పెద్ద స్కామ్ రాష్ట్రంలో జరుగుతోంది. త్వరలోనే ఓ పెద్ద సింగపూర్ స్కామ్ బయటపడుతుంది. ఇది దేశంలోనే అత్యంత పెద్ద స్కామ్‌గా చరిత్ర సృష్టిస్తుంది. నాలుగున్నరేళ్లలో టీడీపీ ప్రభుత్వం పూర్తిచేసిన ప్రాజెక్టు ఒక్కటి కూడా లేదు''

– 'సేవ్ ఆంధ్రప్రదేశ్' సదస్సులో వి.లక్ష్మణరెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

చంద్రబాబు సంక్షేమ పథకాలన్నీ విఫల ప్రయోగాలే..

- ఎన్నికలకు ముందే మానసికంగా ఓటమిని అంగీకరించారు
- ప్రజలకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇస్తున్న భరోసా చూసి వణుకుతున్న బాబు
- అందుకే నవరత్న పథకాలను కాపీ కొడుతున్నారు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి



విజయవాడ సిటీ: చంద్రబాబు సంక్షేమ పథకాలన్నీ విఫల ప్రయోగాలేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. ఎన్నికలకు మూడు నెలలు ముందుగానే ఆయన మానసికంగా ఓటమిని అంగీకరించారని పేర్కొన్నారు. ప్రజాసంకల్ప యాత్ర, నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న భరోసా చూసి చంద్రబాబు కలవరపడుతున్నాడని అన్నారు. ప్రతిక్షణం వైఎస్ జగన్‌ను చూసి భయపడే పరిస్థితికి చంద్రబాబు వచ్చారన్నారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్థసారథి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు తన మనస్తత్వానికి విరుద్ధంగా పలు సంక్షేమ పథకాలను ఎన్నికల నోటిఫికేషన్‌కు కేవలం 45 రోజులు ముందు ప్రకటించడం, శంకుస్థాపనలు చేయడం చూస్తుంటే ఓటమికి మానసికంగా సిద్ధమైనట్లు అర్థమవుతోందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న చిత్తశుద్ధి చంద్రబాబుకు ఏనాడూ లేదన్నారు. సంక్షేమానికి రారాజు డాక్టర్ వైఎస్సార్ అయితే.. ఆ సంక్షేమ పథకాలు అమలు చేసే యువరాజు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అభివర్ణించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీకి ఎన్టీఆర్ వైద్య సేవగా పేరు, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు, డ్వాక్రా రుణాల రద్దు వంటివి ఇలా ఎన్నో పథకాలను చంద్రబాబు కాపీ కొట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల్లోని పథకాలను కాపీ కొట్టి.. హడావుడిగా చంద్రబాబు ప్రకటనలు చేస్తున్నాడంటే ఆయనకు వెన్నులో వణుకుపుట్టడమే కారణమన్నారు. నాలుగున్నరేళ్లు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ధర్మపోరాట దీక్షలు, నవనిర్మాణ దీక్షలు, హ్యాపీ సండేలతో కాలయాపన చేశారని దుయ్యబట్టారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మరోసారి ప్రజల్ని మోసపుచ్చడానికి చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ద్వారా జనసేనతో వైఎస్సార్‌సీపీ పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని పవన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీతో కలవాలని ఉందో.. వైఎస్సార్‌సీపీ అండ లేకపోతే సీట్లు రావనో.. టీడీపీతో బంధాన్ని బయటపెట్టేందుకు సంకోచిస్తూ ఇటువంటి మాటలు పవన్ మాట్లాడుతున్నారని అన్నారు. టీఆర్ఎస్ తరపున ఎవరు పవన్‌ను కలిశారో చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు కుట్రలో భాగంగానే పవన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబుకు ఎందుకంత భయం?

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసును ఎన్ఐఏకి అప్పగిస్తే చంద్రబాబు ఎందుకు జంకుతున్నారని పార్థసారథి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం జరిగితే ఎన్ఐఏకి అప్పగించాల్సిన చంద్రబాబు దాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. వెన్నులో వణుకుపుట్టి ఎన్ఐఏను రీకాల్ చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారని, ఇలా చేయడానికి కారణమేంటో చెప్పాలన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కేసును ఎన్ఐఏకి అప్పగించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.

ఆర్టీసీ బస్సు బీభత్సం

- ఒకరు మృతి– ముగ్గురికి గాయాలు
- సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఘటన

హైదరాబాద్: సికింద్రాబాద్ క్లాక్‌టవర్ ప్రాంతంలో ఓ ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. బస్సు అదుపు తప్పి నాలుగు వాహనాలను, ఓ వ్యక్తిని ఢీకొట్టింది. ఓ పాదచారి మరణించగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. మియాపూర్ డిపో–2కు చెందిన ఆర్టీసీ బస్సు సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి వద్ద మెట్రో పిల్లర్ నంబర్ 14 వద్దకు రాగానే అదుపు తప్పి పాదచారిని ఢీ కొట్టింది. డ్రైవర్ అహ్మద్ బ్రేకులు వేసేందుకు యత్నించినా బస్సు ముందుకు వెళ్లి 16–17 పిల్లర్ల మధ్య డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుకు మరోవైపు వచ్చింది. అక్కడి నుంచి రాంగ్‌రూట్‌లో వెళ్లి కారు, ఆటోలు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టుకుంటూ వెళ్లి పిల్లర్ 24ను ఢీకొట్టి ఆగిపోయింది. పిల్లర్ 14 వద్ద ఓ యాచకుడి(51)ని బస్సు ఢీకొట్టడంతో ఆయన అక్కడే మరణించాడు. ఒంగోలుకు చెందిన ప్రసాద్, పద్మజారాణి డ్రైవర్ వెంకటేశ్‌తో కలసి కారులో అమీర్‌పేట్ వైపు వెళుతుండగా బస్సు రాంగ్‌రూట్‌లో ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. వీరికి గాయాలుకాలేదు. దాని వెనుకాలే ఉన్న రెండు ఆటోలను బస్సు ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. ప్రమాదంలో మేడ్చల్ కండ్లకోయకు చెందిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాస్‌కు స్వల్ప గాయాలవ్వగా ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన డి.ధనమ్మ(45) తలకు గాయమైంది. పోలీసులు వెంటనే క్షతగాత్రులను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

చింతమనేనిని అరెస్టు చేయాలి

- దెందులూరులో ప్రజాస్వామ్యం ఖూనీ
- వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు
- చర్యలకు ఆళ్ళ నాని, కోటగిరి, కొఠారు డిమాండ్
- జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి నిరసన



ఏలూరు ఎస్పీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఆళ్ళనాని, చిత్రంలో కోటగిరి శ్రీధర్, కొఠారు అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు, నేతలు

ఏలూరు టౌన్: దెందులూరు నియోజకవర్గంలో పేదలు, దళితులపై నిరంతరం దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై కఠిన చర్యలు తీసుకుని..వెంటనే అరెస్టు చేయాలని వైఎస్సార్ సీపీ నేతలు డిమాండ్ చేశారు. నాయుడుగూడెంలో దళితులపై అర్ధరాత్రి వేళ పోలీసులతో కలిసి టీడీపీ నేతలు చేసిన దాడుల్లో మహిళలు తీవ్రంగా గాయపడి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు, దళితులు ఏలూరులోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ జిల్లా అదనపు ఎస్పీ కె.ఈశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు భారీసంఖ్యలో పార్టీ కార్యకర్తలు, దళితులతో కలిసి ఏలూరులో ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆళ్ళ నాని మాట్లాడుతూ వందేళ్ల క్రితంనుంచి ఇళ్లు నిర్మించుకుని నివశిస్తున్న పేద దళితులను వెళ్లగొట్టి ..అక్కడ రోడ్డు వేయాలని నిర్ణయించడం.. దళితులపై చింతమనేనికి ఉన్న కక్షసాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. అర్ధరాత్రి వేళ పోలీసులు గ్రామంలో మోహరించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తమకు అన్యాయం జరిగిందని పేదలు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పోలీసులు.. చింతమనేని అరాచకాలకు వత్తాసు పలికేందుకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. చింతమనేనిపై నమోదు చేసిన ఏ ఒక్క కేసులో అయినా పోలీసులు అరెస్టు చేశారా? పేదలకు న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. వట్లూరులో 300 ఎకరాల దళితుల భూములను ఓ టీడీపీ నేతకు కట్టబెట్టాలని చూస్తే..దళితులు తిరగబడితే నష్టపరిహారం ఇస్తామని స్వయానా కలెక్టర్ హామీ ఇచ్చినా.. అతీగతీ లేదని విమర్శించారు. నష్టపరిహారం అడిగిన దళితులను ఎమ్మెల్యే చింతమనేని దారుణంగా వేధిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కోటగిరి శ్రీధర్, అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ..టీడీపీ నేతల అరాచకాలు ఇలానే కొనసాగితే ప్రజలు ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

చంద్రబాబు ఫొటోకు దండేశారు!



పింఛన్ సొమ్ము పెంచారంటూ అనంతపురం జిల్లా కదిరి మున్సిపల్ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో టీడీపీ నాయకులు కొందరు.. ఎన్టీఆర్‌తో పాటు సీఎం చంద్రబాబు ఫొటోకు కూడా దండేశారు. పింఛన్ తీసుకునేవారిని బలవంతంగా అక్కడికి పిలిపించి వారితో కూడా పాలాభిషేకం చేయించారు. ఇది చూసిన జనం విస్తుపోయారు. – కదిరి

లక్ష సభ్యత్వాల నమోదు లక్ష్యం

జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు రామారావు గౌడ్



సభ్యత్వ నమోదు రసీదును ఏడుకొండలుకు అందజేస్తున్న రామారావుగౌడ్

తెనాలి టౌన్: రాష్ట్రంలోని గౌడ కులస్తులను లక్ష మందిని జైగౌడ్ ఉద్యమ సంస్థలో సభ్యులుగా చేర్చడమే లక్ష్యమని జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.రామారావు తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలోని సంస్థ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రామారావు మాట్లాడుతూ రాజకీయపార్టీలకు అతీతంగా గౌడ కులస్తులను సంస్థలో సభ్యులుగా చేర్పించాలని కోరారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మోర్ల ఏడుకొండలు మాట్లాడుతూ రాష్ట్రంలో 5 వేల మంది నాయకులను తయారు చేశామని, వీరంతా ఇంటింటికీ వెళ్లి సభ్యత్వం నమోదుచేసి, ఉద్యమ వివరాలను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్సూర్ గౌడ్, అధికార ప్రతినిధి బి.ఎస్.ప్రసాద్, మహిళ కార్యదర్శి బెల్లంకొండ శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

• తెలంగాణ

ఎర్రవల్లిలో మహారుద్ర సహిత చండీ మహాయాగం

- సీఎం వ్యవసాయ క్షేత్రంలో ముమ్మరంగా ఏర్పాట్లు
- ఈనెల 21 నుంచి 25 వరకు యాగం నిర్వహణ

జగదేవ్‌పూర్(గజ్వేల్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్వహించనున్న మహారుద్ర సహిత చండీ మహాయాగం ఏర్పాట్లు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని సీఎం వ్యవసాయక్షేత్రంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈనెల 21 నుంచి 25 వరకు యాగం నిర్వహించడానికి వేద పండితులు నిర్ణయించారు. మూడేళ్ల క్రితం తన వ్యవసాయక్షేత్రంలో ఆయుత చండీయాగం నిర్వహించిన సీఎం కేసీఆర్.., గతేడాది డిసెంబర్‌లో రాజశ్యామల యాగం నిర్వహించారు. ఆయుత చండీయాగం తరహాలోనే శృంగేరి పీఠం సంప్రదాయాల ప్రకారం మహారుద్ర సహిత చండీ మహాయాగాన్ని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శృంగేరి పీఠ పండితులు శశాంకశర్మ, గోపీకృష్ణశర్మ ఆధ్వర్యంలో యాగ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. యాగం పనులు వారం రోజుల క్రితమే ప్రారంభం అయ్యాయి. ఈనెల 9న సీఎం కేసీఆర్ వ్యవసాయక్షేత్రంలో జరుగుతున్న యాగం నిర్వహణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ యాగానికి రెండు వందల మంది రుత్వికులు హాజరవుతారని సమాచారం. ఈ నేపథ్యంలో రుత్వికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కేసీఆర్ సూచించారు. శుక్రవారం ఉదయం కూడా ఆయన మరోసారి ఏర్పాట్లు పరిశీలించి నాలుగు రోజుల్లో యాగం పనులను పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ తిరిగి హైదరాబాద్ వెళ్లారు. రెండుసార్లు సీఎం కేసీఆర్ పనుల వేగంపై దృష్టిసారించి ఆదేశించడంతో పనులు వేగవంతం చేసినట్లు తెలిసింది. 18 తేదీ వరకు పనులు పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. యాగానికి ఎవరెవరిని ఆహ్వానించాలో సీఎం కేసీఆర్ త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు.

మిగతా 11వ పేజీలో

10వ పేజీ తరువాయి

35	90 / 6	ప్రభుత్వ	నది	0.032026	ప్రభుత్వ (నది) 90/6
36	102 / 13	ప్రైవేటు	మెట్ట	0.064752	1. బత్తిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి 2. యం.యల్లమ్మ భర్త బత్తిరెడ్డి 102/13
37	104 / 3బి	ప్రైవేటు	మాగాణి	0.004047	యం.బత్తిరెడ్డి తండ్రి వెంకటేష్‌రెడ్డి 104/3బి
38	104 / 4బి	ప్రైవేటు	మాగాణి	0.052611	ఎం.బత్తిరెడ్డి తండ్రి వెంకటేష్‌రెడ్డి 104/4బి
39	105 / 1	ప్రైవేటు	మాగాణి	0.068799	ఎం.బత్తిరెడ్డి తండ్రి వెంకటేష్‌రెడ్డి 105/1
40	105 / 2	ప్రైవేటు	మాగాణి	0.024282	ఎం.బత్తిరెడ్డి తండ్రి వెంకటేష్‌రెడ్డి 105/2
41	105 / 3	ప్రభుత్వ	కాలువ	0.028329	ప్రభుత్వ (కాలువ) 105/3
42	105 / 4	ప్రైవేటు	మాగాణి	0.020235	1.ఎన్.మురళీ తండ్రి క్రిష్ణయ్య 2.పూల బుచ్చిరెడ్డి తండ్రి గోవిందరెడ్డి 105/4
43	105 / 5	ప్రైవేటు	మాగాణి	0.028329	కె.మునస్వామి తండ్రి చెంగయ్య 105/5
44	105 / 6ఎ	ప్రైవేటు	మాగాణి	0.004047	కె.మునస్వామి తండ్రి చెంగయ్య 105/6ఎ
45	105 / 7ఎ	ప్రైవేటు	మాగాణి	0.008094	కె.మునస్వామి తండ్రి చెంగయ్య 105/7ఎ
46	105 / 12ఎ	ప్రైవేటు	మాగాణి	0.012141	1.కె.మునస్వామి తండ్రి చెంగయ్య 2.పి.రామక్రిష్ణారెడ్డి తండ్రి గంగిరెడ్డి 105/12ఎ
47	106 / 6ఎ	ప్రైవేటు	మాగాణి	0.008094	జె.మణి తండ్రి పాపారావు 106/6ఎ
48	27 / 13ఎ	ప్రైవేటు	మాగాణి	0.008094	కె.సుబ్బయ్య తండ్రి సుబ్రమణ్యం 27/13ఎ
గ్రామం: రాచగున్నేరి					
49	340 / 5	ప్రభుత్వ	కాలువ	0.012131	ప్రభుత్వ (కాలువ) 340/5
గ్రామం: శ్రీకాళహస్తి					
50	4 / 1బి	ప్రైవేటు	మెట్ట	0.004047	1.పి.రామచంద్రయ్య తండ్రి సుందరయ్య 2.పి.సాయమ్మ భర్త కాలయ్య 4/1బి
51	4 / 4ఎ2	ప్రైవేటు	మెట్ట	0.016167	1.పి.రామచంద్రయ్య తండ్రి సుందరయ్య 2.కె.వెంకటసుబ్బయ్య తండ్రి వీరాస్వామి 3.కె.వెంకటాచలం తండ్రి వెంకటసుబ్బయ్య 4/4ఎ2
52	4 / 5బి	ప్రైవేటు	మెట్ట	0.012121	1.పి.రామచంద్రయ్య తండ్రి సుందరరామయ్య 2.పసలదొడ్డి సుబ్బయ్య 4/5బి
53	4 / 9ఎ	ప్రైవేటు	మెట్ట	0.008094	1.పి.రామచంద్రయ్య తండ్రి సుందరరామయ్య 2.బి.మౌళిక భర్త సునేష్‌కుమార్ రెడ్డి 4/9ఎ
54	4 / 13	ప్రభుత్వ	ఎడబ్బుడి	0.016146	ప్రభుత్వ (ఎడబ్బుడి) 4/13
55	4 / 14	ప్రభుత్వ	ఎడబ్బుడి	0.004047	ప్రభుత్వ (ఎడబ్బుడి) 4/14
56	5 / 6	ప్రభుత్వ	కాలువ	0.024242	ప్రభుత్వ (కాలువ) 5/6
57	5 / 3	ప్రైవేటు	మెట్ట	0.00809	1. వెంకటసుబ్బయ తండ్రి వీరాస్వామి 2.వేణుగోపాలాచారి తండ్రి ఎర్రబ్బ 5/3
58	5 / 8	ప్రభుత్వ	అంకాలమ్మ గుడి	0.004047	ప్రభుత్వ అంకాలమ్మ గుడి 5/8
59	14 / 2 ఎ 2	ప్రైవేటు	మెట్ట	0.008081	పి.రవి తండ్రి వెంకటసుబ్బయ్య 14/2ఎ2
60	14 / 5	ప్రభుత్వ	గ్రామ స్థలం	0.004036	ప్రభుత్వ (గ్రామ స్థలం) 14/5
61	14 / 6	ప్రభుత్వ	గ్రామ స్థలం	0.004035	ప్రభుత్వ (గ్రామ స్థలం) 14/6
62	20 / 1 ఎ 3	ప్రైవేటు	మెట్ట	0.004047	పి.ప్రసాద్ తండ్రి రోసయ్య 20/1ఎ3
63	20 / 2 ఎ 1 బి	ప్రైవేటు	మెట్ట	0.004044	పి.ప్రసాద్ తండ్రి రోసయ్య 20/2ఎ1బి
64	20 / 2 బి 1 బి	ప్రైవేటు	మెట్ట	0.004047	పి.ప్రసాద్ తండ్రి రోసయ్య 20/2బి1బి
65	20 / 4	ప్రభుత్వ	ఇంటి స్థలం	0.433016	ప్రభుత్వ (ఇంటి స్థలం) 20/4
66	20 / 3 ఎ	ప్రైవేటు	మెట్ట	0.020235	పి.ప్రసాద్ తండ్రి రోసయ్య 20/3ఎ
67	30 / 3 బి	ప్రైవేటు	మెట్ట	0.024282	ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి వీరాస్వామి రెడ్డి 30/3బి
68	38 / 1 బి 2	ప్రైవేటు	మెట్ట	0.254961	కె.రవి తండ్రి పోలయ్య 38/1బి2
69	38 / 1 బి 3 బి	ప్రైవేటు	మెట్ట	0.101175	కె.రవి తండ్రి పోలయ్య 38/1బి3బి
70	38 / 3 బి	ప్రైవేటు	మెట్ట	0.133551	పి.వెంకటరమణయ్య తండ్రి చిన్నయ్య 38/3బి
71	53 / 4	ప్రభుత్వ	ఎంప్లాయిస్ ట్రైనింగ్ కేంద్రం	0.590802	ప్రభుత్వ (ఎంప్లాయిస్ ట్రైనింగ్ కేంద్రం) 53/4
72	54 / 3	ప్రభుత్వ	రెసిడెన్షియల్ కాలేజ్	0.068614	ప్రభుత్వ (రెసిడెన్షియల్ బాలికల కాలేజ్) 54/3
73	55 / 4	ప్రభుత్వ	బండి బాట	0.008094	ప్రభుత్వ (రోడ్డు) 55/4
74	57 / 3 ఎ	ప్రైవేటు	మెట్ట	0.004035	పసుపులేటి వెంకయ్య శెట్టి తండ్రి వెంకటస్వామి 57/3ఎ
గ్రామం: ఊరందూరు					
75	340 / 5బి	ప్రైవేటు	మాగాణి	0.145677	ఎ.రాజేష్ తండ్రి రమణయ్య 340/5బి
76	340 / 11ఎ	ప్రైవేటు	మాగాణి	0.048564	1.టి.అశోక్‌కుమార్ తండ్రి వెంచురత్నం 2.ఎ.రమణయ్య తండ్రి మారయ్య 340/11ఎ
77	340 / 3ఎ	ప్రైవేటు	మాగాణి	0.060684	1. కె.నాగరాజు తండ్రి వెంకటసుబ్బయ్య 2. కె.వెంకటసుబ్బయ్య తండ్రి బత్తయ్య 348/3ఎ
తాలూకా: తొట్టంబేడు					
గ్రామం: పెద్ద కన్నాలి					
1	48 / 2	ప్రభ్యుత	బండి మార్గం	0.008094	ప్రభుత్వ (బండి మార్గం) 48/2
2	52 / 22	కామన్ (డికెటి)	మెట్ట	0.03698	కె.వెంకటస్వామి తండ్రి పెంచులయ్య 52/22
3	52 / 26	కామన్ (డికెటి)	మెట్ట	0.032362	1.ఎస్.వీరాబద్రయ్య తండ్రి మంగయ్య 2. ఎస్.సుబ్బయ్య తండ్రి మనయ్య 52/26
4	52 / 30	కామన్ (డికెటి)	మెట్ట	0.012124	సి.రాజమ్మ భర్త సుధాకర్ 52/30
5	52 / 32	కామన్ (డికెటి)	మెట్ట	0.015688	1.ఎస్.ఎల్లయ్య 2.ఎల్.ఎస్.మంగయ్య 52/32
6	52 / 38	కామన్ (డికెటి)	మెట్ట	0.064752	ఎం.వీరాస్వామి తండ్రి వీరాస్వామి 52/38
7	52 / 40	కామన్ (డికెటి)	మెట్ట	0.024282	ఎం.వెంకటయ్య తండ్రి పోలయ్య 52/40
8	52 / 42	కామన్ (డికెటి)	మెట్ట	0.060705	సి.రాజమ్మ భర్త ఎల్.ఎక్స్.సుధాకర్ 52/42
9	52 / 44	కామన్ (డికెటి)	మెట్ట	0.028329	సి.రాజమ్మ భర్త ఎల్.ఎక్స్.సుధాకర్ 52/44
10	52 / 46	కామన్ (డికెటి)	మెట్ట	0.056658	1.ఎం.గురవయ్య తండ్రి పెద్దబత్తయ్య 2.సుబ్బలక్ష్మీ భర్త బత్తయ్య 52/46
11	52 / 48	కామన్ (డికెటి)	మెట్ట	0.032376	ఎస్.బత్తెమ్మ భర్త ఎల్లయ్య 52/48
12	52 / 50	కామన్ (డికెటి)	మెట్ట	0.056658	ఎస్.గురవయ్య తండ్రి గురవయ్య 52/50
13	52 / 52	కామన్ (డికెటి)	మెట్ట	0.056658	సి.ఈశ్వర్ తండ్రి వీరాస్వామి 52/52
14	74 / 2	ప్రైవేటు	మాగాణి	1.088612	1.కె.రాజశేఖర్‌రెడ్డి తండ్రి కె.రాఘవరెడ్డి 2. కె.నరసింహారెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 3.కె.గోపినాథ్ రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 4.కె.విజయ్‌కుమార్‌రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 5. కె.విజయ్‌కుమార్‌రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 6. సి.నరసమ్మ భర్త సుబ్బరామిరెడ్డి 7.కె.రాజశేఖర్‌రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 8.కె.నరసింహారెడ్డి తండ్రి రాఘవరెడ్డి 9. గోపినాథ్‌రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 10 కె.విజయ్‌కుమార్‌రెడ్డి తండ్రి కె.వి.రాఘవరెడ్డి 11.సి.హరిక్రిష్ణారెడ్డి తండ్రి సి.వెంకటసుబ్బారెడ్డి 12.సి.మురళీమోహన్‌రెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి 74/2
15	114 / 6 బి	ప్రైవేటు	మాగాణి	0.003955	1.బి.వీరాస్వామి తండ్రి లేట్ సుబ్బ రామయ్య 2.ఆర్.రజిని భర్త సుబ్బరామిరెడ్డి 114/6బి
16	113 / 2 ఎ	ప్రైవేటు	మాగాణి	0.004016	1. ఎన్.గోపి తండ్రి పెద్దధర్మయ్య 2. మునిశేఖర్‌రెడ్డి తండ్రి మునిక్రిష్ణారెడ్డి 3.పోలయ్య తండ్రి పెద్దధర్మయ్య 113/2ఎ
17	95 / 1 బి	ప్రైవేటు	మెట్ట	0.004378	1. జె.గంగాదేవి భర్త నారయ్య 2.ఇ.వీరాస్వామి తండ్రి సూరయ్య 95/1బి
18	95 / 4 ఎ	ప్రైవేటు	మాగాణి	0.004036	కె.చెంగయ్య తండ్రి గంగయ్య 95/4ఎ
19	95 / 5 ఎ	ప్రైవేటు	మాగాణి	0.004036	ఇ.వీరాస్వామి తండ్రి సూరయ్య 95/5ఎ
20	91 / 2 ఎ	ప్రైవేటు	మాగాణి	0.004043	ఇ.వీరాస్వామి తండ్రి రాజయ్య 91/2ఎ
21	91 / 10 ఎ	ప్రైవేటు	మాగాణి	0.008076	ఆర్.సత్యనారాయణరాజు 91/10ఎ
22	91 / 6 బి	ప్రైవేటు	మాగాణి	0.00809	వెట్టి గంగయ్య తండ్రి యాగయ్య 91/6బి
23	91 / 16 బి 1	ప్రైవేటు	మాగాణి	0.004046	1.కె.స్వామిదాసు తండ్రి శంకరయ్య 2. కె.స్వామిదాసు తండ్రి కన్నలి పెద్దయ్య 91/16బి1
24	91 / 2 బి 1	ప్రభుత్వ	టిజిపి కాలువ	0.007993	ప్రభుత్వ (టిజిపి కాలువ) 91/2బి1
25	92 / 30 సి 2	ప్రభుత్వ	కాలువ	0.004047	ప్రభుత్వ (కాలువ) 92/30సి2
26	114 / 3 బి	ప్రైవేటు	మాగాణి	0.008002	1. ఆర్.సుబ్బరామిరెడ్డి తండ్రి వెంగారెడ్డి 2. సి.మునిశేఖర్‌రెడ్డి తండ్రి లేట్ మునిక్రిష్ణారెడ్డి 114/3బి
27	75 / 1 ఎ 1	ప్రైవేటు	మాగాణి	0.004007	1.షేక్ అజీస్ తండ్రి బబాన్నీ సాహెబ్ 2. షేక్ జిలానీ తండ్రి గౌస్ బాషా 3.కె.మల్లిక భర్త విజయ్ భాస్కర్‌రెడ్డి 4. కె.చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి చిన్న రామిరెడ్డి 5.కె.ప్రభాకర్‌రెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 6.కె.విజయ్‌భాస్కర్‌రెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 7.కె.మోహన్‌రామిరెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 75/1ఎ1
28	117 / 2 బి	ప్రైవేటు	మాగాణి	0.004029	ఇ.ప్రమీల భర్త సుబ్రమణ్యం 117/2బి
29	117 / 3 ఎ	ప్రైవేటు	మాగాణి	0.003949	1. టి.శంకర్‌రెడ్డి తండ్రి వేణుగోపాల్‌రెడ్డి 2.మోహన్‌రామిరెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 117/3ఎ
30	118 / 3 ఎ	ప్రైవేటు	మాగాణి	0.024169	కె.విజయ్‌భాస్కర్‌రెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 118/3ఎ
31	119 / 4 ఎ	ప్రైవేటు	మాగాణి	0.00402	కె.రామగుర్రమ్మ భర్త వెంకటముని రామిరెడ్డి 119/4ఎ
32	119 / 5	ప్రైవేటు	మాగాణి	0.004014	కె.చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి చిన్నరామిరెడ్డి 119/5
33	120 / 7	ప్రభుత్వ	కాలువ	0.00809	ప్రభుత్వ (కాలువ) 120/7
34	206 / 2 బి	ప్రైవేటు	మెట్ట	0.015878	1.పి.జనార్ధనరావు తండ్రి పి.శ్రీనివాసులు 2.పేట క్రిష్ణయ్య 206/2బి
35	208 / 17	ప్రభుత్వ	చెరువు	0.012128	ప్రభుత్వ (చెరువు) 208/17
36	209 / 1 ఎ	ప్రైవేటు	మెట్ట	0.003977	పి.క్రిష్ణయ్య తండ్రి రంగయ్య 209/1ఎ
37	209 / 4 ఎ 1	ప్రైవేటు	మెట్ట	0.008026	1.బిల్లు శంకరయ్య తండ్రి బత్తయ్య 2.బిల్లు మహదేవయ్య తండ్రి బత్తయ్య 209/4ఎ1
38	210 / 5	ప్రభుత్వ	చెరువు	0.335901	ప్రభుత్వ (చెరువు) 210/5
39	211 / 2 ఎ 2	ప్రైవేటు	మాగాణి	0.004047	1.కె.లీలావతి భర్త మల్లిఖార్జునరెడ్డి 2.కె.చాముండేశ్వరి భర్త విష్ణువర్ధన్‌రెడ్డి 211/2ఎ2
40	263 / 1 ఎ	ప్రైవేటు	మెట్ట	0.060625	1.సుబ్బయ్య తండ్రి రామసుబ్బయ్య 2.కె.వెంకటరాఘవరెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి 3.కె.వసంతమ్మ భర్త వెంకటరాఘవరెడ్డి 263/1ఎ
41	263 / 3 ఎ	ప్రైవేటు	మెట్ట	0.028254	1.కె.లీలావతి భర్త మల్లిఖార్జునరెడ్డి 2.కె.చాముండేశ్వరి భర్త విష్ణువర్ధన్‌రెడ్డి 3.కె.క్రిష్ణారెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి 263/3ఎ
42	367 / 2	ప్రభుత్వ	కాలువ	0.008094	ప్రభుత్వ (కాలువ) 367/2
43	378 / 17	ప్రభుత్వ	కుంట	0.356136	ప్రభుత్వ (టిజిపి కాలువ) 378/17
44	378 / 20	ప్రభుత్వ	కుంట	0.032376	ప్రభుత్వ (టిజిపి కాలువ) 378/20
45	378 / 22	ప్రభుత్వ	కుంట	0.036423	ప్రభుత్వ (టిజిపి కాలువ) 378/22
46	378 / 2 ఎ 1	ప్రైవేటు	మాగాణి	0.004047	కె.క్రిష్ణయ్య తండ్రి కె.చిన్నయ్య 378/2ఎ1
47	378 / 3 బి	ప్రైవేటు	మాగాణి	0.186162	కె.క్రిష్ణయ్య తండ్రి కె.చిన్నయ్య 378/3బి
48	378 / 6 ఎ 2	ప్రైవేటు	మెట్ట	0.157833	గాలి భూపాల్ చౌదరి తండ్రి జయరామనాయుడు 378/6ఎ2
49	378 / 7 ఎ	ప్రైవేటు	మెట్ట	0.016188	గాలి భూపాల్ చౌదరి తండ్రి జయరామనాయుడు 378/7ఎ
50	378 / 8	ప్రైవేటు	మెట్ట	0.056658	గాలి భూపాల్ చౌదరి తండ్రి జయరామనాయుడు 378/8
51	378 / 9 బి	ప్రైవేటు	మెట్ట	0.08094	గాలి భూపాల్ చౌదరి తండ్రి జయరామనాయుడు 378/9బి
52	378 / 10 బి	ప్రైవేటు	మెట్ట	0.234726	గాలి భూపాల్ చౌదరి తండ్రి జయరామనాయుడు గాలి వరప్రసాద్ తండ్రి జయరామనాయుడు 378/10బి
53	378 / 11 ఎ	ప్రైవేటు	మెట్ట	0.068799	జి.భాస్కర్‌నాయుడు తండ్రి చెంగమ్మ నాయుడు 378/11ఎ
54	378 / 12 బి	ప్రభుత్వ	ఎడబ్బుడి	0.036423	ప్రభుత్వ(ఎడబ్బుడి) 378/12బి
55	378 / 13 ఎ	ప్రైవేటు	మాగాణి	0.109269	జి.భాస్కర్ నాయుడు తండ్రి చెంగమ్మ నాయుడు 378/13ఎ
56	378 / 14 ఎ 1	ప్రైవేటు	మాగాణి	0.044517	కె.క్రిష్ణయ్య తండ్రి చిన్నయ్య 378/14ఎ1
57	380 / 1 బి	ప్రైవేటు	మాగాణి	0.145692	ఎం.అంకయ్య తండ్రి పాపయ్య 380/1బి
58	380 / 2	ప్రైవేటు	మాగాణి	0.048564	ఎం.అంకయ్య తండ్రి పాపయ్య 380/2
59	380 / 3 ఎ	ప్రైవేటు	మాగాణి	0.206397	1.జి.ఇందిరమ్మ భర్త భాస్కర్‌నాయుడు 2.జయసుధ భర్త

మిగతా 12వ పేజీలో





పుల్లేరు కట్ట వద్దకు వచ్చి పొక్లెయిన్‌ను సీజ్ చేయకుండా అడ్డుకున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్. (ఇన్‌సెట్‌లో) పుల్లేరు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన వీఆర్వోలు

పొక్లెయిన్‌ను దాచేసిన ఎమ్మెల్యే

- వణుకూరులో అక్రమ తవ్వకాలు అడ్డుకున్న రెవెన్యూ అధికారులు
- సీజ్ చేసిన పొక్లెయిన్‌ను తరలించకుండా అడ్డుకున్న బోడె ప్రసాద్
- పోరంకిలోని తన గెస్ట్‌హౌస్‌లో దాచేసిన వైనం
- అప్పగించాలని పట్టుబట్టిన సబ్ కలెక్టర్‌తో వాదులాట

పెనమలూరు: రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన పొక్లెయిన్‌ను తరలించకుండా అడ్డుకోవడమే కాకుండా కృష్ణాజిల్లా, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దానిని తన గెస్ట్‌హౌస్‌లో దాచిన ఘటన స్థానికంగా ఉద్రిక్తత సృష్టించింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మీషాసింగ్‌తో ఎమ్మెల్యే వాదనకు దిగారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్.. పొక్లెయిన్‌ను సీజ్ చేయాలని, దానిని తరలించిన వారిని, భూమి తవ్వకాలు, చదును చేసినవారిని అరెస్టు చేయాలని ఆదేశించినా శనివారం రాత్రి వరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. వివరాలిలా ఉన్నాయి. పెనమలూరు మండలం వణుకూరులో రూ.10 కోట్లు విలువ చేసే 2.84 ఎకరాల పుల్లేరు కట్టభూమిపై టీడీపీ నాయకులు కొందరు కన్నేశారు. కట్టను తవ్వుతున్న వైనంపై 'సాక్షి'లో శనివారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విజయవాడ సబ్ కలెక్టర్ మిషాసింగ్ పొక్లెయిన్‌ను సీజ్ చేయాలని పెనమలూరు తహసీల్దార్ మురళీకృష్ణ, సిబ్బందిని ఆదేశించారు. దీంతో అధికారులు సదరు భూమిలో పనులు కొనసాగిస్తున్న పొక్లెయిన్‌ను సీజ్ చేశారు. వాహనంలో తరలిస్తుండగా ఎమ్మెల్యే ప్రసాద్ తన గన్‌మెన్‌లతో అక్కడికి వచ్చారు. పొక్లెయిన్‌ను తరలిస్తే సహించేది లేదంటూ దానిని పోరంకిలోని తన గెస్ట్‌హౌస్ కం ఆఫీస్ వద్దకు తరలించి దాచేశారు.

సబ్ కలెక్టర్ ఆదేశించినా అరెస్టుల్లేవు..!



పెనమలూరు ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ మిషాసింగ్

ఈ నేపథ్యంలో వణుకూరు వచ్చిన సబ్ కలెక్టర్ పోలీసులను పిలిపించి పొక్లెయిన్ ఎక్కడున్నా సీజ్ చేయాలని ఆదేశించారు. పోలీసులు చేతులెత్తేయటంతో ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్‌లో పొక్లెయిన్ ఉందనే అనుమానంతో ఆమె అక్కడికి వెళ్లారు. పొక్లెయిన్‌ను అప్పగించాలని ఎమ్మెల్యే ప్రసాద్‌ను కోరారు. అప్పగించేది లేదని, అవసరమైతే తనను అరెస్టు చేసుకోండంటూ ఆయన ఆవేశంగా సమాధానం ఇచ్చారు. అయితే తనకు పొక్లెయిన్ అయినా అప్పగించాలని లేదా రూ.2 లక్షలు జరిమానా అయినా చెల్లించాలని సబ్ కలెక్టర్ పట్టుబట్టారు. ఈ లోగా సెంట్రల్ జోన్ ఏసీపీ అంకినీడు ప్రసాద్ తన సిబ్బందితో రావడం చూసిన ఎమ్మెల్యే తాను వణుకూరు వెళ్లి విలేకరులతో మాట్లాడుతానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఎమ్మెల్యే గెస్టుహౌస్ వద్దే ఉన్న సబ్ కలెక్టర్ పోలీసులకు అరెస్టు ఆదేశాలు జారీ చేసి వెళ్లిపోయారు. భూమి ఆక్రమణ, తవ్వకాలకు సంబంధించి తహసీల్దార్ మురళీకృష్ణ శుక్రవారం ద్రోణవల్లి కోటేశ్వరరావు, పుట్టగుంట రవిపై ఫిర్యాదు చేశారు. అయినా పోలీసులు వారిపై కేసునమోదు చేయకుండా తాత్సారం చేయటంతోనే పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని స్థానికులు చెప్పారు. శనివారం నాటి ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసులు నమోదు చేయకపోవడం గమనార్హం.

పింఛన్ల సొమ్ము పెంపు.. జగన్ రాజకీయ విజయం

- నవరత్నాల్లో పింఛన్ల పెంపు ప్రధానాంశం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌బాబు




విజయవాడ సిటీ: పింఛన్ల సొమ్మును రూ.1,000 నుంచి రూ.2 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన రాజకీయ విజయమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు చెప్పారు. తనకంటూ సొంత సిద్ధాంతం లేని చంద్రబాబు.. చీప్ ట్రిక్స్‌కు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పింఛన్ రూ.2 వేలకు పెంపు అనేది తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల్లోని ప్రధాన అంశమని గుర్తుచేశారు. 30, 40 రోజుల్లో ప్రజలు తనను సాగనంపుతారని చంద్రబాబుకు తెలిసి కూడా మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో సుధాకర్‌బాబు శనివారం విలేకరులతో మాట్లాడారు.

ఓటమి భయంతో వణుకుతున్న చంద్రబాబు

రాష్ట్రంలో బలహీన, దళిత, మైనార్టీ, ఇతర సామాజిక వర్గాలను దోపిడీ చేస్తున్న అధికార పార్టీ దొంగల ముఠా ఒక వైపు ఉంటే.. సమస్యలతో తల్లిడిల్లిపోతున్న జనానికి తానున్నానని భరోసా ఇచ్చిన జననేత జగన్ మరో వైపు నిలబడ్డారని చెప్పారు. ఓటమి భయంతో చంద్రబాబు సింగపూర్‌లో స్థిరపడేందుకు దారులు వెదుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, టీడీపీలు కుట్రచేసి వైఎస్ జగన్‌పై తప్పుడు కేసులు బనాయించి 16 నెలలు జైల్లో పెట్టించినా.. ఎక్కడా బెదరలేదన్నారు. అదే చంద్రబాబుపై అవినీతి ఆరోపణలొస్తే వాటి నుంచి బయటపడేందుకు కాంగ్రెస్ పార్టీ కాళ్లు పట్టుకున్నారని ఎద్దేవా చేశారు. నోటికొచ్చినట్లు ఇష్టానుసారం మాట్లాడుతున్న టీడీపీ మంత్రులకు, ఆ పార్టీ నేతలకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీతో చేతులు కలపాలంటూ టీఆర్ఎస్ వాళ్లు తనవద్దకొచ్చారని చెబుతున్న పవన్‌కల్యాణ్.. తన వద్దకొచ్చిందెవరో చెక్ చేసుకోవాలని సుధాకర్‌బాబు సూచించారు.

రైతు కుటుంబానికి వైఎస్సార్‌సీపీ చేయూత

రూ.లక్ష సహాయం అందజేత



రైతు కుటుంబానికి రూ.లక్ష సహాయాన్ని అందిస్తున్న రెడ్డి శాంతి దంపతులు

మెళియాపుట్టి: పొలంలోనే గుండె ఆగి చనిపోయిన రైతు కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి రూ.లక్ష ఆర్థిక సాయం చేసింది. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం కొసమాల గ్రామానికి చెందిన రైతు గొట్టిపల్లి చిన్నయ్య.. గతేడాది డిసెంబర్ 18న వర్షపు నీరు పొలంలో చేరడంతో వరి చేనును కాపాడుకునే ప్రయత్నంలో అక్కడే కుప్పకూలి మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి భార్య శాంతమ్మకు వైఎస్సార్‌సీపీ తరపున పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి, ఆమె భర్త నాగభూషణరావు రూ.లక్ష సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రత్యేక నిధి ద్వారా బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సంక్షేమంపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాడి అప్పారావు, జెడ్పీటీసీ బమ్మిడి ఖగేశ్వరరావు, ఎంపీటీసీ బైపోతు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ భూముల పరిరక్షణకు చర్యలేవీ?

- అధికారుల తీరు ఆక్షేపణీయమన్న హైకోర్టు
- సింహాచల దేవస్థానం ఆస్తుల రికార్డులు జాగ్రత్త చేయాలన్న న్యాయమూర్తి
- భూములు స్వాధీనంలో ఉన్న వారిపై చర్యలకు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో దేవదాయ భూముల అన్యాక్రాంతంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దేవదాయ భూముల హక్కుల విషయంలో రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దేవాలయాలకు దానంగా ఇచ్చిన వేలాది ఎకరాల భూములను పరిరక్షించేందుకు దేవదాయ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపించింది. ప్రసిద్ధ దేవస్థానం సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి చెందిన భూముల విషయంలో కూడా రెవిన్యూ, దేవదాయ శాఖ అధికారుల తీరు ఇలానే ఉందని ఆక్షేపించింది. సింహాచల దేవస్థానం ఆస్తులకు ముఖ్యంగా స్థిరాస్తులకు సంబంధించిన రికార్డులన్నింటినీ సేకరించి, వాటిని జాగ్రత్త చేయాలని వారిని ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

ఇదీ వివాదం...

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, వేపగుంట గ్రామంలోని సర్వే నెంబర్ 30లో శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి వారికి ఉన్న 14 ఎకరాల భూమిపై ముగ్గురు వ్యక్తులకు ప్రత్యేక హక్కులు కల్పిస్తూ పెందుర్తి తహసీల్దార్ 1989లో ఉత్తర్వులు జారీ చేశారు. తరువాత ఈ ఉత్తర్వులను అప్పిలేట్ అథారిటీ హోదాలో విశాఖ ఆర్డీవో సమర్థించారు. ఆ 14 ఎకరాలతో పాటు మరో 7 ఎకరాలపై కూడా ఈ ముగ్గురు వ్యక్తులకు హక్కులు ఉంటాయంటూ 2005లో ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సింహాచల దేవస్థానం ఈవో 2005లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వే నెంబర్ 30లో మొత్తం 42 ఎకరాల భూమి సింహాచల దేవస్థానానికి చెందినదని, ఈ విషయంపై తహసీల్దార్, ఆర్డీవోలు 1977లోనే ఉత్తర్వులిచ్చారని ఈవో వివరించారు. ఇదే సమయంలో సర్వే నెంబర్ 30 లోని భూమిపై తమకూ హక్కు ఉందంటూ మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలన్నింటిపై విచారణ జరిపిన న్యాయమూర్తి ఇటీవల ఉమ్మడి తీర్పు వెలువరించారు. 1989లో తహసీల్దార్, 2005లో ఆర్డీవో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు. ఆర్డీవో తన ఉత్తర్వుల్లో అసలు ఏ మాత్రం సంబంధంలేని అనేక అంశాలను చేర్చారని న్యాయమూర్తి ఆక్షేపించారు. క్వాజీ జుడీషియల్ అథారిటీ వ్యవహరించాల్సిన తీరులో ఆర్డీవో వ్యవహరించలేదని వ్యాఖ్యానించారు. దేవదాయ శాఖ అధికారుల తీరు వల్లే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. దేవస్థానం భూముల విషయంలో ఇనాం అబాలిషన్ చట్టంతో పాటు దేవదాయ చట్టం కింద జారీ చేయాల్సిన చట్టపరమైన నోటీసులను జారీ చేయాలని ఆదేశించారు. అలాగే దేవస్థానం ఆస్తులను స్వాధీనంలో ఉంచుకున్న వ్యక్తులు, సంస్థలపై సివిల్, క్రిమినల్ చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు. దేవదాయ భూములను సాగు చేసుకుంటున్న వ్యక్తులు.. ఆ భూములపై యాజమాన్యపు హక్కులకు సంబంధించి సృష్టించిన డాక్యుమెంట్లన్నింటినీ రద్దు చేయాలన్నారు. దేవదాయ భూములను అన్యాక్రాంతం చేసేందుకు తప్పుడు రికార్డులు సృష్టించి, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించిన అధికారులు ఎవరో గుర్తించి, వారిపై సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మరోసారి మోదీ.. మరోసారి బీజేపీ

నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మరోసారి మోదీ, మరోసారి బీజేపీ నినాదంలో ప్రజల్లోకి వెళ్లనున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ తెలిపారు. ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాలు శనివారం ముగిశాయి. దీనికి హాజరైన లక్ష్మణ్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో గత ఐదేళ్లపాటు అవినీతిరహిత పాలన అందించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరముందని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని స్వాతంత్ర్యం అనంతరం జరిగిన దేశ అభివృద్ధిని పోల్చి చూడమని ప్రజల్ని కోరతామన్నారు. 'మేరా బూత్ మజ్బూత్'పేరుతో బూత్ స్థాయిలో పార్టీని గెలిపించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, ఆ దిశగా సమావేశంలో ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షుడు అమిత్ షా దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు.

పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం: కృష్ణంరాజు

కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు మాట్లాడుతూ.. ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లపై అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రధాన సేవకుడిగా ఉన్న తనను ప్రజలు మళ్లీ దీవిస్తారన్న విశ్వాసంతో మోదీ ఉన్నారని చెప్పారు. కేంద్రం ఏపీకి సాయం చేయట్లేదంటూ కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏపీలో బీజేపీ బలపడుతోందని, పార్టీ ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీకి తాను సిద్ధమేనని కృష్ణంరాజు తెలిపారు.

రేషన్ డీలర్లకు 'ఎన్నికల' వరాలు

- క్వింటాల్ బియ్యానికి రూ.100 చొప్పున కమీషన్
- సరుకుల పంపిణీలో 85 శాతం సంతృప్తిస్థాయి దాటితే అదనంగా రూ.2,000
- ఎన్నికల నేపథ్యంలో డీలర్లను మచ్చిక చేసుకునే ఎత్తుగడ
- నాలుగేళ్లుగా క్వింటాల్‌కు రూ.17 చొప్పున కోత విధించిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఎన్నికల వేళ టీడీపీ ప్రభుత్వం రేషన్ డీలర్లకు కొన్ని వరాలు ప్రకటించింది. దీంతో వచ్చే ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రయోజనం పొందవచ్చని అధికార పార్టీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. క్వింటాల్ బియ్యానికి డీలర్లకు ఇకపై రూ.100 కమీషన్ చెల్లించడంతోపాటు సరుకుల పంపిణీలో 85 శాతానికిపైగా సంతృప్తి స్థాయిని తీసుకొచ్చేవారికి అదనంగా రూ.2,000 చొప్పున పారితోషికం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం రేషన్ డీలర్లకు క్వింటాల్ బియ్యానికి రూ.87 చొప్పున కమీషన్ చెల్లించాలి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఈ–పాస్ యంత్రాల మరమ్మతు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒక్కో క్వింటాల్‌కు రూ.17 చొప్పున కోత విధించి, డీలర్లకు ఇన్నాళ్లు కేవలం రూ.70 మాత్రమే చెల్లించింది. రేషన్ డీలర్లకు న్యాయబద్ధంగా దక్కాల్సిన కమీషన్‌లో ఈ–పాస్ యంత్రాల నిర్వహణ పేరిట నాలుగేళ్లుగా ప్రభుత్వం కోత విధించి, ఖజానా నింపుకుంది. న్యాయం కోసం రేషన్ డీలర్లు ఆందోళన బాటపట్టారు. పలుమార్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయినా ప్రభుత్వం దిగిరాక పోవడంతో రాష్ట్రంలో ఉన్న 29,000 మంది డీలర్లు కలిసి జేఏసీగా ఏర్పడ్డారు. రాష్ట్ర రాజధానిలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేస్తామని ప్రకటించారు. రేషన్ దుకాణాల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, నిర్వహణ వ్యయం సైతం పెరిగిందని, ఇలాంటి పరిస్థితుల్లో కమీషన్ పెంచాల్సింది పోయి కోత వేయడం ఏమిటని మండిపడ్డారు.

నాలుగేళ్లలో రూ.192 కోట్లు నష్టపోయారు

రాష్ట్రంలో 1.44 కోట్ల తెల్లరేషన్ కార్డులున్నాయి. కార్డుదారులకు ప్రతినెలా 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేస్తున్నారు. క్వింటాల్‌కు కమీషన్‌లో ప్రతినెలా రూ.17 చొప్పున ప్రభుత్వం కోత విధించడంతో నాలుగేళ్లలో 29 వేల మంది రేషన్ డీలర్లు దాదాపు రూ.192 కోట్లు నష్టపోయారు. ఎన్నికలు తరుముకొస్తుండడంతో డీలర్లలో ఆగ్రహాన్ని చల్లార్చి, వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రభుత్వం కమీషన్‌ను పెంచింది. న్యాయం కోసం ఇన్నాళ్లూ చేసిన ఆందోళన ఫలించిందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర జేఏసీ నాయకుడు దివి లీలామాధవరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో డీలర్లకు కొంత ఆర్థిక భరోసా లభించినట్లు అయిందన్నారు.

11వ పేజీ తరువాయి

					వెంకటయ్య 380/3ఎ
60	380 / 4 ఎ	ప్రైవేటు	మాగాణి	0.153786	ఎం.జయసుధ భర్త వెంకటయ్య 380/4ఎ
61	380 / 5 ఎ	ప్రైవేటు	మాగాణి	0.048564	ఎం.అంకయ్య తండ్రి పాపయ్య 380/5ఎ
62	380 / 6 ఎ 1	ప్రైవేటు	మాగాణి	0.339948	1.కె.చంద్రారెడ్డి తండ్రి చెంగారెడ్డి 2.ఎం.అంకయ్య తండ్రి పాపయ్య 3.కె.చైతన్యలక్ష్మీ భర్త శివకోటరెడ్డి 380/6ఎ1
63	380 / 7 బి	ప్రైవేటు	మాగాణి	0.149739	కె.చైతన్యలక్ష్మీ భర్త శివకోటరెడ్డి 380/7బి
గ్రామం: పొయ్య					
64	42 / 9 బి	ప్రైవేటు	మాగాణి	0.012141	వి.ఇందిర భర్త శ్రీనివాసులురెడ్డి 42/9బి
65	42 / 11 ఎ	ప్రైవేటు	మాగాణి	0.002407	1.జి.పోలయ్య తండ్రి పోలయ్య 2.వి.ఇందిర భర్త శ్రీనివాసులురెడ్డి 42/11ఎ
66	50 / 4	ప్రభుత్వ	కాలువ	0.012141	ప్రభుత్వ (కాలువ) 50/4
67	80 / 6	ప్రభుత్వ	కాలువ	0.012141	ప్రభుత్వ (కాలువ) 80/6
68	149 / 3 ఎ 2	ప్రైవేటు	మాగాణి	0.169974	పి.ఆర్.లలిత మరియు ఇతరులు 149/3ఎ2
69	150 / 1 ఎ 2	ప్రైవేటు	మాగాణి	0.020172	పి.ఆర్.లలిత మరియు ఇతరులు 150/1ఎ2
70	180 / 3 ఎ 2	ప్రైవేటు	మాగాణి	0.153786	పి.ఆర్.లలిత భర్త మధుసూధన్ మరియు ఇతరులు 180/3ఎ2
71	181 / 3	ప్రభుత్వ	కాలువ	0.004047	ప్రభుత్వ (కాలువ) 181/3
72	181 / 2 ఎ 2	ప్రైవేటు	మాగాణి	0.097128	పి.ఆర్.లలిత భర్త మధుసూధన్ మరియు ఇతరులు 181/2ఎ2
73	184 / 3 బి 1	ప్రైవేటు	మాగాణి	0.008076	జె.నాగలక్ష్మీ భర్త సుబ్బరావు 184/3బి1
74	184 / 5 బి 1	ప్రైవేటు	మాగాణి	0.048506	1.యు.ప్రసాద్ తండ్రి లేట్ జగ్గయ్యనాయుడు 2.సింగమల మునితేజ తండ్రి ప్రభాకర్‌రెడ్డి 184/5బి1
75	184 / 7 ఎ	ప్రైవేటు	మాగాణి	0.012141	సి.ధర్మానాయుడు తండ్రి పాపానాయుడు 184/7ఎ
76	185 / 1 బి	ప్రైవేటు	మాగాణి	0.028329	గునయ్య 185/1బి
77	191 / 3	ప్రభుత్వ	రోడ్డు	0.008088	ప్రభుత్వ (రోడ్డు) 191/3
78	193 / 7 బి 1	ప్రైవేటు	మెట్ట	0.004009	జి.మల్లిఖార్జుననాయుడు తండ్రి చెంచురామనాయుడు 193/7బి1
79	195 / 1 బి	ప్రైవేటు	మాగాణి	0.004017	1.కె.రామలింగయ్య తండ్రి లేట్ పోలయ్య 2.కె.రమణయ్య తండ్రి పోలయ్య 3.కె.ఐక్కయ్య తండ్రి పోలయ్య 4. కె.పాపయ్య తండ్రి పోలయ్య 5.కె.పాపయ్య తండ్రి రామలింగయ్య మరియు ఇతరులు 195/1బి
80	195 / 5	ప్రభుత్వ	గుంట (జెడ్.పి.హైస్కూల్)	0.024246	జెడ్.పి.హైస్కూల్ 195/5
తాలూకా: ఏర్పేడు					
గ్రామం: చిన్న అంజిమేడు					
1	34 / 2బి3డి2	ప్రైవేటు	మెట్ట	0.04438	1.కిరణ్మయి భర్త మురళీక్రిష్ణారెడ్డి 2.క్రిష్ణారెడ్డి 3. పి.సంజీవనెహ్రూ 4.హిమబిందు 34/2బి3డి2
2	38 / 1	ప్రైవేటు	మెట్ట	0.036384	1.కె.చంద్రశేఖర్ 2.టి.వెంకటరెడ్డి 3.టి.సుబ్రమణ్యం 4. టి.మునిరెడ్డి 5.సి.మల్లిఖార్జునరెడ్డి 38/1
3	39 / 1	ప్రైవేటు	మెట్ట	0.004016	కె.మోహన్‌రెడ్డి 39/1
4	39 / 2	ప్రైవేటు	మెట్ట	0.271116	1.కె.గుర్రప్ప తండ్రి గంగయ్య 2.ఎం.చిన్నయ్య తండ్రి వెంకటపతి 39/2
5	39 / 10	ప్రభుత్వ	కాలువ	0.00404	ప్రభుత్వ (కాలువ) 39/10
6	39 / 23	ప్రభుత్వ	గ్రామ స్థలం	0.048564	ప్రభుత్వ (గ్రామ స్థలం) 39/23
గ్రామం: ఇనుకతాగేలి					
7	256 / 1బి	ప్రైవేటు	మెట్ట	0.012116	1.జె.కాత్యమణి 2.కె.ప్రభాకర్‌రెడ్డి 256/1బి
8	256 / 8ఎ	ప్రైవేటు	మెట్ట	0.004034	1.జి.జయమ్మ 2.జి.రామక్రిష్ణారెడ్డి 3.సి.మాధవయ్య తండ్రి వెంకటస్వామి 256/8ఎ
9	256 / 9ఎ	ప్రైవేటు	మెట్ట	0.004029	1.కె.ప్రభాకర్‌రెడ్డి తండ్రి గురవారెడ్డి 2.జె.కాత్యామణి 256/9ఎ
10	256 / 10	ప్రైవేటు	మెట్ట	0.004026	జె.కాత్యామణి 256/10
11	254 / 4బి	ప్రైవేటు	మెట్ట	0.00401	సి.బంగారుబాబు తండ్రి లక్ష్మయ్య 254/4బి
12	254 / 7ఎ	ప్రైవేటు	మెట్ట	0.024212	1.రెడ్డెమ్మ 2. సి.బంగారుబాబు తండ్రి లక్ష్మయ్య 254/7ఎ
13	254 / 11ఎ	ప్రైవేటు	మెట్ట	0.020224	1.రెడ్డెమ్మ 2. సి.బంగారుబాబు తండ్రి లక్ష్మయ్య 254/11ఎ
14	253 / 8	ప్రభుత్వ	కాలువ	0.024263	ప్రభుత్వ (కాలువ) 253/8
15	253 / 2బి	ప్రభుత్వ	రోడ్డు	0.084987	ప్రభుత్వ (రోడ్డు) 253/2బి
16	253 / 4ఎ2	ప్రైవేటు	మెట్ట	0.020052	కె.సుబ్రమణ్యంరెడ్డి తండ్రి చెంగారెడ్డి 253/4ఎ2
17	253 / 6బి	ప్రైవేటు	మెట్ట	0.004023	పి.విజయరాణి భర్త మునస్వామినాయుడు శ్రీ విద్యా సొసైటీ 253/6బి
18	251 / 5బి	ప్రైవేటు	మెట్ట	0.004034	కె.పురుషోత్తంరెడ్డి తండ్రి చెంగారెడ్డి 251/5బి
19	251 / 6బి	ప్రైవేటు	మెట్ట	0.004028	కె.పురుషోత్తంరెడ్డి తండ్రి చెంగారెడ్డి 251/6బి
20	251 / 16బి	ప్రైవేటు	మెట్ట	0.004034	కె.పురుషోత్తంరెడ్డి 251/16బి
21	247 / 1ఎ	ప్రభుత్వ	రోడ్డు	0.093078	ప్రభుత్వ (రోడ్డు) 247/1ఎ
22	247 / 1బి1	ప్రైవేటు	మెట్ట	0.028329	1.జె.మునిరెడ్డి 2. జె.చెంగమ్మ భర్త మునిరెడ్డి 247/1బి1
23	247 / 3ఎ	ప్రైవేటు	మెట్ట	0.008094	1.పి.మునిరెడ్డి 2.జె.మునిరెడ్డి తండ్రి పెద్ద మునిరెడ్డి 247/3ఎ
24	247 / 3బి1	ప్రైవేటు	మెట్ట	0.016188	1.పి.మునిరెడ్డి 2. బాలమురళీ 247/3బి1
25	247 / 4బి1	ప్రైవేటు	మెట్ట	0.016188	పి.చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి నాగిరెడ్డి 247/4బి1
26	247/5బి1	ప్రైవేటు	మెట్ట	0.008094	పి.చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి నాగిరెడ్డి, 247/5బి1
27	249/2ఎ	గవర్నమెంట్	రోడ్డు	0.01214	గవర్నమెంట్ (రోడ్డు) 249/2ఎ
28	249/2బి	గవర్నమెంట్	కాల్వ	0.012141	గవర్నమెంట్ (కాల్వ) 249/2బి
29	249/3బి1	ప్రైవేట్	మెట్ట	0.016184	జె.మునిరెడ్డి, జె.చెంగమ్మ భర్త మునిరెడ్డి, 249/3బి1
30.	215/2	ప్రైవేట్	మెట్ట	0.016139	1) కె.సుబ్రమణ్యంరెడ్డి తండ్రి చెంగారెడ్డి 2) కె.తిరుమల రెడ్డి, 215/2
31.	218/1	గవర్నమెంట్	పాలిటెక్నిక్ సెంటర్	0.004042	గవర్నమెంట్ (పాలిటెక్నిక్ సెంటర్), 218/1
32.	218/2	గవర్నమెంట్	రోడ్డు	0.004045	ఇనుకతాగేలి బి.సి.కాలని 218/2
33.	219/1ఎ2ఎ	ప్రైవేట్	మెట్ట	0.101175	1) బి.గిరిబాబు 2) టి.వెంకటరెడ్డి 3) లక్ష్మయ్య నాయుడు తండ్రి గురువయ్య, 219/1ఎ2ఎ
34.	219/6	గవర్నమెంట్	కాల్వ	0.032376	గవర్నమెంట్ (కాల్వ),219/6
గ్రామం: మేర్లపాక					
35.	80/4బి	ప్రైవేట్	మాగాణి	0.004043	ఎస్.జాహ్నవి భర్త శ్రీనివాస్ దినేష్, 80/4బి
36.	82/6బి	ప్రైవేట్	మాగాణి	0.004021	1) కె.క్రిష్ణమ్మ భర్త కె.నారాయణ 2) ఎస్.శ్రీనివాసులుశెట్టి తండ్రి గోవింద శెట్టి, 82/6బి
37.	82/10బి	ప్రైవేట్	మాగాణి	0.00403	కె.క్రిష్ణమ్మ భర్త నారాయణ 82/10బి
38.	85/2	ప్రైవేట్	మాగాణి	0.024282	డి.లక్ష్మమ్మ భర్త వెంకటయ్య 85/2
39.	122/9ఎ2	ప్రైవేట్	మాగాణి	0.032336	వై.రవీంద్రారెడ్డి తండ్రి జగన్నాధరెడ్డి, 122/9ఎ2
40.	106/12ఎ	ప్రైవేట్	మాగాణి	0.00402	వై.వెంకటసుబ్బమ్మ భర్త గోపాల్‌రెడ్డి,106/12ఎ
41.	106/13	గవర్నమెంట్	గుంట	0.004035	గవర్నమెంట్ (గుంట), 106/13
42.	109/1ఎ	ప్రైవేట్	మాగాణి	0.210444	ఎస్.వెంకటరత్నం శెట్టి తండ్రి సుబ్రమణ్యం శెట్టి,109/1ఎ
43.	109/3ఎ	ప్రైవేట్	మాగాణి	0.028329	టి.రామచంద్రయ్యశెట్టి, తండ్రి వీరాస్వామిశెట్టి,109/3ఎ
44.	109/4	ప్రైవేట్	మాగాణి	0.129504	1)బి.గౌతమ్ చంద్ జైన్ తండ్రి బిక్కమ్ చంద్ జైన్ 2) నెమిచంద్ జైన్ తండ్రి మదన్‌లాల్ జైన్ 109/4
45.	109/5ఎ	ప్రైవేట్	మాగాణి	0.032376	ఎం.వెంకటరెడ్డి తండ్రి శ్రీనివాసులు రెడ్డి,109/5ఎ
46.	109/6ఎ	ప్రైవేట్	మాగాణి	0.012141	ఎం.పుల్లారెడ్డి తండ్రి వీరప్పరెడ్డి, 109/6ఎ
47.	288/2బి2	ప్రైవేట్	మాగాణి	0.004006	బి.రాధా భర్త ప్రతాప్‌రెడ్డి 288/2బి2
48.	289/19సి	ప్రైవేట్	మాగాణి	0.004047	ఎం.పోలయ్య తండ్రి నారయ్య, 289/19సి
49.	294/2	ప్రైవేట్	మాగాణి	0.056658	1) పి.వి.పార్థసారథి తండ్రి పి.వి.నరసింహులు 2)కె.ఎం.సుమలత భర్త పి.వి.పార్థసారథి 294/2
50.	296/4బి2	ప్రైవేట్	మాగాణి	0.008094	1)డి.పోలిరెడ్డి తండ్రి చిన్నప్పరెడ్డి 2) పి.వి.పార్థసారథి తండ్రి నరసింహులు 296/4బి2
51.	296/5బి2	ప్రైవేట్	మాగాణి	0.004047	1)డి.పోలిరెడ్డి తండ్రి చిన్నప్పరెడ్డి 2) పి.వి.పార్థసారథి తండ్రి నరసింహులు 296/5బి2
52	296/6బి	ప్రైవేట్	మాగాణి	0.004039	1)డి.పోలిరెడ్డి తండ్రి చిన్నప్పరెడ్డి 2) పి.వి.పార్థసారథి తండ్రి నరసింహులు 296/6బి
53	296/8బి2	ప్రైవేట్	మాగాణి	0.003985	1)డి.పోలిరెడ్డి తండ్రి చిన్నప్పరెడ్డి 2) పి.వి.పార్థసారథి తండ్రి నరసింహులు 296/8బి2
54	297/4	గవర్నమెంట్	చెరువు	0.149524	గవర్నమెంట్ (చెరువు) 297/4
గ్రామం: పెద్ద అంజిమేడు					
55	56/1	గవర్నమెంట్	రోడ్డు	0.004029	గవర్నమెంట్ (రోడ్డు) 56/1
56	68/2	గవర్నమెంట్	చెరువు పొరంబోకు	0.072846	గవర్నమెంట్ (ఎగువ చెరువు), 68/2
57	75/12	గవర్నమెంట్	కుంట	0.004023	గవర్నమెంట్ (కుంట) 75/12
58	75/1	గవర్నమెంట్	కుంట	0.004023	గవర్నమెంట్ (కుంట) 75/1
59	73/1ఎ	ప్రైవేట్	మాగాణి	0.004041	1) కె.గోపాల్‌రెడ్డి తండ్రి గంగిరెడ్డి 2) కె.ఆదినారాయణరెడ్డి తండ్రి గంగిరెడ్డి,73/1ఎ
60	72/3ఎ	ప్రైవేట్	మాగాణి	0.004047	1) కె.మునికుమారి 2) కె.చెంగమ్మ భర్త చెంగ్రాయులు,72/3ఎ
61	72/5ఎ	ప్రైవేట్	మాగాణి	0.068795	1) కె.మునికుమారి 2) పూడి చెంగ్రాయులు తండ్రి గురువయ్య 72/5ఎ
62.	72/6ఎ	ప్రైవేట్	మాగాణి	0.00809	పూడి శివశంకర్‌రెడ్డి తండ్రి పెద్ద సుబ్బారెడ్డి 72/6ఎ
63.	88/1ఎ	ప్రైవేట్	మెట్ట	0.052611	డి.రాధాక్రిష్ణారెడ్డి, 88/1ఎ
64.	88/8	గవర్నమెంట్	కాల్వ	0.008094	గవర్నమెంట్ (కాల్వ), 88/8
65.	12/10బి2	ప్రైవేట్	మాగాణి	0.004045	1) కె.రంగప్పరెడ్డి 2) ఎ.గురవారెడ్డి సన్స్ 3) కె.కాలప్పరెడ్డి 4) జంగంరెడ్డి 5) గంగిరెడ్డి 6) పి.లక్ష్మమ్మ భర్త పోలిరెడ్డి, 12/10బి2
66.	12/15బి	ప్రైవేట్	మాగాణి	0.00404	1) ఎం.ఎస్.గోకులం 2) కాయం క్రిష్ణమ్మ 12/15బి
67.	14/1డి3	ప్రైవేట్	మాగాణి	0.044517	1) మెస్సర్స్ మోక్షా ఇండస్ట్రీస్ ప్రై.లి. 2) కందాటి వెంకటరాయులు తండ్రి సిద్దయ్య, 3) బొడుగు చెంచయ్య తండ్రి ఎర్రయ్య,14/1డి3
68.	14/1ఎఫ్1	ప్రైవేట్	మాగాణి	0.004027	1) మెస్సర్స్ మోక్షా ఇండస్ట్రీస్ ప్రై.లి. 2) కందాటి వెంకటరాయులు తండ్రి సిద్దయ్య, 3) బొడుగు చెంచయ్య తండ్రి ఎర్రయ్య,14/1ఎఫ్1
69.	14/1ఇ1	ప్రైవేట్	మాగాణి	0.004026	1) మెస్సర్స్ మోక్షా ఇండస్ట్రీస్ ప్రై.లి. 2) కందాటి వెంకటరాయులు తండ్రి సిద్దయ్య, 3) బొడుగు చెంచయ్య తండ్రి ఎర్రయ్య,14/1ఇ1
70.	18/7బి	ప్రైవేట్	మాగాణి	0.004019	కె.జయలక్ష్మి (హెచ్.పి. పెట్రోల్‌బంకు),18/7బి
71.	18/6బి	ప్రైవేట్	మాగాణి	0.004032	1) కె.జయలక్ష్మి 2) ఎం.శ్రీనివాసులు తండ్రి ఉపేంద్రశెట్టి, 18/6బి
72.	19/4	గవర్నమెంట్	కాల్వ	0.004034	గవర్నమెంట్ (కాల్వ) 19/4
గ్రామం: సీతారాంపేట					
73.	81/1	గవర్నమెంట్	చెరువు	0.093081	గవర్నమెంట్

మిగతా 13వ పేజీలో

17 నుంచి 'మీసేవ'లు బంద్

- నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన రాష్ట్ర సంఘం
- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా 9,020 మీసేవ కేంద్రాలు

రాయవరం (ప్రత్తిపాడు): ఈ నెల 17 నుంచి 'మీసేవ' కేంద్రాల నిర్వాహకులు నిరవధిక సమ్మె చేపట్టాలని మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. చాలీచాలని ఆదాయంతో, మీసేవ కేంద్రాల నిర్వహణ కష్టసాధ్యంగా మారిన నేపథ్యంలో విధిలేక సమ్మెబాట పడుతున్నట్టు పేర్కొంది. రాష్ట్రంలో మొత్తం 11,054 మీసేవ కేంద్రాలను దశలవారీగా ఏర్పాటు చేశారు. వీటిలో నెలకు 500లోపు లావాదేవీలుండే కేంద్రాలు 4,530. మీసేవ ద్వారా అందించే సేవలకు నామమాత్రం కమీషన్ రావడంతో వాటి నిర్వహణ భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు వేల కేంద్రాలు మూతపడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 9,020 కేంద్రాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఏ సర్టిఫికెట్ కావాలన్నా ప్రజలు వెంటనే మీసేవ కేంద్రానికి వెళ్తున్నారు. విద్యుత్ బిల్లులు, వివిధ రకాల పన్నులు, ప్రభుత్వ పరీక్షల ఫీజులు ఇలా దాదాపుగా వందల్లో సేవలు ప్రజలకు అందుతున్నాయి.

కమీషన్ చాలకపోవడంతో..

వివిధ రకాల కంపెనీల ద్వారా మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీ ఆన్‌లైన్, శ్రీవెన్, రామ్ ఇన్ఫో, కార్వీ, సీఎంఎస్ కంపెనీలు వీటికి సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నాయి. మీసేవ కేంద్రాలు అందించే సేవలకు ఈ కంపెనీల ద్వారా కేటగిరీ–ఎ, కేటగిరీ–బి కింద కమీషన్ చెల్లిస్తున్నారు. కేటగిరీ–ఎ సర్వీసుకు రూ.11 నుంచి రూ.12.90 ఇస్తుండగా, కేటగిరీ–బి సర్వీసుకు రూ.17 నుంచి రూ.18.50 ఇస్తున్నారు. అయితే కొన్ని కంపెనీలు ఈ మొత్తాల కంటే తక్కువ కమీషన్ చెల్లిస్తున్నాయి. పైగా కమీషన్‌లో మీసేవ కేంద్రాలు జారీ చేసే ప్రతి సర్టిఫికేట్‌కు రూ.1.50, టీడీఎస్, జీఎస్టీ కింద 18 శాతం మినహాయిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కమీషన్ పెంచకపోవడం, తక్కువ కమీషన్ ఇస్తుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు.



సమ్మె చేస్తున్నట్లు తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న మీ సేవ కేంద్రాల నిర్వాహకులు

మీసేవ కేంద్రాల నిర్వాహకుల డిమాండ్లు ఇవే..

వివిధ సేవలకు చెల్లించే కమీషన్ పెంచాలి. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాల నిర్వాహకులకు సరైన ఆదాయం లభించనందున, వారికి కనీస వేతనం చెల్లించాలి. అప్లికేషన్ స్కానింగ్‌ను రూ.2 నుంచి రూ.5కు పెంచాలి. ఇటీవల పెంచిన కమీషన్‌తో కేంద్రాల నిర్వాహకులకు ఆర్థిక ప్రయోజనం పూర్తిగా లభించనందున కమీషన్‌ను పూర్తిగా చెల్లించాలి. 18 శాతం జీఎస్టీని రద్దు చేయాలి. కమీషన్ రివైజ్డ్ కమిటీని ఏర్పాటు చేయాలి. విద్యుత్ కనెక్షన్‌ను కేటగిరీ–2 నుంచి ప్రత్యేక కేటగిరీకి మార్చాలి. ఆధార్ కేంద్రాలను అన్ని మీసేవ కేంద్రాల్లో అందుబాటులోకి తేవాలి. ఇలా పలు డిమాండ్లతో ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు.

ఇబ్బందులు పడుతున్నాం



మీసేవ కేంద్రాలకు ఇచ్చే అరకొర కమీషన్ సరిపోక పోవడంతో వాటి నిర్వహణ భారంగా మారింది. సిబ్బంది వేతనాలకు, విద్యుత్ బిల్లులకు ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం మా సమస్యలపై దృష్టి సారించాలి.

– చెక్కా సురేష్‌కుమార్, అధ్యక్షుడు, మండల మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం, రాయవరం.

డిమాండ్లను నెరవేర్చాలి



ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చాలి. కనీస వేతనం కూడా రాకపోవడంతో కేంద్రాల నిర్వహణ కష్ట సాధ్యంగా మారి చాలా మంది అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అందుకే విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నాం.

– సిరివేలు భానుమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం, పుట్టపర్తి, అనంతపురం జిల్లా

పనులు ప్రారంభించాక అనుమతులా?

- సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలపై ఆర్థికశాఖ విస్మయం
- రూ.4,904 కోట్లతో సీఆర్‌డీఏ ప్రతిపాదనలు
- పరిపాలనా అనుమతి లేకుండానే కాంట్రాక్టర్లకు అప్పగింత

సాక్షి, అమరావతి: రాజధాని పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటపు ఖర్చులపై ఆర్థిక శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలను 68 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించేందుకు ఐదు టవర్ల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించిన తరువాత తమ అనుమతి కోరడంపై ఆర్థికశాఖ వర్గాలు విస్తుపోతున్నాయి. వీటికోసం అంతర్గత మెటీరియల్‌తో కలిపి చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ. 7,213 అవుతుందని, మొత్తం 68 లక్షల చదరపు అడుగులకు రూ.4,904 కోట్లు అవుతుందని సీఆర్‌డీఏ ప్రతిపాదనలు రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులను సమకూరిస్తే మిగతా 80 శాతం అప్పు చేస్తామని పేర్కొంది. అయితే పలు అంశాలపై వివరణ ఇవ్వాలని ఆర్థిక శాఖ కోరింది. సచివాలయానికి ఐదు లక్షల చదరపు అడుగులు సరిపోతుందని, శాఖాధిపతుల కార్యాలయాలకు 15 లక్షల చదరపు అడుగులు సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణాలను చేపడుతున్నందున కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని పరిధిలో మళ్లీ విడిగా భూములు కేటాయించడం ఎందుకని ప్రశ్నించింది.

పనులు అప్పగించేసి అనుమతి కోరతారా?

సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించిన తరువాత ఆర్థిక శాఖ అనుమతి కోరడం విచిత్రంగా ఉందని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఆర్థిక శాఖ అనుమతి అనంతరం సంబంధిత శాఖలు పరిపాలనా అనుమతులు ఇస్తూ జీవోలను జారీ చేయాలి. అయితే పరిపాలనా అనుమతి లేకుండానే సీఎం ఆదేశాలతో సీఆర్‌డీఏ టెండర్లను ఆహ్వానించి పనులను కాంట్రాక్టు సంస్థలకు అప్పగించేసింది. ఇటీవల ఈ టవర్లకు పునాది కార్యక్రమాన్ని స్వయంగా ముఖ్యమంత్రే నిర్వహించారు. పరిపాలనా అనుమతులు లేకుండా టెండర్లను ఆహ్వానించడం బిజినెస్ రూల్స్, నిబంధనలకు విరుద్ధమేనని ఓ ఉన్నతాధికారి స్పష్టం చేశారు. సీఆర్‌డీఏ వ్యవహారాలపై సీఎం అధ్యక్షతన సమావేశాల్లో నిర్ణయాలు తీసుకుంటూ ఆ తరువాత ఆమోదం కోసం పంపడం ఆనవాయితీగా మారిందని, సీఎం నిర్ణయం తీసుకున్న తరువాత మిగతా శాఖలు ఇక చేసేది ఏం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. సింగపూర్ కంపెనీలకు స్విస్ చాలెంజ్ విధానంలో భూములు అప్పగించే విషయంలో కూడా సీఎం నేతృత్వంలో సీఆర్‌డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకున్న తరువాత అధికారుల కమిటీకి పంపడంపై అప్పటి సీఎస్ టక్కర్ ఆశ్చర్యం వ్యక్తం చేయడం తెలిసిందే. సీఎం నిర్ణయం తీసుకున్న తరువాత ఆమోదం కోసం కమిటీకి ఎలా పంపుతారని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం కన్నా ముందుగానే కమిటీకి పంపాలని చట్టం కూడా చెబుతోందని గుర్తు చేయడంతో సీఎస్ నేతృత్వంలోని కమిటీకి పంపాల్సిన అవసరం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా చట్టాన్నే సవరించిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేస్తున్నారు.

12వ పేజీ తరువాయి					(చెరువు కుంట), 81/1
74.	81/2	గవర్నమెంట్	రోడ్డు	0.72846	గవర్నమెంట్ (రోడ్డు),81/2
75.	82/5బి	ప్రైవేట్	మాగాణి	0.004047	జి.లక్ష్మమ్మ, 82/5బి
76.	82/6బి2	ప్రైవేట్	మెట్ట	0.008094	ఎం.భూచంద్రయ్య తండ్రి లేట్ ఆనందయ్య 82/6బి2
77.	82/9ఎ2	ప్రైవేట్	మాగాణి	0.028293	కె.రామచంద్రనాయుడు 82/9ఎ2
78.	82/9బి	గవర్నమెంట్	రోడ్డు	0.008094	గవర్నమెంట్ (రోడ్డు) 82/9బి
79.	79/1ఎ	గవర్నమెంట్	రోడ్డు	0.048564	గవర్నమెంట్ (రోడ్డు) 79/1ఎ
80.	79/4	గవర్నమెంట్	కుంట	0.113316	గవర్నమెంట్ (కుంట) 79/4
81.	77/1ఎ	ప్రైవేట్	మాగాణి	0.01214	ఎం.అమృతమ్మ భర్త జయరామయ్య, 77/1ఎ
82.	77/1బి2	ప్రైవేట్	మాగాణి	0.004003	ఎం.అమృతమ్మ భర్త జయరామయ్య, 77/1బి2
83.	77/2బి	ప్రైవేట్	మాగాణి	0.01213	1) ఎ.నారాయణస్వామి 2) ఎం.కుమారి 77/2బి
84.	77/3ఎ2	ప్రైవేట్	మాగాణి	0.008085	ఎ.గోపాలయ్య,77/3ఎ2
85.	77/3బి2	ప్రైవేట్	మాగాణి	0.008085	ఎ.గోపాలయ్య,77/3బి2
86.	78/2	గవర్నమెంట్	రోడ్డు	0.016188	గవర్నమెంట్ (రోడ్డు),78/2
87.	76/2ఎ1	ప్రైవేట్	మాగాణి	0.004042	పి.రంగమ్మ భర్త సుబ్రమణ్యం, 76/2ఎ1
88.	76/8బి	ప్రైవేట్	మాగాణి	0.008073	1) కె.చల్లమ్మ భర్త రామయ్య 2) ఎ.గోపాలయ్య తండ్రి భూషయ్య, 76/8బి
89.	76/9బి	ప్రైవేట్	మాగాణి	0.004024	జె.సుబ్బరత్నమ్మ భర్త వెంకటముని, 76/9బి
90.	76/14బి	ప్రైవేట్	మాగాణి	0.004024	శ్రీ విద్యానంద స్వామి ఆశ్రమం, 76/14బి
91.	73/6బి	ప్రైవేట్	మాగాణి	0.012066	శ్రీ విద్యానంద స్వామి ఆశ్రమం, 73/6బి
92.	63/1ఎ	ప్రైవేట్	మాగాణి	0.076881	1) ఎ.బత్తెమ్మ భర్త గంగయ్య 2) ఎ.వెంకటరమణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య 63/1ఎ
93.	64/1	గవర్నమెంట్	బండి మార్గం	0.004039	గవర్నమెంట్ (బండి మార్గం),64/1
94.	64/2ఎ	ప్రైవేట్	మాగాణి	0.008048	ఎ.ధనలక్ష్మి భర్త లేట్ కృష్ణమూర్తి, 64/2ఎ
95.	65/6బి	ప్రైవేట్	మాగాణి	0.003991	శ్రీ విద్యానంద స్వామి ఆశ్రమం, 65/6బి
గ్రామం: వెంకటాపురం					
96.	20/2ఎ	ప్రైవేట్	మెట్ట	0.00402	1) డి.బాలాజి శశిధర్‌రెడ్డి 2) డి.బి.శైలజ,20/2ఎ
97.	20/8ఎ	ప్రైవేట్	మెట్ట	0.003999	1) డి.బాలాజి శశిధర్‌రెడ్డి 2) డి.బి.శైలజ, 20/8ఎ
98.	20/11ఎ	ప్రైవేట్	మెట్ట	0.004017	ఎ.రాజేశ్వరరావు, 20/11ఎ
99.	20/14సి	ప్రైవేట్	మెట్ట	0.008094	ఎ.రాజేశ్వరరావు,20/14సి
100.	20/16	ప్రైవేట్	మెట్ట	0.028329	1) దేవిరెడ్డి డైరీ ఫాం డి.బి.శైలజ 2) గుడి 3) వై.శ్రీనివాసులు తండ్రి వై.బాయమ్మ, 20/16
101.	22/3బి1	ప్రైవేట్	మాగాణి	0.004029	1) కె.మాధవి భర్త రవిచంద్ర 2)నాగభూషణమ్మ భర్త సుబ్బరామనాయుడు 3) ఎస్.మంగయ్య తండ్రి ముత్యాలయ్య 22/3బి1
గ్రామం: ఏర్పేడు					
102.	143/16	ప్రైవేట్	మాగాణి	0.004038	జల్లి క్రిష్ణయ్య తండ్రి రామయ్య, 143/16
103.	143/4బి	ప్రైవేట్	మాగాణి	0.004047	నూతలపాటి పద్మజకుమారి భర్త వెంకటసుబ్బానాయుడు 143/4బి
104.	144/4ఎ1	ప్రైవేట్	మాగాణి	0.004038	బదుగు క్రిష్ణయ్య తండ్రి మునెయ్య, 144/4ఎ1
105.	144/12ఎ	ప్రైవేట్	మాగాణి	0.020233	1) నూతలపాటి పద్మజ కుమారి భర్త వెంకట సుబ్బానాయుడు 2) ఎన్.శేషము నాయుడు తండ్రి సుబ్బానాయుడు 144/12ఎ
106.	176/5ఎ	ప్రైవేట్	మాగాణి	0.004021	వంకాయలపాటి సుజాతమ్మ భర్త శ్రీహరి నాయుడు 176/5ఎ
107.	176/8బి1	ప్రైవేట్	మాగాణి	0.016188	1) సంద్ర వెంకటక్రిష్ణమ నాయుడు తండ్రి చెంగమ నాయుడు, 2) కె.రాఘవులు నాయుడు తండ్రి చెంచు నాయుడు,176/8బి1
108.	176/8సి1	ప్రైవేట్	మాగాణి	0.032376	1) పుల్లా వంశీప్రియ భర్త రాజేష్ 2) సి.మునిశేఖర్ తండ్రి మునస్వామి 176/8సి1
109.	181/1సి	ప్రైవేట్	మాగాణి	0.125457	1) వై.మంగపతినాయుడు తండ్రి పాపానాయుడు 2)సంద్ర వెంకటక్రిష్ణమ నాయుడు తండ్రి చెంగమ నాయుడు, 181/1సి
110.	181/2బి	ప్రైవేట్	మాగాణి	0.004	సంద్ర వెంకటక్రిష్ణమ నాయుడు తండ్రి చెంగమ నాయుడు, 181/2బి
111.	182/4బి2	ప్రైవేట్	మాగాణి	0.12141	1)సంద్ర వెంకటక్రిష్ణమ నాయుడు తండ్రి చెంగమ నాయుడు 2) రాఘవులు తండ్రి వెంకటసుబ్బా నాయుడు,182/4బి2
112.	210/16	గవర్నమెంట్	కాల్వ	0.016188	గవర్నమెంట్ (కాల్వ) 210/16
113.	211/11బి	ప్రైవేట్	మాగాణి	0.145692	1) కందాటి పెద్దబత్తయ్య తండ్రి మారయ్య 2) కందాటి మధుసూదనరావు తండ్రి చిన్న బత్తెయ్య 3) గాలి చెంగల్రాయులు, తండ్రి చిన్న సుబ్బయ్య, 4) కె.ఈశ్వరయ్య తండ్రి నారయ్య 5) వి.సుబ్బానాయుడు తండ్రి సుబ్బానాయుడు 6) చోడవరం సుమ భర్త శ్రీధర్, 211/11బి
114.	211/11సి	ప్రైవేట్	మాగాణి	0.020235	1) కందాటి పెద్దబత్తయ్య తండ్రి మారయ్య 2) కందాటి మధుసూదనరావు తండ్రి చిన్న బత్తెయ్య 3) గాలి చెంగల్రాయులు, తండ్రి చిన్న సుబ్బయ్య, 4) కె.ఈశ్వరయ్య తండ్రి మారయ్య 5) వి.సుబ్బానాయుడు తండ్రి సుబ్బానాయుడు 6) చోడవరం సుమ భర్త శ్రీధర్, 7) నూతలపాటి వరదరాజులు నాయుడు తండ్రి నాగమనాయుడు 211/11సి
115.	216/7	గవర్నమెంట్	కాల్వ	0.024282	గవర్నమెంట్ (కాల్వ), 216/7
116.	217/2బి1	ప్రైవేట్	మాగాణి	0.032376	1) పెనుగుంట విజయలక్ష్మి భర్త బాస్కరయ్య 2) ఎం.కన్నయ్య తండ్రి పెరుమాళయ్య, 217/2బి1
117.	217/5సి1	ప్రైవేట్	మాగాణి	0.008094	జల్లి రామచంద్రయ్య తండ్రి పిచ్చయ్య, 217/5సి1
118.	218/4ఎ	ప్రైవేట్	మాగాణి	0.06875	1) స్వర్ణ శాంబయ్య నాయుడు తండ్రి బత్తినాయుడు 2) బదుగు చిన్న గురువయ్య తండ్రి చిన్న నాగయ్య, 218/4ఎ
119.	218/6బి	ప్రైవేట్	మాగాణి	0.036423	1) గాలి రామయ్య తండ్రి జి.ఆంజనేయులు 2) గాలి ఆంజనేయులు తండ్రి పోలయ్య, 218/6బి
120.	218/6సి	ప్రైవేట్	మాగాణి	0.072846	చోడవరం సుమ భర్త శ్రీధర్, 218/6సి
121.	218/6డి	ప్రైవేట్	మాగాణి	0.004047	ఉప్పటూరు సుభాషిణి భర్త పి.వాసుదేవులు 218/6డి
122.	218/6ఇ1	ప్రైవేట్	మాగాణి	0.044517	చోడవరం సుమ భర్త శ్రీధర్, 218/6ఇ1
123.	270/1బి1	ప్రైవేట్	మాగాణి	0.032376	ఉప్పుటం సుభాషిణి భర్త వాసుదేవులు, 270/1బి1
			మొత్తం	17.376318	

(F.No.: NHAI/PIU-TPT/3(A)/R-N/IV(1)/2017/3D) సం/- రాజేష్ గుప్తా, డిప్యూటీ సెక్రటరీ

కూలిన భ్రమరాంబ అమ్మవారి ఆలయ ప్రాకార కుడ్యం

ఎత్తుపెంచే యత్నంలో రాళ్ల బరువుకు కూలిన వైనం


కూలిన అమ్మవారి ఆలయ ప్రాకార కుడ్యం

శ్రీశైలం: శ్రీశైల భ్రమరాంబ అమ్మవారి గర్భాలయానికి ఆగ్నేయంగా ఉన్న ప్రాకార కుడ్యం ఎత్తు పెంచే ప్రయత్నంలో భాగంగా శనివారం పెద్ద పెద్ద రాతి స్తంభాలు పొక్లెయిన్ ద్వారా అమర్చడంతో పునాది కుంగిపోయి గోడ కూలిపోయింది. ప్రాకార కుడ్యం ఎత్తు పెంపు కోసం రూ.4 లక్షలకు పైగా వ్యయంతో గతంలో రాతి స్తంభాల వంటివి తీసుకొచ్చారు. ఆ తర్వాత వీటి గురించి పట్టించుకోకపోవడంతో ప్రాకార కుడ్యంపై ఐరన్ మెష్ మాత్రమే వేశారు. అయితే.. ఈఓ శ్రీరామచంద్రమూర్తి అమ్మవారి ఆలయ భద్రత దృష్ట్యా ప్రస్తుతం ఉన్న ప్రాకార కుడ్యం రాళ్లపైనే నూతనంగా తయారు చేయించిన రాళ్లను ఒకదానిపై ఒకటి పొక్లెయిన్ ద్వారా పెట్టించి ఎత్తు పెంచాల్సిందిగా సూచించారు. అయితే.. అతి ప్రాచీనమైన ప్రాకారకుడ్యం పునాదులు బలహీనంగా మారడంతో ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న రాతి స్తంభాల బరువు తట్టుకోలేక కూలిపోయింది.

చుక్కల భూముల్ని చక్కదిద్దే తీరిదేనా?


నాలుగు రోజుల్లో దశాబ్దాల సమస్యను పరిష్కరిస్తారా?: సీపీఎం

సాక్షి, అమరావతి: స్వచ్ఛందంగా చుక్కల భూములు, నిషేధిత భూముల క్రమబద్ధీకరణ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన 57443 నంబర్ జీవోలోని కొన్ని నిబంధనలను ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నిబంధనల మాటున పెత్తందార్లు అధికారులతో కుమ్మక్కై పేదల సాగులో ఉన్న భూముల్ని, ప్రభుత్వ భూముల్ని కాజేసే అవకాశం ఉందని అభిప్రాయపడింది. భూమి రికార్డు 1(బీ) లోని కాలమ్ 8లో ఆ భూమి ఎలా సంక్రమించిందనే వివరాలు నమోదు కాకపోయినప్పటికీ వాటిని ప్రైవేటు భూములుగా పరిగణించి నిషేధిత భూముల జాబితాలో తొలగించాలని పేర్కొనడం ద్వారా విలువైన భూములను అధికార పార్టీ అనుయాయులకు, సంపన్నులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు స్పష్టమవుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1954 తర్వాత డీకేటీ పట్టాలు పొందిన భూములను, అసైన్డ్ ల్యాండ్స్‌ను నిషేధిత జాబితాలోనే కొనసాగించాలని పేర్కొన్నడం దళితులు, పేదలు, సన్న, చిన్నకారు రైతుల భూములు నిషేధిత జాబితాలోనే కొనసాగుతున్నట్టు కాదా? అని ప్రశ్నించారు. ఈనెల 12 నుంచి 20 వరకు వివిధ కారణాలతో సెలవులున్నందున 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల్లో దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న జఠిల సమస్యను అధికారులు పరిష్కరించాలనడం ఆచరణలో ఏ మాత్రం సాధ్యమయ్యే పని కాదని పేర్కొన్నారు.

ఆర్టీసీలో రీజియన్ బదిలీలకు అనుమతి

సాక్షి, అమరావతి: ఆర్టీసీలో రీజియన్ నుంచి రీజియన్‌కు బదిలీలు కోరుకునే వారికి అనుమతిస్తూ యాజమాన్యం శనివారం సర్క్యులర్ జారీ చేసింది. డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ కేటగిరీలకు బదిలీ కావాలంటే దరఖాస్తులను సంబంధిత డిపోల్లో ఈనెల 31లోపు దరఖాస్తులు చేసుకోవాలని సర్క్యులర్‌లో పేర్కొంది. ఇది తమ విజయమని ఎన్‌ఎంయూ నేతలు రమణారెడ్డి, చంద్రయ్యలు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా, ఆర్టీసీ కార్మికులకు ఫిట్‌మెంట్, ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్లతో సమ్మె నోటీసిచ్చిన ఈయూ నేతలు ఈనెల 18 తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 18న గుర్తింపు సంఘంతో ఆర్టీసీ యాజమాన్యం చర్చలు నిర్వహించనుందని ఈయూ నేతలు దామోదరరావు, వైవీ రావు తెలిపారు.

ఫిబ్రవరిలో నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు


నేషనల్ మాస్టర్స్ చాంపియన్‌షిప్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సాక్షి, అమరావతి: 40వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు ఫిబ్రవరి 5 నుంచి 10 వరకు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతాయని క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన బ్రోచర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 5 వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డేవిడ్ ప్రేమ్‌నాథ్ మాట్లాడుతూ ఏపీలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేందుకు తమకు అవకాశమిచ్చిన మంత్రిని అభినందించారు.

రూ.8 కోట్ల విలువ చేసే బంగారం పట్టివేత

సాక్షి, చెన్నై: హాంకాంగ్ నుంచి శనివారం చెన్నైకు వచ్చిన విమానంలో ఇద్దరు కొరియా యువతుల నుంచి రూ.8 కోట్ల విలువచేసే 24 కేజీల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. శనివారం వేకువజామున ఒకటిన్నర గంటలకు హాంకాంగ్ నుంచి వచ్చిన విమాన ప్రయాణీకుల్ని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. వీరిలో ఇద్దరు కొరియన్ యువతుల మోడ్రన్ వస్త్రధారణ అనుమానాలకు దారి తీసింది. మహిళా అధికారులు వారిని ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి తనిఖీ చేశారు. తనిఖీల్లో వారి వస్త్రాల్లో దాచి ఉంచిన 24 బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. 24 కేజీల బరువున్న వీటి విలువ రూ.8 కోట్లుగా తేల్చారు. ఇయన్ యాంకింగ్ (20), రెమిల్ సంగ్ (26) అనే ఈ ఇద్దరు కొరియన్లు అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాకు చెందిన వారుగా గుర్తించారు. వీరు పర్యాటక వీసాపై ఇక్కడికి రావడంతో బంగారు బిస్కెట్లను ఎవరికి చేరవేస్తున్నారన్న కోణంలో విచారణ జరుపుతున్నారు.

● కర్నూలు జిల్లా శ్రీశైలంలో శనివారం మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు సకల దేవతాహ్వానపూర్వక ధ్వజారోహణతో శ్రీకారం చుట్టారు. ఉదయం 8.45 గంటలకు యాగశాల ప్రవేశం, గణపతిపూజ, చండీశ్వరపూజ, కంకణపూజ, కంకణధారణ, విశేష పూజలు చేశారు. రాత్రి 8.00 గంటలకు ధ్వజపటావిష్కరణ చేసి.. భేరి పూజ, భేరి తాండన తర్వాత ధ్వజారోహణ చేశారు.

'విద్యుత్' కార్మికుడిపై టీడీపీ నేత దాడి

- మీటరు బయట పెట్టుకోమన్నందుకు ఆగ్రహం
- కాళ్లతో తన్ని.. చేతులతో పిడిగుద్దులు

రాజుపాలెం/పిడుగురాళ్ళ(సత్తెనపల్లి/గురజాల): విద్యుత్ మీటరు బయట పెట్టుకోమన్నాడన్న కోపంతో ..తెలుగు యువత నాయకుడొకరు మీటరు రీడింగ్ చేసే కాంట్రాక్టు ఉద్యోగిని చితకబాదిన ఘటన గుంటూరు జిల్లా పెదనెమలిపురిలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం పెదనెమలిపురి గ్రామానికి చెందిన మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు ముప్పాళ్ల బాలకృష్ణ ఇంటికి శుక్రవారం విద్యుత్ మీటరు రీడింగ్ తీసేందుకు మెరుగు గౌరీశంకర్ అనే కాంట్రాక్టు ఉద్యోగి వెళ్లాడు. తలుపును కొట్టగా బాలకృష్ణ బయటకొచ్చి ప్రశ్నించాడు. మీటరు రీడింగ్ తీయడానికి వచ్చానని, మీటరును బయట బిగించాలని చెప్పాడు. దీంతో బాలకృష్ణ ఆగ్రహంతో అతడిని బయటకు నెట్టి ఇష్టమొచ్చినట్లు తిడుతూ కణతపై రివాల్వర్ గురిపెట్టి కాల్చి చంపుతా అంటూ కాళ్లతో తన్నుతూ చేతులతో పిడిగుద్దులు కురిపించాడు.

గతంలోనూ ఇదే విధంగా దాడి..

గతంలోనూ బాలకృష్ణ ఇంట్లో మీటరు రీడింగ్ తీయడానికి వెళ్లిన వల్లెల ప్రసాదుపై రివాల్వర్‌తో దాడి చేయడంతో బాధితుడు ఉద్యోగమే మానుకున్నాడని తోటి ఉద్యోగులు తెలిపారు. మరో కార్మికుడు చంద్రశేఖర్‌రెడ్డిపై కూడా దాడి చేయడంతో అతడిని వేరే గ్రామాలకు మార్చి అతని స్థానంలో గౌరీశంకర్‌ను నియమించారు.

దాడి కేసు నమోదు

కాంట్రాక్టు ఉద్యోగిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ పిడుగురాళ్ల పట్టణ విద్యుత్ శాఖ



రివాల్వర్‌తో దాడి చేసిన బాలకృష్ణ(వృత్తంలో ఉన్న వ్యక్తి) (ఇన్‌సెట్‌లో) గౌరీశంకర్

ఏఈ కార్యాలయంలో ఏఈ భగవాన్‌నాయక్‌కు బిల్లింగ్ కాంట్రాక్టర్ ఆర్‌వీ నారాయణరావు శనివారం అర్జీ ఇచ్చారు. గౌరీశంకర్ శుక్రవారం రాత్రి యూనియన్ నాయకులతో కలసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం పిడుగురాళ్ళ సీఐ సుబ్బారావు బాధితుడు గౌరీశంకర్‌ను జరిగిన విషయంపై తెలుసుకున్నారు. బాలకృష్ణపై ఎఫ్ఐఆర్ కడితే కానీ ఇక్కడ నుంచి కదలబోమని యూనియన్ నాయకులు పట్టుబట్టారు.దీంతో పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు, దాడి చేసినట్టు కూడా కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని యూనియన్ నాయకులకు అందజేయడంతో వారు శాంతించారు. మాచర్ల డివిజన్‌కు చెందిన విద్యుత్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు, ఎం.బలరామకృష్ణ, గుజ్జర్లపూడి ప్రవీణ్‌కుమార్, గొల్లమండి శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయక్ ఉన్నారు.

వరుసగా 16 వాహనాలు ఢీ

- రంగారెడ్డి జిల్లాలో దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదం
- హైదరాబాద్–బెంగళూరు హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం



నందిగామ: రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని హైదరాబాద్–బెంగళూరు 44వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదం జరిగింది. వాహనాల డ్రైవర్లకు దారి కనడని పరిస్థితి నెలకొంది. దీంతో షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఓ కారు ముందుగా వెళ్తున్న మరో కారును ఢీకొని అక్కడే ఆగిపోయింది. దాని వెనకాలే వస్తున్న కార్లు, లారీలు, బస్సులు ఒకదానికి మరొకటి వరుసగా 16 వాహనాలు ఢీకొన్నాయి. దీంతో పది కార్లు, రెండు బస్సులు, నాలుగు లారీలు దెబ్బతిన్నాయి. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వరుస ప్రమాదాలతో ఒక్కసారిగా ట్రాఫిక్‌జాం ఏర్పడింది. దీంతో స్థానిక పోలీసులు వాహనాలను పాత జాతీయ రహదారి మీదుగా మళ్లించగా నందిగామ గ్రామంలోంచి పాత జాతీయ రహదారిపై వాహనాలు వెళ్లడంతో అక్కడా వాహనాల సంఖ్య పెరిగి ట్రాఫిక్‌జాం అయింది. సుమారు గంట అనంతరం ట్రాఫిక్ క్లియర్ కావడంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు.

టెలిమెట్రీ స్టేషన్లను పరిశీలించనున్న సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులు

ఈ నెల 21 నుంచి 25 వరకు పర్యటనలు

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల పరిధిలో నీటి ప్రవాహ లెక్కలు పక్కాగా ఉండేందుకు ఉద్దేశించిన టెలిమెట్రీ వ్యవస్థను సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. 21 నుంచి 25 వరకు డాక్టర్ అట్కేకర్, పీఎస్ కుంజీర్, వీఎస్ కట్టేలతో కూడిన బృందం టెలిమెట్రీ స్టేషన్ల పరిధిలో పర్యటించనుంది. కేసీ కెనాల్, పోతిరెడ్డిపాడు, సాగర్ కుడి, ఎడమ కాల్వలు, ఖమ్మం జిల్లా పరిధిలో పర్యటిస్తుందని కృష్ణాబోర్డు, రెండు తెలుగు రాష్ట్రాలకు సమాచారం అందించింది.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు



సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. సికింద్రాబాద్– విజయవాడ (నం.07192/07193) ప్రత్యేక రైలు 13న సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి అదే రోజు సాయంత్రం 7.30కి విజయవాడ చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో అదే రోజు రాత్రి 8.25కి విజయవాడ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 3 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్– విజయవాడ (నం.07194/07195) ప్రత్యేక రైలు 13న రాత్రి 11.30కి సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 8.35కి బయల్దేరి అదే రోజు సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. కాకినాడ టౌన్– తిరుపతి (నం.07191) ప్రత్యేక రైలు కాకినాడ టౌన్ నుంచి 13న సాయంత్రం 6.45కి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.45కి తిరుపతి చేరుకుంటుంది. విజయవాడ–విజయనగరం (నం.07184/07185) ప్రత్యేక రైలు 13న రాత్రి 09.10కి విజయవాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.20కి విజయనగరం చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో ఉదయం 7.45కి బయల్దేరి అదే రోజు సాయంత్రం 4.30కి విజయవాడ చేరుకుంటుంది. కాగా, ఈ ప్రత్యేక రైళ్లల్లో చార్జీలు ఒక్కొక్కరికి సికింద్రాబాద్– విజయవాడ రూ. 130, విజయవాడ– హైదరాబాద్ రూ. 135, తిరుపతి–కాకినాడ టౌన్ రూ. 175, విజయనగరం– విజయవాడ రూ. 145గా నిర్ధారించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.


భర్త వికాస్ వాసుతో స్వాతి

కలర్స్ సంక్రాంతి

తెలుగు సినిమాల్లో తెలుగమ్మాయిలు కనిపించని కష్టకాలంలో స్వాతి తన ఎంట్రీతో ఇండస్ట్రీకి పండగ తెచ్చింది! ఇప్పుడీ 'పండగ' పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. పెళ్లయ్యాక వచ్చిన మొదటి సంక్రాంతి ఇది. ఈ పండగని స్వాతి ఎలా సెలబ్రేట్ చేసుకోబోతోంది? పెళ్లి జీవితం ఎలా ఉంది? మన సినిమాకి మళ్లీ తెలుగు కళను తెస్తుందా? చదవండి.. 'సాక్షి'కి స్వాతి ఇచ్చిన స్పెషల్ ఇంటర్వ్యూ.

● **మీ పెళ్లయ్యాక వచ్చిన ఫస్ట్ సంక్రాంతి... స్పెషల్ ఏంటి?**

స్వాతి: స్పెషల్ అంటే అమ్మానాన్న నా దగ్గరకు రావడమే. ప్రస్తుతం వికాస్ (స్వాతి భర్త)తో జకార్తాలోనే ఉంటున్నాను. పెళ్లి తర్వాత ఫస్ట్ టైమ్ 'నా ఇల్లు' చూడటానికి అమ్మానాన్న వచ్చారు. ఇంటిని ఎలా సెటప్ చేసుకున్నామో చూశారు. వాళ్లకు నా ఇంటిని చూపించడం హ్యాపీ. పండగ అంటే వాళ్లకు వండిపెట్టడమే స్పెషల్. హైదరాబాద్‌లో అంటే వంట చేసి పెట్టడానికి ఎవరో ఒకరుంటారు. ఇక్కడ నా పని నేనే చేసుకోవాలి.

● **కూతురి కొత్త ఇల్లు మీ పేరెంట్స్‌కి నచ్చిందా?**

వాళ్లకు బాగా నచ్చింది. ఎందుకంటే ఇల్లు ఇరుకు ఇరుకుగా ఉండదు. చాలా విశాలంగా ఉంటుంది. అలాగే ఇంటి ముందు ఖాళీ స్థలంలో పచ్చని చెట్లతో చాలా కూల్‌గా అనిపిస్తుంది. వాళ్లు చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నారు.

● **ఇంతకీ పండగకి కొత్త అల్లుడు తన అత్తమామలకు పెట్టిన డిమాండ్స్ ఏంటి?**

వికాస్ వాళ్లది కేరళ. మనలా వాళ్లకు సంక్రాంతి పెద్ద పండగ కాదు. అందుకని పండగకు డిమాండ్ చేయాలని తనకు తెలియదు. కానీ మా ఆయనకు ఓ తెలుగు పైలట్ ఫ్రెండ్ ఉన్నారు. 'నువ్వు కొత్త అల్లుడివి. పండగకు ఏదో ఒకటి ఇవ్వాలని డిమాండ్ చేయాలి' అని ఆ ఫ్రెండ్ చెప్పారు. కానీ మా ఆయన అలాంటివేం పట్టించుకోడు. నవ్వేసి ఊరుకున్నాడు. చాలా సింపుల్ వ్యక్తి. అత్తింటివాళ్లతో బాగా కలిసిపోయాడు. మేం కంఫర్ట్‌బుల్‌గా ఉండాలనుకుంటాడు.

● **మరి మీ అమ్మావాళ్లు ఏమైనా తీసుకొచ్చారా?**

అలాంటివేం లేదు. వాళ్లు తెస్తేనే అన్నట్లు లేదు కదా. మా పెళ్లయ్యాక అమ్మానాన్న మాతో ఎక్కువ రోజులు ఉండలేదు. ఇప్పుడు మెయిన్‌గా మాతో ఉండాలని వచ్చారు. ఇందాక 'నా ఇల్లు చూడ్డానికి వచ్చారు' అన్నాను. ఏదో మాటకి అలా అన్నాను కానీ ఇంకా 'నా ఇల్లు.. మీ ఇల్లు' అనే ఫీల్ రావడంలేదు.

● **ఇంతకీ వంట మనదేనా? వికాస్‌తో చేయిస్తున్నారా?**

అఫ్‌కోర్స్ నాదే. తను అప్పుడప్పుడు చేయందిస్తాడు. చిన్నప్పటి నుంచి అన్ని దేశాలు తిరుగుతున్నాడు. అందుకని వంట నేర్చుకున్నాడు. నేను ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను. ఎందుకంటే

'వంట రాదు' అని ఒక వయసు తర్వాత చెప్పుకోవడానికి బాగోదు. వంట అనేది మన సర్వైవల్ కోసమే. వంట చేయడం, వేరే దేశంలోనో, రాష్ట్రంలోనో ఉండాలన్నప్పుడు అక్కడి భాష, డ్రైవింగ్... ఇలాంటివన్నీ నేర్చుకుంటే మనకే మంచిది. వికాస్‌కి వంట వచ్చు. కానీ నేను వంట చేయడాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నాను. ఇష్టమైన వాళ్ల కోసం చేయడం ఇంకా మజా వస్తుంది.

> ■ **మీ చిన్నప్పటి సంక్రాంతి గురించి?**
> గాలిపటాలంటే ఇష్టమే. కానీ నాకు ఎలా ఉండేదంటే మా అన్నయ్య, వాళ్ల ఫ్రెండ్స్ మా మేడ మీద ఎక్కువగా ఆడేవారు. వాళ్లందరికీ చిన్న సైజ్ అసిస్టెంట్‌ని నేను. కింద నుంచి తినడానికి ఏదైనా తీసుకురా. నీళ్లు అయిపోయాయి బాటిల్ తీసుకురా. ఇది పట్టుకో అంటూ ఆర్డర్లు. వాళ్లందరికీ నేనే అసిస్టెంట్‌ని. ఎప్పుడైనా కైట్ ఇచ్చి ఎగరేయమన్నా కింద పడిపోయేది. ఎలా ఎగరేయాలో అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు వికాస్ గాలికి వ్యతిరేక దిశలో ఫ్లైట్ వెళ్లాలి అని చెబుతుంటే గాలిపటానిది కూడా సేమ్ కాన్సెప్ట్ కదా అనిపించింది. అప్పుడు అది తెలియక మా అన్నకు అసిస్టెంట్‌గా ఉండిపోయా (నవ్వుతూ).

● **వికాస్ తెలుగు వంటలను ఇష్టపడతారా?**

తనకి చికెన్ బిర్యానీ అంటే చాలా ఇష్టం. రీసెంట్‌గా చేశాను. వంట ఇక్కడికి వచ్చి నేర్చుకోవడమే. ఏదైనా డౌట్ వస్తే అమ్మకు ఫోన్ చేస్తా. ఇప్పుడు అమ్మ వాళ్లు మనం గరిటె తిప్పుతున్న స్టైల్ చూసి ఆశ్చర్యపోతున్నారు (నవ్వుతూ).

● **ఇండస్ట్రీలో ఇంతమంది హీరోలు ఉన్నారు.. బయట మిమ్మల్ని ఇష్టపడే వాళ్లు ఉండే ఉంటారు. ఫైనల్లీ కేరళ అబ్బాయిని పెళ్లాడారు. ఎవరు ఎవర్ని పడేశారు?**

నేను పడేయలేదు. నన్నే పడేశాడు. తెలుగువాళ్లు 'కలర్స్ స్వాతి', హీరోయిన్ అన్నట్లుగానే చూశారు తప్పితే నన్ను నన్నుగా చూడలేదు. నావైపు ఆశ్చర్యంగా చూసినవాళ్లే తప్ప మామూలుగా చూసినవాళ్లు లేరు. వాళ్లల్లో ఆ ఎగ్జైట్‌మెంట్ చాలా క్లియర్‌గా కనిపించేది. ఇక సినిమా తప్ప వేరే సంభాషణలే ఉండేవి కాదు. వికాస్ అలా కాదు. నేను పరిచయమైనప్పుడు నన్ను ఓ మామూలు అమ్మాయిలానే చూశాడు. తన జాబ్ (పైలట్) అంటే తనకు చాలా ఇష్టం. సినిమాలు కూడా తక్కువగా చూసేవాడట. తన క్లాస్‌మేట్‌తో నేను రెండు తమిళ సినిమాల్లో యాక్ట్ చేశాను. అతని ద్వారానే మా ఫ్యామిలీకి వికాస్ పరిచయం. మేమేదో డేటింగ్ చేసుకొని పెళ్లి చేసుకోలేదు. యాక్చువల్లీ మాది లవ్ మ్యారేజ్ కాదు. అరేంజ్డ్ మ్యారేజ్. ఫిల్మ్ హీరోయిన్, గ్లామర్ ఇండస్ట్రీ అని అంతగా ఆశ్చర్యపడడు. అదీ ఓ ప్రొఫెషన్ అన్నట్టుగా చూస్తాడు. నాకది బాగా నచ్చింది.

● **సినిమాలకు బ్రేక్ అనుకోవచ్చా. వికాస్ బైబై చెప్పమన్నారా?**

ఛా.. ఊర్కోండి (నవ్వుతూ). మనం 2019లో ఉన్నాం. ఇంకా భార్యని ఉద్యోగం మానేయమని చెప్పే మగవాళ్లు ఉంటారనుకోను. ఉన్నా చాలా చాలా తక్కువ ఉండొచ్చు. వికాస్‌ది ఆ మెంటాలిటీ కాదు. తను చాలా దేశాలు ట్రావెల్ చేశాడు. బ్రాడ్ మైండెడ్. నా ఫ్రెండ్స్ అందర్నీ కలిశాడు. హీరోయిన్లని, డైరెక్టర్లని పరిచయం చేసినప్పుడు ఎగ్జైట్ అయిపోతాడని అనుకున్నాను. కానీ చాలా మామూలుగా మాట్లాడాడు. వేరే ప్రొఫెషన్ వాళ్లను కలిశాం అనుకున్నాడు. అలాంటి మెంటాలిటీ ఉన్నతను సినిమాలు మానేయమనడు.

> ■ **ఇంతకీ అమ్మానాన్న ఎప్పుడు అవ్వాలని?**
> అయ్య బాబోయ్. అప్పుడే? జీవితం అంటే చిన్న చిన్న ఆనందాలు కూడా ఉండాలని ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను. ఇప్పుడు నాకు పప్పుచారు టేస్ట్ సరిగ్గా కుదిరితే ఆ రోజంతా హ్యాపీగా అనిపిస్తోంది. మా ఇంటి ముందు ఉన్న చెట్టుకి పువ్వు పూచినా, గడ్డి మీద వాటర్ బబుల్స్ చూసినా పిచ్చ హ్యాపీగా ఉంటోంది. వేసవి కాలంలో మంచి మామిడి పండుని ఎలా ఆస్వాదిస్తామో ఇప్పుడు జీవితాన్ని నేనలా ఎంజాయ్ చేస్తున్నాను. ఈ ఫేజ్ చాలా బాగుంది. అలా అని ఈజీ అనడం లేదు. అనను కూడా. హైదరాబాద్‌లో ఉంటే వంట చేసేవాళ్లు, కారు డ్రైవ్ చేసేవాళ్లు ఉంటారు. అందుకే ఎక్కువ టైమ్ ఉన్నట్టు అనిపించేది. లేనిపోని ఆలోచనలు వచ్చేవి. ఇక్కడ ఆకలేస్తే నేనే లేవాలి, వండుకుని తినాలి. దాంట్లో వచ్చే ఆనందం బావుంది. ఇండిపెండెంట్‌గా ఫీల్ అవుతున్నాను.

● **యాక్చువల్లీ ఏ సినిమాలోనూ మీరు గ్లామరస్‌గా కనిపించలేదు. కానీ ఇటీవల ఓ టీవీ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్ సూట్‌లో కనిపించడం ఆశ్చర్యం అనిపించింది?**

బికినీ సీన్స్ చేయాలంటే ఎప్పుడో చేసేదాన్ని కదా. ఆ ఇంటర్వ్యూలో ఎక్కడా వల్గర్‌గా అనిపించలేదు. తెలుగమ్మాయిలంటే సిమ్మింగ్ చేయరా? నేను ఎప్పటినుంచో స్విమ్మింగ్ చేస్తున్నాను. కానీ మిడిల్ క్లాస్ అమ్మాయిని కదా... జాగ్రత్తగా ఉన్నాను. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని భయం. ఇప్పుడు పెళ్లి తర్వాత నాకు ఫ్రీడమ్ వచ్చినట్లనిపిస్తోంది.

● **అంటే.. స్విమ్మింగ్ పూల్ విజువల్స్‌కి వికాస్ ఏమీ అనలేదన్నమాట?**

అవును. తను కూడా చూశాడు. పైగా ఆ ఇంటర్వ్యూ అప్పుడు 'నీ నెక్స్ట్ సినిమా ఎప్పుడు?' అని ఏడిపించాడు. 'ఇంకేదైనా అడగొచ్చు కదా.. ఆ ప్రశ్న ఎందుకు అడిగావు' అని ఆ తర్వాత అంటే, 'స్వాతీ.. నీకు సినిమాలు చేయాలని ఉంటే నిన్ను నేను ఆపను. ఆ విషయం నీకు తెలియజేయడం కోసమే అలా అడిగాను' అన్నాడు.

> ■ **పెళ్లయిపోతే అంతే సంగతులని కొందరు అంటుంటారు.. మీరేమంటారు?**
> చాలా మంది అమ్మాయిలకు ఇదే చెప్పాలనుకుంటున్నాను. మనం పెళ్లి మీద జోక్స్ చేస్తుంటాం. భద్రం బీ కేర్‌ఫుల్ బ్రదర్ అని. కానీ అలా ఏం ఉండదు. మంచి మ్యారేజ్‌లో ఫ్రీడమ్ చాలా ఉంటుంది. కొత్త సైకిల్ స్టార్ట్ అవుతుంది అనే హోప్ ఉంటుంది. నాకైతే నా మ్యారీడ్ లైఫ్ అలానే అనిపిస్తోంది. ఫ్రీడమ్ స్టార్ట్స్ విత్ ఏ గుడ్ రిలేషన్‌షిప్. పెళ్లనేది స్వతంత్రానికి శుభం కార్డ్ మాత్రం కాదు. ఇంట్రడక్షన్ సీనే అని నేనంటాను.

● **ఇంతకు ముందు మాట్లాడుతూ పెళ్లి తర్వాత ఫ్రీడమ్ వచ్చినట్లు ఉందన్నారు. అంటే.. అంతకు ముందు ఎలా ఉండేది?**

ఇప్పుడు ఒకలాంటి నెమ్మదితనం, ఒకలాంటి ప్రశాంతత అనిపిస్తోంది. పెళ్లికి ముందు వరకు లైఫ్ అంతా హడావుడి. టీవీ షోలు, సినిమాలు అంటూ బిజీ. ఇప్పుడు ఆ హడావుడి నుంచి బయటకు వచ్చాను కాబట్టి కొంచెం ఊపిరి పీల్చుకున్నట్టుంది.

హ్యాపీ స్పేస్‌లో ఉన్నాను. మనసంతా తేలికగా అనిపిస్తోంది. ఏదో విముక్తి లభించిన ఫీలింగ్. చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటున్నాను. పెళ్లయింది. మనకేం భయం లేదనే భరోసా. జనరల్‌గా చుట్టూ ఉన్నవాళ్లు పెళ్లంటే అదీ ఇదీ అని భయపెడతారు. కానీ నాకేం భయం లేదు. చక్కగా సెటిల్ అయ్యాను అనిపిస్తోంది. ముందు ఎలా ఉన్నానో ఇప్పుడూ అలానే ఉన్నాను.. కానీ ధైర్యంగా ఉంటున్నాను. ఆ ఫీలింగ్‌ని ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు. ఇప్పుడు నేనెలా ఉన్నా ఫర్వాలేదు అనిపిస్తోంది.



● **చాలా హ్యాపీగా ఉన్నారని అర్థమవుతోంది. అది సరే... మీ మాటల్లో వెటకారం ఉంటుంది. ఇప్పుడు ఇంట్లో ఎవరి మీద సెటైర్లు వేస్తున్నారు?**

సందర్భాన్ని బట్టి ఒకరిపై ఒకరం పంచ్‌లు వేసుకుంటాం. అందరం ఫన్ లవ్వింగే. అయితే వికాస్ చాలా కామ్‌గా ఉంటాడు. అయినా ఎప్పుడూ గడగడా మాట్లాడేవాళ్లది ఏం ఉండదు. అంతా తుస్సే. కామ్‌గా ఉండేవాళ్లు పంచ్‌లేస్తేనే ఇంకా నవ్వొస్తుంది. తక్కువ మాట్లాడేవాళ్లు ఎక్కువ గమనిస్తుంటారు. వాళ్లు వేసే జోక్స్ వర్కౌట్ అవుతాయి. వికాస్ పంచ్‌లన్నీ అలా వర్కౌట్ అవుతాయి. మా అత్తామామలు కూడా చాలా కూల్. మా విషయాల్లో ఎక్కువ తల దూర్చరు. అలాగని పూర్తిగా వదిలేయరు. వాళ్లిద్దరూ కేరళలోనే ఉంటారు.

● **చిచ్చరపిడుగులా ఉండే స్వాతి పెళ్లయ్యాక ఏమైనా మారిందా? కొంచెం నెమ్మదస్తురాలైందా?**

బాగా నెమ్మదితనం అయితే వచ్చింది. అది కూడా చాలా బావుంది. హడావుడి పడటం తగ్గింది. ఇండస్ట్రీలో ఉన్నప్పుడు పక్కవాళ్లు ఏం చేస్తారు? ఎవరేమంటారు? అనే టెన్షన్ ఉండేది. ఇప్పుడా భయం లేదు. పెళ్లి చేసుకుని ఇక్కడికొచ్చాక నాకు చాలా టైమ్ దొరుకుతోంది. లైఫ్‌ని మళ్లీ వెనక్కి తిరిగి చూసుకుంటున్నాను. ఒక్కో దశలో జీవితం ఒక్కోలా కొనసాగుతుంది. వాటి నుంచి నేర్చుకోవాలి. అన్నింటినీ తలుచుకుంటే జరిగిందంతా మంచికే అనే నమ్మకం వచ్చేసింది.

● **పైలట్ కాబట్టి వికాస్ ఎక్కువగా ట్రావెల్ చేస్తుంటారు. మీకు ఇంట్లో బోర్ అనిపించదా?**

ఒక్కోసారి వారంలో నాలుగు రోజులు వెళ్లిపోతాడు. కొన్నిసార్లు పొద్దున్నే వెళ్లి ఈవెనింగ్ వచ్చేస్తాడు. ముందు నాకు అర్థం అయ్యేది కాదు. రెండు మూడు రోజులే కదా.. ఒక్కదాన్నే రిలాక్స్ అయిపోవచ్చు అనుకునేదాన్ని. కానీ మెల్లిగా మిస్ అవుతున్నాను అనే ఫీలింగ్ కలుగుతోంది. ఇంటిపట్టున ఉంటే బావుండు అనిపిస్తుంది. అంటే.. ఓన్లీ రొమాంటిక్ రీజన్స్ కోసమే కాదు. అలాగని రోజంతా కబుర్లు చెప్పుకుంటాం అని కాదు. ఇద్దరం కలిసి టీవీ చూస్తుంటాం. ఇష్టమైన ఇంకో మనిషి దగ్గర ఉంటే అదో ఆనందం.

● **అవునూ.. పెళ్లికి పెద్దగా ఎవర్నీ పిలవనట్లుంది?**

చాలా క్లోజ్ సర్కిల్‌లో పెళ్లి చేసుకోవాలనిపించింది. అందుకని కొంతమందినే పిలిచాను. అందర్నీ పిలిస్తే వాళ్లకు వచ్చే వీలుండకపోవచ్చు. ఎవరి షూటింగ్స్‌తో వాళ్లు బిజీగా ఉంటారు. పైగా వచ్చాక వాళ్లకు అసౌకర్యంగా ఉండకూడదు. మన పెళ్లి మంటపాల్లో నిలబడటానికి కూడా ఖాళీ ఉండదు. ఇవన్నీ ఆలోచించుకుని సైలెంట్‌గా పెళ్లి చేసుకున్నాను. పెళ్లిని దాచేద్దాం అని కాదు. చేసుకున్న తర్వాత చెబుదాంలే అనుకున్నాను. మాకో క్లోజ్ వాట్సాప్ గ్రూప్ ఉంది. అందులో పెళ్లి విషయం పెట్టాను. అది ఎవరో లీక్ చేశారు. అలా బయటకి వచ్చింది. ఎవర్నీ పిలవకూడదనే అభిప్రాయం అయితే లేదు. చిన్నగా చేసుకుందాం అని. కొందరైతే మీడియా వాళ్లను పిలవలేదని విమర్శించారు. కేవలం తక్కువమంది మధ్యలో ప్రశాంతంగా పెళ్లి చేసుకోవాలనే ఎవర్నీ పిలవలేదు.

● **ఫైనల్లీ మళ్లీ అడుగుతున్నాం.. సినిమాలకు దూరం అవ్వరు కదా?**

నా వర్క్ అంటే నాకు చాలా ఇష్టం. అవకాశాలు వస్తే యాక్ట్ చేస్తా. ఒక్కసారి యాక్టింగ్ చేసిన తర్వాత దాన్ని వదల్లేం.

– డి.జి. భవాని

పాశుర ప్రభాతం | 29వ రోజు



జీవితం ప్రతిరోజూ కొత్తదనం సంతరించుకుంటుంది. నిన్న, నేడు, రేపు మనవే ఐనా వాటికి రూపమిచ్చిన సర్వాంతర్యామి సృజనకు బద్ధమై అవి రూపుదిద్దుకుంటాయి. జీవాత్మ–పరమాత్మల సంబంధం అనిర్వచనీయం.

"శిత్తమ్ శిరుకాలే వన్దున్నై చ్చేవిత్తు, ఉన్
పోత్తామరై యడియే పోత్తుమ్ పొరుళ్ కేళాయ్,
పేత్తమ్మేయ్‌త్తుణ్ణు క్కులత్తిల్ పిరన్దనీ
కుత్తేవలెజ్గళై క్కొళ్ళామల్ పోగాదు,
ఇత్తైప్పరై కొళ్వా నన్రుకాణ్, గోవిన్దా!
ఎత్తైక్కుమేళేళు పిరవిక్కుమ్, ఉన్దన్నోడు
ఉత్తోమేయావో మునక్కే నామాళ్ శెయ్‌వోమ్,
మత్తైనజ్కామజ్గళ్ మాత్తేలోరెమ్బావాయ్"

భావం: ఉషః కాలం కాకముందే బ్రాహ్మీముహూర్తంలో దేవాదిదేవా! నీవున్న చోటికి వచ్చి సేవించి తరించడంలో మా స్వార్థమే పరమార్థమై దాగుంది విను అని గోపికలు ప్రసంగిస్తున్నారు. పశువులు తృప్తిగా తిన్న తరవాతనే తాము భుజించే గుణంగల గోప కులంలో అవతరించిన నీవు మా విశేష కైంకర్యాలు స్వీకరించాల్సిందే. భగవంతుని నిజ రూపమా! నీ నుండి పర వాద్యమును మాత్రమే కోరి రాలేదు. ఎన్ని జన్మలైనా నీ బంధుత్వం కావాలి. నిన్ను సేవించే భాగ్యం కావాలి. కోరికలకు రూపమే లేని ఆనందఘన హృదయం కావాలని ప్రార్థించే అత్యద్భుతం.

మూడు రోజుల మహాపర్వం



ముద్దబంతులు, రంగవల్లులు, నేతి అరిశలు, గారెలు, బూరెల వంటి పిండి వంటల ఘుమఘుమలు, హరిదాసుల మేలుకొలుపులు, పశువుల మువ్వల పట్టెడల ధ్వనులు, గుంపులు గుంపులుగా జరుపుకునే కోడిపందాలు, ఆకాశంలో చుక్కలతో పోటీపడే రంగు రంగుల గాలి పటాలు మనకు కనువిందు చేస్తున్నాయంటే అది కచ్చితంగా సంక్రాంతి నెలే అని అర్థం చేసుకోవాలి. ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరంలో వచ్చే మొదటి పండగ సంక్రాంతి.

పెద్ద పండగ అని పిలిచే ఈ పండగ హడావుడి డిసెంబర్ 17 నుంచి జనవరి 16 వరకు ఉంటుంది. అసలు సంక్రాంతి పండగ అంటేనే ప్రకృతి పండగ. ప్రకృతితో మనిషి సహజీవనం చేస్తున్నాడని స్పష్టమైన సందేశాన్ని ఈ పండగ ఇస్తుంది.

ముచ్చట గొలిపే గొబ్బిళ్లు

సంక్రాంతి నెల పట్టగానే ఇంటిముందు వేసిన ముగ్గులో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మల్ని పెట్టి వాటికి పసుపు కుంకుమతో అలంకారం చేస్తారు. ఆ గొబ్బెమ్మ మధ్యలో ముళ్లగోరింట గుమ్మడి, ముద్ద బంతి పూలను ఉంచుతారు. ఇంటిముందు తెల్లవారు జామున పెట్టిన ఈ గొబ్బెమ్మల్ని అసుర సంధ్య వేళ తీసి పిడకలాగా చేస్తారు. నెలరోజుల పాటు పెట్టిన ఈ గొబ్బెమ్మల పిడకలను భోగిపండగ రోజు పొయ్యి కింద పెట్టి ఆ మంటతో పాయసం చేస్తారు.

తీర్చిదిద్దే ముత్యాల ముగ్గులు

మామూలు రోజుల్లో ఇంటి ముందు ముగ్గ ఎన్ని గంటలకు వేసినా ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అదే పండగ నెలలో మాత్రం మా ఇంటి ముందే ముందు ముగ్గ ఉండాలని మహిళలు పోటీ పడి మరీ వేస్తారు. ఇళ్ల ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేయడం, ఆ ముగ్గులకు అందమైన రంగులు అద్దడం ముచ్చట గొలుపుతుంది. సంక్రాంతి సందర్భంగా రథం ముగ్గులు, చుక్కల ముగ్గులు వేస్తారు.

శ్రీమద్రారమణ గోవిందో హరి అంటూ ఈ నెలలో మాత్రమే మన ఇంటిముందుకు వస్తారు హరిదాసులు. మెడలో పూలమాల, పట్టుపంచె, తలపైన పూల సజ్జ, చేతిలో చిడతలతో శ్రీ మహావిష్ణువును స్తుతిస్తూ, ఇల్లిల్లూ తిరుగుతూ సందడి చేస్తారు హరిదాసులు. సంక్రాంతినెల మొత్తం హరిదాసులకు బియ్యం పోసి, పండగరోజు మాత్రం ప్రత్యేకంగా పిండివంటలు, ధాన్యాలు ఇస్తారు.

గంగిరెద్దుల విన్యాసాలు

అమ్మగారికి దండం పెట్టు, అయ్యగారికి దండం పెట్టమని అంటుంటే, గంగిరెద్దులు చేసే విన్యాసాలు చూడాలంటే సంక్రాంతి నెలలోనే సాధ్యం. పెద్ద మూపురం ఉన్న ఎద్దుల కాళ్ళకి గజ్జెలు కట్టి, కొమ్ములకు పూలను చుట్టి, వీపుపైన అద్దాలతో కుట్టిన రంగురంగుల వస్త్రంతో ముస్తాబు చేసి ఊర్లోకి తీసుకు వస్తారు గంగిరెద్దుల వాళ్లు. అవి ఊళ్లోకి అడుగు పెట్టగానే అందరికీ దండాలు పెట్టి రకరకాల విన్యాసాలు చేస్తాయి. వీటిని చూసి ఆనందించిన వారు కానుకలు కురిపిస్తారు.

భోగ భాగ్యాలనిచ్చే భోగిమంటలు... భోగిపండ్లు

మూడు రోజుల ముఖ్య పండగలో మొదటి రోజు భోగి. ఇంట్లో ఉన్న పాత, పనికిరాని వస్తువుల్ని తీసుకు వచ్చి వాకిలి ముందు మంటల్లో వేస్తారు. వీటినే భోగి మంటలు అంటారు. ఈ మంటలతో శీతాకాలం చలి బారి నుంచి తప్పించుకోవడంతో పాటు ఇంట్లోని చెత్తాచెదారం కూడా వదిలిపోతుంది. భోగి రోజు సాయంత్రం చిన్నారులకు రేగుపండ్లతో భోగిపండ్లను పోస్తారు. చిన్నారులకు ఏదైనా బాలారిష్టాలు ఉంటే తొలగి పోవాలని ఆశీర్వదిస్తూ, పెద్దలు భోగిపండ్లు పోస్తారు.

మహా పర్వదినం మకర సంక్రాంతి

సూర్యుడు మకర రాశిలోకి తన దిశ మార్చుకునే రోజును మకర సంక్రాంతి అంటారు. సంక్రాంతి రోజున సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు ప్రయాణిస్తాడు. ఈ రోజునే పెద్దల పండగ చేస్తారు. చనిపోయిన పెద్దలకు బట్టలు పెట్టి తమ గౌరవ మర్యాదలు చాటుకుంటారు.

పతంగుల సంబరాలు

పశువుల పండగ రోజునే చిన్నా పెద్దా అందరూ కలిసి ఉత్సాహంగా గాలి పటాలు ఎగరేస్తారు. అందమైన, విభిన్నమైన గాలిపటాలను ఎగరేసి సంబరాలు చేసుకుంటారు. గాలిపటాన్ని ఎగురవేసే దారాన్ని మనం ఎలా పట్టుకుని సమతులనం చేస్తామో, అదేవిధంగా జీవితాన్ని కూడా సమతూకంలో చూడాలని దీని అంతరార్థం.

ఎనుములకు సింగారం... చేలల్లో ఉన్న కొత్త పంటను ఈరోజే ఇళ్లకు తీసుకు వస్తారు. పశువులకు పూజ చేసి, బండ్లను సింగారించి రైతులు భార్యా పిల్లలతో కలిసి పొలాలకు వెళ్లి ధాన్యలక్ష్మిని ఇంటికి తీసుకు వస్తారు.

కనుమ రోజునే కొన్ని ప్రాంతాల్లో కోడిపందాలు నిర్వహిస్తారు. మరికొన్ని చోట్ల ఎద్దుల పందాలు నిర్వహిస్తారు. మాంసాహారులు ఈ వేళ తప్పనిసరిగా మాంసాన్ని స్వీకరిస్తే, శాకాహారులు మినుములతో తయారు చేసిన గారెలు తినడం వాడుకలో ఉన్న సంప్రదాయం.

– డి.వి.ఆర్.



ఈ పాటకు ట్యూన్ తెలుసా?



పల్లవి:
ఏంజెలంటి పాపనేమో లవర్ని చేశావ్ దేవుడా
డేంజరంటి మామగాడ్ని విలన్‌గా పెట్టావ్
అందమైన పువ్వునేమో కనెక్ట్ చేశావ్ దేవుడా
కత్తినేమో కాపలాగా అడ్డంగా పెట్టావ్
హా.. హా హా.. హా హా.. హా హా (2)
ఏ వాట్‌ఈజ్ దిస్ వంకాయ పులుసు
నా లైఫ్ తుస్సు
నా తిప్పలేంటో నీకేమి తెలుసు
నిమ్మకాయ పులుసు
భౌ భౌ.. ఇట్స్‌నాట్ భౌ... హా.. హా హా.. హా
హా.. హా హా

చరణం: 1
ఓ మై గాడు టెంపుల్‌లో నీకు బోరింగా
దట్స్ వై నాతో టెంపుల్ రన్ ఏమో ప్లేయింగా
లవ్వు చేయడానికేగా మనసిచ్చావ్
మనసు ఇవ్వడానికేగా ఫిగరిచ్చావ్
ఇచ్చినట్టే ఇచ్చి అన్నీ లాగేశావ్.. నన్ను తొక్కేశావ్
మందుకి పక్కన మజ్జిగ పెట్టావ్
పాయసం పక్కన పాయిజన్ పెట్టావ్
శాడిస్టు నువ్వు తట్టుకుని బతుకుంటా హా
హా.. హా.. దట్స్ గుడ్ యా..
హా.. హా హా.. హా హా.. హా హా
॥ ఏంజెలంటి ॥

చరణం: 2
నాలా నువ్వు డిఫెక్ట్‌తోటి పుట్టుంటే
ఆపై లవ్వుకి అడిక్ట్ కానీ అయ్యుంటే
సామిరంగ చిరిగి శాట అయ్యేది
సేతిలోకి ఫుల్ బాటల్ వచ్చేది
నీ బతుకు బస్టాండ్ అయ్యేది.. బ్లడ్ పడేది
కూలర్ పక్కన దుప్పటి పెట్టావ్
పర్‌ఫ్యూమ్ పక్కన కంపుని పెట్టావ్
శాడిస్టు నువ్వు తట్టుకుని బతుకుంటా హా
హా.. హా.. దట్స్ గుడ్ యా..
హా.. హా హా.. హా హా.. హా హా
॥ వాట్ ఈజ్ ॥
॥ ఏంజెలంటి ॥

చిత్రం: 'భలే..భలే.. మగాడివోయ్'
సంగీతం: గోపీ సుందర్
రచన: భాస్కర భట్ల
గానం: కార్తీక్

కట్‌చేయ్...దాచేయ్...



● ఎన్టీఆర్, రామ్‌చరణ్

సెట్ చేస్తున్నారు


అంతా సెట్ చేస్తున్నారు. నెక్ట్స్ షెడ్యూల్‌ను స్టార్ట్ చేయడానికి 'ఆర్ఆర్ఆర్' టీమ్ అంతా సెట్ చేస్తున్నారు. 'బాహుబలి' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న మల్టీస్టారర్ మూవీ 'ఆర్ఆర్ఆర్' (వర్కింగ్ టైటిల్). ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా నటిస్తున్నారు. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమా తొలి షెడ్యూల్ ఇటీవలే ముగిసింది. నెక్ట్స్ షెడ్యూల్ ఈ నెల 21న ప్రారంభం కానుంది. కీలక తారాగణంపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలోని కథనాయికల పేర్లను ఈ నెలలోనే అనౌన్స్ చేయడానికి 'ఆర్ఆర్ఆర్' టీమ్ రెడీ అవుతోందని సమాచారం. కీర్తి సురేశ్, కియారా అద్వానీ పేర్లు తెరపైకి వచ్చాయి. మరి.. ఆ పేర్లనే చెబుతారా చూడాలి. పీరియాడికల్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాకు యం.యం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే... భార్య ఉపాసనతో కలిసి రామ్‌చరణ్ ఓ పది రోజులు హాలిడేకి వెళ్లారట. అంటే ఈ ట్రిప్ తర్వాత 'ఆర్ఆర్ఆర్' షూటింగ్‌లో రామ్‌చరణ్ జాయిన్ అవుతారని ఊహించవచ్చు.

లవ్ యు అచ్చా

అచ్చా.. అంటే హిందీలో బాగుంది అని అర్థం. మరి లవ్ యు అచ్చా అంటే.. లవ్ యు నాన్నా అని అర్థం. అచ్చా అంటే నాన్న. పూర్తిగా చెప్పాలంటే 'అచ్చన్'. మనం నాన్న అని పిలిచినట్లు మలయాళంలో 'అచ్చన్' అని పిలుస్తారు. గారాబం ఎక్కువైతే 'అచ్చా' అని పిలుస్తారు. ఇప్పుడు 'హలో' ఫేమ్ కల్యాణీ ప్రియదర్శన్ తన తండ్రి, దర్శకుడు ప్రియదర్శన్‌ని 'లవ్ యు అచ్చా' అన్నారు. ఎందుకంటే తండ్రి డైరెక్షన్‌లో వర్క్ చేసినందుకు ఆమె ఫుల్ ఖుషీ అవుతున్నారు. మోహన్‌లాల్ హీరోగా ప్రియదర్శన్ దర్శకత్వంలో 'మరక్కార్: అరబికడలింటే సింహమ్' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. 16వ శతాబ్దం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో సునీల్ శెట్టి, అర్జున్, ప్రణవ్ మోహన్‌లాల్, కీర్తి సురేష్, కల్యాణీ ప్రియదర్శన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో తన వంతు షూటింగ్‌ను పూర్తి చేశారు కల్యాణీ ప్రియదర్శన్. ''నాన్నగారితో వర్క్ చేస్తానని రెండేళ్ల క్రితం ఊహించలేదు. కానీ నిజమైంది. 'అమ్మూ... నువ్వు సరిగా చేయడం లేదని ఈ సినిమా ఫస్ట్ డే షూట్‌లో నాన్నగారు సెట్‌లో నాపై అరిచినప్పుడు కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా. ఆ తర్వాత సూపర్బ్.. బాగా చేశావ్' అన్నప్పుడు నాకు అమితానందం కలిగింది. లవ్ యు అచ్చా. ఈ సినిమాలో నా భాగస్వామ్యం ఉన్నందుకు సంతోషంగా ఉంది'' అని కల్యాణీ ప్రియదర్శన్ పేర్కొన్నారు. ''మా అమ్మాయిని నేను డైరెక్ట్ చేస్తానని అనుకోలేదు. అయితే తనతో సినిమా చేశాను. చాలా ఆనందంగా ఉంది'' అని ప్రియదర్శన్ అన్నారు. ఇందులో యంగ్ మోహన్‌లాల్ పాత్రలో ఆయన కొడుకు ప్రణవ్ మోహన్‌లాల్ కనిపిస్తారు. వంద కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో రిలీజవుతుంది.



● లొకేషన్లో తండ్రి ప్రియదర్శన్‌తో కల్యాణి



● కల్యాణీ ప్రియదర్శన్

పండక్కి ట్రిపుల్ ధమాకా

సంక్రాంతి పండక్కి సినిమాలొస్తాయి.
థియేటర్స్‌కి ఆడియన్స్ వస్తారు.
ఆకాశంలో గాలిపటాల కంటే స్టార్స్ ఎక్కువ కనపడతారు.
రంగుల ముగ్గుల కంటే థియేటర్లో రంగుల కాగితాలు ఎక్కువ ఎగురుతాయి.
ఇక స్వీట్ల పంపకాలు, వేడుకలు, డ్యాన్సులు...
థియేటర్ల బయట బోలెడంత హంగామా.
సంక్రాంతికి ట్రిపుల్ ధమాకాలా వచ్చిన మూడు స్ట్రయిట్ 'ఫ్యాన్.... టాస్టిక్' సినిమాల కలెక్షన్లు ఇలా ఉన్నాయి.

సంక్రాంతి సీజన్‌లో ముందుగా వచ్చిన సినిమా 'యన్.టి.ఆర్: కథానాయకుడు'. నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జీవితం ఆధారంగా ఆయన తనయుడు బాలకృష్ణ నిర్మించి, నటించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదలైంది. క్రిష్ దర్శకత్వం వహించారు. సాయి కొర్రపాటి, విష్ణు ఇందూరి నిర్మాతలు. ''ట్రేడ్ పరంగా బుధవారం రిలీజ్ అంటే అంత మంచిది కాదు. కానీ ఎన్టీఆర్ తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు కాబట్టి విడుదలకు ఆ రోజుని ఎంపిక చేసుకున్నాం'' అని దర్శకుడు క్రిష్ అన్నారు. ఈ చిత్రం వసూళ్ల విషయానికొస్తే... 700 థియేటర్లలో రిలీజైన 'యన్.టి.ఆర్' తొలి రోజు 10 కోట్ల పై చిలుకు షేర్ చేసిందని, బుధవారం అయినప్పటికీ ఇంత వసూలు చేయడం మామూలు విషయం కాదని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.

'యన్.టి.ఆర్' రిలీజ్ తర్వాత ఒక్క రోజు గ్యాప్ (11న విడుదల)తో 'వినయ విధేయ రామ' తెరపైకి వచ్చింది. రామ్‌చరణ్ హీరోగా డీవీవీ దానయ్య నిర్మించారు. బోయపాటి మార్క్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరపై కొచ్చింది. దాదాపు 900 థియేటర్లకు పైగా విడుదలైన ఈ చిత్రం తొలి రోజు 30 కోట్ల షేర్ రాబట్టిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.

'ఫన్ అండ్ ఫ్రస్టేషన్' అంటూ వెంకటేశ్, వరుణ్ తేజ్ వీకెండ్‌లో సందడి చేయడానికి థియేటర్లోకి వచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మించిన ఈ చిత్రం శనివారం తెరకొచ్చింది. ''మంచి హిట్ టాక్ తెచ్చుకుంది. సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా కూడా హిట్టే'' అని ట్రేడ్ వర్గాలు తెలిపాయి.



● విద్యాబాలన్, బాలకృష్ణ



● కియారా, రామ్‌చరణ్



● వెంకటేశ్, తమన్నా, మెహరీన్, వరుణ్ తేజ్

స్ట్రయిట్ చిత్రాల మధ్య వచ్చిన డబ్బింగ్ మూవీ 'పేట'. రజనీకాంత్ హీరోగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ తమిళ సినిమాని తెలుగులో అశోక్ వల్లభనేని విడుదల చేశారు. మూడు స్ట్రయిట్ చిత్రాల మధ్య రావడంతో థియేటర్లు పెద్దగా దొరకలేదు. రజనీ మార్క్ మాస్ మూవీ అనిపించుకుని, ప్రేక్షకులను థియేటర్స్‌కి రాబట్టుకుంటోందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి.



● రజనీకాంత్, త్రిష

అందరూ మహిళలే...

'మిర్చి, అత్తారింటికి దారేది, దృశ్యం' వంటి సినిమాల్లో పవర్‌ఫుల్ పాత్రలు చేసి గ్రాండ్ రీ–ఎంట్రీ ఇచ్చారు నదియా. ఆమె ప్రధాన పాత్ర పోషించిన తమిళ చిత్రం 'తిరైక్కు వరాద కథై'. తులసీ దాస్ దర్శకత్వం వహించారు. ఇప్పుడీ చిత్రం తెలుగులో 'దేవి' పేరుతో అనువాదమైంది. కె.కె.ఆర్. క్రియేషన్స్ పతాకంపై కె. ప్రియ భారతి సమర్పణలో కర్రి సత్యనారాయణరెడ్డి, కె. కృష్ణ, సబ్బిళ్ళ వెంకట్‌రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ''ఓ మర్డర్ మిస్టరీని ఛేదించే స్పెషల్ సి.బి.ఐ అధికారిగా నదియా అద్భుతంగా నటించారు. కొందరు సాంకేతిక నిపుణులు మినహా మిగతా అందరూ మహిళలే పని చేసిన చిత్రం ఇది. సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్‌తో స్క్రీన్‌ప్లే ఆసక్తికరంగా సాగుతుంది. తమిళంలో హిట్ సాధించిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలన్న ఉద్దేశంతో మేము అనువదించాం. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. ఈ నెలాఖర్లో చిత్రాన్ని విడుదల చేయ డానికి ప్రయత్నిస్తున్నాం'' అన్నారు నిర్మాతలు. కోవై సరళ, ఇనియా, శోభికా మోహన్ తదితరులు నటించిన ఈ సినిమాకు ఎం.జి. శ్రీకుమార్ సంగీతం అందించారు.



● నదియా

ఉండిపోరాదే..

ఇటీవల 'హుషారు' సినిమాలో వినిపించిన 'ఉండిపోరాదే' సాంగ్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యింది. ఇప్పుడు 'ఉండిపోరాదే' టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కుతోంది. తరుణ్ తేజ్, లావణ్య హీరో హీరోయిన్లుగా సత్య ప్రమీల కర్లపూడి సమర్పణలో గోల్డ్ టైమిన్ పిక్చర్స్ పతాకంపై డాక్టర్ లింగేశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా నవీన్ నాయని దర్శకునిగా పరిచయం కానున్నారు. ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ''కథలో కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంటే నటీనటులు కొత్తవారు అనే తేడాని ప్రేక్షకులు చూడరు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఫస్ట్ షెడ్యూల్‌ని పూర్తి చేశాం. ఈ నెల 28న సెకండ్ షెడ్యూల్‌ని ప్లాన్ చేశాం. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు. కెధార్ శంకర్, సత్య కృష్ణన్, సిద్ధిక్షా, అల్లు రమేష్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు సాబు వర్గీస్ సంగీతం అందిస్తున్నారు.



● లావణ్య

చెలీ... రావే



● అనీల్, సుబాంగి, విరాజ్

''కథ బాగుంటే చిన్న సినిమా అయినా కూడా తప్పకుండా విజయం సాధిస్తుంది. 'రావే నా చెలియ' టైటిల్ అట్రాక్టివ్‌గా ఉంది. ఈ సినిమా కంటెంట్ కూడా బాగుంటుందనే నమ్మకం ఉంది. ఈ చిత్రానికి పని చేస్తున్న వారందరికీ అభినందనలు'' అని నిర్మాత రాజ్ కందుకూరి అన్నారు. నెమలి అనిల్, సుబాంగి పంథ్ జంటగా ఎన్. మహేశ్వర రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రావె నా చెలియ'. నెమలి సురేశ్ సమర్పణలో సూర్యచంద్ర ప్రొడక్షన్‌లో నెమలి అనీల్, నెమలి శ్రవణ్ రూపొందిస్తున్న ఈ చిత్రం లోగోని రాజ్ కందుకూరి ఆవిష్కరించారు. హీరో నెమలి అనిల్ మాట్లాడుతూ– ''ఇది మా బ్యానర్‌కి, నాకు మొదటి సినిమా. మా నాన్న, బాబాయి ఎంతో నమ్మకంతో ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. టీమ్ అంతా ప్రాణం పెట్టి సినిమా చేస్తున్నాం'' అన్నారు. ''వైవిధ్యమైన ప్రేమకథతో తెరకెక్కుతోన్న చిత్రమిది. నిర్మాతలు, అనిల్ నన్ను చాలా నమ్మి సపోర్ట్ చేశారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయను'' అన్నారు ఎన్. మహేశ్వర రెడ్డి. నిర్వాహకుడు నెమలి సురేశ్, సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కుమార్, కెమెరామేన్ విజయ్ దగ్గుబాటి తదితరులు పాల్గొన్నారు.

జరిగింది ఏమిటి?



● పోస్టర్ ఆవిష్కరించిన సంతోష్‌కుమార్‌తో మహావీర్, నీలిమ

శ్రీరాం హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'అసలేం జరిగింది?'. ఎన్‌వీఆర్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను నీలిమ నిర్మించనున్నారు. శనివారం ఈ చిత్రం పోస్టర్‌ను విడుదల చేసిన ఎంపీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ– ''తెలంగాణలో ఇంతవరకు ఎవరూ తీయని లొకేషన్స్‌లో యూనిట్ ఈ సినిమాను చిత్రీకరించాలనుకోవడం అభినందనీయం. లొకేషన్స్ అన్వేషణ కోసం టీమ్ 6 నెలల పాటు కష్టపడ్డారు. ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్న కెమెరామేన్ ఎన్‌వీఆర్‌కు శుభాకాంక్షలు. ఈ చిత్రం విజయవంతమై, యూనిట్‌కి మంచి పేరు రావాలి'' అన్నారు. ''వచ్చే నెల 11న షూటింగ్ స్టార్ట్ అవుతుంది. రెండు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తి చేయాలనుకుంటున్నాం. రామ్‌గోపాల్‌వర్మ 'భైరవ గీత' చిత్రంలో విలన్‌గా నటించిన విజయ్ రామ్ ఈ సినిమాలో కూడా విలన్‌గా నటిస్తారు. మహావీర్ సంగీతం అందిస్తారు. ఈ చిత్రానికి నెర్రపల్లి వాసు కథ అందించారు. అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునే కథ ఇది'' అన్నారు నిర్మాత.

కాసుకో సుడోకు

			7			4	6	2
9	6	7		4				
	4	2		6	1	9		3
	7			3		2		9
2		4		7			5	
7		1	4	8		3	9	
				1		7	8	5
8	9	3			7			


నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు


2	4	9	3	6	1	5	8	7
1	3	8	7	5	2	6	4	9
5	6	7	4	8	9	3	1	2
4	9	2	8	3	5	1	7	6
7	5	3	1	9	6	8	2	4
8	1	6	2	4	7	9	3	5
9	2	4	5	1	3	7	6	8
3	7	5	6	2	8	4	9	1
6	8	1	9	7	4	2	5	3

ముగ్గు-ముచ్చట

20 చుక్కలు; 20 వరుసలు




ప్రతిభ,
నవాబుపేట
మహబూబ్‌నగర్



జ్యోతి
తాండూరు

32 చుక్కలు
6 వరుసలు
6 వచ్చే వరకు



11 చుక్కలు
11 వరుసలు

సరిత
హైదరాబాద్

ముగ్గులకు ఆహ్వానం ముగ్గులు పంపవలసిన చిరునామా: ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. muggulu.sakshi@gmail.com

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ ఆదివారం
13-1-2019

● యువ ప్రపంచం

● అభివృద్ధి నిరంతరత ● వినూత్నత ● స్త్రీ ఆరోగ్యం

మహాత్ముని దారిలో మహోన్నత ప్రపంచం

దేశంలోనే మొట్టమొదటిసారి.. అదీ తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో యు.ఎన్. ఉమన్, యు.ఎన్. గ్లోబల్ కాంపాక్ట్, తెలంగాణ జాగృతి .. ఈ మూడూ కలిసి 'యూత్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్' నిర్వహించబోతున్నాయి. సందర్భంగా 'తెలంగాణ జాగృతి' వ్యవస్థాపకురాలు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవితతో సాక్షి ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ.


కవిత కల్వకుంట్ల

గాంధీమార్గంలో అభివృద్ధి

మహాత్మాగాంధీ 150వ వ జయంతి సంవత్సరం ఇది. 'ది గాంధీ పాత్ టు సస్టేనబుల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్' (గాంధీ మార్గం నుంచి అభివృద్ధి నిరంతరత, వినూత్నతల వైపు) పేరుతో జనవరి 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సదస్సులో పాల్గొనడం కోసం 135 దేశాలలోని గాంధేయ అభివృద్ధి వాదులైన రెండు వేల మందికి పైగా యువతీ యువకులు సదస్సుకు హాజరవుతున్నారు. వివిధ అంశాలలో కృషి చేస్తున్న, ప్రపంచ అభివృద్ధిలో తమ పాత్ర ఉండాలనుకుంటున్న వారే వాళ్లంతా. ఇప్పుడు మన దేశం ఉన్న స్థాయి నుంచి ఇంకా పైకెదిగేలా యువతను భాగస్వాములను చేయడం ఈ సదస్సు ఉద్దేశాలలో ఒకటి కాగా, ఇంకొకటి.. అభివృద్ధిని అడ్డుకునే ధోరణులను నిరోధించడమెలాగో యువతకు అవగాహన కల్పించడం. దాని కోసమే 'యు.ఎన్. ఉమన్', 'యు.ఎన్. గ్లోబల్ కాంపాక్ట్', 'తెలంగాణ జాగృతి' కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. సదస్సు కోసం ఈ మూడు సంస్థల్ని సమన్వయం చేస్తున్న కవిత.. ఆ వివరాలను వెల్లడించారు.

యువతులకు ప్రాముఖ్యం

యూత్ అన్నప్పుడు యువకులు మాత్రమే కాదు, యువతుల్నీ పరిగణనలోకి తీసుకోవాలి. ఎందుకంటే వాళ్లే రేపటి మాతృమూర్తులు. మొత్తం తరానికే మార్గదర్శకులు. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో అభివృద్ధి నిరంతరత లక్ష్యాల కింద ఎంపిక చేసిన పదిహేడు అంశాల్లో ఎందులో సరిగా పని సక్రమంగా జరగకపోయినా ప్రభావం పడేది ముందుగా మహిళలమీదే. అందుకే యువతీయువకులిద్దరూ సమాన స్థాయిలో పనిచేయాలి. వీళ్లంతా హాజరయ్యే ఈ సదస్సులో.. ప్రపంచ దేశాల సమస్యలపై జరుగుతున్న అధ్యయనాలు, ప్రపంచం దృష్టి పెట్టిన దుర్బల పరిస్థితులు, సాగుతున్న పరిశోధనల గురించి ఈ సదస్సులో చర్చిస్తారు. ఇక్కడ అనుభవాలు, పరిష్కారాల మార్పిడి జరుగుతుంది. ప్రయోజనకరమైన సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకుంటాం. మన దగ్గర ప్రారంభమై, విజయవంతమైన స్వయం సహాయక బృందాల నమూనాను ఈ రోజు ఎన్నో దేశాలు స్వీకరించి అమల్లో పెట్టాయి. సత్ఫలితాలను ఇస్తున్న ఆలోచనల్ని షేర్ చేసుకోడానికి ఇలాంటి సదస్సులు తోడ్పడతాయి.

సదస్సులో సమాలోచనలు

ఇలాంటి సదస్సులో జరిగే చర్చలు యవతలో చైతన్యం కలిగిస్తాయి. ప్రపంచ దేశాల సమస్యలు; సాంఘిక, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక, పర్యావరణ పరిస్థితులను పరిచయం చేస్తాయి. అందుకు వీలుగా సదస్సులో సమాంతర సమాలోచనల వేదికల్ని ఏర్పాటు చేస్తున్నాం. ఎవరికి ఏ అంశంలో ఆసక్తి ఉంటే వాళ్లు ఆ అంశంలో పాల్గొనవచ్చు. పర్యావరణం, పరిశ్రమలు, ఆరోగ్యం వంటి రంగాలలో జరుగుతున్న పరిణామాలపై ప్రసంగాలు ఉంటాయి. విదేశాల నుంచి ముప్పై మంది వక్తలు, అయిదు వందల మంది అధికార ప్రతినిధులు కాక మన దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, హైదరాబాద్ నుంచీ సదస్సుకు తమ పేర్లను నమోదు చేసుకున్నవారున్నారు.

పదిహేడు అంశాల లక్ష్యం

గాంధేయ మార్గంలో ప్రజాస్వామ్య విలువలతో యువతరం యు.ఎన్. నిర్దేశించిన పదిహేడు అంశాల పట్ల శ్రద్ధ చూపిస్తే 2030 కల్లా లక్ష్యాన్ని సాధించడం తేలిక అవుతుంది అనేది సదస్సు ప్రధానాంశం. ఎట్లా సాధించాలి, సాధనలో నా పాత్ర ఎలా ఉండాలి అని యువతకు మర్గాన్ని నిర్దేశించడానికి ఈ సదస్సు ఉపయోగపడ్తుంది. రెండేళ్లకొకసారి ఇలాంటి సదస్సు నిర్వహించాలనే మౌలిక నియమాన్ని కూడా పెట్టుకున్నాం. ఈసారి తెలంగాణ జాగృతి ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తోంది.

మన కోసం మన 'జాగృతి'

సదస్సుతో నిమిత్తం లేకుండా.. మొదటి నుంచీ మేం చేస్తుందంతా యువత కోసమే. నైపుణ్యాల అభివృద్ధి మీద దృష్టి పెట్టాం. అరవై శాతం పైగా అమ్మాయిలు, నలభై శాతం వరకు అబ్బాయిలకు ఉద్యోగావకాశాల లభ్యతకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నాం. ఇప్పటి వరకు పద్దెనిమిది వేల మంది యువతకు శిక్షణ ఇప్పించాం. అందులో దాదాపు పన్నెండు నుంచి పదిహేను వేల మంది యువతకు వరకు ఉద్యోగాలిప్పించాం. వీళ్లలో చాలామంది అమ్మాయిలే. తెలంగాణ అంతటా పదిహేను జాగృతి శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. ప్రతి రోజూ శిక్షణా తరగతులు జరుగుతూనే ఉంటాయి.

విధానపరమైన నిర్ణయాలను మనం ప్రభావితం చేయాలంటే ఒక రాజకీయపరమైన అధికారం ఉండడం అవసరం. అలా ఉన్నప్పుడే మన రాష్ట్రం కోసం జరిగే అభివృద్ధి విధానాలను నేరుగా రూపొందించగలం. ఆ పాత్రను పోషించగలం. ఒక ఎంపీగా నాది అదొక పాత్ర. రెండోది.. ప్రజాజీవితంలో ప్రత్యక్షంగా యువతపై దృష్టి సారించి వాళ్లకోసం నిరంతరంగా పని చేయాలి. జాగృతి వ్యవస్థాపకురాలిగా అది నా ఇంకో పాత్ర అది.

మరో బాధ్యత 'అక్కా' ప్రాజెక్ట్

ప్రస్తుతం మన దగ్గర యువతులు ఎదుర్కొంటున్న అతి పెద్ద ఆరోగ్య సమస్య రక్త హీనత. దాన్ని తీసుకున్నాం. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి చదివే ఆడపిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించాం. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే ఇరవై ఐదువేల పై చిలుకు యువతులకు ఆరోగ్య పరీక్షలు జరిపించాం. దురదృష్టవశాత్తు డెబ్బై శాతం కంటే ఎక్కువ మందికి రక్తహీనత ఉన్నట్లు తేలింది. వీళ్లు ఆరోగ్యవంతులయ్యే వరకు కనిపెట్టుకుని ఉండడం మా లక్ష్యం. అంటే ఆరోగ్యవంతమైన తల్లి అయ్యే దాకా వాళ్ల ఆరోగ్యం మీద శ్రద్ధ చూపుతాం. ఈ డెబ్బయ్ శాతం మందికి సంబంధించి వివరాలు సేకరించి ప్రతి యేడూ పరీక్షిస్తుంటాం. 'అక్కా' అనే పేరుతో మొదలైన ఏడేళ్ల ప్రాజెక్ట్ ఇది. 'అక్కా' అనేది ఒక కాన్సెప్ట్. రక్తహీనత ఉన్న ప్రతి మంది అమ్మాయిలకూ ఒక ఆరోగ్యవంతురాలైన అమ్మాయిని ఎంపిక చేసి లీడర్‌గా ఉంచుతాం. ఆ అమ్మాయి క్రమం తప్పకుండా ఆ పది మందిని పర్యవేక్షిస్తుంటుంది. వాళ్ల ఆహార అలవాట్లను పరిశీలిస్తూ, అవసరమైన సలహాలిస్తూ ఆరోగ్యవంతులయ్యేలా సహకరిస్తుంటుంది. ఒక ఫ్రెండ్‌లా, ఆత్మబంధువులా వ్యవహరిస్తుందన్నమాట. ఈ ప్రాజెక్ట్‌ను 'యు.ఎన్. ఉమన్' సహకారంతో చేస్తున్నాం. ఇలా ఏ సమస్యను చేపట్టినా అర్థం పరమార్థం ఉంటుంది. అయితే యువతతోనే ప్రధానంగానే పనిచేస్తున్నాం'' అని వివరించారు కవిత.

– సరస్వతి రమ

జాగృతి ఫెలోషిప్ అవార్డ్స్



ఈ ఏడాది నుంచి 'జాగృతి ఫెలోషిప్ అవార్డు' ఇవ్వబోతున్నాం. ఫెలోషిప్ ప్రొగ్రాం తీసుకున్న వారిలో తొమ్మిది నుంచి పదిమందిని ఎన్నుకుని వారికి జాగృతి చేపట్టిన పద్దెనిమిది ప్రాజెక్టులను వారికి ప్రత్యక్షంగా చూపిస్తున్నాం. వారిలో ఈసారి తొమ్మిదిమందిని సెలెక్ట్ చేశాం. వాళ్లు గత పది రోజులుగా హైదరాబాద్‌లోనే ఉండి అన్ని ప్రాజెక్టులకు తిరుగుతున్నారు. వాళ్లకు మళ్లీ శిక్షణ ఇచ్చి, ఫెలోషిప్ అవార్డ్‌కు ఎంపిక చేస్తున్నాం. అలా నెమ్మదిగా జాతీయ, అంతర్జాతీయ యవనికలోకి ప్రవేశిస్తున్నాం. ఆసక్తి ఉన్న వాళ్లు జాగృతి ఫెలోషిప్‌కి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రపంచవ్యాప్త గుర్తింపు కావాలనుకునే, అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఆసక్తి ఉండే యువతీయువకులు ఈ సదస్సుకి హాజరుకావచ్చు.

– కవిత

సన్నిధి

మకర కాంతుల మణికంఠుడు

కుళత్తుపుళై బాలకనే శరణం అయ్యప్పా
అరియన్ కావు అయ్యనే శరణం అయ్యప్పా
అచ్చెన్ కావు అరశనే శరణం అయ్యప్పా
శబరిమలై అయ్యనే శరణం అయ్యప్పా
కాంతి మలై జ్యోతినే శరణం అయ్యప్పా

అని భక్తులు శరణుఘోషలో స్వామిని స్తుతిస్తుంటారు. చిత్రం ఏమిటంటే, చాలామంది భక్తులకు శబరిమల తప్ప ఈ జాబితాలోని మిగిలిన ఆలయాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. వాస్తవానికి ఇవన్నీ శబరికి దగ్గరలోనే అటవీ ప్రాంతంలో ఉంటాయి. పైగా ఈ అయిదు ఆలయాలు కూడా స్వయంగా పరశురామ ప్రతిష్ఠిత ఆలయాలే. వీటిని కూడా శబరిమలై ఆలయం పరిపాలన బాధ్యతలు



చూస్తున్న ట్రావెన్‌కోర్ దేవస్థానం వారే పర్యవేక్షిస్తూ ఉంటారు.

1. కుళత్తుపుళై

ఇక్కడ అయ్యప్పస్వామి బాలకుని రూపంలో దర్శనం ఇస్తారు. కుళత్తు పుళై అన్నది కేరళలోని కొల్లమ్ జిల్లా పత్తనాపురమ్ తాలూకాలో ఒక చిన్న గ్రామం. కొల్లమ్ – షెన్ కొట్టయ్ జాతీయ రహదారికి చేరువలో కనిపిస్తుంది. తిరువనంతపురంకు, కొల్లమ్‌కు దగ్గరగా కనిపిస్తుంది. కుళత్తు నదికి ఆనుకొని గ్రామం ఉన్నందున ఈ పేరు వచ్చింది. నదికి అవతల వైపున గుడి కనిపిస్తూ ఉంటుంది. ఇక్కడ అయ్యప్ప బాలుని రూపంలో దర్శనం ఇస్తారు. ఉదయం సాయంత్రం అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఇదే మందిరంలో శివుడు, యక్షి, విష్ణుమూర్తి, గణపతి, భూతనాథన్, నగర్, కరుప్ప స్వామి వంటి దేవతామూర్తుల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ కొలనులో చేపలకు ఆహారం వేసే సేవకు మీనొత్తుసేవ అని పేరు. చర్మరోగాలతో బాధపడేవారు ఈ సేవ చేయించుకుంటారు.

2. అరియన్ కావు

ఇది కేరళ తమిళనాడు సరిహద్దుల్లో నెలకొని ఉన్న గుడి.. కేరళ లోని కొల్లమ్ జిల్లా పథనాపురమ్ తాలూకాలోని అరియన్ కావు గ్రామం ఉంది. గుడి ఉన్న ప్రాంతం కేరళ, తమిళనాడు సరిహద్దుల్లో ఉంటుంది. ప్రతీచోట అయ్యప్పస్వామి చిన్ముద్రతో కూర్చొని కనిపిస్తారు. కానీ ఇక్కడ మాత్రం ఏనుగు మీద కూర్చొన్న భంగిమలో దర్శనం ఇస్తారు. కుడి కాలు కిందకు ఉంటే, ఎడమ కాలు మడిచి ఉంచుతారు. ఇక్కడ కూడా శబరిమలై మాదిరిగా పదునెట్టాంపడి ఉంటుంది. ఆలయంలో స్వామికి ఎడమవైపున అమ్మవారు, కుడివైపు పరమేశ్వరుడు దర్శనం ఇస్తుంటారు. ఆలయానికి వెలుపల నాగరాజు విగ్రహాలు, పుట్ట కనిపిస్తాయి. పాండియన్ ముడి, త్రిక్కళ్యాణమ్, కుంభాభిషేకం ప్రత్యేక ఉత్సవాలు.



3. అచ్చెన్ కోవిల్

శబరిమలైకు వెనుకగా దట్టమైన అడవుల్లో నెలకొని ఉన్న ప్రాంతంగా అచ్చెన్ కోవిల్. సాధారణంగా అయ్యప్ప స్వామి బ్రహ్మచారి అవతారం అని మన అందరికీ తెలుసు. అయితే అచ్చెన్ కోవిల్‌లో మాత్రం పూర్ణ, పుష్కల అనే ఇద్దరు భార్యలతో స్వామి దర్శనం ఇస్తారు.

మహా వైద్యన్ రూపంలో అయ్యప్పను కొలవటం ఇక్కడ ఆనవాయితీ. ఇక్కడ పూజాదికాలన్నీ తమిళ సాంప్రదాయంలో నిర్వహిస్తుంటారు. ఇక్కడ స్వామి విగ్రహం రుద్రాక్షశిలతో చేసినదిగా చెబుతారు. అయ్యప్పతోపాటు మాళికాపురత్తమ్మ, దుర్గ, నాగరాజా, గణపతి, మురుగ, కరుప్పస్వామి, కరుప్పయి అమ్మ, చెప్పని ముదరన్, చెప్పని మాదన్,



మాదన్ తేవన్ వంటి దేవతామూర్తులు కనిపిస్తారు. వెనుకభాగంలోని నాగప్రతిష్ట దర్శించతగినది.

4. శబరి మలై

శబరి మలై గురించి భక్తులు అందరికీ తెలుసు. ప్రధానమైన అయ్యప్ప ఆలయంతోపాటు ఉండే ఉప ఆలయాల గురించి మాత్రం చాలా మందికి తెలియకపోవచ్చు. మహిమాన్వితమైన మూర్తిగా అయ్యప్ప భక్తుల్ని అనుగ్రహిస్తుంటారు. తండ్రి రాజశేఖరునికి ఇచ్చిన వరం మేరకు ఇక్కడ స్వామి కొలువై ఉన్నారు. ఈ ఆలయంలో స్వామి విగ్రహాన్ని మకర సంక్రాంతి రోజున ప్రతిష్ఠించారట. అందుకే ఆలయంలో సంక్రాంతి పర్వదినాన అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తుంటారు. మకర సంక్రాంతి రోజున తిరువాభరణాల్ని స్వామికి అలంకరించి పూజలు చేయిస్తారు. అందుకే శబరిమలైలో సంక్రాంతికి అంతటి ప్రత్యేకత. ఇక శబరిమలై గుడిమీదనే అయ్యప్ప గుడికి ఆనుకొని కన్నెమూల గణపతి గుడి కనిపిస్తుంది. ప్రధాన ఆలయానికి కుడివైపున ఉండే ఈ ఆలయం ఎదుట కూడా ఇరుముడిని చూపించటం ఆనవాయితీ. ఇక్కడ జరిగే గణపతి హోమం విశేషమైనదిగా చెప్పుకోవచ్చు. అలాగే నాగరాజీవ గుడి కూడా ప్రశస్తమైనది. అయ్యప్పకు చిన్నన్నయ్య హోదాలో పూజలు అందుకొంటారు. దీంతో పాటు ప్రధానమైన ఆలయం మాళికాపురత్తమ్మ. అయ్యప్ప స్వామి మీద మనస్సు పడ్డ లీలావతి ఈ రూపంలో కొలువై ఉందని చెబుతారు. ఆది పరాశక్తి అంశలో దర్శనం ఇస్తుంది.



5. కాంతిమలై

అయిదు ఆలయాల్లో ఈ కాంతిమలై విశిష్టమైనది. మిగిలిన నాలుగు ఆలయాలకు భక్తులంతా చేరుకొనే వీలు ఉంది. కానీ కాంతిమలైకు మాత్రం భక్తులు వెళ్లటం సాధ్యం కాదు. శబరిమలైకు ఎదురుగా ఉండే కొండనే కాంతిమలైగా పిలుస్తుంటారు. ఇక్కడకు సమీపంలోని పొన్నంబల మేడు నుంచి మకర సంక్రాంతి రోజున సాయంత్రం సమయంలో జ్యోతి రూపంలో అయ్యప్ప దర్శనం ఇస్తారని భక్తుల నమ్మకం. అందుచేత దూరంనుంచే కాంతి రూపంలో అయ్యప్పను దర్శించుకొని వెనక్కి మళ్లుతారు.

పరమత సహనానికి శబరిమలై పెట్టిందిపేరు. అయ్యప్ప క్రీస్తుశకం వెయ్యివ సంవత్సరాల కాలంలో నడయాడినట్లు చెబుతారు. అప్పటికే కేరళలో ముస్లిం కుటుంబాలు స్థిరపడి ఉన్నాయి. అందులో వావర్ అనే ముస్లిం యువకునితో అయ్యప్పన్‌కు స్నేహం కుదిరింది. వావర్ స్వామియే, వావరిన్ తోళరే అని శరణు ఘోషలో భక్తులు పఠిస్తూ ఉంటారు. ఈ వావర్‌కు గుర్తుగా శబరిమలై కొండమీద వావరన్ నాడా (కోవెల) కనిపిస్తూ ఉంటుంది. మాళికపురత్తమ్మ ఆలయానికి సమీపంలో ఇప్పటికీ మనం చూడవచ్చు. అలాగే ఎరుమేలికి వెళ్లినప్పుడు అక్కడ వావర్ స్వామి మసీదు కనిపిస్తుంది. భక్తులందరూ వావర్ స్వామి ఆశీస్సులు తీసుకోవటం ఆనవాయితీ.

మలయాళ సాహిత్యం ప్రకారం అయ్యప్ప



స్వామి అర్యన్ కేరళ వర్మ (రాజుల పేరు) తో పందళ రాజ్యంలో పెరిగారని చెబుతారు. మణిమాల ఉన్నందున మణికంఠుడిగా పిలుచుకొనేవారు. మహిషిని అంతం చేసేందుకు వచ్చినందున ఆ ప్రక్రియ ముగిశాక అయ్యప్ప అవతారం చాలించారని చెబుతారు. ఇందులో భాగంగా ఇప్పుడు శబరికొండపై ఉన్న మణి మండపం ప్రాంతంలో స్వామి తపస్సు చేసుకొన్నారని, స్వామికి సన్నిహితులైన వారంతా అక్కడకు చేరుకొన్న తర్వాత అయ్యప్ప స్వామి అకస్మాతుగా మకర సంక్రాంతి రోజు సాయంత్రం అదృశ్యం అయ్యారట. అదే సమయాన పొన్నంబల మేడ్ సమీపంలో ఒక దివ్యకాంతి జ్యోతిరూపంలో దర్శనం ఇచ్చిందట. అంతటితో అయ్యప్ప అవతారం పూర్తయిందని నమ్మిన భక్తులు.. శబరిమలైలో సంక్రాంతి రోజున పూజాదికాలు విశేషంగా జరిపిస్తుంటారు. ప్రతి ఏటా జ్యోతి దర్శన సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. అదే అయ్యప్ప గుడికి, మకర సంక్రాంతికి ఉన్న అనుబంధం. ఈ మకర సంకాంతి సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో అందరికీ అన్ని శుభాలూ చేకూరాలని కోరుకుందాం.

– రమా విశ్వనాథన్

జీయర్ స్వామివారి తిరుప్పావై యజ్ఞం



రెండు తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా భాగ్యనగరంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి అధ్వర్యాన తిరుప్పావై యజ్ఞం ప్రతి ధనుర్మాసంలోనూ అద్భుతంగా సాగుతూ ఉంటుంది. తిరుప్పావై అంటే శ్రీ నోము అని సిరి నోము అని అర్థం. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని నమ్మే శ్రీవైష్ణవ మతానువర్తులు ఏటేటా అనుసరించే ఈ వ్రతాన్ని కాత్యాయనీ వ్రతం అని కూడా అంటారు. పన్నెండుగురు వైష్ణవ ఆళ్వార్ (భగవత్ దార్శనికులు, దారి చూపిన వారు) లలో ఏకైక స్త్రీమూర్తి గోదాదేవి. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూర్ వటపత్రశాయి ఆలయంలో పెరియాళ్వార్ పెంచిన తులసితోటలో దొరికిన పాప గోదాదేవి. ఆయన మనసులో ఎప్పడికీ విష్ణువే కనుక విష్ణుచిత్తుడనే పేరు వచ్చింది. గోదాదేవి తండ్రి పెంపకంలో పరమ భక్తురాలిగా ఎదిగింది. ఆమె రచించిన ముఫ్ఫయ్ తమిళ పాశురాలు (ఎనిమిది పాదాల పద్యాలు)– నాలుగు వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, భాగవత గ్రంథాల సారాంశాన్ని రంగరించినవి. నిష్కల్మషమైన భక్తిని అక్షరక్షరంలో ప్రత్యక్షం చేసే గోవింద గీతా ప్రబంధం తిరుప్పావై అని త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి వివరిస్తున్నారు.

ఈసారి ధనుర్మాసోత్సవాన్ని ఆధ్యాత్మికులు శ్రీ రామేశ్వరరావు నివాస గృహంలో ఉదయం, సాయంత్రం జీయర్ స్వామి స్వయంగా తిరుప్పావై పాశురాన్ని అందరిచేత చదివించి ఆ పాశుర ప్రతిపదార్థాన్ని, సారాంశాన్ని విశేష అర్థాన్ని వివరిస్తూ నెలరోజులుగా నిర్వహిస్తున్నారు. అలతి పదాలలో అపురూపమైన అర్థాన్ని సామాన్యులకు సైతం అవగాహన అయ్యే విధంగా సంస్కృత, తమిళ, తెలుగు, ఆంగ్ల భాషలలో జీయర్ స్వామి ప్రబోధిస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారాల ద్వారా లక్షలాది మంది వింటున్నారు, చూస్తున్నారు.

గోదాదేవికి విల్లిపుత్తూరే రేపల్లె. చెలులే గోపికలు. కావేరీ నది యమున. వటపత్రశాయే క్రిష్ణయ్య. గోపికలను తెల్లవారుజామునే నిద్రలేపి, నందగోప రాజు ఇంట నందకిశోరుడైన శ్రీ కృష్ణుని లేచి రమ్మని, నడిచి వస్తే ఆ నడకను వర్ణించి, సింహాసనంపై ఆసీనుడు కాగానే మంగళహారతులు పాడి, తమ వ్రత విధానం, సాధనం, గమ్యం లక్ష్యం అన్నీ నారాయణుడే అని విన్నవించి, తమకు ఏమీ తెలియదని, భక్తి అంటే ఏమిటో కూడా అర్థం కాదని, అయినా అందరితో కలిసి మిమ్మల్ని ప్రార్థిస్తున్నామని, మాకేం కావాలో మీరే నిర్ణయించి మీ బంధువులుగా మమ్మ భావించి ఆ సంబంధంతో మాకు ఆనందాన్నివ్వాలని, కనుక మిమ్మల్నే మేము కోరుకుంటున్నామని గోపికల ద్వారా గోవిందునికి విన్నవించడమే తిరుప్పావై అని జీయర్ స్వామి అరటి పండు ఒలిచి పెట్టినంత సులభంగా విప్పి చెప్పారు. తిరుమల, శ్రీరంగం నుంచి మన ఊళ్లో చిన్న గుడి దాకా దేశం మొత్తంమీద విష్ణ్వాలయాలలో నెలరోజుల పాటు ఉదయం వేళ పాశురగానం, సాయంత్రం పాశుర సారాంశ వివరణా ప్రసంగాలు కొన్ని వందల సంవత్సరాలుగా సాగుతున్నాయి. జీయర్ స్వామి మార్గదర్శకత్వంలో అనేకమంది రచయితలు తిరుప్పావైని వివరించే పుస్తకాలు రచించారు. వేలాది ప్రవచన కర్తలు రూపొందారు. జీయర్ తిరుప్పావై భక్తి సాగర తరంగాలతో భక్తుల అంతరంగాలను ముంచెత్తుతున్నారు. అర్థం చేసుకున్నవారిని పరమాత్మ వైపు నడిపించే పరమార్థమే జీయర్ సాగించే ఈ యజ్ఞ లక్ష్యం.

–డాక్టర్ మాడభూషి శ్రీధర్ ఆచార్య

సువార్త

దీనులకోసం యేసు కొండమీది ప్రసంగం

కష్టాలు, కన్నీళ్లు, ఓటములు, భరించలేని బాధల 'లోయల్లో' నలుగుతున్న ఎంతోమంది అభాగ్యుల సాంత్వన, ఆదరణ కోసం యేసుప్రభువు 'కొండమీద' ప్రసంగం చేశారు(మత్తయి 5–7 అధ్యాయాలు). ఆత్మలో దీనులు, దుఃఖపడేవారు, సాత్వికులు, నీతిని ప్రేమించేవారు, నీతికోసం హింసించబడేవారు, కనికరం గలవారు హృదయ శుద్ధిగలవారు, సమాధానపర్చేవారు ధన్యులు అంటూ ఎంతో విలక్షణంగా ఆరంభమై ఆత్మీయంగా అత్యంత విప్లవాత్మకంగా సాగిన ఆయన ప్రసంగం విన్న తర్వాత బోలెడు జనసమూహం ఆయన్ను వెంబడించారు కాని, వారిలో కేవలం ఒక కుష్టురోగి మాత్రమే ఆయనకు మొక్కి తన జీవితాన్ని ఆయనకు సమర్పించుకున్నాడు (8:1,2). కుష్టురోగం మనిషిని నిలువెల్లా గుల్ల చేసి, రసి కారే దుర్గంధపూరితమైన గాయాలతో నింపి అతన్ని వికృతంగా మార్చితే, సమాజం అతన్ని వెలివేసింది. కాని యేసుప్రభువు మాత్రం అతన్ని రోగవిముక్తుని చేసి అక్కున చేర్చుకున్నాడు. తాను బోధించేవాడిని మాత్రమే కాదని, తన బోధల్ని జీవితంలో ఆచరించి చూపిస్తానని ప్రభువలా రుజువు చేసుకున్నాడు. నా మాటలు వినేవాడు కాదు, విని వాటి చొప్పున చేసేవాడే బుద్ధిమంతుడన్న తన ప్రసంగవ్యాఖ్యల్ని తన ప్రేమభరితమైన చర్యతో ఆచరించి చూపించాడు(7:24)

దేవుడు తన ధర్మాన్ని, విధివిధానాలను యూదుల ద్వారా లోకానికి అందించినా, అవి యూదులకే కాదు మొత్తం మానవాళికోసం నిర్దేశించినవని రుజువు చేస్తూ, తాను ప్రసంగించిన వెంటనే అన్యుడు, గ్రీసు దేశస్థుడైన ఒక శతాధిపతి కుటుంబంలో యేసుప్రభువు ఒక అద్భుతం చేశాడు. స్త్రీని ఏవగించుకొని ఎంతో చిన్నచూపు చూసే నాటి యూదు సమాజంలో, రోగపీడితురాలై మంచానికి అంటుకుపోయిన పేతురు అత్తగారిని కూడా ఆ వెంటనే బాగుపర్చి 'సర్వమానవ సమానత్వాన్ని' చాటిచెప్పాడు(మత్తయి 8 వ అధ్యాయం). లోకంలో ఎంతో సులభమైన పని బోధించడం, కాని చాలా క్లిష్టమైన విషయం వాటిని ఆచరించి చూపించడం. యేసుప్రభువు మాత్రం ఆ పనిని అవలీలగా చేసి తన బోధలు సంపూర్ణంగా ఆచరణీయమైనవని రుజువు చేశాడు. అయితే ఆ రోజు ఆయన కొండ మీది ప్రసంగం విన్న చాలామంది ఎంతో కలవరంతో తమ ఇళ్లకు వెళ్లారు. దేవుడు తన ధర్మాన్ని తన ప్రజలకందిస్తే, శాస్త్రులు, పరిసయ్యులు వాటిని 'చేయకూడని, చేయదగిన నియమావళి' తో కూడిన ఒక శాస్త్రంగా దాన్ని మార్చి, దాని వెనుక ఉన్న 'దేవుని హృదయాన్ని' విస్మరించారు. ధర్మశాస్త్రాన్ని అక్షరాలా ఆచరిస్తే చాలు పరలోకానికి వెళ్తామన్న నాటి పరిసయ్యులు, ఉపదేశకుల బోధలు విని అలా చేస్తూ తాము చాలా నీతిమంతులమన్న భావనతో ఉన్నవారి ఆశలన్నింటినీ యేసు ప్రసంగం వమ్ము చేసింది. అలాగే, తన సహోదరుని ద్వేషించేవాడు కూడా నరహంతకునితో సమానమేనన్న నాటి యేసు బోధ వారిని కలవరపరిచింది (5:21–25). పరస్త్రీతో శయనిస్తే అది వ్యభిచారమని ధర్మశాస్త్రం చెబుతుండగా, అలా కాదు పరస్త్రీని మోహపు చూపుతో చూసినా అది వ్యభిచారమేనని ప్రభువు అన్నాడు. ఆదిమ ధర్మశాస్త్రపు పరిధిని అలా విస్తరిస్తూ యేసు చేసిన కొండమీది ప్రసంగం నాటి ప్రజల్లో కలవరాన్ని రేపి ఆత్మావలోకనానికి పురికొల్పింది. పరలోకానికి చాలా దగ్గర్లో ఉన్నామనుకున్న చాలామంది నిజానికి దానికి తామెంత దూరంలో ఉన్నామో ఆ రోజు గ్రహించారు.



మనవల్ల లోకంలో ఎంత సంతోషం, శాంతి, సోదరభావం నెలకొన్నది, ఎంతమంది అభాగ్యుల కన్నీళ్లు మనం తుడిచామన్నదే దేవుణ్ణి ప్రసన్నుని చేసే ప్రధానాంశం.

– రెవ.డా.టి.ఎ.ప్రభుకిరణ్

కథాశిల్పం

తం సూర్యం ప్రణమామ్యహం



సూర్యుడు ప్రత్యక్షదేవుడు. లోకసాక్షి, కర్మసాక్షి కూడా. భగభగమండే అగ్నిగోళంగా మనకు కనిపించే దేవుడు విగ్రహరూపంలోకి వచ్చేసరికి చాలా చక్కటి రూపంలో దర్శనమిస్తాడు. సప్తాశ్వాలనూ పూన్చిన రథంపై నిలుచుని రెండుచేతులలో తామరపూలను పట్టుకొని ప్రచండమార్తాండ వెలుగులతో దర్శనమిస్తాడు. అరుదైన సూర్యప్రతిమలలో మనకు కోణార్క్ ఆలయంలోని విగ్రహం చాలా విశేషంగా కనిపిస్తుంది. స్థిత(నిలబడిన)రూపంలో ఉన్న సూర్యుడు రెండుచేతులతో పద్మాలు పట్టుకుని ఉంటాడు. అనూరుడు ఏడు గుర్రాలు గల రథం తోలుతూ ఉంటాడు. సూర్యుడికి ఇరువైపులా ప్రతీహారులు నిలబడి ఉంటారు. తమిళనాడులోని కుంభకోణం చుట్టుపక్కల ఉన్న నవగ్రహక్షేత్రాల్లో సూర్యనార్ దేవాలయంలో సూర్యుడు ఉషాదేవి, ఛాయాదేవి సమేతంగా దర్శనమిస్తాడు. ఉషాదేవి అసలు పేరు సంజ్ఞాదేవి ఈమె విశ్వకర్మ కుమార్తె. సూర్యుడితో వివాహం జరిగాక ఆయన వేడి తట్టుకోలేక తనలానే ఉండేలా ఛాయాదేవిని సృష్టించి దూరంగా వెళ్లిపోయింది. తర్వాత విషయం తెలుసుకున్న సూర్యుడు విశ్వకర్మచే తన బింబాన్ని సానబట్టించుకున్నాడు. సూర్యుణ్ణి సానబెట్టగా వచ్చిన రజనుతోనే విష్ణువుకు చక్రాన్ని, శివుడికి త్రిశూలాన్నీ తయారు చేసి ఇచ్చారు. సతీ సమేత సూర్యుని విగ్రహం కూడా స్థితరూపంలోనే ఉండి పద్మాలను పట్టుకుని దర్శనమిస్తాడు. సూర్యదర్శనంతో ఆరోగ్యంతోపాటు అప్రమేయ నాయకత్వ ప్రతిభ కూడా లభిస్తుంది. సూర్యారాధనతో శారీరక రుగ్మతలు తొలగుతాయి. సకల గ్రహదోషాలు సమసిపోతాయి.

– డాక్టర్ ఛాయా కామాక్షీ


● హృతిక్ రోషన్

సముద్ర జీవిగా?

క్రిష్ సముద్ర జీవిగా మారబోతున్నాడా? అంటే అవుననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. శంకర్ దర్శకత్వంలో హృతిక్ రోషన్ హీరోగా ఓ సినిమా రూపొందనుందని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా గురించి బీటౌన్‌లో మరో వార్త పుట్టుకొచ్చింది. అదేంటంటే... ఈ సినిమాను అండర్ వాటర్‌లో షూట్ చేస్తారట. అద్భుతమైన శక్తులు ఉండే సముద్ర జీవిగా హృతిక్ కనిపిస్తారట. అంటే క్రిష్‌గా గాల్లో విన్యాసాలు చేసిన హృతిక్ ఇప్పుడు నీటిలో అద్భుతాలు చేస్తారన్నమాట. ఆల్రెడీ శంకర్ ఈ కథను హృతిక్‌కు చెప్పడం, హృతిక్ ఓకే చెప్పడం కూడా జరిగిపోయాయట. 'క్రిష్ 4' చిత్రాన్ని హృతిక్, 'ఇండియన్ 2' చిత్రాన్ని శంకర్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ సినిమాకు కొబ్బరికాయ కొడతారట. అంటే ఇంకా బోలెడు టైమ్ ఉందని చెప్పుకోవచ్చు. ఈ సంగతి ఇలా ఉంచితే.. హృతిక్ రోషన్ నటించిన తాజా చిత్రం 'సూపర్ 30'ని జూలై 26న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు ఈ చిత్రం విడుదలను గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి 25కి మార్చారు. ఇప్పుడు జూలైకి వాయిదా వేశారు. అంటే... కంగనా రనౌత్‌కు, హృతిక్ రోషన్‌కు బాక్సాఫీస్ పోటీ లేనట్లే. ఎందుకంటే కంగనా నటించిన 'మణికర్ణిక: ఝాన్సీ రాణి' చిత్రం ఈ నెల 25న విడుదల కానున్న సంగతి తెలిసిందే.


● రణ్‌వీర్, కబీర్

ప్రాక్టీస్ స్టార్ట్

ముంబైలోని జేవీపీడీ గ్రౌండ్స్‌కి వెళ్లారు రణ్‌వీర్ సింగ్ అండ్ కబీర్ ఖాన్. సరదాగా ఏదైనా గేమ్ ఆడటానికి కాదు. రణ్‌వీర్ హీరోగా కబీర్ దర్శకత్వంలో రూపొందనున్న '1983' సినిమా కోసమే. 1983లో ఇండియన్ క్రికెట్ టీమ్ ప్రపంచకప్ సాధించిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఈ టీమ్ కెప్టెన్ కపిల్‌దేవ్ జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో రూపొందనున్న ఈ సినిమాలో కపిల్‌దేవ్ పాత్రను రణ్‌వీర్ పోషించనున్న సంగతి తెలిసిందే. ఇందు కోసమే గ్రౌండ్‌కి వెళ్లి క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నారట రణ్‌వీర్ సింగ్. దీన్నిబట్టి ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్తుందని ఊహించవచ్చు. మరోవైపు జోయా అక్తర్ దర్శకత్వంలో రణ్‌వీర్ నటించిన 'గల్లీబాయ్' ట్రైలర్ రీసెంట్‌గా విడుదలైంది. ఈ చిత్రం వచ్చే నెల 14న విడుదల కానుంది. ఇంకా 'తక్త్' సినిమాలో నటిస్తారు రణ్‌వీర్. ఇక గతేడాది బాలీవుడ్ అందాల భామ దీపికా పదుకోన్‌తో కలిసి రణ్‌వీర్ ఏడడుగులు వేసిన సంగతి తెలిసిందే.


● అనుష్క


● మైఖెల్ మేడ్‌సన్

హాలీవుడ్ టచ్

హారర్ చిత్రం 'భాగమతి' తర్వాత 'సైలెంట్' అనే మూకీ థ్రిల్లర్‌లో కనిపించనున్నారు అనుష్క. మాధవన్ హీరోగా 'వస్తాడు నా రాజు' ఫేమ్ హేమంత్ మధుకర్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. కోన వెంకట్ నిర్మాణంతో పాటు రచయితగానూ వ్యవహరించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన విశేషాలు ఎప్పటికప్పుడు వినిపిస్తున్నాయి. క్రాస్‌ఓవర్ చిత్రంగా ఈ సినిమా రూపొందనుంది. అంటే కేవలం కొంతమంది మన భాష నటులు మిగతా అంతా వేరే భాష నటులు కనిపిస్తారు. ఇందులో హాలీవుడ్ నటుల టచ్ ఎక్కువగానే కనిపించనుంది. 'కిల్‌బిల్'లాంటి క్లాసిక్ హిట్ చిత్రంలో నటించిన మైఖెల్ మేడ్‌సన్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారట. 'కిల్ బిల్ ఫస్ట్ పార్ట్'తోపాటు 'ఫారెస్ట్ ఆఫ్ లివింగ్ డెడ్, ఫ్రీ విల్లీ 2' చిత్రాల్లో కనిపించారు మైఖెల్. మార్చి నుంచి సెట్స్ మీదకు వెళ్లనున్న ఈ చిత్రం ఎక్కువ శాతం షూటింగ్ అమెరికాలోనే జరుపుకోనుంది. ఈ చిత్రం కోసం అనుష్క బరువు తగ్గి, కొత్త లుక్‌లో కనిపించనున్నారని కోన వెంకట్ పేర్కొన్నారు.

ప్రయత్నిస్తూ ఓడిపోయినవాడు లేడు

'నీ వయసు 36 ఏళ్లు. అది ప్రొఫెషనల్ స్పోర్ట్స్ నుంచి రిటైరయ్యే ఏజ్. పిల్లల్ని ఆడించే వయసులో మనకు ఆటలెందుకు బావ?.. ఎంత ప్రయత్నించినా నువ్వు ఇప్పుడు ఏమీ చేయలేవు'.... 36 ఏళ్ల అర్జున్ క్రికెట్‌లో తన కలను నిజం చేసుకోవాలనుకున్నప్పుడు వినిపించిన మాటలు ఇవి. వీటన్నింటినీ తిప్పి కొట్టాడు అర్జున్. మాటలతో కాదు. బ్యాట్‌తో... గ్రౌండ్‌లో చేసిన రన్స్‌తో. నాని హీరోగా 'మళ్ళీరావా' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'జెర్సీ'. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా నటిస్తున్నారు. పీడీవీ ప్రసాద్, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ ఎండింగ్‌లో 'ఆపేసి ఓడిపోయినవాడు ఉన్నాడు కానీ ప్రయత్నిస్తూ ఓడిపోయినవాడు లేడు' అని నాని చెప్పే డైలాగ్ ఇన్‌స్పైరింగ్‌గా ఉంది. ''నో సింగిల్స్. నో డబుల్స్. స్ట్రయిట్ అవుట్ ఆఫ్ ది గ్రౌండ్. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు'' అంటూ టీజర్‌ను షేర్ చేశారు నాని. ''తెలుగులో నేను సొంతంగా డబ్బింగ్ చెబుతున్న సినిమా 'జెర్సీ'' అన్నారు శ్రద్ధా శ్రీనాథ్. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది.


● నాని


● అల్లు అరవింద్

గజినీ 2 ?

తెలుగు ఆడియన్స్‌కు సూర్యను బాగా దగ్గర చేసిన చిత్రం 'గజిని'. ఈ తమిళ సూపర్ హిట్‌ను తెలుగులో అల్లు అరవింద్ రిలీజ్ చేశారు. తమిళంలోలానే ఇక్కడా ఘనవిజయం సాధించింది. అంతే కాదు హిందీ వెర్షన్‌ను ఆమిర్‌తో నిర్మించారు అరవింద్. ఇప్పుడు ఈ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై 'గజినీ 2' అనే టైటిల్‌ను తెలుగు, తమిళ భాషల్లో రిజిస్టర్ చేయించినట్టు తెలిసింది. మరి ఈ సినిమా సూర్య, మురుగదాస్ కాంబినేషన్‌లోనే ఉంటుందా? కాంబినేషన్ మారుతుందా? వేచి చూడాలి.

కథే కథకుడిని ఎన్నుకుంటుంది

యన్టీ రామారావు జీవితం ఆధారంగా క్రిష్ తెరకెక్కించిన చిత్రం 'యన్‌టీఆర్ : కథానాయకుడు'. యన్టీఆర్ తనయుడు బాలకృష్ణ టైటిల్ రోల్ పోషించి, నిర్మించారు. ఈ చిత్రం 9న రిలీజైంది. ఈ సందర్భంగా పలు విశేషాలను పంచుకున్నారు క్రిష్.

- 'గౌతమీ పుత్ర శాతకర్ణి' చేస్తున్న సమయంలోనే విబ్రీ మీడియా విష్ణుగారు రామారావుగారి మీద సినిమా చేస్తారా? అని అడిగారు. అప్పుడే ఓ బయోపిక్ తీస్తున్నాం మళ్లీ కుదురుతుందో లేదో అనుకున్నాం. కథ తన కథకుడిని వెతుక్కుంటుంది అన్నట్టు 'యన్‌టీఆర్'గారి కథ నన్ను ఎంచుకుంది. ఎన్టీఆర్ అంటే నందమూరి తారక రామారావు. తిప్పి చదివితే రామ తారకం. వీళ్లిద్దరి కథ చెబుదాం అని అనిపించింది. ఆ దారం పట్టుకుని వెళ్లిపోయాను.
- ఈ బయోపిక్ రెండో భాగం 'మహానాయకుడు' నా పదో సినిమా అవుతుంది. చాలా సినిమాలకు సేమ్ టీమ్‌తో వర్క్ చేశాను. రెండు భాగాలు కలిపి ఎనభై రోజుల్లో షూటింగ్ పూర్తి చేశాం. సినిమాలో ఒక డైలాగ్ కూడా ఉంటుంది. 'ఏ పనికైనా పట్టుదల, ప్రణాళిక ముఖ్యం'. ఇదివరకు సినిమాలు ఇలానే తీసేవారు. నా బలం నా టీమే.
- రెస్పాన్స్ చాలా బావుంది. ఎవరు మాట్లాడినా సరే కళ్లలో తడితోనో లేదా గుండెల్లో చెమ్మతోనే మాట్లాడుతున్నారు. ఈ సినిమాకి డైరెక్టర్‌ని అని ఫిక్స్ అయ్యాక అప్పటి వరకూ రెడీ అయిన కథ రఫ్‌గా విన్నాను. కానీ వాళ్లు చేసిన వెర్షన్ చూడలేదు. మొత్తం నా సొంత స్క్రీన్‌ప్లే రాసుకున్నాను. కథ ఆలోచించడం కష్టం. స్క్రీన్ ప్లే రాయడం అంత కాదేమో. రామారావుగారి గురించి చాలా ఆర్టికల్స్ చదివాను, బయోగ్రఫీలు చదివాను. కేవలం ఈ సినిమా కోసమనే కాదు. సాధారణంగా చరిత్రంటేనే ఇంట్రెస్ట్ ఎక్కువ. ఆ పరిశోధన ఇప్పుడు ఉపయోగపడింది. సంక్రాంతి రిలీజ్ అని అనౌన్స్ చేయకపోయినా ఇదే స్పీడ్‌తో సినిమా పూర్తి చేసేవాణ్ని.
- నేను రచయితను. బుర్రా సాయిమాధవ్‌గారు గొప్ప రచయిత. గొప్ప రచయిత ఉన్నప్పుడు వాళ్లు చెప్పిందే ఫైనల్ అవుతుంది. ఆయన డైలాగ్స్ గొప్పతనమేంటంటే అవి కథను ముందుకు నడిపిస్తుంటాయి. మ్యూజిక్ విషయానికి వస్తే 'మంచి సినిమా తీశావు. దాన్ని గొప్ప సినిమా చేస్తాను' అన్నారు కీరవాణిగారు. అలానే చేశారు. కెమెరామేన్ జ్ఞానశేఖర్‌వి, నావి వేరు వేరు కళ్లయినా ఇద్దరం ఒకటే చూస్తాం. ఆయనో గొప్ప పెయింటర్. మాకిది ఎనిమిదో సినిమా.
- ఈ సినిమా చేస్తున్న ప్రాసెస్‌లో రామారావుగారికి, బాలకృష్ణగారికి మధ్య నేను గమనించిన లక్షణాలు క్రమశిక్షణ, వృత్తి పట్ల అంకిత భావం. తెగువ. మంచి సినిమా చేయడానికి వెనుకాడరు. బాలకృష్ణగారి ఆహార్యం చక్కగా కుదిరింది. విద్యా బాలన్ లేకుంటే తారకమ్మగారి పాత్రే లేదు. తారకమ్మగారి గురించి చదవడానికి మెటీరియల్ లేదు. కుటుంబ సభ్యుల ద్వారా విని బాగా పాత్రను పోషించారు. ఎల్వీ ప్రసాద్ పాత్రను బెంగాలీ నటుడు జిష్షుసేన్ గుప్తా చేశారు. మణికర్ణికలో కంగనా భర్తగా నటించారు. బెంగాలీలో ఆయనో సూపర్‌స్టార్. ఎల్వీ ప్రసాద్ బాడీ లాంగ్వేజ్‌ను ఆయన అన్వయించుకున్న తీరు బావుంది. 2,3 నెలలు బ్రేక్ తీసుకోవాలి. లాస్ట్ 215 రోజులు పని చేస్తూనే ఉన్నాను.
- వరుసగా చారిత్రాత్మక నేపథ్యమున్న సినిమాలు చేయడం అనుకోకుండా జరిగింది. 'శాతకర్ణి' కథ చెప్పాలని 'గౌతమీపుత్ర శాతకర్ణి' చేశాను. 'మణికర్ణిక, యన్‌టీఆర్' సినిమాలు అనుకోకుండా వరించిన అదృష్టాలు. ఏదైనా సినిమా చేయాలనుకున్నప్పుడు మూడు విషయాలు ముఖ్యంగా పాటిస్తాను. ఆ కథ వినూత్నంగా, అర్థవంతంగా, వినోదాత్మకంగా ఉందా? మామూలు కథలు చెప్పుకెళ్లడం నాకు నచ్చదు. మహా అయితే 30–40 సినిమాలు చేస్తాం. అందులో అర్థం లేని సినిమాలు ఉండటం నాకిష్టంలేదు.
- 'మణికర్ణిక' నుంచి సోనూ సూద్ తప్పుకోవడం వల్ల మళ్లీ షూటింగ్ ఏర్పడింది. నా పాత్ర వరకూ నేను సరిగ్గానే నిర్వహించాను. 10 సినిమాల వయసొచ్చింది. ఇంకా డైరెక్షన్ క్రెడిట్ కంగనాకి వెళుతుందా? నాకా? అని ఆలోచించను.


● క్రిష్

టీయస్సార్ మీద బయోపిక్ తీయాలి

– పరుచూరి గోపాలకృష్ణ


● పరుచూరి గోపాలకృష్ణ, టి.సుబ్బరామిరెడ్డి, పింకీ రెడ్డి, మీనా, నగ్మ, శోభన కామినేని

2010 నుంచి కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి టీవీ 9తో కలసి 'టీయస్సార్ – టీవీ9 నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్' పేరుతో అవార్డ్ ఫంక్షన్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2017–2018 సంవత్సరానికి సంబంధించిన అవార్డులను వచ్చే నెల 17న విశాఖపట్టణంలో నిర్వహించనున్నారు. ఈ అవార్డ్స్ జ్యూరీ చైర్మన్‌గా టీయస్సార్ వ్యవహరించనున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, కేయస్ రామారావు, నరేశ్, రఘురామ కృష్ణంరాజు, కామినేని శోభనా, జీవిత, నగ్మా, మీనా, జ్యూరీ సభ్యులు. అవార్డు వేడుక వివరాలు తెలియజేయడానికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీయస్సార్ మాట్లాడుతూ – ''సినిమా పవర్‌ఫుల్ మీడియమ్. కోట్లాది మందిని ఆనందింపజేస్తుంది. కళాకారులని జనం అభిమానిస్తారు, ఆరాధిస్తారు. అలాగే మా అవార్డ్స్ ఫంక్షన్‌లో నిర్ణయం కూడా ప్రజలదే. వాళ్ల ఓటింగ్‌ని పరిగణించి జ్యూరీ సభ్యులు విజేతలను ప్రకటిస్తారు. కళాకారులు ఆనందం పొందితే నాకు కొత్త శక్తి వస్తుంది. విద్యాబాలన్‌కు శ్రీదేవి మెమోరియల్ అవార్డ్ అందిస్తాం'' అన్నారు. ''బ్రతికున్నంత కాలం అవార్డులు గెలవడానికి ప్రయత్నిస్తాం' అని అక్కినేని నాగేశ్వరరావుగారు ఓసారి నాతో అన్నారు. కళాకారుల ఆకలి అలాంటిది. ఆ కళాకారుల ఆకలి తీరుస్తున్నారు సుబ్బరామిరెడ్డిగారు. శివుణ్ణి నటరాజు అంటాం. ఆయన్ను ఆరాధిస్తూ, ఆయన ఆజ్ఞాపించిందే చేస్తున్నారు టీయస్సార్‌గారు. ఈయన జీవితం ఆధారంగా బయోపిక్ తీయాలి'' అన్నారు పరుచూరి గోపాలకృష్ణ. ''టీయస్సార్‌గారు నాకు 25 ఏళ్లుగా తెలుసు. ఆయన నిర్మించిన 'గ్యాంగ్‌మాష్టార్' సినిమాలో యాక్ట్ చేశాను. మళ్లీ ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది'' అన్నారు నగ్మా. ''చలికి దుప్పట్లు, కళాకారులకు చప్పట్లు ముఖ్యం'' అన్నారు నరేశ్. ''నాన్నగారి అడుగు జాడల్లోనే నడుస్తున్నాను. కళాకారులను అభినందించడానికి ఎంతో శ్రమపడతారు నాన్న. నాన్నగారి ఆటోబయోగ్రఫీ రాయిస్తున్నాం. 'టీచింగ్స్ ఆఫ్ టీయస్సార్' పేరుతో ఆ బుక్ ఈ ఏడాది తీసుకొస్తాం'' అన్నారు పింకీ రెడ్డి. ''గవర్నమెంట్లు నంది అవార్డ్స్ ఫంక్షనే వరుసగా చేయలేకపోతున్న తరుణంలో టీయస్సార్ వరుసగా ఈ అవార్డ్ పంక్షన్స్ చేయడం అభినందనీయం'' అన్నారు నిర్మాత కేయస్ రామారావు. ''హైదరాబాద్ వచ్చి చాలా రోజులైంది. సంతోషంగా ఉంది. మమ్మల్ని జ్యూరీ సభ్యులుగా నియమించినందుకు మా బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తాం'' అన్నారు మీనా. ఈ కార్యక్రమంలో కామినేని శోభన పాల్గొన్నారు.


● హార్వీ వెయిన్‌స్టీన్

కేసు కొట్టేశారు కానీ...

హాలీవుడ్ బడా నిర్మాత హార్వీ వెయిన్‌స్టీన్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు నటి యాష్లీ జడ్. ''అవకాశం కావాలంటే అడిగినవాటికి అంగీకరించాలని పెట్టిన కండీషన్‌కి ఒప్పుకోలేదని తన స్టేటస్‌ని ఉపయోగించి జూడ్ ఇమేజ్‌ని చెడగొట్టి, హార్వీ అవకాశాలు తగ్గేలా చేశాడు' అన్నది ఆ ఆరోపణల సారాంశం. ఈ ఆరోపణ తర్వాత దాదాపు 80 మంది నటీమణులు వెయిన్‌స్టీన్ మీద లైంగిక ఆరోపణలు చేశారు. వెయిన్‌స్టీన్ పై కేసులు కూడా నమోదు అయ్యాయి. 'అడ్జస్ట్‌మెంట్స్' అన్నీ పరస్పర అంగీకారంతోనే జరిగాయని, ఎవ్వర్నీ కావాలని ఇబ్బందికి గురి చేయలేదని వెయిన్‌స్టీన్ వాదించారు. ఈ ఆరోపణలే 'మీటూ' ఉద్యమానికి కారణమయ్యాయి. 2017 చివరి నుంచి నడుస్తున్న ఓ కేసు తీర్పు ఇటీవల వెలువడింది. సరైన ఆధారాలను పొందుపరచని కారణంగా వెయిన్‌స్టీన్‌పై చేసిన లైంగిక వేధింపుల ఆరోపణను కొట్టివేస్తున్నట్టు పేర్కొంది కాలిఫోర్నియా న్యాయస్థానం. లైంగిక వేధింపుల కేసు కొట్టిపారేసినా పరువు నష్టం దావా విషయంలో లీగల్‌గా ముందు వెళ్లొచ్చని పేర్కొంది. ఇదిలా ఉంటే ఇంకా పలు కేసుల నిమిత్తం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు వెయిన్‌స్టీన్.


● అవంతిక, ప్రశాంత్

తర్వాత ఏం జరుగుతుంది?

ప్రశాంత్, అవంతిక జంటగా తారకరత్న ముఖ్య పాత్రలో పి.ఎల్.కె. రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ప్రాణం ఖరీదు'. పద్మప్రియ సమర్పణలో నల్లమోపు సుబ్బారెడ్డి నిర్మించిన ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ– ''చిరంజీవిగారి మొదటి సినిమా టైటిల్ 'ప్రాణం ఖరీదు' నా తొలి చిత్రం పేరు అవడం చాలా ఆనందంగా ఉంది. కథకి కరెక్టుగా సరిపోతుందనే ఈ టైటిల్ పెట్టాం. ఇదొక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. తర్వాత ఏం జరగబోతుంది అనే ఉత్కంఠతో కథ నడుస్తుంది'' అన్నారు. ''మా చిత్రం టీజర్‌కి మంచి రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు పి.ఎల్.కె. రెడ్డి, నల్లమోపు సుబ్బారెడ్డి. ఈ చిత్రానికి కెమెరా: మురళి మోహన్ రెడ్డి, సంగీతం: 'వందేమాతరం' శ్రీనివాస్.